www.ourstudycircle.in




రివైజ్డ్ సయీద్ సిరీస్ పుస్తకాలు త్వరలో విడుదల
భారతదేశ చరిత్ర
NEW REVISED EDITION
ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి
తెలంగాణ ఉద్యమ చరిత్ర
ఆధునిక భారతదేశ చరిత్ర
NEW REVISED EDITION
TSPSC
ప్రీవియస్ పేపర్స్
మెంటల్ ఎబిలిటీ
TSPSC GROUP-IV
TSPSC GROUP-IV
For Copies Call Ph : 8142502155
Online Courses @
SHINE INDIA ACADEMY App
Full Courses
APPSC GROUP-II
AP SI / PC
TSPSC GROUP-II
TS SI / PC
APPSC GROUP-IV
Paper-I & Paper-II
Online Full Course Buy Now
Subjectwise Courses
తెలంగాణ ఉద్యమ చరిత్ర
భారతదేశ చరిత్ర
ఆధునిక భారతదేశ చరిత్ర
ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి
Reasoning-Arithmetic
ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ల కొరకు 'షైన్ ఇండియా అకాడమీ' యాప్‌ను చూడగలరు
Ph : 9652503914

Saeed's

# షైన్ ఇండియా



తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 11 ఏప్రిల్ - 2022 పేజీలు : 92 వెల : 35

చీఫ్ ఎడిటర్ :
సయ్యద్ రాజా (సయీద్)

మేనేజింగ్ డైరెక్టర్ : షేక్ ఫారుక్ అహ్మద్
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : మహమ్మద్ ఫయాజ్ అలీ
సయీద్ పబ్లికేషన్స్ (OPERATIONS HEAD) : విజయ ప్రసాద్

అసోసియేట్ ఎడిటర్స్
షేక్ రియాజ్, అజయ్ బాబు, మునీర్ బాషా,
పోలిశెట్టి రాజశేఖర్

సబ్ ఎడిటర్స్
జగన్ మిట్టపెల్లి షేక్ మసూద్
ఆర్. రాజశేఖర్ సలావత్ రమేష్
పార్థసారధి రెడ్డి షేక్ నదీమ్, ఎం.ఎ అక్బర్
షేక్ మౌలాలి లాలం సురేష్ నాయుడు
జిలాని పఠాన్ ప్రదీప్, కవిత
భూక్యా లోకేశ్వరరావు కొరుపోలు శివకుమార్

డిటిపి ఆపరేటర్స్
పి. అజయ్ కుమార్ సరిత పి. రాజశ్రీ
ఉమా మహేశ్వరరావు రామ్మూర్తి అబ్దుల్ రహమాన్

టెక్నికల్ టీమ్
తాజుద్దీన్, ఫిరదౌస్, హనీఫ్, రమణ, చరణ్, కిశోర్,
మాలతి, మహాలక్ష్మి, అమరేందర్, షిమన్, భవాని

కవర్‌పేజ్ డిజైన్స్ : శివ దేవరశెట్టి
మార్కెటింగ్ మేనేజర్ : షేక్ రియాజ్
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ : బి. సురేందర్‌రెడ్డి

సయీద్ పబ్లికేషన్స్
(షైన్ ఇండియా ట్రెండ్‌సెట్టర్స్ ప్రై. లిమిటెడ్)
ప్లాట్ నెం. 101, ఇం.నెం. 3-6-565, డి.యం.ఎస్టేట్స్, స్ట్రీట్ నెం.8,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029
ఫోన్ : 8142502155
E-mail : shineindiamonthlymonthly@gmail.com

## విషయ సూచిక

1. కవర్ పేజి స్టోరీలు
- తెలంగాణలో 'ఉద్యోగ జాతర' ప్రకటించిన సీఎం కేసీఆర్ --- 6
- తెలంగాణ బడ్జెట్ 2022-23 --- 8
- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2022-23 --- 15
- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు - 2022 --- 21
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం --- 25
- నారీశక్తి పురస్కారాలు ప్రదానం --- 30
- విశాఖపట్నంలో ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్-2022 విన్యాసాలు --- 31
- జనరల్ తెలుగు --- 32

2. అంతర్జాతీయ అంశాలు --- 34
3. భారత్ మరియు ప్రపంచం --- 35
4. జాతీయ అంశాలు --- 37
5. పర్యావరణం & జీవవైవిధ్యం --- 57
6. తెలంగాణ --- 60
7. ఆంధ్రప్రదేశ్ --- 64
8. ఇతర రాష్ట్రాల సమాచారం --- 66
9. ఆర్థిక అంశాలు --- 68
10. కమిటీలు - నివేదికలు --- 69
11. సైన్స్ & టెక్నాలజీ --- 71
12. వార్తల్లో వ్యక్తులు --- 73
13. అవార్డులు --- 77
14. క్రీడాంశాలు --- 78
15. సదస్సులు-సమావేశాలు --- 81
16. దినోత్సవాలు --- 82
17. కరెంట్ అఫైర్స్ ప్రాక్టీస్ బిట్స్ --- 83
18. ప్రత్యేక బుక్‌లెట్ ...... 39-54

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# ఎడిటోరియల్

తెలంగాణ నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు వారిపై భారీ స్థాయిలో కొలువులను వరాల జల్లులా కురిపించారు. కేసీఆర్ మార్చి 9న అసెంబ్లీలో ఉద్యోగాల గురించి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో 91,142 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని అందులో 80,039 ఉద్యోగాల భర్తీకి తక్షణమే ఆమోదం తెలుపుతున్నట్లు వెల్లడించారు. వీటిలో గ్రూప్-1, 2, 3, 4 పోస్టులతో పాటు యూనిఫాం పోస్టులు కూడా 18,334 ఉన్నాయి. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమనగా ఉద్యోగుల గరిష్ఠ వయో పరిమితిని 10 ఏళ్లకు ఎక్కువ పెంచడం నిరుద్యోగుల పాలిట వరంగా మారింది. కావున నిరుద్యోగులు సమయం వృథా చేసుకోకుండా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, తడబాటు పడకుండా నిర్దిష్ట పోస్టుని గురి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలి. అవకాశం ఒక్కసారే వస్తుంది.. దాన్ని వదులుకోవద్దు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా గ్రూప్-1 - 110 పోస్టులు, గ్రూప్-2 - 182 పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కావున ఎపిపిఎస్‌సి కూడా అతి త్వరలో నోటిఫికేషన్ జారీ చేయుటకు సిద్ధంగా ఉన్నది. కావున నిరుద్యోగులు సమయం వృథా చేసుకోకుండా ముందస్తుగానే ప్రిపరేషన్ మొదలు పెట్టగలరు. సమయం చాలా విలువైనది, అవకాశం చేజార్చుకోవద్దు. మీ ప్రతి అడుగు లక్ష్యం వైపు వేసేది అయి వుండాలి.

తాజా నోటిఫికేషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల కొరకు మన షైన్ ఇండియా అకాడమీ టిఎస్‌పిఎస్‌సి, ఎపిపిఎస్‌సి గ్రూప్-2 తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం నూతన బ్యాచ్‌లను ఏప్రిల్ 4, 11, 18వ తేదీలలో ప్రారంభిస్తున్నది. అలాగే గృహిణులు మరియు ఇతర ఉద్యోగస్థుల కొరకు ఆన్‌లైన్ క్లాసెస్ కూడా షైన్ ఇండియా ఆప్ ద్వారా అందిస్తున్నాము. ఈ ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ కోచింగ్‌ని మీరు సద్వినియోగపరుచుకోగలరు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నోటిఫికేషన్ల విడుదల అవడం వల్ల వాటి పరీక్షల సిలబస్‌కు అనుగుణంగా సయీద్ పబ్లికేషన్స్ నుండి రివైజ్డ్ చేయబడిన భారతదేశ చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర, తెలంగాణ ఉద్యమ చరిత్ర, తెలంగాణ చరిత్ర మరియు ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి మరియు వివిధ పుస్తకాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, ఎగ్జామ్ పాయింట్ ఆఫ్ వ్యూలో మంచి కంటెంట్‌తో రూపొందిస్తున్నాం. వాటిని త్వరలోనే రిలీజ్ చేసి మీ విజయ సాధనలో మేము భాగమవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

గ్రూప్-4 ఎగ్జామ్ కోసం షైన్ ఇండియా అకాడమీ ఆప్‌లో ఆన్‌లైన్ క్లాసెస్‌ని నిర్వహిస్తుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆన్‌లైన్ కోచింగ్ తీసుకుంటు ప్రిపరేషన్‌ను ముమ్మరం చేయగలరు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే సయీద్ సార్ ఆధ్వర్యంలో అగ్రగామి గ్రూప్స్ కోచింగ్ సంస్థగా ఉన్న 'షైన్ ఇండియా అకాడమీ'కి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తప్ప మరెక్కడా బ్రాంచ్‌లు లేవు. మరియు సయీద్ సార్ 'షైన్ ఇండియా అకాడమీ'లో తప్ప మరెక్కడా క్లాస్‌లను బోధించడం లేదు. ఇటీవలి కాలంలో సయీద్ సార్ బ్రాండ్‌నేమ్‌ను, 'షైన్ ఇండియా అకాడమీ' సంస్థ పేరును ఉపయోగించుకొని నకిలీ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లు వెలుస్తున్నాయి. ఇటువంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగార్థులకు తెలియజేస్తున్నాం.

మీ సయీద్ ...

Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram




Dear Sirs, We are preparing a competitive Examination in "TSPSC, TSLPRB AND etc"... So that Telangana State Public Schemes and Policies play avery important role for competitive examination. We are readers in our"SHINE INDIA Magazine" during the last 2 years. Now we requesting you print a Free booklet in Telangana state policies for a month of April. We hope you receive a reply at an early date. Your's Sincerely.

**bhukyaseva2010@gmail.com**

Iam very grateful to Shine India Academy. The Monthly magazine provided is very useful and Informative. The bit bank at the end is like quick revision. The year roundup of 2021 is great and helps new aspirants to cover current affairs. Though iam preparing in English medium translate telugu medium magazine due to quality of content. My humble request to sri saeed sir to print the magazine in English medium also. So that it will really helpful to English medium aspirants. Thanking you sir.

**vidmaireddy@gmail.com**

షైన్ ఇండియా అకాడమీ ప్రారంభించిన ఆన్‌లైన్ క్లాసెస్ చాలా బాగున్నాయి. ఈ ఆన్‌లైన్ క్లాసెస్ ఇంట్లో ఉండే వారికి మరియు ఉద్యోగస్తులకు, గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు, ఆర్థికంగా ఇబ్బందిపడే విద్యార్థులకు చాలా ఉపయోగపడుతున్నాయి. అలాగే ప్రతి నోటిఫికేషన్స్‌కి సంబంధించి ఆన్‌లైన్ టెస్ట్‌లను కండక్ట్ చేయగలరు. ఎందుకంటే ఆన్‌లైన్ టెస్ట్‌లను రాయడం ద్వారా ఉద్యోగార్థులు వారి ప్రిపరేషన్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకొని నిరంతరం సమీక్షించుకోవచ్చు. మాకు who is who లిస్ట్ Next సంచికలో ఇవ్వండి.

**shrekanth22241@gmail.com**

హాయ్ సార్. షైన్ ఇండియా మ్యాగజైన్‌లో ప్రచురించే కవర్‌స్టోరీస్ చాలా బాగుంటాయి. గత సంచికలో ప్రచురించిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్-2021, కర్ణాటకలో 'హిజాబ్' వివాదం, భారత్-మధ్య ఆసియా దేశాల తొలి ఉమ్మడి సదస్సు వంటి కవర్ స్టోరీస్ చాలా అర్థవంతంగా వివరించారు. సయీద్ పబ్లికేషన్స్ నుండి నూతన పుస్తకాలను రాబోవు పరీక్షల సిలబస్‌కి అనుగుణంగా మంచి కంటెంట్‌తో రూపొందించగలరు.

**- sattusharathchandra@gmail.com**

నేను గత సంవత్సరం నుండి షైన్ ఇండియా కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్ చదువుతున్నాను. గత నెల సంచికలో ఇచ్చిన కవర్ స్టోరీలు, కేంద్ర బడ్జెట్ 2022-23, పద్మ పురస్కారాలు-2022 వంటి ఆర్టికల్స్ చాలా విపులంగా వివరించారు. నేను ప్రస్తుతం షైన్ ఇండియా అకాడమీలో గ్రూప్-2 ఆన్‌లైన్ కోర్సు తీసుకున్నా.. చాలా బాగా నచ్చింది.

**- jyadavgiri@gmail.com**

మీ యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలను ఈ మెయిల్ / ఉత్తరాల ద్వారా తెలియజేయగలరు. 'షైన్ ఇండియా' మ్యాగజైన్‌ను మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మీ వంతు సహకారం అందించగలరు.

- చీఫ్ ఎడిటర్




'షైన్ ఇండియా' తెలుగు మాసపత్రిక సంవత్సర చందా కావలసినవారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రూ. 999లను Saeed Publication పేరు మీద డి.డి. గానీ, ఎం.ఒ గానీ చెల్లించి మీ వివరాలను క్రింది అడ్రస్‌కు పంపగలరు.

**SHINE INDIA MONTHLY MAGAZINE**
C/o Saeed Publication
Flat No.101, H.No.3-6-565, D.M. Estates, Street No.8,
Himayathnagar,Hyderabad - 500029
Ph : 8142502155, 040 - 27652786
E-mail ; shineindiamonthlymonthly@gmail.com




Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# తెలంగాణలో 'ఉద్యోగ జాతర' ప్రకటించిన సీఎం కేసీఆర్







తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ మార్చి 9న కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 91,142 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిలో 80,039 ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ ప్రకటించడంతో పాటు మొత్తం ఖాళీలలో.. 11,103 కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే మిగిలిన వాటిల్లో 80,039 పోస్టులకు 2022 మార్చి 9 నుంచే నోటిఫికేషన్లు జారీ అవుతాయని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. మొత్తం 80,039 ఖాళీల్లో.. అత్యధికంగా హోం శాఖలో 18, 334 ఖాళీలు ఉన్నాయి. తర్వాతి సెకండరీ ఎడ్యుకేషన్‌లో 13, 086 ఖాళీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖలో 12, 775 ఖాళీలు ఉన్నాయి. ఉన్నత విద్యలో 7,878, బీసీల సంక్షేమం 4, 311, రెవెన్యూలో 3, 560, షెడ్యూల్ కాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో 2,879, ఇరిగేషన్‌లో 2,692, ఫైనాన్స్‌లో 1,146 ఖాళీలు ఉన్నాయి.

**గరిష్ట వయో పరిమితి పెంపు:** ఉద్యోగార్థుల గరిష్ట వయో పరిమితిని 10 ఏళ్ల పాటు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఓసీ అభ్యర్థులకు గరిష్ఠంగా 44 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 49 ఏళ్లుగా నిర్ణయించారు. దివ్యాంగ అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితిని 54 ఏళ్లకు పెంచినట్లు వివరించారు.

- ఓసీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్లు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల వయోపరిమితి 49 ఏళ్లు
- దివ్యాంగ అభ్యర్థుల వయోపరిమితి 54 ఏళ్లు
- ఎక్స్ సర్వీస్‌మెన్లకు వయోపరిమితి 47 ఏళ్లు
- హోంశాఖలో వయోపరిమితి మినహాయింపు లేదు

**టిఎస్‌పిఎస్‌సి ద్వారా భర్తీ అయ్యేవి :**

- గ్రూప్ 1- 503 ఉద్యోగాలు
- గ్రూప్ 2- 582 ఉద్యోగాలు
- గ్రూప్ 3 - 1,373 ఉద్యోగాలు
- గ్రూప్ 4- 9168 పోస్టులు

**సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన మేరకు**

**శాఖలవారీగా భర్తీ చేసే పోస్టుల సంఖ్య**

| శాఖ | పోస్టులు |
|---|---|
| హోం శాఖ | 18,334 |
| సెకండరీ విద్య | 13,086 |
| వైద్యారోగ్య కుటుంబ సంక్షేమం | 12,755 |
| ఉన్నత విద్య | 7,878 |
| వెనుకబడిన తరగతుల సంక్షేమం | 4,311 |
| రెవెన్యూ | 3,560 |
| ఎస్సీ అభివృద్ధిశాఖ | 2,879 |
| నీటిపారుదల, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ | 2,692 |
| గిరిజన సంక్షేమం | 2,399 |
| మైనారిటీ సంక్షేమం | 1,825 |
| పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ | 1,598 |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి | 1,455 |
| కార్మిక, ఉద్యోగ | 1,221 |
| ఆర్థిక శాఖ | 1,146 |
| మహిళాశిశు, వికలాంగులు, వయోవృద్ధులు | 895 |
| మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి | 859 |
| వ్యవసాయం, సహకార | 801 |
| రవాణా, రోడ్లు మరియు భవనాలు | 563 |
| న్యాయ శాఖ | 386 |
| పశుసంవర్ధక, మత్స్య శాఖ | 353 |
| సాధారణ పరిపాలన | 343 |
| పరిశ్రమలు, వాణిజ్యం | 233 |
| యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక | 184 |
| ప్రణాళిక శాఖ | 136 |
| ఆహార, పౌర సరఫరాల శాఖ | 106 |
| లెజిస్లేచర్ | 25 |
| ఇంధన | 16 |
| **మొత్తం** | **80,039** |

**తొలిదశలో 30,453 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం**

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రకటన మేరకు తొలిదశలో 30,453 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఏప్రిల్ 23న అనుమతులిచ్చింది. వీటికి సంబంధించి శాఖలవారీగా నియామక అనుమతుల జీవోలను జారీ చేసింది. ఏయే బోర్డులు ఏయే పోస్టుల ఎంపిక బాధ్యతలు చేపట్టాలో నిర్దేశించింది. ఆయా శాఖల నుంచి ఇండెంట్లు రాగానే టీఎస్‌పీఎస్సీ సహా ఆయా బోర్డులు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనున్నాయి. గ్రూప్-1 పోస్టులకు దశాబ్దం తర్వాత నోటిఫికేషన్ రాబోతోంది. గ్రూప్-1 కింద 503 పోస్టులను భర్తీ చేయనున్నారు. మిగతావాటిలో పోలీసు, జైళ్లు, వైద్యారోగ్యం, రవాణా శాఖల పోస్టులున్నాయి. హోంశాఖలో అత్యధికంగా 17,096, వైద్య శాఖలో 12,735 ఖాళీలు భర్తీ కానున్నాయి. రవాణాలో 216, ఆర్థిక శాఖలో 78, పంచాయతీరాజ్‌లో 126, రెవెన్యూ శాఖలో 121, సంక్షేమ శాఖలో 16, మున్సిపల్ శాఖలో



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

35, కార్మిక శాఖలో 10 ఉద్యోగ ఖాళీలను నింపనున్నారు.

**శాఖల వారీగా పోస్టులు..**

- **రెవెన్యూ శాఖ:** డిప్యూటీ కలెక్టర్లు (42), కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు(48), అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్లు (26), జిల్లా రిజిస్ట్రార్ (5). మొత్తం : 121. ఇవన్నీ గ్రూప్-1 పోస్టులే.
- **రవాణా శాఖ :** ఆర్టీవో : 4, సహాయ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు 113, జూనియర్ అసిస్టెంట్లు 36, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్స్ 63. మొత్తం:216
- **ఆర్థిక శాఖ:** అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్-40, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్-38. మొత్తం: 78
- **పంచాయతీరాజ్:** ఎంపీడీవో-121, జిల్లా పంచాయత్ ఆఫీసర్-5, మొత్తం :126.
- **సంక్షేమ శాఖ:** జిల్లా బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్-5, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి-6, జిల్లా ట్రైబల్ అధికారి-2, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి- 3: మొత్తం: 16
- **మున్సిపల్ శాఖ:** మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-2): 35, మొత్తం:35
- **కార్మిక శాఖ:** అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్-8, జిల్లా ఉపాధి అధికారి-2 మొత్తం :10
- **హోం శాఖ మొత్తం:** 17,096(పోలీస్ విభాగం): డీఎస్పీ 91, సివిల్ ఎస్సై 415, ఏఆర్ ఎస్సై 69, టీఎస్ఎస్‌పి ఎస్సై 23, సివిల్ కానిస్టేబుల్-4965, ఏఆర్ కానిస్టేబుల్ 4423, టీఎస్ఎస్‌పి కానిస్టేబుల్ 5,704, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) కానిస్టేబుల్ 390, ఎస్సైలు 12.
- **జైళ్ల శాఖ:** డిప్యూటీ సూపరింటెండెంట్ 2, డిప్యూటీ జైలర్ 8, వార్డర్ 136, మహిళా వార్డర్ 10. హోంశాఖలోని వివిధ విభాగాల్లో 261 జూనియర్ అసిస్టెంట్ పోస్టులున్నాయి.
- **వైద్య శాఖ:** ఎంపీహెచ్‌ఏ (ఫిమేల్) 1,785, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,228, స్టాఫ్ నర్సు 4,661, ట్యూటర్ 357, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 1,852,. వైద్యవిధాన పరిషత్‌లో 301. ఇవికాకుండా ఆయుష్, డీఎంఈ, డీహెచ్, ఐపీఎంలో వివిధ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1, 2 పోస్టులు భారీగా పెంపు



ఆంధ్రప్రదేశ్‌లో కూడా సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి నిరుద్యోగులకు తీపికబురు చెప్పారు. రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులకు సంబంధించి ఇప్పటికే జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించిన పోస్టుల కంటే ఎక్కువ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో రాష్ట్రంలో ఈ పోస్టులు బాగా పెరిగాయి. గతంలో ఈ కేటగిరీల కింద కేవలం 36 పోస్టులు మాత్రమే పేర్కొనగా ఇప్పుడు వాటి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో గ్రూప్-1లో 110, గ్రూప్-2లో 182 పోస్టులు. మొత్తం కలిపి 292 పోస్టులు వచ్చాయి. అలాగే, గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్లు, ఆర్టీఓ, సిటీఓ, డీఎస్పీ, డీఎఫ్ఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ వంటి పోస్టులు ఉండగా, గ్రూప్-2లో డిప్యూటీ తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్‌లు, ట్రెజరీ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ త్వరలో నోటిఫికేషన్లు జారీ చేయనుంది.

### గ్రూప్-1 పోస్టులు ఇవే....

| విభాగం | పోస్టులు |
|---|---|
| డిప్యూటీ కలెక్టర్లు | 10 |
| రోడ్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు(ఆర్టీఓ) | 07 |
| కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు (సీటీఓ) | 12 |
| జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు) | 06 |
| జిల్లా గిరిజన సంక్షేమ అధికారి | 01 |
| జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి | 01 |
| జిల్లా బీసీ సంక్షేమ అధికారి | 03 |
| డీఎస్పీ (సివిల్) | 13 |
| డీఎస్పీ (జైళ్లు / పురుషులు) | 02 |
| జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్ఓ) | 02 |
| అసిస్టెంట్ లేబర్ కమిషనర్ | 03 |
| మున్సిపల్ కమిషనర్ | 01 |
| మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 | 08 |
| డిప్యూటీ రిజిస్ట్రార్ (కోపరేటివ్ డిపార్ట్‌మెంట్) | 02 |
| లే సెక్రటరీ అండ్ ట్రెజరర్ గ్రేడ్-2 | 05 |
| ఏటీఓ / ఏఏఓ (ట్రెజనరీస్ డిపార్ట్‌మెంట్) | 08 |
| ఏఏఓ (డీఎస్ఏ) (స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్) | 04 |
| ఏఓ (డైరెక్టర్ అండ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) | 15 |
| ఎంపీడీఓ | 07 |
| మొత్తం | 110 |


### గ్రూప్-2 పోస్టులు

| విభాగం | పోస్టులు |
|---|---|
| డిప్యూటీ తహసీల్దార్ | 30 |
| సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్-2 | 16 |
| అసిస్టెంట్ రిజిస్ట్రార్, కోపరేటివ్ | 15 |
| మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 | 05 |
| ఏఎల్ఓ (లేబర్) | 10 |
| ఏఎస్ఓ (లా) | 02 |
| ఏఎస్ఓ (లేజిస్లేచర్) | 04 |
| ఏఎస్ఓ (సాధారణ పరిపాలన) | 50 |
| జేఏ (సీసీఎస్) | 05 |
| సీనియర్ అకౌంటెంట్ (ట్రెజరీ) | 10 |
| జూనియర్ అకౌంటెంట్ (ట్రెజరీ) | 20 |
| సీనియర్ అడిటర్ (స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్) | 05 |
| ఆడిటర్ (పే అండ్ అలవెన్స్ డిపార్ట్‌మెంట్) | 10 |
| మొత్తం | 182 |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# తెలంగాణ బడ్జెట్ : 2022-23

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ. 2,56,958.51 కోట్లతో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు 2022 మార్చి 7న శాసనసభలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 1.89 లక్షల కోట్లు, పెట్టుబడి వ్యయం రూ. 29,728 కోట్లుగా ప్రతిపాదించారు. శాసనమండలిలో బడ్జెట్‌ను రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రవేశపెట్టారు.

| తెలంగాణ బడ్జెట్ 2022-23 (రూ.కోట్లలో) | |
|---|---|
| మొత్తం బడ్జెట్ | 2,56,958 |
| రెవెన్యూ వ్యయం | 1,89,274 |
| పెట్టుబడి వ్యయం | 29,728 |
| ద్రవ్యలోటు | 52,167 |
| రెవెన్యూ మిగులు | 3,754 |

### బడ్జెట్ ముఖ్యాంశాలు

ప్రాధాన్య పథకాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ.. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని కార్యక్రమాలనూ కొనసాగించేలా తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించింది.

- 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1.77 లక్షల కుటుంబాలకు 'దళితబంధు' పథకం అమలుకు వీలుగా రూ. 17,700 కోట్లు కేటాయించింది.
- 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు సడలించిన వయోపరిమితి ఆధారంగా ఈ ఆర్థిక ఏడాది నుంచి కొత్త లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందజేయనున్నారు. దీని కోసం రూ. 11,728 కోట్లు నిధులను కేటాయించింది.
- 4 లక్షల మందికి సాయం అందించేలా బడ్జెట్‌లో రెండు పడకల గదుల(డబుల్ బెడ్రూమ్) ఇళ్ల నిర్మాణానికి రూ. 12 వేల కోట్లను ప్రతిపాదించారు. అందులో భాగంగానే సొంతంగా స్థలమున్న పేదలు కట్టుకునేందుకు రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్టు ప్రకటించారు.

**బడ్జెట్ సమగ్ర స్వరూపం (అంకెలు రూ.కోట్లలో)**

| అంశం | 2021-22 బడ్జెట్ అంచనా | 2021-22 సవరించిన అంచనా | 2022-23 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| రెవెన్యూ రాబడులు | **1,76,126** | **1,56,126** | **1,93,029** |
| కేంద్ర పన్నులవాటా | 13,990 | 13,990 | 18,394 |
| పన్ను ఆదాయం | 92,910 | 92,910 | 1,08,211 |
| పన్నేతర ఆదాయం | 30,557 | 20,557 | 25,421 |
| గ్రాంట్లు | 38,669 | 28,669 | 41,001 |
| పెట్టుబడులపై రాబడులు | **53,750** | **53,750** | **63,832** |
| మార్కెట్ రుణాలు | 47,500 | 47,500 | 53,970 |
| కేంద్ర రుణాలు | 200 | 200 | 4,102 |
| ఇతర రుణాలు | 1500 | 1500 | 1500 |
| డిపాజిట్లు తదితర | 4,500 | 4,500 | 4,200 |
| రుణాలు, అడ్వాన్సులు | 50 | 50 | 60 |
| మొత్తం రాబడులు | **2,29,876** | **2,09,876** | **2,56,961** |
| రెవెన్యూ వ్యయం | **1,69,383** | **1,51,731** | **1,89,274** |
| ఇందులో వడ్డీ చెల్లింపులు | 17,584 | 17,584 | 18,911 |
| పెట్టుబడి వ్యయం | **29,046** | **25,954** | **29,728** |
| రుణాలు | 23,256 | 23,256 | 26,253 |
| రుణాల తిరిగి చెల్లింపులు | 9,039 | 9,039 | 11,601 |
| మొత్తం వ్యయం | **2,30,725** | **2,09,982** | **2,56,958** |
| రెవెన్యూ మిగులు | 6,743 | 4,395 | 3,754 |
| ద్రవ్యలోటు | 45,509 | 44,766 | 52,167 |
| ప్రాథమిక లోటు | 27,925 | 27,181 | 33,255 |

www.ourstudycircle.in https://ourstudycircle.in



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

- ఈసారి విద్య, వైద్య రంగాలకూ బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారు. కొత్తగా ఎనిమిది వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.1,000 కోట్లను కేటాయించారు.
- మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మొదటి దశలో రూ.3 వేల కోట్లకుపైగా కేటాయించారు.
- 2022-23 బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లకుపైగా ప్రతిపాదించారు.
- రైతుబీమా తరహాలో చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు తొలిసారిగా రూ.5 లక్షల బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది.

## ప్రధాన రంగాలకు కేటాయింపుల వివరాలు

### వ్యవసాయ రంగానికి రూ.24,254 కోట్లు



2022-23 ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.24,254 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఏడాది 2013-14లో ఇక్కడ వ్యవసాయ రంగ వృద్ధిరేటు 4 శాతం కాగా 2019-20 నాటికి 29 శాతానికి పెరిగిందని వివరించింది.

### రైతుబంధుకు రూ.14,800 కోట్లు

రాష్ట్ర వ్యవసాయ రంగంలో అత్యంత ఎక్కువ నిధులు కేటాయించిన పథకం రైతుబంధు. దీనికి 2022-23 బడ్జెట్‌లో రూ.14,800 కోట్లు కేటాయించింది. ఇప్పటివరకు రైతుబంధు కింద ఎనిమిది విడతల్లో రూ.50,448 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. తద్వారా 63 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. 2021-22లో రూ.14,400 కోట్లు రైతుల ఖాతాల్లో వేయగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి మరో రూ.400 కోట్లు పెంచి కేటాయించారు.

### రుణమాఫీకి రూ.2,939.20 కోట్లు

వచ్చే 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.75 వేల లోపు ఉన్న పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇందుకోసం 2022-23 బడ్జెట్‌లో రైతు రుణమాఫీకి రూ.2,939.20 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత 2014-18 మధ్య తొలివిడతలో నాలుగు దఫాలుగా 35.32 లక్షల మంది రైతులకు చెందిన రూ.16,144 కోట్ల పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ దఫా రుణమాఫీలో భాగంగా ఇప్పటివరకు 5.12 లక్షల మంది రైతులకు సంబంధించిన రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. దీంతో రూ.50 వేలలోపు రుణాలు 2022 మార్చిలోపు మాఫీ అవుతాయి. 2018 డిసెంబరు 11 నాటికి బ్యాంకులకు రూ.75 వేలలోపు కట్టాల్సిన రైతుల రుణాల మాఫీకి 2022-23లో నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేసింది.

### రైతుబీమాకు రూ.1,466 కోట్లు

రైతుబీమా ప్రీమియం కోసం గతేడాది రూ.1,200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. ఈసారి 2022-23 బడ్జెట్‌లో రూ.1,488 కోట్లు కేటాయించింది. ఈ ఏడాది రైతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అదనపు కేటాయింపులు చేసింది. రైతు ఏ కారణంతోనైనా మరణిస్తే ఈ పథకం కింద అతని కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుంది. ఇప్పటివరకు వివిధ కారణాలతో మరణించిన సుమారు 75 వేల మంది రైతుల కుటుంబాలకు రూ. 3,775 కోట్ల సాయం అందజేసింది.

### ఆయిల్‌ఫామ్‌కు రూ.1,000 కోట్లు

రాష్ట్రంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, అనుకూల వాతావరణం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రెండున్నర లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని భావిస్తోంది. అందుకోసం బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించింది.

### ఉద్యానశాఖకు రూ.994.85 కోట్లు

ఉద్యానశాఖకు ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.994.85 కోట్లు కేటాయించింది. గతేడాదితో (రూ.242.30 కోట్లు) పోల్చితే రూ.752.55 కోట్లు అధికంగా కేటాయించింది. రైతులను వరి నుంచి మళ్లించి ఇతర పంటల సాగుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉద్యానశాఖకు కూడా అధిక కేటాయింపులు చేసింది.

### వ్యవసాయ రంగానికి సంబంధించి ఇతర కేటాయింపుల వివరాలు

- పశుసంవర్ధకశాఖకు రూ.2,768.68 కోట్లు కేటాయించగా.. అందులో రాయితీపై గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేసేందుకు రూ.1,000 కోట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఒక్కొక్కరికి 20 గొర్రెలు, ఒక పొట్టేలును యూనిట్‌గా పంపిణీ చేస్తారు. ఇందులో లబ్ధిదారుడి వాటా పోను ప్రభుత్వ వాటా కట్టేందుకు ఈ నిధులు వినియోగిస్తారు.
- వ్యవసాయ యాంత్రీకరణకు 2022-23 బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు.
- పంటల ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వం నేరుగా మద్దతు ధరకు రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ఉద్దేశించిన మార్కెట్ జోక్య నిధికి 2022-23 బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించారు.

### నీటిపారుదల శాఖకు రూ.22,675 కోట్లు



నీటి పారుదల శాఖకు కేటాయింపులకు 2022-23 బడ్జెట్‌లో నిర్వహణ పద్దు కింద రూ.13,397.84 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ.9,277.16 కోట్లు కలిపి మొత్తం రూ.22,675 కోట్లను కేటాయించింది. 2021-22 బడ్జెట్‌తో పోల్చుకుంటే రూ.5,744 కోట్ల మేర నిధులు పెరిగాయి. 2021-22లో ప్రగతి పద్దు కింద రూ.6,424.28 కోట్లు, నిర్వహణ పద్దు కింద రూ.10,506.58 కోట్లు కలిపి రూ.16,931 కోట్లు కేటాయించింది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల వేగం పెంచడం, ఇప్పటికే ఆయకట్టుకు నీళ్లివ్వడం ప్రారంభించిన వాటిని పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

- నీటి పారుదల శాఖ తాజా కేటాయింపులను విభాగాల వారీగా



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

పరిశీలిస్తే.. భారీ, మధ్యతరహా ప్రాజెక్టులకు రూ.21,401.08 కోట్లు, చిన్న నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.1,245.30 కోట్లు, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ (క్యాడ్)కు రూ.18.69 కోట్లు, వరద నియంత్రణ/కాల్వలకు రూ.10 కోట్ల చొప్పున కేటాయింపులు జరిగాయి.

- చిన్ననీటి వనరులకు కూడా అధిక ప్రాధాన్యమిచ్చి రూ.1,245 కోట్లు, మధ్యతరహా ప్రాజెక్టులకు రూ.283 కోట్లు కేటాయించింది. ఇందులో కోయిల్ సాగర్, మూసీ, లంకసాగర్,. పెద్దవాగు జగన్నాథపూర్, మోదికుంటవాగు, సుద్దవాగు, గొల్లవాగు, కుమురం భీం ప్రాజెక్టులకు కేటాయింపులు ఎక్కువగా ఉన్నాయి.
- కృష్ణా నదీ యాజమాన్యబోర్డుకు రూ.11.16 కోట్లు, గోదావరి బోర్డుకు రూ.8.75 కోట్లు కేటాయించింది.

**ప్రధాన ప్రాజెక్టులకు 2022-23లో కేటాయింపులు**

| ప్రాజెక్టు | కేటాయింపు (రూ.కోట్లలో) |
|---|---|
| కాళేశ్వరం ఎత్తిపోతల | 12,000 |
| పాలమూరు-రంగారెడ్డి | 2000 |
| సీతారామ ఎత్తిపోతల | 940 |
| దేవాదుల | 350 |
| వరదకాలువ (ఎల్లంపల్లి) | 220 |
| నాగార్జున సాగర్ | 170 |
| ఎస్ఎల్‌బీసీ | 180 |
| డిండి | 300 |
| ఎల్లంపల్లి | 350 |
| నెట్టెంపాడు | 120 |
| కల్వకుర్తి | 175 |
| భీమా ఎత్తిపోతల | 55 |
| కోయిల్‌సాగర్ | 45 |
| సి.ఇ. ఆదిలాబాద్ పరిధి | 320 |
| శ్రీశైలం ఎడమగట్టు కాలువ | 178.58 |
| శ్రీరామసాగర్ వరదకాలువ | 220 |
| నిజాంసాగర్ | 140 |
| లోయర్ పెన్‌గంగ | 277 |
| చిన్నతరహా నీటిపారుదల | 1,245 |
| మధ్యతరహా ప్రాజెక్టులు | 283 |

**వైద్య ఆరోగ్యశాఖకు రూ. 11,237 కోట్లు**



వైద్య,ఆరోగ్యశాఖకు 2021-22 బడ్జెట్‌లో రూ.6,295 కోట్లు కేటాయిస్తే.. 2022-23 బడ్జెట్‌లో రూ.11,237.33 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.4,942 కోట్లు అదనంగా కేటాయించారు. ప్రగతి పద్దును పరిశీలిస్తే.. గతేడాది కంటే మూడింతలు అధికంగా నిధులు పెరగడం విశేషం. ప్రగతి పద్దులో 2021-22లో ఆరోగ్యశాఖకు రూ.1,933.30 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది ఏకంగా రూ.5,743.02 కోట్లకు పెంచింది. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో పరిశీలిస్తే.. 2021-22 బడ్జెట్‌లో వైద్యశాఖకు 3.3 శాతం నిధులుండగా.. ఈ ఏడాది ఒక శాతం పెరిగి 4.3 శాతానికి చేరుకుంది. ప్రతి జిల్లాకో వైద్య కళాశాల లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు.



- ప్రభుత్వ వైద్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పనున్న వైద్య కళాశాలల కోసం రూ.1000 కోట్లను కేటాయించింది. ప్రతి జిల్లాకో వైద్య కళాశాల (మెడికల్ కాలేజీ)ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. తెలంగాణ ఏర్పడినప్పుడు 5 మెడికల్ కాలేజీలే ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడగానే మొదటి విడతగా మహబూబ్‌నగర్, నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేటలో కొత్త వైద్య కళాశాలలు ప్రారంభించింది. ప్రస్తుతం మరో 8 కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేసింది. మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డిల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. రాబోయే వైద్య విద్యా సంవత్సరం నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. ఇక రాబోయే రెండు సంవత్సరాల్లో మిగిలిన అన్ని జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 8 కళాశాలలను ఆసిఫాబాద్, భూపాలపల్లి, వికారాబాద్, సిరిసిల్ల, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఏర్పాటు చేస్తారు. 2023లో మిగతా జిల్లాలు.. మెదక్, మేడ్చల్, రంగారెడ్డి, ములుగు, వరంగల్, నారాయణపేట, గద్వాల, యాదాద్రిల్లో ఏర్పాటు చేయనుంది.
- కేసీఆర్ కిట్‌కు రూ.443 కోట్లు, ఆరోగ్యశ్రీ, ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్య పథకాలకు రూ.1,343 కోట్ల చొప్పున కేటాయించింది.
- హైదరాబాద్ నగరం నలుదిక్కులా.. అంటే గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, ఎర్రగడ్డలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కోసం రూ.1000 కోట్లు కేటాయించింది. ఒక్కో ఆసుపత్రిలో వెయ్యి పడకలు, నిమ్స్‌లో మరో రెండు వేల పడకలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో మొత్తం 3,489 పడకలు అందుబాటులోకి వస్తాయి.
- వరంగల్‌లో హెల్త్ సిటీని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరంగల్‌లో 24 అంతస్తులతో నెలకొల్పనున్న 2 వేల పడకల ఆసుపత్రిలో 35 సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ విభాగాలు అందుబాటులోకి వస్తాయి.
- జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 256 బస్తీ దవాఖానాల సంఖ్య 350కి పెంపు. రాష్ట్రవ్యాప్తంగా పురపాలికల్లోనూ మరో 60 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయనున్నారు.

**ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షలకు పెంపు**

- 2022-23 బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీకి రూ.1,343 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశ్రీ చికిత్సలో భాగంగా ప్రస్తుతం ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల వరకూ గరిష్ఠ పరిమితి ఉంది. దీన్ని రూ.5 లక్షలకు పెంచింది. గుండె, కాలేయం, బోన్ మ్యారో తదితర అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకూ చెల్లిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 22 మాతాశిశు సంరక్షణ కేంద్రాలను రూ.407 కోట్లతో నెలకొల్పింది. రాష్ట్రంలో 300 అమ్మఒడి వాహనాల ద్వారా గర్భిణులకు సేవలందిస్తోంది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

### ఆహార ఛార్జీల పెంపు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ, క్యాన్సర్ తదితర రోగులకు బలవర్ధక ఆహారం అందించేందుకు ఆహార ఛార్జీలను ఒక్కో పడకకు రూ.56 నుంచి రూ.112కు పెంచింది.
- సాధారణ రోగులకు ఒక్కో పడకకు రూ.40 నుంచి రూ.80కి పెంపు
- ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య ప్రమాణాల మెరుగు, కార్మికులకు వేతనాలు పెంపునకు ఒక్కో పడకకు రూ.5 వేల నుంచి రూ.7500కు పెంపు. ఇందుకు రూ.338 కోట్లను ఖర్చు చేస్తుంది.

### విద్యారంగానికి రూ.16,043 కోట్లు



2022-23 బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.16,043 కోట్లు కేటాయించారు. ఇందులో ఉన్నత విద్యకు రూ.2,357.72 కోట్లు కేటాయించారు. పాఠశాల విద్యకు 13,725.97 కోట్లు కేటాయించారు.

### మన ఊరు-మన బడికి రూ.7,289 కోట్లు

ప్రభుత్వ స్కూళ్ళను ఆధునీకరించడాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, తాజా బడ్జెట్ కేటాయింపుల్లో దీనికి ప్రాధాన్యమిచ్చింది. మన ఊరు-మన బడి, మన బస్తీ- మన బడి పేరుతో చేపట్టే ఈ కార్యక్రమానికి రూ.7,289 కోట్లు కేటాయించారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నది. మొదటి దశలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని 9123 పాఠశాలల్లో రూ.3497 కోట్లతో కార్యాచరణ ప్రారంభించింది. పట్టణాల్లో మన బస్తీ-మన బడి అనే పేరుతో దీనిని అమలు చేస్తున్నారు. పథకంలో భాగంగా పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇందులో డిజిటల్ విద్య అమలు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, ఫర్నీచర్, పాఠశాలలకు మరమ్మతులు, రంగులు వేయడం, గ్రీన్ చాక్‌బోర్డులు, ప్రహరీ గోడల నిర్మాణం, కిచెన్ షెడ్డులు, అదనపు తరగతుల నిర్మాణం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు, నీటి సౌకర్యంతో కూడిన మరుగుదొడ్లను నిర్మించనున్నారు.

### సంక్షేమ శాఖలకు కేటాయింపులు

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు 2022-23 బడ్జెట్‌లో ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు కలిపి ప్రభుత్వం రూ.31,466.53 కోట్లు కేటాయించింది.

- వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 2022-23 బడ్జెట్‌లో రూ.5,697.55 కోట్లను ప్రభుత్వం కేటాయించింది.
- ఎస్సీ అభివృద్ధి శాఖకు 2022-23 బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు భారీగా కేటాయించింది. రూ.20,624.88 కోట్లు ప్రతిపాదించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే పద్దు రూ.15,036.91 కోట్లు పెరిగింది. దళితబంధు పథకానికి ఏకంగా రూ.17,700 కోట్లు ప్రకటించడంతో బడ్జెట్ అమాంతం పెరిగింది.
- గిరిజన సంక్షేమానికి 2022-23 బడ్జెట్‌లో రూ.3,415.41 కోట్లను కేటాయించింది. ఈ పద్దు గత బడ్జెట్‌తో పోలిస్తే 359.29 కోట్లు పెరిగింది.
- మైనార్టీ సంక్షేమ శాఖకు గత బడ్జెట్ కన్నా రూ.122.32 కోట్లు ఎక్కువగా రూ.1,728.71 కోట్లను ప్రకటించింది.

### ఎస్సీ గురుకులాలకు రూ.1063.79 కోట్లు, గిరిజన గురుకులాలకు రూ.492.74 కోట్లు

- 2022-23 బడ్జెట్‌లో ఎస్సీ గురుకులాలకు రూ.1063.79 కోట్లు, గిరిజన గురుకులాలకు రూ.492.74 కోట్లు కేటాయించింది. సంక్షేమ శాఖల్లో అత్యధికంగా 281 గురుకుల విద్యాలయాలున్న బీసీ సొసైటీకి నిధులు స్వల్పంగా పెంచి రూ.330 కోట్లు కేటాయించింది. మైనార్టీ సొసైటీలో 204 గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలుగా మారాయి. అయినా, ఈ సొసైటీకి రూ.222.92 కోట్లు కేటాయించింది.

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ బోధన ఫీజులు, ఉపకారవేతనాలకు రూ.2,539.33 కోట్లు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకారవేతనాల కోసం ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.2,539.33 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద ఏటా 13.5 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. బీసీ సంక్షేమ శాఖ నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో బడ్జెట్‌లో నిధులు పెంచారు.

### 'దళిత బంధు'పథకానికి రూ.17,700 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'దళిత బంధు' పథకానికి 2022-23 బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో హుజూరాబాద్ మినహా ఇతర నియోజక వర్గాల్లో ఒక్కోచోట 1500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 1.77 లక్షల దళిత కుటుంబాలకు లబ్ధి జరగనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మందికి లబ్ధి చేకూరుస్తామని ప్రకటించింది. పథకం కింద.. ఎలాంటి పూచీకత్తు అవసరం లేకుండా, ఇష్టమైన పని ఎంపిక చేసుకుని



ఉపాధి పొందేందుకు ప్రభుత్వం గ్రాంటు రూపంలో రూ.10 లక్షలు ఇస్తోంది. హుజూరాబాద్ నియోజక వర్గం, వాసాలమర్రి గ్రామం, నాలుగు ప్రయోగాత్మక మండలాలు, రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి వంద మంది చొప్పున ఇప్పటికే దాదాపు 35 వేల దళిత కుటుంబాలు ఎంపికయ్యాయి. హుజూరాబాద్, వాసాలమర్రి లబ్ధిదారులకు యూనిట్లు మంజూరవుతు న్నాయి. దళిత బంధు పథకానికి భారీగా నిధులు కేటాయించడంతో ఎస్సీ ఎస్‌డీఎఫ్‌లోనూ భారీ పెరుగుదల నమోదైంది.



Downloaded From : www.ourstudycircle.in

### ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రత్యేక అభివృద్ధి నిధికి రూ.47,350.37 కోట్లు

దళిత, గిరిజనుల ప్రత్యేక అభివృద్ధి నిధికి రాష్ట్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసింది. ఏటా ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నా. తాజాగా 2022-23 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక అభివృద్ధి నిధి(SDF) కింద కేటాయింపుల్ని ప్రభుత్వం భారీగా పెంచింది. మొత్తంగా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి(SDF) కి రూ.47,350.37 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. ఇందులో ఎస్సీ ఎస్‌డీఎఫ్ కింద రూ.33,937.75 కోట్లు, ఎస్టీ ఎస్‌డీఎఫ్ కింద రూ.13,412.62 కోట్లు చూపారు. గత బడ్జెట్‌లో ఈ నిధికి రూ.33,610.06 కోట్లు కేటాయించగా,. ఈసారి అంతకన్నా రూ.13,740.31 కోట్లు పెరిగాయి. ఈ ఫండ్‌కు కేటాయించిన నిధులను సంబంధిత సంక్షేమ శాఖలతోపాటు 42 ప్రధాన ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలకు ఖర్చు చేస్తారు.

### విదేశీవిద్య పథకం అమల్లో మైనార్టీలకు రూ.100 కోట్లు

- విదేశీవిద్య పథకం అమల్లో మైనార్టీ సంక్షేమశాఖకు 2022-23 బడ్జెట్‌లో ప్రాధాన్యం లభించింది. ఈ పథకం కింద మైనార్టీలకు రూ.100 కోట్లు, బీసీలకు రూ.66 కోట్లు, ఎస్సీలకు రూ.45 కోట్లు, ఎస్టీలకు రూ.10 కోట్లు కేటాయించారు.

### బీసీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు

- 2021-22 బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు చొప్పున ప్రభుత్వం కేటాయించింది. తాజా బడ్జెట్‌లో ఒక్కో కార్పొరేషన్‌కు రూ.300 కోట్లు చొప్పున ప్రకటించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే రూ.400 కోట్లు కోతపడింది. ఫెడరేషన్లకు గత బడ్జెట్‌లో రిక్త హస్తం చూపినా తాజా బడ్జెట్‌లో 12 ఫెడరేషన్లకు సింగిల్ డిజిట్‌లో నిధులు కేటాయించింది.



### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.29,586 కోట్లు

2022-23 బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.29,586.06 కోట్లు ప్రతిపాదించారు.

- పల్లె ప్రగతిలో భాగంగా చేపట్టే వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు బడ్జెట్‌లో రూ.3,330 కోట్లు ప్రతిపాదించారు.
- గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనంతో పాటు అన్నిరకాల మౌలిక వసతులను కల్పించడానికి ప్రభుత్వం 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరణతోపాటు వ్యర్థాల నిర్వహణ కోసం ప్రతి ఊరికి ఒక దంపుయార్డును ఏర్పాటు చేసింది, పారిశుద్ధ్య నిర్వహణకు 12769 ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. రూ.330 కోట్లతో కొత్త విద్యుత్ స్తంభాలను అమర్చడంతో పాటు ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసింది. అన్ని గ్రామాల్లో వైకుంఠ ధామాలను నిర్మించి, వాటి నిర్వహణకు ప్రతి నెల రూ.227.5 కోట్లు విడుదల చేస్తున్నది.

### ఆసరా పింఛన్ల కోసం రూ.11,728 కోట్లు

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల 2022-23 బడ్జెట్‌లో అత్యధికంగా ఆసరా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ.11,728 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం వివిధ కేటగిరీల కింద 38.41 లక్షల మంది లబ్ధిదారులు ఆసరా పింఛన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, నేత, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.3,016 చొప్పున ఇస్తున్నారు.

### ఎస్టీ పంచాయతీ భవనాలకు రూ.600 కోట్లు

- గిరిజన, ఆదివాసీ గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణం కోసం ఒక్కొక్క పంచాయతీకి రూ.25 లక్షల చొప్పున మొత్తం రూ.600 కోట్లను కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఎస్టీ నివాస ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం కోసం ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి(ఎస్‌డీఎఫ్) నుంచి రూ.1,000 కోట్లు ప్రతిపాదించింది.

### మండల పరిషత్, గ్రామపంచాయతీలకు కేటాయింపులు

- మండల పరిషత్‌లకు రూ.500 కోట్ల గ్రాంట్లు, గ్రామ పంచాయతీలకు నెలకు రూ.227.50 కోట్లు చొప్పున ఇచ్చేలా 2022-23 బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. పంచాయతీలకు రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి రూ.1,054.07 కోట్లు ఇచ్చింది.

### స్వయం సహాయక బృందాలకు రూ.1,250 కోట్లు

- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చేందుకు కేటాయించే నిధుల్ని తగ్గించింది. 2021-22లో రూ.2,500 కోట్లు కేటాయించగా, 2022-23 బడ్జెట్‌లో రూ.1,250 కోట్లకు పరిమితం చేసింది.

### పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.10,590 కోట్లు

రాష్ట్రంలో నగరాలు, పట్టణాలకు గత ఏడాదితో పోల్చితే 2022-23 బడ్జెట్‌లో రూ.1,276 కోట్ల మేర నిధులు తగ్గాయి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.10,590.91 కోట్లు కేటాయించారు. మున్సిపాలిటీల్లో వడ్డీలేని రుణాల కోసం రూ.375 కోట్లు ఇచ్చారు. ఆర్థిక సంఘం నిధుల కింద రూ.750 కోట్లు పేర్కొన్నారు. హెచ్ఎండీఏకు రూ.200 కోట్లు, జలమండలి పరిధిలో ఉచిత తాగునీటి పథకానికి రూ.300 కోట్లు ప్రతిపాదించారు.

### రహదారులకు రూ.8,327 కోట్లు




2022-23 బడ్జెట్‌లో రహదారులకు రూ.8,327 కోట్లు కేటాయించింది. 2021-22తో పోల్చిస్తే మాత్రం రూ.461 కోట్లు తగ్గించింది. ఈసారి రహదారులు, వంతెన లకు భారీగా రూ.4,140 కోట్లను కేటాయించింది. కృష్ణా, గోదావరి నదులపై భారీ వంతెనలను నిర్మించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న కల్వర్టులు, చిన్న వంతెనలు పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.



Downloaded From : www.ourstudycircle.in

- భవనాల కోసం రూ.900 కోట్లు కేటాయించగా.. అందులో నూతన సచివాలయానికి రూ.400 కోట్లు ప్రత్యేకించారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాన్ని అనుసంధానం చేసే రహదారులు పూర్తి చేసేందుకు రూ.400 కోట్లు కేటాయించారు.

### పారిశ్రామిక రంగానికి రూ.3,496 కోట్లు



రాష్ట్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి తగిన ప్రాధాన్యతనిచ్చింది. ఈ క్రమంలో రూ.3,496 కోట్లను కేటాయించింది. 2021-22 బడ్జెట్‌లో కేటాయించిన రూ. 3,077 కోట్ల కంటే ఇది రూ.419 కోట్లు ఎక్కువ. అలాగే పారిశ్రామిక రాయితీలు, ప్రోత్సాహకాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ.. రూ.2,519 కోట్ల(2021-22లో రూ.2,000 కోట్లు)ను ఆ పద్దుకే కేటాయించింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పారిశ్రామిక రాయితీలకు ఇంత పెద్దమొత్తం కేటాయింపులు ఇదే ప్రథమం. వీటిలో ప్రధానంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.2,142 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ.190 కోట్లు, చిన్న, ఆహారశుద్ధి పరిశ్రమలకు పావలా వడ్డీ కింద రూ. 187 కోట్లు ఉన్నాయి. ఇంకా ఐటీ అభివృద్ధికి రూ.360 కోట్లు, గనులకు రూ.120 కోట్లు, నిమ్జ్ భూసేకరణకు రూ.30 కోట్లు, హస్తకళల అభివృద్ధికి రూ.9.60 కోట్లు, రామగుండంలోని ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ వాటా నిధికి రూ.10 కోట్లు, పారిశ్రామిక సమూహాల అభివృద్ధికి రూ.10 కోట్లు, హైదరాబాద్ పరిశోధనలు, ఆవిష్కరణల మండలికి రూ.రెండు కోట్లు చూపింది.

### ఐటీ శాఖకు రూ.360 కోట్లు



- ఐటీ శాఖకు 2022-23 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.360 కోట్లు కేటాయించింది. గత ఏడాదితో పోల్చితే నిధుల్లో పెరుగుదల లేదు. ఐటీ మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.150 కోట్లు ఇచ్చింది. నైపుణ్య శిక్షణ కోసం టాస్క్‌కు రూ.16 కోట్లు, సాఫ్ట్ నెట్‌కు రూ.18.5 కోట్లు కేటాయించింది. విహబ్‌కు రూ.7 కోట్లు ఇచ్చింది. టీఫైబర్ ప్రాజెక్టు నిర్వహణ కోసం నిధుల్ని రూ.7 కోట్లకు పరిమితం చేసింది. టీ-హబ్ ఫౌండేషన్‌కు రూ.2 కోట్లు చూపించింది.

### ఇంధనశాఖకు రూ.12,198 కోట్లు

ఇంధనశాఖకు మొత్తం 2022-23 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.12,198 కోట్లు కేటాయించింది. ఇందులో వ్యవసాయానికి, ఇతర వర్గాలకు ఉచితంగా లేదా తక్కువ ఛార్జీలకు కరెంటు సరఫరా కోసం రాయితీ కింద 'విద్యుత్ పంపిణీ సంస్థ'(డిస్కం)లకు రూ.10,500 కోట్లను ఇవ్వనుంది.

### చేనేత, జౌళి రంగానికి రూ.467 కోట్లు

చేనేత, జౌళి రంగానికి 2022-23 బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం రూ.467 కోట్లను కేటాయించింది. గత బడ్జెట్‌లో కేటాయింపులు రూ.341 కోట్లు కాగా... ఈసారి రూ.106 కోట్లను పెంచింది. వీటిలో బతుకమ్మ చీరలకు రూ.400 కోట్లను చూపింది. మిగిలిన పద్దుల్లో చేనేత, మరమగ్గాల కార్మికుల ప్రోత్సాహకాలకు రూ.3.14 కోట్లు, మరమగ్గాల కార్మికులకు ఆర్థికసాయం కింద రూ. 1.97 కోట్లను పేర్కొంది.

### బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.177 కోట్లు

బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.177 కోట్లు కేటాయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ధూప దీప నైవేద్యం పథకం కింద మరో 1,736 ఆలయాలను చేర్చనుంది. అర్చకులు, ఇతర సిబ్బందికి ప్రతి నెలా నిర్దేశిత తేదీలోగా జీతాలు చెల్లించేందుకు రూ.138 కోట్లు గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూపంలో అందజేస్తుంది.

### మెట్రో రైలు ప్రాజెక్టులకు రూ.2,377 కోట్లు



2022-23 బడ్జెట్‌లో మెట్రో రైలు ప్రాజెక్టులకు రూ.2,377 కోట్లు కేటాయించారు. గత పదేళ్లలో ఇంత భారీమొత్తంలో నిధులను ప్రతిపాదించడం ఇదే మొదటిసారి. ఏటా రూ.200-500 కోట్లనే కేటాయించేవారు. 2021-22 బడ్జెట్‌లో రూ.1,000 కోట్లను ప్రతిపాదించినా.. రూ.200 కోట్లకు మించి మంజూరు చేయలేదు. 2022-23 బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లతో పాటు అదనంగా పాతబస్తీ మెట్రోకు రూ.500 కోట్లు, రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రతిపాదిత 31 కి.మీ. ఎక్స్‌ప్రెస్ మెట్రోకు రూ.377.35 కోట్లుగా కేటాయించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు మిగిలిపోయిన 5.5 కి.మీ. మెట్రో మార్గాన్ని పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం మరోసారి ప్రకటించింది.

### ప్రాంతీయ రింగు రోడ్డుకు 500 కోట్లు



హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్‌కు అదనంగా ప్రాంతీయ రింగు రోడ్డు (రీజనల్ రింగ్ రోడ్-)(ఆర్ఆర్ఆర్)ను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు జిల్లాల నుంచి హైదరాబాద్‌కు మెరుగైన రవాణా సౌకర్యం ఈ రింగ్ రోడ్ ద్వారా కలుగుతుందన్నారు. ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్‌కు 30 కిలోమీటర్ల అవతల 340 కిలోమీటర్ల పొడవున రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం కానున్నదన్నారు. ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు రూ.500 కోట్లను 2022-23 బడ్జెట్‌లో కేటాయించారు. 340 కిలోమీటర్ల మేర రెండు దశల్లో నిర్మించనున్న ఈ రహదారికి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో రూ.750 కోట్లను కేటాయించింది. 4,760 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంది. ఇందు కోసం రూ.2,120 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## 2022-23 బడ్జెట్‌లో కొత్త పథకాలు.. కార్యక్రమాలు..

### స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు



రెండు పడక గదుల(డబుల్ బెడ్ రూమ్) ఇళ్ల నిర్మాణ కొత్త పథకానికి ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు ప్రతిపాదించింది. ఇప్పటికే మంజూరై నిర్మాణంలో ఉన్న వాటికి మరో రూ.3,650 కోట్లు ఇస్తామని తెలిపింది. ఇప్పటివరకు ప్రభుత్వమే గుర్తించిన స్థలాల్లో అపార్ట్‌మెంటుల తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇకపై ఆ తరహా ఇళ్లకు బదులు, లబ్ధిదారులే వారికున్న సొంత స్థలాల్లో వ్యక్తిగత ఇళ్లుగా నిర్మించుకునే వెసులుబాటు అందుబాటులోకి వస్తోంది. సొంత స్థలం ఉంటే ఒక్కో ఇంటికి రూ.మూడు లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు 2022-23 బడ్జెట్‌లో ప్రతిపాదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మందికి కొత్త పథకం ద్వారా ఆర్థిక సాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### లక్ష మంది భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు

రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల కోసం 2022-23 బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. తొలి విడతగా లక్ష మందికి రాయితీపై మోటారు సైకిళ్లను అందిస్తామని పేర్కొంది. ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం త్వరలోనే ప్రకటిస్తుందని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 60 ఏళ్లలోపు భవన నిర్మాణ కార్మికులు 21.46 లక్షల మంది ఉన్నారు. వీరిలో 12.68 లక్షల మంది ఏటా తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకుంటున్నారు.

### 57 ఏళ్లకే ఆసరా పింఛన్లు

వృద్ధాప్య ఫింఛన్ల మంజూరు కోసం విధించిన వయోపరిమితిని ప్రభుత్వం 65 ఏళ్లనుంచి 57 ఏళ్లకు తగ్గించింది. వృద్ధాప్య పింఛన్ల కోసం 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించిన వయో పరిమితిని 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని.. ఆసరా పింఛన్ల కోసం రూ.11,728 కోట్లు ఇస్తున్నామని మంత్రి హరీశ్‌రావు బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు సడలించిన వయోపరిమితి ఆధారంగా ఈ ఆర్థిక ఏడాది నుంచి కొత్త లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు అందజేయనున్నారు.

### చేనేత కార్మికుల కోసం కొత్త బీమా పథకం



రాష్ట్రంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది ఉపాధి పొందుతున్న చేనేత రంగంలోని కార్మికుల కోసం కొత్త బీమా పథకాన్ని ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో ప్రకటించింది. ప్రస్తుతం రైతులకు కల్పిస్తున్న 'రైతు బీమా' మాదిరి చేనేత కార్మికుల కోసం బీమాను తీసుకొచ్చింది. ఈ ప్రకారం ఎవరైనా చేనేత కార్మికులు ఏ రకంగా మరణించినా వారి కుటుంబాలకు రూ.అయిదు లక్షల పరిహారం అందుతుంది. ఈ పథకానికి ప్రీమియం కింద రూ.50 లక్షలను ప్రభుత్వం కేటాయించింది.

### గీత కార్మికుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక పథకం



రాష్ట్రంలోని గీత కార్మికుల సంక్షేమం కోసం రూ. 100 కోట్లతో ప్రత్యేక పథకాన్ని ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోతున్నదని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు. తాటిచెట్ల పైనుంచి పడి మరణించిన లేదా అంగవైకల్యం పొందిన గీత కార్మికుల కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు ఈ నిధులు కేటాయిస్తారా? మరేదైనా కొత్త పథకం అమలు చేస్తారా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

### తొలి మహిళా విశ్వవిద్యాలయం

- రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా విశ్వ విద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో తొలి మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటుకు రూ.100 కోట్లు నిధులను కేటాయించింది.
- రాష్ట్రంలో కొత్తగా అటవీ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ఈ బడ్జెట్‌లో వంద కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది.

### మహిళలకు 'కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్' పథకం



రాష్ట్రంలో బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వం 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్' పథకాన్ని ప్రవేశ పెట్టనుంది. రక్తహీనత అధికంగా ఉన్నట్లు గుర్తించిన ఆసిఫాబాద్, కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, వికారాబాద్, ములుగు, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పౌష్టికాహార కిట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో పేర్కొంది. ఈ పథకం కింద ఏటా 1.25 లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందనున్నారు.

### బాలికా ఆరోగ్య రక్ష పథకం




రాష్ట్రంలో బాలికా ఆరోగ్య రక్ష పథకాన్ని వచ్చే విద్యాసంవత్సరం(2022-23) నుంచి పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఏడో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు నిత్యం అవసరమైన ఆరోగ్య, పరిశుభ్రత కిట్ అందజేస్తుంది. 2018-19లో పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా.. రెండేళ్లపాటు అమలైంది. ఒక్కో ఏడాది కిట్ల సరఫరాకు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసింది. 2020-21, 2021-22 సంవత్సరాల్లో అమలు చేయలేదు. తాజాగా బాలికా ఆరోగ్య రక్షను అమలు చేస్తామని ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో ప్రకటించింది. గతంలో ఒక్కో కిట్‌లో 13 రకాల ఉత్పత్తులున్నాయి. ఏడాదిలో నాలుగుసార్లు కిట్‌లను ఇచ్చారు. అప్పట్లో 4 కిట్లకు రూ.1600 ఖర్చు చేసింది. ప్రస్తుతం బాలికల సంఖ్య 7 లక్షల వరకు ఉంటుందని అంచనా. అంటే సుమారు రూ.120 కోట్లు ఖర్చవుతుంది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2022-23

2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 2,56,256.56 కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మార్చి 11న శాసనసభలో ప్రవేశపెట్టారు. దీనిలో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,08,261 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.47,996 కోట్లు, రెవెన్యూ లోటు అంచనా రూ.17,036 కోట్లు, ద్రవ్యలోటు రూ.48,724 కోట్లుగా పేర్కొన్నారు.

| ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ 2022-23 అంచనాలు(రూ.కోట్లలో) | |
|---|---|
| మొత్తం బడ్జెట్ | 2,56,256 |
| రెవెన్యూ వ్యయం | 2,08,261 |
| మూలధన వ్యయం | 47,996 |
| రెవెన్యూలోటు | 17,036 |
| ద్రవ్యలోటు | 48,724 |

## రెవెన్యూ వ్యయం రూ.2,08,261 కోట్లు

రూ.2,56,256.56 కోట్ల 2022-23 వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,08,261 కోట్లు, మూలధన వ్యయం రూ.30,679.57 కోట్లు, మరో రూ.16,270.18 కోట్లు క్యాపిటల్ డిస్‌బర్స్‌మెంట్ (మూల ధన పంపిణీ) ఉంటుందని అంచనా వేశారు. రెవెన్యూలోటు రూ.17,036.15 కోట్లు, ద్రవ్యలోటు రూ.48,724.11 కోట్లు ఉంటుందని అంచనా. రెవెన్యూ రాబడి రూ.1,91,225.11 కోట్లు ఉంటుందని, ఇందులో కేంద్ర పన్నుల వాటా రూపంలో రూ.33,050.00 కోట్లు, పన్ను ఆదాయం రూ.91,049.61 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.11,092.50 కోట్లు, గ్రాంట్లు రూపంలో రూ.56,033.00 కోట్లు ఉంటుందని బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ఆదాయం పెరుగుతుండటంతో పాటు అప్పులు తగ్గుతుండటంతో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం తగ్గుతూ వస్తోంది. 2020-21 ఆర్థిక ఏడాదిలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పులు 35.53% ఉండగా, 2021-22లో సవరించిన అంచనాల్లో అది 32.51 శాతానికి తగ్గింది. అలాగే 2022-23 ఆర్థిక ఏడాదిలో 32.79% ఉంటుందని అంచనా.

2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.2,56,256 కోట్ల అంచనా వ్యయంతో శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రసంగిస్తూ ...ఏ ఏ రంగాలకు ఏ ఏ వర్గాలకు ఏ ఏ పథకాలకు ఎన్ని నిధులు కేటాయించారో వివరించారు. కరోనా వంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ సుస్థిరాభివృద్ధిని సాధించే దిశగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. మానవ సామర్థ్యం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధికి మద్దతు, సామాజిక భద్రత లక్ష్యాలను నవరత్నాలతో ఏకీకరణ చేయడం ద్వారా లక్ష్యాలను చేరుకుంటున్నట్లు తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ఈ నాలుగు స్తంభాలు కీలకం అని పేర్కొన్నారు. నాడు-నేడు, జగనన్న అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ వైద్యశాలలు, వైద్య కళాశాలలు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో మానవ సామర్థ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు..

లక్ష్య సాధనకు ఇంజన్‌లా పనిచేస్తున్న ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, సామాజిక భద్రత అంశాలకు 2022-23 బడ్జెట్ సమ ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు 2022-23 బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారు. నాణ్యమైన విద్య అందించి మానవ సామర్థ్యాల అభివృద్ధిని సాకారం చేయాలనే లక్ష్యంతో విద్యా రంగానికి కేటాయింపులు చేశారు. నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

### 2022-23 బడ్జెట్ సమగ్ర స్వరూపం

| వివరాలు | బడ్జెట్ అంచనా 2021-22 | సవరించిన అంచనా 2021-22 | బడ్జెట్ అంచనా 2022-23 |
|---|---|---|---|
| I. ప్రారంభ నిల్వ | 153.86 | -64.98 | 1,824.28 |
| II. రెవెన్యూ వసూళ్లు | 1,77,196.48 | 1,54,272.70 | 1,91,225.11 |
| 1. కేంద్ర పన్నుల్లో వాటా | 26,935.32 | 31,499.31 | 33,050.00 |
| 2. పన్ను ఆదాయం | 85,280.53 | 73,689.77 | 91,049.61 |
| 3. పన్నేతర ఆదాయం | 7,050.01 | 5,451.20 | 11,092.50 |
| 4. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ | 57,930.62 | 43,632.42 | 56,033.00 |
| III. మూలధన వసూళ్లు | 52,582.79 | 55,723.12 | 65,031.45 |
| 5. ఓపెన్ మార్కెట్ రుణాలు | 44,525.42 | 46,443.00 | 55,000.00 |
| 6. ఫ్లోటింగ్ రుణాలు (స్థూల) | 1,500.00 | 2,416.00 | 2,416.00 |
| 7. కేంద్రం నుంచి రుణాలు | 2,000.00 | 3,976.00 | 5,000.00 |
| 8. ఇతర రుణాలు | 2,500.00 | 1,600.00 | 2,400.00 |
| 9. డిపాటిట్ లావాదేవీలు (నికర) | 2,007.21 | 237.01 | 178.29 |
| 10. రుణాలు, అడ్వాన్సులు | 50.16 | 1,051.12 | 37.16 |
| 11. ఇతర వసూళ్లు | ------ | ------ | ------ |
| 12. కంటింజెన్సీ నిధి (నికర) | ------ | ------ | ------ |
| IV. మొత్తం వసూళ్లు (I + III) | 2,29,779.27 | 2,09,995.83 | 2,56,256,56 |
| V. రెవెన్యూ వ్యయం | 1,82,196.54 | 1,73,817.84 | 2,08,261.26 |
| 13. వీటిలో వడ్డీ చెల్లింపులు | 22,740.27 | 21,996.71 | 21,340.16 |
| VI. మూలధన వ్యయం | 31,198.38 | 18,529.42 | 30,679.57 |
| VII. రుణాలు అడ్వాన్సులు | 881.51 | 1,200.58 | 1,045.55 |
| VIII. మూలధన చెల్లింపులు (14-18) | 15,502.85 | 14,568.74 | 16,270.18 |
| 14. ఫ్లోటింగ్ రుణాలు | ------ | ------ | ------ |
| 15. ప్రభుత్వ రుణాల తిరిగి చెల్లింపు | 10,359.60 | 10,923.22 | 11,684.00 |
| 16. కేంద్రం నుంచి రుణాలు | 1,372.80 | 1,388.68 | 1,931.44 |
| 17. ఇతర రుణాలు | 3,770.45 | 2246.84 | 2,654.74 |
| 18. వడ్డీ సెటిల్మెంటు | ------ | ------ | ------ |
| IX. మొత్తం వ్యయం | 2,29,779.27 | 2,08,106.57 | 2,56.256.56 |
| X. మొత్తం లావాదేవీలు (IV - IX) | ------ | 1,889.26 | ------ |
| XI. ముగింపు నిల్వ (I + X) | 153.86 | 1,824.28 | 1,824.28 |
| XII. రెవెన్యూ లోటు లేదా మిగులు (II - V) | -5,000.05 | -19,545.13 | -17,036.15 |
| XIII. ద్రవ్యలోటు (XII - VI - VII + 10) | -37,029.78 | -38,224.02 | -48,724.11 |
| XIV. ప్రాథమిక లోటు(-) (XIII - 13) | -14,289.51 | -16,227.30 | -27,383.96 |



### సంక్షేమ పథకాల అమలు కోసం కేటాయింపులు

| పథకం | కేటాయింపు (రూ.కోట్లలో) |
|---|---|
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 18,000 |
| వైఎస్సార్ రైతు భరోసా | 3,900 |
| జగనన్న విద్యా దీవెన | 2,500 |
| జగనన్న వసతి దీవెన | 2,083 |
| వైఎస్సార్-పీఎం ఫసల్ బీమా యోజన | 1,802 |
| వైఎస్సార్ స్వయంసహకార సంఘాల(గ్రామీణ) ఉచిత వడ్డీరహిత రుణాలు | 600 |
| వైఎస్సార్ స్వయం సహకార సంఘాల(అర్బన్) ఉచిత వడ్డీరహిత రుణాలు | 200 |
| వైఎస్సార్ వడ్డీ రహిత రైతు రుణాలు | 500 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 500 |
| వైఎస్సార్ జగనన్న చేదోడు | 300 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 260 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 199 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 120 |
| మత్స్యకారుల డీజిల్ సబ్సిడీ | 50 |
| రైతుల ఎక్స్‌గ్రేషియా | 20 |
| లా నేస్తం | 15 |
| జగనన్న తోడు | 25 |
| ఈబీసీ నేస్తం | 590 |
| వైఎస్సార్ ఆసరా | 6,400 |
| వైఎస్సార్ చేయూత | 4,235 |
| అమ్మ ఒడి | 6,500 |

- విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు 2022-23 బడ్జెట్‌లో కేటాయింపులు భారీగా పెంచారు. వైద్య, ఆరోగ్య రంగంలో నాడు-నేడు కింద మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇచ్చారు. విద్యా రంగానికి రూ.30,077.20 కోట్లు కేటాయించారు. ఈ రంగంలో నాడు-నేడు కోసం రూ.3,500 కోట్లు కేటాయించారు. ఆరోగ్య రంగానికి రూ.15,384.26 కోట్లు కేటాయించారు. ఇందులో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌కు రూ.2,600 కోట్లు, ఆస్పత్రుల్లో నాడు-నేడు కోసం రూ.2,848.00 కోట్లు కేటాయించారు.
- రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఆ రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కలిపి వ్యవసాయ ప్రత్యేక 2022-23 బడ్జెట్‌లో రూ.43,052 కోట్లు కేటాయించారు. రైతుల సంక్షేమానికి పలు కేటాయింపులు చేశారు. వైఎస్సార్ రైతు భరోసా కోసం రూ.3,900 కోట్లు, వైఎస్సార్ ఉచిత పంటల బీమా కోసం రూ.1,802.04 కోట్లు కేటాయించారు. రైతులకు సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.500 కోట్లు కేటాయించారు.
- అన్ని రకాల సంక్షేమ పెన్షన్లకు 2022-23 బడ్జెట్‌లో భారీ కేటాయింపులు దక్కాయి. వైఎస్సార్ పెన్షన్ కానుక కింద బడ్జెట్‌లో రూ.18,000 కోట్లు కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.11,482.37 కోట్లు



Downloaded From : www.ourstudycircle.in

కేటాయించారు. పేదల గృహాల నిర్మాణాల కోసం రూ.4,791.69 కోట్లు, వివిధ రంగాల్లో సంక్షేమానికి రూ.45,955.07 కోట్లు కేటాయించారు.

- జగనన్న అమ్మ ఒడి పథకానికి రూ.6,500 కోట్లు, ఎస్సీ ఉప ప్రణాళికకు రూ.18,518 కోట్లు, ఎస్టీ ఉప ప్రణాళికకు రూ.6,145 కోట్లు, బీసీ ఉప ప్రణాళికకు రూ.29,143 కోట్లు, మైనారిటీ ఉప ప్రణాళికకు రూ.3,662 కోట్లు, కాపుల సంక్షేమానికి రూ.3,532 కోట్లు, ఈబీసీల సంక్షేమానికి రూ.6,669 కోట్లు 2022-23 బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. గ్రామీణాభివృద్ధికి రూ.17,109.06 కోట్లు కేటాయించారు.
- వైఎస్సార్ చేయూత కింద మహిళల కోసం రూ.4,235.95 కోట్లు, పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా కోసం 2022-23 బడ్జెట్‌లో రూ.6,400 కోట్లు కేటాయించారు.
- మహిళా సాధికారత లక్ష్యంగా ప్రత్యేకంగా జెండర్ బేస్డ్ బడ్జెట్‌ను రెండోసారి వరుసగా అసెంబ్లీకి సమర్పించారు. మహిళల కోసమే ప్రత్యేకంగా వ్యయం చేసేందుకు రూ.55,015.20 కోట్లు, పిల్లలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూ.16,903.17 కోట్లు కేటాయించారు.

### ఆరోగ్య రంగానికి రూ.15,384 కోట్లు




ఆరోగ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.15,384 కోట్లు కేటాయించింది. 2020-21 బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి రూ.11,419.48 కోట్లు ఇచ్చారు. ఈ మొత్తంలో గిరిజన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు రూ.170 కోట్లు కేటాయించగా, ఆసుపత్రులతో కూడిన కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ. 320 కోట్లు, కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.250.45 కోట్లు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రూ.40 కోట్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల పెంపు కోసం రూ.100 కోట్లు, రాష్ట్ర క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు రూ.45 కోట్లు, రోగనిర్ధారణ మౌలిక సదుపాయాలకు రూ.126 కోట్లు, హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రాలుగా పీహెచ్‌సీల మార్పు కోసం రూ.124.58 కోట్లు, ఆశా వర్కర్ల వేతనాల చెల్లింపుల కోసం రూ.343.96 కోట్లు, 108, 104 సర్వీసుల కోసం రూ.273.40 కోట్లు, వైద్య కళాశాలల కోసం రూ.730 కోట్లు, ఏపీవీవీపీ పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాల కల్పన కోసం రూ. 780.71 కోట్లు, డ్రగ్ కంట్రోల్ ల్యాబ్‌లు, డ్రగ్ రెగ్యులేటరీ సిస్టమ్ బలోపేతం, తదితరాల కోసం రూ.71.94 కోట్లు, ఎన్‌హెచ్‌ఎం కోసం రూ.2,462.03 కోట్లు, ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్స్ కోసం రూ.280.70 కోట్లు, ప్రస్తుత బోధనాస్పత్రులకు రూ.1,026 కోట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కోసం రూ.250 కోట్లు, ఎన్‌హెచ్‌ఎం మౌలిక వసతుల నిర్వహణ కోసం రూ.695.88 కోట్లు, ఈహెచ్‌ఎస్ పథకం కోసం రూ.140 కోట్లు, వైఎస్సార్ కంటివెలుగు కోసం రూ.20 కోట్లు కేటాయించారు.

### గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు

- గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరిచేందుకు సీతమ్మపేట, పార్వతీపురం, ఆర్‌సీవరం, బుట్టాయగూడెం, దోర్నాలలో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను మంజూరు చేసినట్లు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. వీటిని రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

### విద్యా రంగానికి రూ.30,077 కోట్లు

విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.30,077 కోట్లు కేటాయించింది. 2021-22 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.24,624.22 కోట్లు కేటాయించారు.

- విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించే మన బడి, 'నాడు-నేడు' పథకానికి ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.3,500 కోట్లు కేటాయించింది.

## రూ.43,052 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ 2022 - 23

2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.43,052.78 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను మార్చి 11న శాసనసభలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రవేశపెట్టారు.



**కేటాయింపు వివరాలు :**

- మార్కెటింగ్ యార్డుల్లో నాడు-నేడు, మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి 614.23 కోట్లు కేటాయింపు.
- సహకార శాఖకు రూ. 248.45 కోట్లు, ఆహార శుద్ధి విభాగానికి 146.41 కోట్లు, ఉద్యానశాఖకు 554 కోట్లు, పట్టు పరిశ్రమకు 98.99 కోట్లు కేటాయింపు.
- ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 421.15 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి 59.91 కోట్లు, వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి 122.50 కోట్లు కేటాయింపు.
- ఉపాధి హామీతో వ్యవసాయాన్ని అనుసంధానం చేయడానికి రూ.8,329 కోట్లు ప్రతిపాదన.
- రాష్ట్రంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు దశలవారీగా 10 వేల డ్రోన్లను రాయితీపై సరఫరా చేయనున్నారు. వాటి నిర్వహణకు 20 వేల మంది గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వనున్నారు.
- ఆర్గానిక్, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రూ.200 కోట్లు కేటాయింపు.
- 41,304 యూనిట్ల గొర్రెలు, మేకల కొనుగోలుకు రూ.309.78 కోట్లు.
- రూ.26.25 కోట్లతో 5,000 మినీ గోకులం షెడ్ల నిర్మాణం.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

- రాష్ట్రంలో వివిధ కోర్సులు అభ్యసించే విద్యార్థులపై నయాపైసా ఫీజుల భారం పడకుండా అమల్లోకి తెచ్చిన 'జగనన్న విద్యా దీవెన', 'జగనన్న వసతి దీవెన' పథకాలకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో కూడా ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేసింది. జగనన్న విద్యా దీవెన పథకానికి ఈసారి బడ్జెట్‌లో రూ. 2,500 కోట్లను ప్రతిపాదించింది. అలాగే జగనన్న వసతి దీవెన పథకానికి రూ.2083.32 కోట్లు కేటాయించింది.
- 2022-23 బడ్జెట్‌లో అమ్మఒడి పథకం కోసం రూ.6,500 కోట్లు కేటాయించారు. అమ్మఒడి కింద పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతి ఏటా రూ.15 వేలు అందించే పథకాన్ని ప్రభుత్వం 2020లో ప్రారంభించింది.
- ఇంటర్మీడియెట్ విద్యకు సంబంధించి 2022-23 బడ్జెట్‌లో రూ.896.30 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. 9 జూనియర్ కాలేజీలకు కొత్తగా భవనాల నిర్మాణానికి నిర్ణయించింది. ఇంటర్మీడియెట్ విద్యలో వృత్తి విద్యను బలోపేతం చేయడానికి రూ.23.91 కోట్లను కలిపి మొత్తంగా పాఠశాల విద్యకు రూ.27,706.65 కోట్లను కేటాయించింది.
- చదువులు ముగించే నాటికి ప్రతి విద్యార్థీ ఉన్నతమైన నైపుణ్యాలు, సామర్థ్యాలతో జాతీయ అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకొనేలా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలను అలవర్చేందుకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారు. నైపుణ్య వర్సిటీ ఏర్పాటుతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ సంస్థలనూ నెలకొల్పుతున్నారు. ఇందుకోసం 2022-23 బడ్జెట్‌లో నిధులు మరింత పెంచి రూ.969.91 కోట్లు కేటాయించారు.
- రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతానికి వీలుగా ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. తాజా బడ్జెట్‌లో ఉన్నత, సాంకేతిక విద్యకు రూ.2,014.30 కోట్లు కేటాయించింది. వివిధ సంప్రదాయ వర్సిటీలు, స్పెషలైజ్డ్ వర్సిటీలకు, ఉన్నత విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్, ఉన్నత విద్యామండలికి మొత్తంగా రూ.738.84 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది. సాంకేతిక వర్సిటీలకు రూ.710 కోట్లు ప్రతిపాదించింది.

**జల వనరులశాఖకు రూ.11,482 కోట్లు**



2022-23 వార్షిక బడ్జెట్‌లో జల వనరులశాఖకు రూ.11,482 కోట్లు కేటాయించారు. ఇందులో అత్యధికంగా పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.4,163 కోట్లు కేటాయించగా, వెలిగొండకు రూ.865.15 కోట్లు, గాలేరునగరికి రూ.438.05 కోట్లు కేటాయించారు.

**2022-23 బడ్జెట్‌లో ప్రాజెక్టుల వారీ కేటాయింపులు (రూ.కోట్లలో)**

| ప్రాజెక్టు | కేటాయింపు |
|---|---|
| పోలవరం | 4,163.10 |
| వెలిగొండ | 865.15 |
| గాలేరు నగరి | 438.05 |
| తెలుగుగంగ | 540.23 |
| సోమశిల | 88.76 |
| నెల్లూరు బ్యారేజీలు, వంశధార రెండోదశ | 100.00 |
| నేరడి బ్యారేజి కలిపి | 103.83 |
| తోటపల్లి | 126.61 |
| చింతలపూడి ఎత్తిపోతల | 487.00 |
| కృష్ణా డెల్టా | 55.00 |
| గోదావరి డెల్టా | 65.10 |
| గురురాఘవేంద్ర ఎత్తిపోతల | 22.82 |
| కేసీ కాలువ | 74.65 |
| ఉత్తరాంధ్ర సుజల స్రవంతి | 297.50 |
| గుండ్లకమ్మ | 30.00 |
| తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ | 67.46 |
| ఎల్‌ఎల్‌సీ | 22.00 |
| తాడిపూడి ఎత్తిపోతల | 50.00 |
| ఎస్‌ఆర్‌బీసీ | 55.74 |
| హంద్రీ, నీవా | 148.13 |
| తారకరామతీర్థ | 124.50 |
| పులివెందులకాలువ, పురుషోత్తపట్నం | 238.80 |
| ఎత్తిపోతల | 20.00 |
| చిన్న నీటిపారుదల | 294.17 |

**సాంఘిక సంక్షేమ శాఖకు రూ.9,225 కోట్లు**

2022-23 వార్షిక బడ్జెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖకు రూ.9,225 కోట్లు కేటాయించారు.

- 2022-23 బడ్జెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లకు రూ.405 కోట్లు కేటాయించారు.
- 2022-23 బడ్జెట్‌లో గిరిజన సంక్షేమ శాఖకు రూ.3502 కోట్లు కేటాయించారు.

**బీసీ సంక్షేమ శాఖకు రూ.31,163 కోట్లు**

బీసీ సంక్షేమ శాఖకు 2022-23 బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. 2021-22 బడ్జెట్‌లో రూ.18,373 కోట్లు కేటాయించగా 2022-23 బడ్జెట్‌లో రూ.31,163 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే 83 శాతం అదనంగా బడ్జెట్‌ను కేటాయించారు. ఆయా కులాలకు సంబంధించిన బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు.

- బీసీ-డీ కార్పొరేషన్లకు రూ.3733 కోట్లు కేటాయించగా, బీసీ-ఇ కార్పొరేషన్లకు రూ.946 కోట్లు కేటాయించారు
- కాపు కార్పొరేషన్‌కు రూ.3537 కోట్లు, రెడ్డి కార్పొరేషన్‌కు రూ.3088 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.885 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.377 కోట్లు కేటాయించారు.




Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

### మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2063 కోట్లు

- 2022-23 బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖకు బడ్జెట్‌లో రూ.2063 కోట్లు కేటాయించారు. తాజా కేటాయింపుల్లో వైఎస్సార్ పెన్షన్‌కు రూ.680 కోట్లు ప్రకటించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.988.97 కోట్లు కేటాయించారు.

### పరిశ్రమలు, ఐటీ రంగానికి రూ.5,081.41 కోట్లు



2022-23 బడ్జెట్‌లో పరిశ్రమలు, పారిశ్రామిక మౌలిక వసతులు, ఐటీ, నైపుణ్యాభివృద్ధికి కలిపి రికార్డు స్థాయిలో రూ.5,081.41 కోట్లు కేటాయించారు. గత ఏడాది కేటాయించిన రూ.4,779.1 కోట్లతో పోలిస్తే ఇది 6.32 శాతం అదనం. ఇందులో ఒక్క పారిశ్రామిక మౌలిక వసతులకే రూ.1,142.53 కోట్లు వ్యయం చేయనున్నారు.

- పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించడానికి రూ.969.91 కోట్లు కేటాయించారు.
- పరిశ్రమల రంగానికి రూ.2,755.17 కోట్లు, ఐటీ రంగానికి రూ.212.13 కోట్లు కేటాయించారు.
- అత్యధిక మందికి ఉపాధి కల్పించే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (MSME) రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాల కోసం 2022-23 బడ్జెట్‌లో రూ.450 కోట్లు కేటాయించారు.
- ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు వైఎస్సార్ జగనన్న, వైఎస్సార్ బడుగు వికాసం కింద రాయితీలకు రూ.175 కోట్లు కేటాయించారు.
- ఐటీ రంగ కంపెనీల ప్రోత్సాహకాలకు రూ.60 కోట్లు, ఇతర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.411.62 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు.
- ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ADB) నిధులతో అభివృద్ధి చేస్తున్న విశాఖపట్నం -చెన్నై కారిడార్‌లో వివిధ పనులకు రూ.611.86 కోట్లు కేటాయించారు. ఈ కారిడార్‌లో రహదారుల అభివృద్ధికి రూ.250 కోట్లు, ఏపీఐఐసీ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.236.86 కోట్లు, విద్యుత్ సదుపాయాల కోసం రూ.125 కోట్లు వ్యయం చేయనున్నారు.

### గృహ నిర్మాణానికి రూ.4,791.69 కోట్లు

- 2022-23 బడ్జెట్‌లో ప్రభుత్వం గృహ నిర్మాణానికి రూ.4,791.69 కోట్లు కేటాయించింది. ఇందులో పట్టణ గృహ నిర్మాణానికి రూ.3,700 కోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-వైఎస్సార్ గ్రామీణ్ పథకానికి 2022-23 బడ్జెట్‌లో కేంద్ర, రాష్ట్ర వాటాలు కలిపి రూ.300 కోట్లు కేటాయించారు.

**2022-23 బడ్జెట్‌లో వివిధ రంగాల వారీగా (రూ. కోట్లలో)**

| రంగం | కేటాయింపులు |
|---|---|
| **ఆర్థిక సేవలు** | **69,306.74** |
| వ్యవసాయ, అనుబంధ సేవలు | 13,630.10 |
| గ్రామీణాభివృద్ధి | 17,109.06 |
| నీటి పారుదల, వరదల నియంత్రణ | 11,482.37 |
| ఇంధన | 10,281.04 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 2,755.17 |
| రవాణా | 9,617.45 |
| శాస్త్ర సాంకేతికత, పర్యావరణం | 11.78 |
| జనరల్ ఎకో సర్వీసెస్ | 4,420.07 |
| **సామాజిక సేవలు** | **1,13,340.19** |
| సాధారణ విద్య | 30,077.20 |
| క్రీడలు, యువజన సర్వీసులు | 140.48 |
| సాంకేతిక విద్య | 413.50 |
| కళలు, సాంస్కృతిక | 20.67 |
| వైద్యం | 15,384.26 |
| నీటి సరఫరా, పారిశుద్ధ్యం | 2,133.63 |
| గృహనిర్మాణం | 4,791.69 |
| పట్టణాభివృద్ధి | 8,796.33 |
| సమాచార, పౌరసంబంధాలు | 261.65 |
| సంక్షేమం | 45,955.07 |
| కార్మిక, ఉపాధి కల్పన | 1033.86 |
| సామాజిక భద్రత, సంక్షేమం | 4,331.85 |
| **సాధారణ సేవలు** | **73,609.63** |
| **మొత్తం** | **2,56,256.56** |

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ



పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 6.68 శాతం అధికంగా నిధులు కేటాయించింది. ఈ శాఖకు ప్రత్యేకంగా రూ.15,846.43 కోట్లు కేటాయించగా, గ్రామీణాభివృద్ధి సెక్టార్ మొత్తానికి కలిపి రూ.17,109.06 కోట్లు కేటాయించింది.

- గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు ఆర్థిక సంఘం గ్రాంట్ రూపంలో రూ.2,233 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.
- ఉత్తమ పంచాయతీలకు అవార్డులు ఇవ్వడానికి రూ. 11.59 కోట్లు కేటాయించారు.

www.ourstudycircle https://ourstudycircle.in



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

- క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) నినాదంతో పట్టణాల తరహాలో గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్తగా ఇంటింటి నుంచి చెత్త సేకరణకు రూ. 500 కోట్లు ప్రత్యేకంగా కేటాయించింది.
- గ్రామీణ మహిళలు పొదుపు సంఘాల పేరుతో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు సున్నా వడ్డీ అమలు, పేదరిక నిర్మూలనలో భాగమైన ఇతర సెర్ప్ కార్యక్రమాలకు రూ. 1,280.89 కోట్లు కేటాయించారు.
- వైఎస్సార్ ఆసరా పథకానికి రూ. 6,400 కోట్లు, చేయూత పథకానికి రూ. 4,235 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు.

### కొత్తగా గ్రామీణ లింకు రోడ్ల నిర్మాణం


- గ్రామాలను సమీపంలోని పెద్ద గ్రామాలకు, పట్టణ ప్రాంతాలకు కలుపుతూ కొత్తగా లింకు రోడ్ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న లింకు రోడ్ల మరమ్మతులు చేపట్టడం వంటివి చేసే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 2,098.59 కోట్లు కేటాయించింది. అందులో 250 మంది అంతకంటే ఎక్కువ జనాభా ఉండే గ్రామాలకు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్ ప్రాజెక్టు ద్వారా కొత్తగా రోడ్ల నిర్మాణానికి రూ. 700 కోట్లు కేటాయించారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా రోడ్ల నిర్మాణానికి రూ. 300 కోట్లు, పీఎంజీఎస్‌వైలో మరో రూ. 600 కోట్లు కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించింది.

### గ్రామీణ తాగు నీటికి రూ. 2,133 కోట్లు



- గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం కల్పనకు ఈ బడ్జెట్‌లో రూ. 2,133 కోట్లు కేటాయించారు. ఉద్దానం ప్రాంతంతో పాటు పులివెందుల, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో వాటర్ గ్రిడ్ పథకం ఇప్పటికే అమలు చేస్తున్న ప్రభుత్వం, వచ్చే ఆర్థిక ఏడాదిలో చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ నీటి ఇబ్బందులున్న ప్రాంతాల్లో వాటర్ గ్రిడ్ పథకం అమలుకు నిర్ణయించింది.

### పట్టణాభివృద్ధికి రూ. 8,796.33 కోట్లు



మున్సిపాలిటీల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. పురపాలక పట్టణాభివృద్ధి కోసం మొత్తం రూ. 8,796.33 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఇందులో ప్రధానంగా ప్రజలందరికీ తాగునీరు, అన్ని ప్రాంతాల్లో మెరుగైన పారిశుధ్యం, ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, అన్ని రకాల సేవలను నూరు శాతం వినియోగించుకునేందుకు ప్రాధాన్యం ఇచ్చారు.

- 2022-23 బడ్జెట్‌లో రాజధాని అమరావతికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 1329.21 కోట్లు కేటాయించింది. దానిలో నూతన రాజధానిలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన వివిధ ప్రాజెక్టులు చేపట్టేందుకు రూ. 800 కోట్లు కేటాయించగా, కొత్త రాజధాని నగరం ల్యాండ్ పూలింగ్ కోసం మరో రూ. 208.10 కోట్లు కేటాయించారు. 'రాజధాని ప్రాంత సామాజిక భద్రతా నిధి' పేరుతో మరో రూ. 121.11 కోట్లు కేటాయించారు. అవి రాజధాని గ్రామాల్లోని భూమిలేని పేదలకు ప్రతి నెలా కౌలు చెల్లించేందుకు, ఇతర సామాజిక కార్యక్రమాలకు చేసిన కేటాయింపులు.
- ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (టిడ్కో) ప్రాజెక్టుకు రూ. 1,000 కోట్లు కేటాయించారు.
- పట్టణ తాగునీటి అవసరాలు తీర్చే అమృత్ తాగునీటి పథకానికి రూ. 400 కోట్లు కేటాయించారు.
- స్మార్ట్‌సిటీస్ మిషన్‌కు రూ. 1,000 కోట్లు కేటాయించారు.
- మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల హెడ్ క్వార్టర్స్ నిర్మాణానికి రూ. 1,189 కోట్లు కేటాయించారు.
- మునిసిపల్ వార్డు వలంటీర్ల గౌరవ వేతనాలకు రూ. 400 కోట్లు కేటాయించారు.

### ఆర్ అండ్ బీ శాఖ



రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ఇందుకు అనుగుణంగా ఆర్ అండ్ బీ శాఖకు కేటాయింపులు పెంచింది. 2021-22 బడ్జెట్‌లో రూ. 7,594.19 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2022-23 ఏడాది బడ్జెట్‌లో.. అంతకంటే రూ. 987.06 కోట్లు అధికంగా (13 శాతం) రూ. 8,581.25 కోట్లు కేటాయించింది.

### రహదారుల పనులు, వంతెనల పునర్ నిర్మాణానికి రూ. 1000 కోట్లు

- 2022-23 రాష్ట్ర బడ్జెట్‌లో రహదారుల పనులు, వంతెనల పునర్ నిర్మాణానికి భూసేకరణతో సహా రూ. 500 కోట్లు, మండల, గ్రామీణ రహదారుల అనుసంధానానికి రూ. 500 కోట్లు కలిపి రూ. వెయ్యి కోట్లు కేటాయించారు. 2021-22 బడ్జెట్‌లో రహదారుల పనులు, వంతెనల పునర్ నిర్మాణానికి భూసేకరణతో సహా రూ. 200 కోట్లు, మండల, గ్రామీణ రహదారుల అనుసంధానానికి రూ. 200 కోట్లు కలిపి రూ. 400 కోట్లు కేటాయించారు. 2021-22 సవరించిన బడ్జెట్ అంచనాలో రూ. 19.25 లక్షలే చూపారు.

### ఒక్కో ఎమ్మెల్యేకి రూ. 2 కోట్లు

- నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించే పథకం మళ్లీ మొదలు కానుంది. ప్రతి ఎమ్మెల్యేకు రూ. 2 కోట్ల చొప్పున.. 175 నియోజకవర్గాలకు ప్రస్తుత బడ్జెట్లో రూ. 350 కోట్లు కేటాయించారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు-2022

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) 2022 మార్చి 10న విడుదల చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ ,ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ రాష్ట్రాల్లో 2022 ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7వ తేదీ మధ్య ఏడు దశల్లో ఈ ఎన్నికలు జరిగాయి. అత్యంత కీలకమైన ఉత్తర్‌ప్రదేశ్ సహా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాల్లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అధికార పీఠాన్ని నిలబెట్టుకుంది. ఇక పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారాన్ని కైవసం చేసుకుంది.

## ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ విజయం

ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కూటమి విజయం సాధించింది. రాష్ట్రంలోని మొత్తం 403 అసెంబ్లీ స్థానాల్లో 273 చోట్ల బీజేపీ కూటమి గెలుపొందింది. మొత్తం 403 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 255 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ కూటమి పక్షాలైన అప్నాదళ్ (సోనేలాల్) 12, నిషాద్ పార్టీ ఆరు స్థానాల్లో విజయం సాధించాయి. మొత్తం 403 స్థానాలున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 202 స్థానాలు కావాలి.

- ఈ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కూటమి 125 సాధించింది. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సొంతంగా 111 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) 8 స్థానాలను, సుహెల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ ఆరు స్థానాలను గెలుచుకున్నాయి.
- జాతీయ పార్టీలైన మాజీ సీఎం మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి ఒకటి, కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కాయి.
- అప్నాదళ్(సోనేలాల్), నిషాద్ పార్టీలతో కలిసి బీజేపీ ఉమ్మడిగా పోటీ చేసింది. 370 స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు పోటీ చేయగా అనుప్రియ పటేల్ నేతృత్వంలోని అప్నాదళ్(సోనేలాల్) 17 స్థానాల్లో, నిషాద్ పార్టీ 16 స్థానాల్లో బరిలోకి దిగాయి. తమకు కేటాయించిన 16 సీట్లలో నిషాద్ పార్టీ గుర్తుపై 10 మంది, ఆరుగురు బీజేపీ గుర్తుతో పోటీ చేశారు.
- ఈ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కర్హాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి



**ఉత్తర్‌ప్రదేశ్‌లో పార్టీలు గెలిచిన సీట్లు**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 312 | 255 | - 57 |
| సమాజ్‌వాదీ | 47 | 111 | + 64 |
| బీఎస్పీ | 19 | 1 | - 18 |
| కాంగ్రెస్ | 7 | 2 | - 5 |

**ఓటింగ్ శాతం**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 39.67 | 41.8 | + 2.13 |
| సమాజ్‌వాదీ | 21.82 | 32.02 | + 10.2 |
| బీఎస్పీ | 22.23 | 12.85 | - 9.38 |
| కాంగ్రెస్ | 6.25 | 2.34 | - 3.91 |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్‌పై 61 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

- యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీ-2022 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గోరఖ్‌పూర్ అర్బన్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. గోరఖ్‌పూర్ అర్బన్ స్థానంలో ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ తన సమీప ప్రత్యర్థి, ఎస్పీ అభ్యర్థి సుభావతి శుక్లపై లక్ష ఓట్లకుపైగా మెజారిటీతో గెలిచారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న యోగి ఆదిత్యనాథ్, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి రెండోసారి సీఎం పదవిని అధిష్ఠించి మరో రికార్డు సృష్టించనున్నారు.
- ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మార్చి 11న తన పదవికి రాజీనామా చేశారు. లక్నోలోని రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్ ఆనందీబెన్ పటేల్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కోసం సీఎం యోగి ఆదిత్యనాథ్ తన పదవికి రాజీనామా చేశారు.


**వివిధ పార్టీలకు వచ్చిన ఓట్ల శాతం**

- 255 స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీకి 3,80,51,721 (41.3%) ఓట్లు రాగా, 111 స్థానాలకు పరిమితమైన ఎస్పీకి 2,95,43,934 (32.1%) ఓట్లు దక్కాయి.
- బీఎస్పీ 1,18,73,137 (12.9%) ఓట్లు సాధించింది. ఆర్ఎల్‌డీ కేవలం 26,30,168 (2.9%) ఓట్లతో 8 స్థానాలను గెలుచుకుంది. 21,51,234 (2.3%) ఓట్లు పడిన కాంగ్రెస్‌కు రెండు సీట్లు మాత్రమే దక్కాయి.
- ఈ ఎన్నికలలో 'నన్ ఆఫ్ ది ఎబో(నోటా-NOTA)' కు 0.69% ఓట్లు పడ్డాయి. ఇక్కడ ఎంఐఎం 0.47%, ఆప్ 0.35%, జేడీ-యూ 0.11%, సీపీఐ 0.07%, ఎన్‌సీపీ 0.05%, శివసేన 0.03%, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్), ఎల్‌జేపీ(ఆర్‌వీ)లు 0.01% చొప్పున ఓట్లు తెచ్చుకున్నాయి.

# పంజాబ్‌లో 'ఆప్' విజయం

పంజాబ్ అసెంబ్లీ-2022 ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్) ఘన విజయం సాధించింది. మొత్తం 117 అసెంబ్లీ స్థానాలకుగానూ ఆప్ 92 స్థానాలను గెల్చుకుంది. మొత్తం 117 స్థానాలున్న పంజాబ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 59 స్థానాలు కావాలి.

- ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం 18 సీట్లకే పరిమితమై రెండో స్థానంలో నిలిచింది. శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) 3, బీజేపీ 2, బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) 1 స్థానాల్లో గెలుపొందాయి.
- పోలైన మొత్తం ఓట్లలో ఆప్ 42.01%, కాంగ్రెస్ 22.98%, అకాలీదళ్ 18.38%, బీజేపీ 6.60%, బీఎస్పీ 1.77% ఓట్లు సాధించాయి. నోటాకు 0.71% ఓట్లు పోలయ్యాయి.
- పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమితో రాష్ట్ర ముఖ్యమంత్రి చరణ్‌జీత్ సింగ్ చన్నీ మార్చి 11న తన పదవికి రాజీనామా చేశారు. రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్‌కు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చరణ్‌జీత్‌సింగ్ చన్నీ రెండు చోట్ల పోటీచేసి ఓడిపోయారు. రెండు స్థానాల్లోనూ ఆప్ అభ్యర్థుల చేతుల్లోనే ఆయన ఓటమిపాలయ్యారు. చన్నీని ఓడించిన వారిలో ఒకరు స్వీపర్ కుమారుడు కావడం గమనార్హం. బదౌర్ స్థానంలో ఆప్ అభ్యర్థి లబ్‌సింగ్ ఉగోక్ చేతిలో 37,558 ఓట్ల తేడాతో, చమ్‌కౌర్ సాహిబ్‌లో అదే పార్టీకి చెందిన చరణ్‌జీత్‌సింగ్ చేతిలో 7,942 ఓట్ల తేడాతో ఆయన ఓటమిపాలయ్యారు.
- ఈ ఎన్నికల్లో పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెప్టెన్ అమరీందర్ సింగ్ పాటియాలాలో ఆప్ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందు కాంగ్రెస్‌ను వీడిన అమరీందర్.. కొత్తగా పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు.
- ఇప్పటి వరకు 5 సార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా సేవలందించిన శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడీ) అధినేత ప్రకాశ్ సింగ్ బాదల్‌ను ఆప్‌కు చెందిన గుర్మీత్ సింగ్ ఖుడియన్ ఓడించారు. ఇదే ఆయనకు తొలి ఓటమి. ప్రకాశ్ సింగ్ బాదల్ లంబీ స్థానంలో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.
- పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ అమృత్‌సర్(తూర్పు) నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అమృత్‌సర్ తూర్పు నుంచి పోటీ చేసిన ఆయన ఆప్ అభ్యర్థి జీవన్‌జోత్ కౌర్ చేతిలో 6,591 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు.



**పంజాబ్‌లో పార్టీలు గెలిచిన సీట్లు**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| ఆప్ | 20 | 92 | + 72 |
| కాంగ్రెస్ | 77 | 18 | - 59 |
| అకాలీదళ్ | 15 | 3 | - 12 |
| భాజపా | 3 | 2 | - 1 |
| ఇతరులు | 2 | 2 | 0 |

**ఓటింగ్ శాతం**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| ఆప్ | 23.7 | 42.0 | + 18.3 |
| కాంగ్రెస్ | 38.5 | 23.0 | - 15.5 |
| అకాలీదళ్ | 25.2 | 18.4 | - 6.8 |
| భాజపా | 5.4 | 6.6 | + 1.2 |
| ఇతరులు | 7.2 | 10.0 | + 2.8 |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# పంజాబ్ నూతన ముఖ్యమంత్రిగా భగవంత్ సింగ్ మాన్ ప్రమాణ స్వీకారం



పంజాబ్‌లో 'ఆమ్ ఆద్మీ పార్టీ' (ఆప్) ప్రభుత్వం కొలువుదీరింది. పంజాబ్ ముఖ్యమంత్రిగా ఆప్ నేత భగవంత్ సింగ్ మాన్ ప్రమాణ స్వీకారం చేశారు. షహీద్ భగత్‌సింగ్ నగర్ జిల్లాలో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ పూర్వీకుల గ్రామమైన ఖట్‌కడ్ కలాంలో జరిగిన కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ భన్వారీలాల్ పురోహిత్ పంజాబ్ 18వ ముఖ్యమంత్రిగా భగవంత్ సింగ్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

### భగవంత్ సింగ్ మాన్ నేపథ్యం

- 1973 అక్టోబరు 17న పంజాబ్‌లోని సంగ్రూర్ జిల్లాలోని సతోజ్ గ్రామంలో భగవంత్ మాన్.. జన్మించారు. సునమ్లోని ఉధమ్ సింగ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2008లో మాజీ క్రికెటర్, ప్రస్తుత పంజాబ్ కాంగ్రెస్ నేత నవజోత్‌సింగ్ సిద్ధూ న్యాయనిర్ణేతగా ఓ ప్రముఖ టీవీ ఛానెల్ నిర్వహించిన 'ది గ్రేట్ ఇండియన్ లాఫ్టర్ షో'లో పాల్గొన్న భగవంత్ మాన్.. తన కామెడీతో విశేష ఆదరణ పొందారు. 1992-2015 మధ్య వివిధ కామెడీ, మ్యూజికల్ ఆల్బమ్స్ సహా సినిమాల్లో నటించారు. జాతీయ అవార్డు గ్రహీత చిత్రం 'మై మా పంజాబ్ దీ'లో భగవంత్ మాన్ నటించారు.
- కమెడియన్‌గా ఎంతో గుర్తింపు పొందిన భగవంత్ మాన్.. 2011లో రాజకీయ అరంగేట్రం చేశారు. తొలుత మన్‌ప్రీత్ సింగ్ బాదల్ పార్టీ అయిన పీపుల్స్ పార్టీ ఆఫ్ పంజాబ్‌లో చేరి 2012 శాసనసభ ఎన్నికల్లో లెహ్రా నుంచి పోటీచేసి ఓడిపోయారు.
- 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరి.. సంగ్రూర్ లోక్‌సభ స్థానం నుంచి 2 లక్షలకు పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు. 2019లో పార్లమెంటు ఎన్నికల్లో తిరిగి సంగ్రూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి వరుసగా రెండోసారి విజయం సాధించారు. లక్షకుపైగా ఓట్లతో విజేతగా నిలిచి రెండోసారి ఎంపీగా పార్లమెంటులో మాన్ అడుగుపెట్టారు.
- 2022 ఎన్నికల్లో తొలిసారి అసెంబ్లీ బరిలోకి దిగిన భగవంత్ మాన్ సంగ్రూర్ జిల్లాలోని ధూరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి 60 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి దల్వీర్ సింగ్ గోల్డీపై గెలుపొందారు.

# మణిపుర్‌లో బీజేపీ విజయం

ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో బీజేపీ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చింది. గత ఎన్నికల్లో ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ.. ఈసారి మొత్తం 60 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసి 32 సీట్లను గెలుచుకుంది. మణిపుర్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది.

- జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) ఆరు స్థానాలు సాధించింది. మణిపుర్‌లో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న బీజేపీకి జేడీ(యు) మద్దతు ప్రకటించింది.
- కన్రాడ్ సంగ్మాకు చెందిన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) 7 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్‌కు ఐదు సీట్లు వచ్చాయి. నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)కు ఐదు సీట్లు దక్కాయి. కుకీ పీపుల్స్ పార్టీ అలయెన్స్ (కేపీఏ) రెండు, స్వతంత్రులు మూడు సీట్లను సాధించారు.
- 2017లో జరిగిన మణిపుర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 21 సీట్లే గెలుచుకుంది. అయితే నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్పీఎఫ్), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ)తో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2022 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ సొంతంగానే అన్ని స్థానాల్లో పోటీ చేసింది. ఈసారి మొత్తం 60 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసి 32 స్థానాలను కైవసం చేసుకుంది.
- బీజేపీ 37.8 శాతం ఓట్లు సాధించగా కాంగ్రెస్ 16.8 శాతం ఓట్లు సాధించింది.
- ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ హెయిన్ గాంగ్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై 18,271 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో బీరెన్ సింగ్ మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టనున్నారు.



**మణిపుర్‌లో పార్టీలు గెలిచిన సీట్లు**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 21 | 32 | + 11 |
| ఎన్‌పీపీ | 4 | 7 | + 3 |
| జేడీయూ | - | 6 | + 6 |
| కాంగ్రెస్ | 28 | 5 | - 23 |
| ఇతరులు | 7 | 10 | + 3 |

**ఓటింగ్ శాతం**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 36.3 | 37.8 | + 1.5 |
| ఎన్‌పీపీ | 5.1 | 17.3 | + 12.2 |
| జేడీయూ | - | 10.8 | + 10.8 |
| కాంగ్రెస్ | 35.1 | 16.8 | - 18.3 |
| ఇతరులు | 23.5 | 17.3 | - 6.2 |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# గోవా ఎన్నికల్లో బీజేపీ విజయం

గోవా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాష్ట్రంలోని మొత్తం 40 అసెంబ్లీ స్థానాలకుగానూ 20 స్థానాల్లో విజయం సాధించింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ కన్నా ఒక్క స్థానం తగ్గింది. దీంతో ముగ్గురు స్వతంత్రులు, ఎంజీపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు భాజపా సిద్ధమవుతోంది.

- మొత్తం 40 స్థానాలున్న గోవా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 21 స్థానాలు కావాలి. అయితే, 20 సీట్లలో గెలుపొందిన బీజేపీ, స్వతంత్ర అభ్యర్థి మద్దతులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. 2 స్థానాల్లో గెలిచిన మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ (ఎంజీపీ), మరో ముగ్గురు స్వతంత్ర విజేతలు ఆంటోనియో వాస్, చంద్రకాంత్ శెట్టి, అలెక్స్ రెజినాల్డ్ బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. దీంతో బీజేపీ బలం 25కు చేరింది.
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. ఇండిపెండెంట్లు 3, మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ (ఎంజీపీ) 2, ఆప్ 2, ఆర్జీ 1, గోవా ఫార్వర్డ్ పార్టీ(జీఎఫ్‌పీ) 1 స్థానాల్లో గెలిచాయి. ముగ్గురు స్వతంత్రులు నెగ్గారు.
- ఈ ఎన్నికల్లో బీజేపీ 33.31 శాతం, కాంగ్రెస్ 23.46 శాతం ఓట్లు సాధించాయి.
- గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. సాంక్వెలిమ్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి కాంగ్రెస్ ప్రత్యర్థి ధర్మేష్ సగ్లానీపై 650 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



**గోవాలో పార్టీలు గెలిచిన సీట్లు**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 13 | 20 | + 7 |
| కాంగ్రెస్ | 17 | 11 | − 6 |
| ఎంజీపీ | 3 | 2 | − 1 |
| ఆప్ | 0 | 2 | + 2 |
| ఇతరులు | 7 | 5 | − 2 |

**ఓటింగ్ శాతం**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 32.5 | 33.3 | + 0.8 |
| కాంగ్రెస్ | 28.4 | 23.5 | − 4.9 |
| ఎంజీపీ | 11.3 | 7.6 | − 3.7 |
| ఆప్ | 6.3 | 6.8 | + 0.5 |
| ఇతరులు | 21.5 | 28.8 | + 7.3 |

# ఉత్తరాఖండ్‌లో బీజేపీ విజయం

దేవ్‌భూమిగా పిలిచే ఉత్తరాఖండ్‌లో మరోసారి బీజేపీ అధికారంలోకి వచ్చింది. మొత్తం 70 అసెంబ్లీ సీట్లకుగాను ఆ పార్టీ 47 సీట్లను గెలిచింది. దీంతో రాష్ట్ర చరిత్రలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన పార్టీగా బీజేపీ రికార్డుకెక్కింది. రాష్ట్రం ఏర్పాటైనప్పట్నుంచి ఒకేపార్టీ వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఇదే తొలిసారి.

- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 19 సీట్లకే పరిమితమైంది. బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రెండు చోట్ల గెలుపొందగా, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాల్లో విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఒక్క సీటూ దక్కలేదు.
- ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఖతిమా నియోజకవర్గం నుంచి ఓడిపోయారు. ఖతిమా స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి భువనచంద్ర కాప్రీ చేతిలో పరాజయం పాలయ్యారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ మార్చి 11న తన పదవికి రాజీనామా చేశారు. డెహ్రాడూన్‌లోని రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన గవర్నర్‌కు రాజీనామా లేఖ సమర్పించారు. 22 ఏండ్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర చరిత్రలో సిట్టింగ్ ముఖ్యమంత్రులెవరూ తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేదు.
- కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ లాల్ కువా నియోజకవర్గంలో 17,359 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు.



**ఉత్తరాఖండ్‌లో పార్టీలు గెలిచిన సీట్లు**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 57 | 47 | − 10 |
| కాంగ్రెస్ | 11 | 19 | + 8 |
| బీఎస్పీ | 0 | 2 | + 2 |

**ఓటింగ్ శాతం**

| పార్టీ | 2017 | 2022 | మార్పు |
|---|---|---|---|
| భాజపా | 46.5 | 44.34 | − 2.16 |
| కాంగ్రెస్ | 33.5 | 37.91 | + 4.41 |
| బీఎస్పీ | 7 | 4.82 | − 2.18 |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం

ప్రపంచ దేశాల ఆంక్షలను, హెచ్చరికలను పట్టించుకోని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేక సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్‌పై 2022 ఫిబ్రవరి 24న యుద్ధం ప్రకటించారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఉక్రెయిన్‌ను ఆక్రమించుకునే క్రమంలో ఆ దేశంలోని ప్రధాన నగరాలపై రష్యా సేనలు విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నాయి. కీవ్, మైకొలేవ్, ఖర్కివ్, ఖేర్సన్ సహా పలు ప్రధాన నగరాలపై రష్యా సైన్యం విరుచుకుపడుతోంది. తొలుత సైనిక స్థావరాలు లక్ష్యంగా దాడులకు దిగిన రష్యా.. ఆ తర్వాత జనావాసాలపైనా విరుచుకుపడింది. క్షిపణులు, రాకెట్లతో విధ్వంసం సృష్టిస్తోంది. ప్రపంచ దేశాలు ఎన్ని ఆంక్షలు విధిస్తున్నా.. రష్యా మాత్రం వెనక్కి తగ్గట్లేదు. రష్యా దాడుల వల్ల ఇప్పటికే ఉక్రెయిన్ చాలా నష్టపోయింది. ఈ దాడుల్లో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టాలు వాటిల్లుతున్నాయి. సామాన్య ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉక్రెయిన్‌ను విడిచి వెళ్తున్నారు. ఓ వైపు ఉక్రెయిన్ నగరాలపై రష్యా సైన్యం దాడులు చేస్తుండగా.. ఉక్రెయిన్ సైతం తీవ్రంగా ప్రతిఘటిస్తున్నది. దీంతో ఈ యుద్ధంలో రష్యా కూడా వేలాది మంది సైనికులు, పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని కోల్పోవాల్సి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు.

**ఉక్రెయిన్‌పై దాడిని ఖండించిన ఐరాస**

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని నిరసిస్తూ ఐరాస భద్రతా మండలి కీలక తీర్మానంపై ఫిబ్రవరి 25న ఓటింగ్ జరిగింది. 67 దేశాల మద్దతుతో అమెరికా ప్రతిపాదించిన ఈ తీర్మానంపై 15 సభ్య దేశాల్లో అమెరికాతో పాటు 11 దేశాలు అనుకూలంగా ఓటేయగా భారత్, చైనా, యూఏఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. శాశ్వత సభ్య దేశమైన రష్యా తన వీటో అధికారాన్ని ఉపయోగించి తీర్మానాన్ని అడ్డుకుంది. మార్చి 2న జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 76వ అసాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో 'ఉక్రెయిన్‌పై దాడి' పేరుతో తీర్మానం చేయగా మొత్తం 193 సభ్య దేశాల్లో 141 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. అంటే యుద్ధాన్ని వ్యతిరేకించాయి. ఐదు దేశాలు యుద్ధానికి అనుకూలంగా ఓటేశాయి. భారతదేశం ఓటింగ్‌కు దూరంగా ఉంది. మొత్తం 35 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

రష్యా సైనిక చర్యపై నెదర్లాండ్స్ దేశంలో హేగ్ నగరంలో గల అంతర్జాతీయ న్యాయస్థానంలో ఫిబ్రవరి 27న ఉక్రెయిన్ ఫిర్యాదు చేసింది. 2022 మార్చి 16న కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఉక్రెయిన్‌పై రష్యా దళాలు తమ దాడులను నిలిపివేయాలని ఐసీజే ఆదేశాలిచ్చింది. దాడులు నిలిపివేయడంతోపాటు ఉక్రెయిన్ భూభాగంపై రష్యా సేనలుగానీ, దానికి మద్దతు ఇచ్చే సాయుధ దళాలుగానీ ఎటువంటి తదుపరి ఆపరేషన్లు చేపట్టకుండా చూడాలని స్పష్టం చేసింది. 1948 జెనోసైడ్ కన్వెన్షన్‌ను రష్యా ఉల్లంఘించిందని పేర్కొంది. ఈ విచారణకు రష్యా హాజరు కాలేదు. తర్వాత లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ ఈ అంశం న్యాయస్థానం పరిధిలోకి రాదని వాదించింది. ఈ తీర్పును అమలు చేయకపోతే భద్రతా మండలికి అంతర్జాతీయ న్యాయస్థానం నివేదిస్తుంది. మండలిలో రష్యాకు వీటో అధికారం ఉన్న నేపథ్యంలో తీర్పు అమలు ప్రశ్నార్థకమేనని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

**రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో కీలక ఘట్టాలు**

- ఉక్రెయిన్‌పై దాడికి రష్యా గత కొన్ని నెలలుగా పూర్తిస్థాయిలో సన్నాహాలు చేసుకొంది. ఇందులో భాగంగా ఉక్రెయిన్ సరిహద్దులలోకి భారీగా సైన్యాన్ని తరలించడం, క్షిపణులు మోహరించడం, యుద్ధవిన్యాసాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేసింది. ఫిబ్రవరి 24న ఆ దేశంపై యుద్ధం ప్రారంభించింది.
- రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫిబ్రవరి 24న టెలివిజన్ ద్వారా ప్రత్యేక ప్రసంగం చేశారు. ఉక్రెయిన్ సైనిక శక్తిని నిర్వీర్యం(డీమిలటరైజ్) చేయడంతోపాటు



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

ఆ దేశ ప్రభుత్వ అరాచకాలను అంతమొందించడానికి, రష్యా జాతీయులతోపాటు శాంతికాముకులైన ప్రజలపై నేరాలకు పాల్పడినవారిని శిక్షించడానికే ఉక్రెయిన్‌పై 'ప్రత్యేక సైనిక చర్య'ను చేపడుతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్ లుహాన్స్క్ ప్రాంతాల ప్రజలు రష్యా సాయాన్ని అర్థించినందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తమకున్న అణ్వాయుధ శక్తిని పరోక్షంగా గుర్తుచేస్తూ ఏ దేశమైనా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునే ప్రయత్నం చేసినా, తమపై నేరుగా దాడికి దిగినా ఎన్నడూ చూడనంత విపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గట్టి హెచ్చరిక చేశారు.



- పుతిన్ ఆదేశాలతో ఉక్రెయిన్‌పై రష్యా బలగాలు దాడులు ఫిబ్రవరి 24న మొదలుపెట్టాయి. ముందస్తు వ్యూహం ప్రకారం బెలారస్ వైపు నుంచి సైనిక బలగాలతో ఉక్రెయిన్‌లో ప్రవేశించింది. కీలకమైన గగనతల రక్షణ వ్యవస్థలు, సైనిక వైమానిక స్థావరాలు, రక్షణ శాఖ ఆయుధాగారాలపై క్షిపణులు, బాంబులతో రష్యా దాడులు చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు ఖార్కివ్, ఒడెసా నగరాల్లో భారీ దాడులు చేసింది. ఉక్రెయిన్‌పై తొలుత వైమానిక దాడులను ఆరంభించిన రష్యా అనంతరం ఆర్మీని కూడా రంగంలోకి దించింది. తొలుత గగనతలం ద్వారా దాడులు చేసిన రష్యా తన సైన్యాన్ని ఉక్రెయిన్‌లోకి పంపించింది. తర్వాత క్రిమియా మీదుగా భూభాగం ద్వారా సైనిక వాహనాల్లో బలగాలను తరలించింది.
- ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు ఉత్తరాన 130 కి.మీ. దూరంలోని చెర్నోబిల్ అణు విద్యుత్తు కర్మాగారాన్ని ఫిబ్రవరి 24న రష్యా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ కూడా ధ్రువీకరించింది. 1986లో చెర్నోబిల్ అణు రియాక్టర్ పేలి పెను విధ్వంసం సృష్టించింది. రేడియో ధార్మికత విస్తరించకుండా ప్లాంటును పూర్తిగా మూసేశారు. రష్యా ఆక్రమణ వల్ల చెర్నోబిల్ అణువిద్యుత్తు ప్లాంట్ నుంచి ఉక్రెయిన్‌కు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు ఉక్రెయిన్ అణుశక్తి మంత్రిత్వ శాఖ 2022 మార్చి 14న వెల్లడించింది.
- ఫిబ్రవరి 25నాటికి రష్యా బలగాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్ శివారు ప్రాంతాలకు చేరుకున్నాయి. కీవ్‌కు ఏడు కిలోమీటర్ల దూరంలోని హెూస్టోమెల్‌లో ఉన్న అత్యంత వ్యూహాత్మక విమానాశ్రయాన్ని రష్యా సైన్యం ఆక్రమించింది. ఫిబ్రవరి 26న రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధ వినియోగానికి సంసిద్ధంగా ఉండమంటూ తన సేనకు సంచలన ఆదేశాలు జారీచేశాడు.
- ప్రపంచంలోనే అతిపెద్ద నరుకు రవాణా విమానంగా పేరొందిన 'ఆంటోనోవ్ ఏఎన్-225 లేదా మ్రియా(స్వప్నం)'ను రష్యా సైనికులు ధ్వంసం చేశారు. ఫిబ్రవరి 28న ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన దాడుల్లో ఆంటోనోవ్ ఏఎన్-225 మ్రియా విమానం ధ్వంసమైంది. మ్రియా

## ఉక్రెయిన్ ప్రజల పోరాట పటిమకు చిహ్నంగా అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ



రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తమ దేశ ప్రజల పోరాట పటిమకు చిహ్నంగా మారారు. యుద్ధం జరుగుతున్న సమయంలో సెల్ఫీ వీడియోలతో ఉక్రెయిన్ ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. భయం గుప్పిట్లో ఉన్న దేశ ప్రజల్లో ధైర్యం నింపి, కష్టకాలంలో ఎదురొడ్డి నిలిచేందుకు కృషి చేస్తున్నారు. ఆగ్నేయ ఉక్రెయిన్‌లో రష్యా మాట్లాడే ప్రాంతంలో పుట్టిన వొలొదిమిర్ జెలెన్‌స్కీ. కొన్నాళ్లు హాస్యనటుడిగా ఉండి, తర్వాత ఉన్నట్టుండి రాజకీయాల్లో ప్రవేశించి, నేరుగా అధ్యక్ష పదవిని చేపట్టారు! 1978 జనవరి 25న యూదు తల్లిదండ్రులకు జెలెన్‌స్కీ జన్మించారు. కీవ్ జాతీయ అర్థశాస్త్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన వొలొదిమిర్ జెలెన్‌స్కీకి మొదటినుంచి నటనపై ఆసక్తి ఉండేది. దాంతో ఆయన తన 17వ ఏట రష్యన్ టీవీలో ప్రసారమయ్యే కేవీఎన్ అనే టీవీ షోలో పాల్గొన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకే కేవీఎన్‌లో కీలక పాత్రం పోషిస్తున్న ఉక్రెనియన్ టీంలో చేరారు. 2003లో తన కామెడీ బృందం పేరు మీద 'క్వార్టల్ 95' అనే టీవీ నిర్మాణ సంస్థను భాగస్వాములతో కలిసి స్థాపించారు. ఉక్రెయినియన్ టీవీ చానెల్ కోసం ఈ సంస్థ కార్యక్రమాలను రూపొందించింది. జెలెన్‌స్కీ తన సినీ జీవితాన్ని 2008లో 'లవ్ ఇన్ ద బిగ్ సిటీ'తో ప్రారంభించారు. ఆ తర్వాత లవ్ ఇన్ ద బిగ్ సిటీ2, ఆఫీస్ రొమాన్స్, అవర్ టైం, రెవ్స్కి వర్సెస్ నెపోలియన్, లవ్ ఇన్ ద బిగ్ సిటీ3 తదితర సినిమాలలో నటించాడు. జెలెన్‌స్కీ 2015లో 'సర్వెంట్ ఆఫ్ ది పీపుల్' అనే సినిమాలో యాక్ట్ చేశాడు. ఆ సినిమాలో ఆయన యాధృచ్చికంగా ఉక్రెయిన్ ప్రెసిడెంట్ పాత్రలో నటించాడు. ఈ సినిమాలో జెలెన్‌స్కీ హిస్టరీ ప్రొఫెసర్ పాత్ర పోషిస్తూ.. అవినీతికి వ్యతిరేకంగా తీసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఫేమస్ అయ్యారు. అనంతర కాలంలో రాజకీయాలలోకి ప్రవేశించిన జెలెన్‌స్కీ 'సర్వెంట్ ఆఫ్ ది పీపుల్' సినిమా పేరునే తన పార్టీకి పేరుగా పెట్టారు. 2019లో రాజకీయ రంగప్రవేశం చేసిన జెలెన్‌స్కీ కేవలం రెండు నుంచి మూడు నెలల్లోనే అప్పటి ప్రెసిడెంట్ పెట్రో పోరోషెంకోను పదవీచిత్యుడిగా చేశారు. ఆ ఎన్నికల్లో జెలెన్‌స్కీ 73.2 శాతం ఓట్లతో అత్యధిక మెజారిటీ సాధించగా.. మాజీ అధ్యక్షుడు పెట్రో పోరోషెంకో కేవలం 25 శాతం ఓట్లు మాత్రమే సాధించాడు. దాంతో ఆయన 2019 మే 20న ఉక్రెయిన్ ఆరవ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## వివాదాస్పద దొనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాల గురించి..

ఉక్రెయిన్ వివాదంలో దొనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాలు ఇవి కేంద్రబిందువుగా మారాయి. ఈ ప్రాంతాలను రష్యా ఫిబ్రవరి 22న స్వతంత్ర ప్రాంతాలుగా గుర్తించింది. రష్యా సరిహద్దుల వెంబడి తూర్పు ఉక్రెయిన్‌లో డాన్‌బాస్ ప్రాంతం ఉంది. అందులో దొనెట్స్క్, లుహాన్స్క్‌లు అంతర్భాగాలు. పారిశ్రామిక హబ్‌గా డాన్‌బాస్ పేరుగాంచింది. అక్కడ మైనింగ్ ఎక్కువగా సాగుతోంది. దొనెట్స్క్, లుహాన్స్క్‌లో రష్యన్ భాషను మాట్లాడేవారు అధికంగా ఉన్నారు. 2014లో రష్యా.. క్రిమియాను ఆక్రమించింది. అదే సమయంలో దొనెట్స్క్, లుహాన్స్క్‌ల్లో మూడొంతుల భూభాగాలను రష్యా మద్దతున్న వేర్పాటువాదులు తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. ఆ ప్రాంతాలకు దొనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్ (డీపీఆర్), లుహాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్ (ఎల్‌పీఆర్)లుగా పేర్లు పెట్టి, స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. అప్పటి నుంచి తిరుగుబాటు దారులకు, ఉక్రెయిన్ సైన్యానికి మధ్య జరుగుతున్న పోరులో 14వేల మంది చనిపోయారు. అయితే డీపీఆర్, ఎల్‌పీఆర్‌లను ఇప్పటివరకూ ఏ దేశమూ స్వతంత్ర ప్రాంతాలుగా గుర్తించలేదు. ఇప్పుడు రష్యా ఆ పనిచేసింది. నిజానికి వీటికి చాలాకాలంగా రష్యా ఆర్థిక, సైనిక సాయం అందిస్తోంది. అక్కడ వేల మందికి పాస్‌పోర్టులు కూడా మంజూరు చేసింది.




అని ముద్దుగా పిలుచుకునే ఆంటోనోవ్ ఏఎన్-225 విమానం వెడల్పు 290 అడుగులు. పొడవు 275 అడుగులు. ఎత్తు 59 అడుగులు. ఉక్రెయిన్ భాషలో 'మ్రియా' అంటే 'స్వప్నం' అని అర్థం.

- ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలైన 8 రోజుల అనంతరం 3 లక్షల జనాభా ఉండే కీలకమైన రేవు పట్టణమైన ఖెర్సన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు రష్యా సైన్యం మార్చి.3న ప్రకటించింది. నల్ల సముద్రం తీరంలోని ఈ ఓడరేవు కీలకమైనది. యుద్ధం మొదలయ్యాక రష్యా ఆధీనంలోకి వెళ్లిన ఉక్రెయిన్ నగరం 'ఖెర్సన్'.
- మార్చి 4న 'జపోరిజియా' అణు విద్యుత్ కేంద్రంపై రష్యా దాడి చేసింది. ఆగ్నేయ ప్రాంతంలో ఎనర్‌హొడర్ నగరంపై రష్యా దళాలు యుద్ధ ట్యాంకులతో భారీ దాడులకు దిగాయి. దాన్ని ఆక్రమించే ప్రయత్నంలో ఐరోపాలోనే అతిపెద్ద అణు విద్యుత్తు కేంద్రమైన ఉక్రెయిన్‌లోని 'జపోరిజియా'పై మార్చి 4న బాంబులు కురిపించింది. ఈ ధాటికి అక్కడున్న ఓ రియాక్టర్‌లో మంటలు చెలరేగాయి. ఇక్కడ పేలుడు సంభవిస్తే... చెర్నోబిల్‌లో జరిగిన దానికంటే పదిరెట్లు ఎక్కువ నష్టం వాటిల్లేది. అయితే ఇక్కడ పేలుడు సంభవించకుండా సిబ్బంది చర్యలు తీసుకున్నారని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ -IAEA) వెల్లడించింది.

### ఉక్రెయిన్‌లో మానవ సంక్షోభం

ఉక్రెయిన్‌పై రష్యా నెలరోజులుగా చేస్తున్న యుద్ధం తీవ్ర మానవ సంక్షోభానికి దారితీస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి కీవ్, మైకొలేవ్, ఖర్కివ్, ఖేర్సన్, మేరియుపోల్, మెలిటోపోల్ సహా పలు ప్రధాన నగరాలపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో సామాన్య ప్రజలు ముఖ్యంగా పిల్లలు, మహిళలు పెద్దసంఖ్యలో మరణిస్తున్నారు. ఈ యుద్ధం వల్ల దాదాపు 4.40 కోట్లమంది జనాభా ఉన్న ఉక్రెయిన్‌లో దాదాపు కోటిమంది ప్రజలు నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి శరణార్థుల విభాగం వెల్లడించింది. వీరిలో 32 లక్షలమందికి పైగా దేశాన్ని వీడి వలసపోయారని, మరో 65 లక్షలమందికి పైగా నివాస వసతిని కోల్పోయారని తెలిపింది. ఉక్రెయిన్ లోపల దాదాపు 6.5 మిలియన్ల ప్రజలు అంతర్గతంగా స్థాన భ్రంశం చెందారు. రష్యా పెద్దయెత్తున చేస్తున్న క్షిపణి, బాంబుదాడులతో ఉక్రెయిన్‌వాసులు శరణార్థులుగా పోలెండ్, హంగరీ, స్లొవేకియా, రొమేనియా తదితర దేశాలకు వలసపోయినట్లు ఐరాస వెల్లడించింది. ఈ దేశాలు వీరి కోసం సరిహద్దులను తెరచి మానవతా దృక్పథంతో సాయం చేస్తున్నాయి.



### వివాదానికి కారణాలు

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సోవియట్ యూనియన్ అతి శక్తిమంతమైన దేశంగా అవతరించింది. తరువాత కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో జడత్వం, తూర్పు యూరోప్ దేశాల ఆర్థిక వ్యవస్థల బాధ్యత, అవినీతి, నిరుద్యోగం లాంటి అనేక కారణాల వల్ల 1991లో పదిహేను స్వతంత్ర దేశాలుగా అది విడిపోయింది. ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో భాగమైన ఉక్రెయిన్ సోవియట్ విచ్ఛిన్నం అనంతరం 1991లో ప్రత్యేక దేశంగా ఏర్పడింది. 1992 నుంచే ఉక్రెయిన్‌పై నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ) దృష్టిపెట్టింది. ఉక్రెయిన్‌తో సంబంధాలు పెంచుకొంటూ వస్తోంది. అదే ఏడాది నాటో సెక్రటరీ జనరల్ ఉక్రెయిన్‌ను సందర్శించగా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు నాటో ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఇవి రష్యాలో ఆందోళనలు పెంచాయి. ఆ తర్వాత 1994 డిసెంబర్‌లో బుడాపెస్ట్ ఒప్పందంపై అమెరికా, రష్యా, యూకేలు సంతకాలు చేశాయి. దీని ప్రకారం ఉక్రెయిన్ స్వాతంత్ర్యాన్ని, సరిహద్దులను రష్యా గౌరవించాలి.

వ్లాదిమిర్ పుతిన్ 2000 సంవత్సరంలో రష్యా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఆర్థికంగా, రక్షణ పరంగా ఎంతో పటిష్ఠపరిచారు. కానీ 2004లో ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉన్న లిథువేనియా, లాత్వియా, ఇస్తోనియాలు తమ ఆర్థికాభివృద్ధి, సార్వభౌమాధికారం, సరిహద్దు రక్షణల కోసం ఆర్థికంగా అభివృద్ధి చెందిన పశ్చిమదేశాల ఆర్థిక కూటమి అయిన యూరోపియన్ యూనియన్‌లోనూ, రక్షణ కూటమి అయిన నాటోలోనూ చేరిపోయాయి. దీంతో నాటో బలగాలు ఆయా దేశాల్లో తమ స్థావరాలను



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## భారత్‌పై రష్యా-ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం

ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల ప్రభావం పడనుంది. ఇప్పటికే కరోనా వైరస్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు చాలా దెబ్బతిన్నాయి. భారత్ కూడా 2020,2021లో ఆర్థికంగా చాలా నష్టపోయింది. తాజాగా రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం భారత్‌పై అది పెనుప్రభావం చూపించనుంది. ముఖ్యంగా చమురు ధరలు, ద్రవ్యోల్బణం, ఆయుధాలు, విదేశాంగ విధానం వంటి వాటిల్లో భారత్‌కు ఇబ్బందులు ఎదురుకానున్నాయి.

### భారీగా పెరుగుతున్న ముడి చమురు ధరలు..

ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతల ప్రభావం ప్రధానంగా చమురు, గ్యాస్‌పై పడనుంది. ప్రపంచ క్రూడాయిల్ ఉత్పత్తిలో 13శాతం వాటా రష్యాదే. రోజుకు 9.7మిలియన్ పీపాల చమురును ఇది ఉత్పత్తి చేస్తుంది. ఒపెక్ దేశాల్లో అత్యధిక చమురు ఉత్పత్తి చేసే వాటిలో రష్యా కూడా ఉంది. ప్రపంచ గ్యాస్ సరఫరాల్లో రష్యా వాటా దాదాపు 40 శాతం దాకా ఉంటుంది. యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు గత కొద్ది రోజులుగా పీపాకు 90 దాలర్ల స్థాయికి చేరాయి. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. మరోపక్క రూపాయి ధర పతనం కావడంతో దిగుమతులు మరింత ప్రియం కానున్నాయి.

### వ్యాపారంపై ప్రభావం..

యుద్ధం కారణంగా అమెరికా సహా అనేక దేశాలు రష్యాపై కఠిన ఆంక్షలు విధించాయి. దీంతో రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై కూడా ఆప్రభావం ఉంది. రష్యాతో సంబంధాలు బలోపేతం చేసుకోవాలనుకుంటున్న భారత్ ప్రణాళికలు మొత్తం దెబ్బతింటాయి. భారత్ మొత్తం దిగుమతుల్లో రష్యా వాటా 1.4 శాతంగా ఉంది. భవిష్యత్తులో భారత్-రష్యాల ద్వైపాక్షిక పెట్టుబడులను రూ. 3.75లక్షల కోట్లకు తీసుకెళ్లాలని, ద్వైపాక్షిక వ్యాపారాన్ని రూ. 2.25లక్షల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. కానీ, అమెరికా తదితర దేశాలు విధించిన ఆంక్షల నేపథ్యంలో ఇది అంత తేలిగ్గా జరగదు.

### ఆయుధాలపై ప్రభావం..

ప్రపంచంలోని అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల్లో రష్యా ఒకటి. భారత్ వినియోగిస్తున్న ఆయుధాల్లో రష్యా నుంచి కొనుగోలు చేసినవి 50శాతానికి పైగా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా రష్యా నుంచి ఆయుధాలు కొనడం భారత్ తగ్గించింది. కానీ, యుద్ధవిమానాలు, గగనతల రక్షణ వ్యవస్థలు, న్యూక్లియర్ సబ్‌మెరైన్లు వంటి కీలక ఆయుధాల కోసం ఇప్పటికీ మనం ఆ దేశంపై ఆధారపడుతున్నాం. ఇప్పటికే ఉన్న ఆయుధాలకు స్పేర్లు, సర్వీసులు అక్కడి నుంచే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాట్సా వంటి ఆంక్షలు ఆ దేశంపై విధిస్తే.. భారత్‌కు అవస్థలు తప్పవు.

### దౌత్యంలో ఇబ్బందులు..

రష్యా-ఉక్రెయిన్ వివాదంలో భారత్ ఏ పక్షం తీసుకోలేని పరిస్థితి. అమెరికా, రష్యా, ఉక్రెయిన్, ఐరోపా సంఘంతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయా దేశాలు భారత్ మద్దతును ఆశిస్తున్నాయి. ఇప్పటికే అమెరికా బహిరంగంగానే భారత్‌ను మద్దతు కోరింది. అమెరికాతో కలిసి క్వాడ్‌లో, రష్యాతో కలిసి బ్రిక్స్, ఆర్ఐసీ వంటి కూటముల్లో భారత్ భాగస్వామి. ఈ నేపథ్యంలో ఏదో ఒక పక్షం తీసుకోవడం దౌత్యపరంగా భారత్‌కు ఇబ్బందే. అయితే భారత్ రష్యా ఉక్రెయిన్ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని సూచించింది.

### ఆపరేషన్ గంగ

ఉక్రెయిన్‌లో పెద్దయెత్తున భారతీయ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరినీ సురక్షితంగా చేర్చడానికి భారత ప్రభుత్వం 'ఆపరేషన్ గంగ' పేరుతో కార్యక్రమాన్ని చేపట్టింది. ఉక్రెయిన్ నుంచి దాదాపు 23,000 మంది భారతీయ పౌరులను, అదేవిధంగా 18 దేశాలకు చెందిన 147 మంది విదేశీయులను 'ఆపరేషన్ గంగ' ద్వారా భారత ప్రభుత్వం సురక్షితంగా ఖాళీ చేయించింది.

ఏర్పాటు చేసుకున్నాయి. ఈ చర్య తన భద్రతకు ముప్పు కలిగించేదని రష్యా మొదటి నుంచీ భావిస్తున్నది. ఉక్రెయిన్ కూడా నాటో కూటమిలో చేరటానికి చేసిన ప్రయత్నాలు రష్యాకు కోపం తెప్పించాయి. ఉక్రెయిన్‌లో ఉన్న 70 శాతం ఉక్రెయినీ భాష మాట్లాడే ప్రజలు తమ దేశం యూరోపియన్ యూనియన్‌లో చేరితే ఉద్యోగ, వ్యాపార అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ, ఆర్థికాభివృద్ధి జరుగుతుందనీ భావించారు. కానీ మిగతా 30 శాతం రష్యన్ భాష మాట్లాడే ప్రజలు ఉక్రెయిన్ రష్యాలో కలవాలని కోరుతున్నారు. ఇదే అదనుగా తీసుకొని రష్యా, 2014లో ఉక్రెయిన్ తూర్పు ప్రాంతమైన క్రిమియాను ఆక్రమించింది. ఆ తర్వాత క్రిమియాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి దానిని పూర్తిగా తన భూభాగంలో కలుపుకొంది. (క్రిమియా ప్రాంతం ఉక్రెయిన్ పీఠభూమికి దక్షిణాన అజోవ్, నల్ల సముద్రాలకు మధ్యన ఉంటుంది. క్రిమియాకు తూర్పు వైపున కెర్చ్ జల సంధి ఉంటుంది. దీన్ని దాటితే రష్యా వస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత 2014లో తూర్పు-పశ్చిమ దేశాల వివాదానికి క్రిమియా కేంద్రబిందువైంది.)

2019లో అధ్యక్షుడైన వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆధ్వర్యంలో మళ్లీ ఉక్రెయిన్... నాటో సభ్యత్వం విషయం తెరపైకి తీసుకొచ్చింది. నాటోలో ఉక్రెయిన్‌కి సభ్యత్వం లభిస్తే... తన భద్రతకు ముప్పువాటిల్లే అవకాశం ఉందని రష్యా భావిస్తోంది. అందుకే అధ్యక్షుడు పుతిన్ వ్యతిరేకిస్తూ వస్తున్నాడు. ఇదే విషయమై రష్యా కొంత కాలంగా పశ్చిమ దేశాలపైనా ఒత్తిడి తెస్తూనే ఉంది. అయినా అటు అమెరికా, పశ్చిమ దేశాల నుండి కానీ ఇటు ఉక్రెయిన్ నుండి కానీ నాటో విస్తరణ ఉండబోదని ఎలాంటి హామీ రాలేదు. పైగా ఆర్థిక ఆంక్షలు విధిస్తామని బెదిరింపులకు దిగాయి. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి రష్యా మిలిటరీ ఆపరేషన్ మొదలు పెట్టింది.

### రష్యాపై వివిధ దేశాల ఆంక్షలు

ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేయడంతో అమెరికాతో పాటుగా పలు దేశాలు ప్రపంచ చరిత్రలోనే అత్యంత కఠినమైన ఆంక్షలను రష్యాపై విధించాయి. రష్యాపై ఐరోపా సమాఖ్య( యూరోపియన్ యూనియన్-ఈయు)తో పాటు జపాన్, ఆస్ట్రేలియా, తైవాన్‌లు ఆంక్షలు విధించాయి. రష్యాతోపాటు బెలారస్ దేశంపైన కూడా ఈ దేశాలు ఆంక్షలు విధించాయి.

- రష్యాపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను



Downloaded From : www.ourstudycircle.in

ప్రకటించారు. రష్యా స్వతంత్ర హోదా ప్రకటించిన దొనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాలతో వర్తక వాణిజ్యాలపై అమెరికా నిషేధం విధించింది. అమెరికాకు చెందిన వారెవరూ ఆ ప్రాంతాల్లో ఇకపై ఎలాంటి ఆర్థిక కార్యకలాపాలూ జరపరాదని పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకోరాదని అమెరికా నిర్ణయించింది.



- ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ప్రతిగా రష్యా విమానాలు తమ గగనతలంపై ఎగరకుండా బ్రిటన్ ఆంక్షలు విధించింది. ఇక నుంచి విమాన, అంతరిక్ష రంగంలో సాంకేతికతను రష్యాకు ఎగుమతి చేయకూడదని కూడా నిర్ణయించింది.
- ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న భీకర దాడుల నేపథ్యంలో ఆర్థిక, ఇంధన, ఇతర రంగాలే లక్ష్యంగా రష్యాపై ఆంక్షలు విధించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ పేర్కొన్నారు.
- ఉక్రెయిన్ పట్ల పుతిన్ చర్యలకు ప్రతిస్పందనగా.. రష్యా ప్రభుత్వ బాండ్ల జారీ, పంపిణీని తమ దేశంలో నిషేధిస్తున్నట్లు జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ఫిబ్రవరి 23న వెల్లడించారు.
- జర్మనీ కూడా రష్యాకు వ్యతిరేకంగా కీలక నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి సహజ వాయువు సరఫరాకు ఉద్దేశించిన 'నార్డ్ స్ట్రీమ్ 2' గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టును నిలిపివేస్తున్నట్లు జర్మనీ ఫిబ్రవరి 22న ప్రకటించింది.
- రష్యా విమానాలను తమ గగనతలంపై నిషేధించాలని 27 దేశాల యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది. ఉక్రెయిన్‌కు ఆయుధాల కొనుగోలుకు నిధులు సమకూర్చాలని నిర్ణయించామని ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా తెలిపారు. ఈయూ చరిత్రలో దాడికి గురవుతున్న దేశానికి ఆయుధ సాయం కోసం నిధులందించడం ఇదే తొలిసారన్నారు.
- ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణను ఐరోపా అణు పరిశోధన సంస్థ 'సెర్న్' ఖండించింది. ఆ సంస్థలో రష్యాకు ఉన్న పరిశీలక హోదా (అబ్జర్వర్ స్టేటస్)ను తాత్కాలికంగా నిలిపివేసింది.

### స్విఫ్ట్ నుంచి రష్యా తొలగింపు

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అమెరికా సహా పలు ఐరోపా యూనియన్ (European Union) దేశాలు మాస్కోపై ఆంక్షలను విధిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని ఆర్థికపరమైన ఆంక్షలు (Financial Sanctions) విధించాయి. అణ్వాయుధాల వాడకంపై పుతిన్ దృష్టి పెట్టడంతో ప్రధాన అంతర్జాతీయ పేమెంట్ ప్లాట్‌ఫాం అయిన SWIFT నుంచి రష్యన్ బ్యాంకులను ప్రపంచ దేశాలు తొలగించాయి. దీంతో రష్యన్ సెంట్రల్ బ్యాంకుకు చెందిన ఆస్తులు స్తంభించి పోయాయి. ఫలితంగా విదేశీ మారక నిధులను యాక్సెస్ చేసే సామర్థ్యాన్ని మాస్కో కోల్పోయింది. మాస్కోకు కీలకమైన సహజ వనరుల వాణిజ్యం.. ముఖ్యంగా చమురు, గ్యాస్ ఎగుమతులు చెల్లింపులు స్విఫ్ట్ ద్వారానే జరుగుతాయి. స్విఫ్ట్ చర్యలతో ఆ ప్లాట్‌ఫాంపై ఎక్కువగా ఆధారపడిన రష్యాకు పెద్ద దెబ్బే తగిలింది. ఆర్థిక ప్రపంచంలో ఏదైనా దేశాన్ని స్విఫ్ట్ నుంచి తొలగించడమంటే అది ఆ దేశం ఇంటర్నెట్ యాక్సెస్‌ను పరిమితం చేయడంతో సమానం. ఇప్పటివరకు కేవలం ఇరాన్ దేశాన్ని మాత్రమే స్విఫ్ట్ నుంచి తొలగించారు. ఫలితంగా ఆ దేశం తన వాణిజ్యంలో మూడో వంతును కోల్పోయింది. అయితే రష్యాకు వ్యతిరేకంగా ప్రస్తుతం విధించిన ఈ స్విఫ్ట్ ఆంక్షలు పాక్షికంగానే అమలు చేశారు. కేవలం కొన్ని రష్యన్ బ్యాంకులను మాత్రమే ఇందులో కవర్ చేశారు. మొత్త దేశానికి నిషేధాన్ని విస్తరించే ఆప్షన్‌ను నిలిపివేశాయి.



### స్విఫ్ట్ అంటే ఏంటి?

SWIFT అంటే Society for Worldwide Financial Telecommunication. సొసైటీ ఫర్ వరల్డ్ వైడ్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్. ఇది డబ్బు బదిలీ లాంటి ప్రపంచ ద్రవ్య లావాదేవీల గురించి సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి ఆర్థిక సంస్థలకు సురక్షితమైన వేదిక. డబ్బును తరలించడానికి 200 దేశాల్లో 11 వేల కంటే ఎక్కువ బ్యాంకులకు సురక్షితమైన ఆర్థిక సేవలను అందిస్తోంది. వివిధ దేశాల మధ్య లావాదేవీలకు ఇది మధ్యవర్తిగా పనిచేస్తుంది. బెల్జియం కేంద్రంగా పనిచేసే ఈ వ్యవస్థ ఈ దేశంతో పాటు కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, నెదర్లాండ్స్, స్వీడన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, యూఎస్ఏ లాంటి 11 దేశాల కేంద్ర బ్యాంకుల పర్యవేక్షణలో ఉంటుంది.

### ఒక వైపు చర్చలు.. మరోవైపు యుద్ధం

రష్యా-ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి ఉన్నతస్థాయి చర్చలు జరుపుదామంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యాకు పలుమార్లు విన్నవించారు. ఇందుకు సుముఖత వ్యక్తంచేసిన రష్యా పలుమార్లు ఇరుదేశాల అధికారులు, మంత్రుల స్థాయిలో చర్చలు జరిపింది. అయితే ఇరుదేశాల మధ్య నెలకొన్న వివాదాస్పద అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇవి విఫలమయ్యాయి. తొలుత ఫిబ్రవరి 28వ తేదీన రష్యా, ఉక్రెయిన్ దేశాల అధికారులు బెలారస్ సరిహద్దులోని గోమెల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా క్రిమియా, డాన్‌బాస్ ప్రాంతాల నుంచి బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రష్యాను ఉక్రెయిన్ డిమాండ్ చేసింది. ప్రాథమిక డిమాండ్లపై ఇరువర్గాలు పట్టు సడలించకపోవడంతో చర్చల్లో ఎలాంటి ముందడుగు పడలేదు. రెండో విడత చర్చలు బెలారస్ సమీపంలో పోలాండ్ సరిహద్దుల వద్ద మార్చి 3న జరిగాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి పౌరులు సురక్షితంగా బయటకు వెళ్లేందుకు వీలుగా సేఫ్ కారిడార్లను నిర్వహించాలని ఇరుపక్షాలు నిర్ణయించాయి. మూడో విడత చర్చలు మార్చి 10న టర్కీలోని అంటల్యాలో జరిగాయి. ఈ చర్చల్లో రష్యా, ఉక్రెయిన్ దేశాల విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఆమోదయోగ్య పరిష్కారానికి రావడంలో ఉభయపక్షాలు విఫలమయ్యాయి. దీంతో నెలరోజులుగా ఉక్రెయిన్‌పై రష్యా దాడి నిరవధికంగా జరిగి అపార ప్రాణ, ఆస్తి నష్టాలను కలుగజేస్తోంది.



Downloaded From : www.ourstudycircle.in

# నారీశక్తి పురస్కారాలు ప్రదానం



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి 8) పురస్కరించుకొని వివిధ రంగాల్లో విశిష్టమైన ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన 28 మంది మహిళలకి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నారీశక్తి పురస్కారాలు అందజేశారు. 2020, 2021 సంవత్సరాలకు గాను మార్చి 8న న్యూఢిల్లీలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది.

కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ.. మహిళా సాధికారతతోనే సమాజంలో సానుకూల మార్పులు వస్తాయన్న ఉద్దేశంతో వివిధ రంగాల్లో ప్రత్యేకంగా కృషి చేసిన మహిళలకి నారీశక్తి పురస్కారాలను అందజేస్తోంది. వ్యవసాయం, విద్య, సాహిత్యం, కళలు, స్టెమ్ (సైన్స్&టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) సృజనాత్మకత, దివ్యాంగుల హక్కులు, వన్యప్రాణుల సంరక్షణ, ఎంట్రప్రెన్యుర్‌షిప్ రంగాల్లో అవిరళ కృషి చేసిన మహిళలకి అవార్డులు అందజేశారు. 1999లో వీటిని నెలకొల్పారు. అప్పుడు స్త్రీ శక్తి పురస్కారాలుగా పిలిచేవారు. 2015లో వీటిని నారీశక్తి పురస్కారాలుగా పేరు మార్చారు. వీటిని ప్రధానంగా 6 సంస్థలు మరియు 2 వ్యక్తిగత విభాగాలుగా విభజించారు. ప్రతి ఇన్‌స్టిట్యూషనల్ విభాగాన్ని భారతదేశ చరిత్రలోని మహిళల పేర్లు నిర్ణయించారు. ఇన్‌స్టిట్యూషనల్ విభాగంలో రూ. 2 లక్షల నగదు అవార్డు మరియు వ్యక్తిగత విభాగంలో రూ. 1 లక్ష నగదు బహుమతి అందిస్తారు. 6 ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలను చూస్తే...

**1) దేవి అహల్యభాయి హోల్కర్ అవార్డు :** మహిళల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వ రంగ సంస్థ లేదా ప్రైవేటు సంస్థకు అందిస్తారు. 18వ శతాబ్దంలో (1725-1795) మరాఠ మాల్వా సామ్రాజ్య పాలకురాలు పేరును ఈ అవార్డుకు పెట్టారు.

**2) కన్నగి దేవి అవార్డు :** బాలల సెక్స్ రేషియో ఎక్కువగా ఉన్న రాష్ట్రానికి ఈ అవార్డు ఇస్తారు. తమిళులు దేవతగా పూజించే కన్నగి పేరును ఈ అవార్డుకు పెట్టారు. 'శిలప్పదికారం' మహాకావ్యంలో కథానాయిక కన్నగి.

**3) మాతా జీజాభాయి అవార్డు :** మహిళా సేవలు మరియు సౌకర్యాలు అందిస్తున్న పట్టణ స్థానిక సంస్థలకు అందిస్తారు. శివాజీ మహరాజ్ తల్లి పేరును ఈ అవార్డుకు పెట్టారు.

**4) రాణి గైడిన్లు అవార్డు :** మహిళా సంక్షేమానికి కృషి చేసిన పౌర సమాజ సంస్థకు అందిస్తారు. 20వ శతాబ్దంలో బ్రిటీష్ వారిని ఎదుర్కొన్న నాయకురాలు నాగవంశ రాణి గైడిన్లు పేరును ఈ అవార్డుకు నిర్ణయించారు.

**5) రాణి లక్ష్మీబాయి అవార్డు :** మహిళా సాధికారత కోసం పరిశోధన మరియు అభివృద్ధికి పాటుపడిన సంస్థకు అందించే అవార్డు. దీనిని 1857 మొదటి స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి పేరును ఈ అవార్డుకు పెట్టారు.

**6) రాణి రుద్రమదేవి అవార్డు :** మహిళా సంక్షేమం ముఖ్యంగా బేటీ బచావో - బేటీ పఢావో యోజనలో కృషిచేసిన రెండు డిస్ట్రిక్ట్ పంచాయత్‌లు మరియు రెండు గ్రామ పంచాయతీలకు బహూకరిస్తారు. 13వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య పాలకురాలు రుద్రమదేవి పేరుమీద ఈ అవార్డును అందిస్తారు.

### ప్రసన్నశ్రీకి నారీశక్తి పురస్కారం

విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సత్తుపాటి ప్రసన్నశ్రీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి-2021 పురస్కారాన్ని అందుకున్నారు. ఏయూలో ప్రొఫెసర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్‌గా పనిచేస్తున్న ఈమె అల్పసంఖ్యాక గిరిజన భాషల సంరక్షణకు కృషిచేస్తూ వాటికి లిఖిత రూపాలను అభివృద్ధి చేస్తున్నారు. ఆమె భగత, గడభా, కోలమి, కొండ, దొరలాంటి 19 గిరిజన భాషలకు అక్షరాలు, సంఖ్యలను రూపొందించిన మొదటి మహిళగా గుర్తింపు పొందారు. 'వరల్డ్ అట్లాస్ ఆఫ్ ఎండేజర్డ్ ఆల్ఫాబెట్స్, యూఎస్ఏ(2019)' గుర్తింపు పొందిన తొలి భారతీయ, ఆసియా మహిళగా పేరొందారు.

**నారీశక్తి పురస్కారాలు - 2021**


| పేరు | రాష్ట్రం / యుటి | కృషి చేసిన రంగం / విభాగం |
|---|---|---|
| 1. సత్తుపాటి ప్రసన్న శ్రీ | ఆంధ్రప్రదేశ్ | లింగ్విస్ట్ ప్రిజర్వింగ్ మైనారిటీ ట్రైబల్ లాంగ్వేజ్ |
| 2. టాగే రీటా టకే | అరుణాచల్‌ప్రదేశ్ | ఎంటర్ ప్రెన్యూర్ |
| 3. మధులికా రాంటెకే | ఛత్తీస్‌ఘడ్ | సామాజిక సేవకురాలు |
| 4. నిరంజనాబెన్ ముకుల్‌భాయి కలార్తి | గుజరాత్ | రచయిత మరియు విద్యావేత్త |
| 5. పూజా శర్మ | హర్యానా | రైతు & ఎంటర్ ప్రెన్యూర్ |
| 6. అన్షుల్ మల్హోత్రా | హిమాచల్‌ప్రదేశ్ | చేనేత కళాకారిణి |
| 7. శోభాగస్తీ | కర్ణాటక | సామాజిక ఉద్యమకారిణి దేవదాసీ వ్యవస్థ నిర్మూలన |
| 8. రాధికా మీనన్ | కేరళ | ఇండియన్ మర్చంట్ నేవీలో ప్రతిభ కనబరచినందుకు |
| 9. కమల్ కుంభర్ | మహారాష్ట్ర | సోషల్ ఎంటర్ ప్రెన్యూర్ |
| 10. శృతి మహాపాత్ర | ఒడిశా | డిసెబిలిటీ రైట్స్ ఆక్టివిస్ట్ |
| 11. బతూల్ బేగం | రాజస్థాన్ | మాండ్ & భజన్ ఫోక్ సింగర్ |
| 12. తార రంగస్వామి | తమిళనాడు | సైక్రియాట్రిస్ట్ & రీసెర్చర్ |
| 13. నీరభా మాధవ్ | ఉత్తరప్రదేశ్ | హిందీ రచయిత్రి - ట్రాన్స్ జెండర్స్ & టిబెటన్ కాందిశీకుల హక్కుల ఉద్యమ కారిణి |
| 14. నీనా గుప్తా | పశ్చిమబెంగాల్ | గణిత శాస్త్రవేత్త |



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# విశాఖపట్నంలో ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్-2022 విన్యాసాలు


ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సముద్ర జలాల్లో రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష(ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ-PFR)-2022, మిలాన్(బహుపాక్షిక నావికా విన్యాసాలు)-2022 విన్యాసాల్ని భారత నావికాదళం నిర్వహించింది.

### రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష - 2022

తూర్పు నావికాదళ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం సముద్ర జలాల్లో ఫిబ్రవరి 21న రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష(ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ-PFR)-2022ను నిర్వహించారు. భారతదేశ చరిత్రలో ఇది 12వ ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ (PFR). దేశ తూర్పు తీరంలో మూడో సమీక్షగా విశాఖలో జరిగింది. త్రివిధ దళాలకు అధిపతి హోదాలో భారత రాష్ట్రపతి తన పదవీకాలంలో యుద్ధ నౌకలను సమీక్షించే కార్యక్రమమే ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ (PFR). స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' థీమ్‌తో నిర్వహించిన ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ(PFR)-2022లో త్రివిధ దళాధిపతి హోదాలో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పాల్గొన్నారు. ముందుగా 21 తుపాకులతో భారత నౌకాదళం సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన రాష్ట్రపతి.. ప్రెసిడెంట్ యాచ్‌గా పిలిచే భారత 'ఐఎన్ఎస్ సుమిత్ర' యుద్ధనౌకలో ప్రయాణిస్తూ.. లంగరు వేసిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను ఆయన సమీక్షించారు. 2022 ఏడాది పీఎఫ్ఆర్‌కు తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా సమన్వయకర్తగా వ్యవహరించారు. మొత్తం షిప్‌లను సమీక్షించిన తర్వాత సబ్‌మెరైన్ కాలమ్‌లో ఉన్న ఐఎన్ఎస్ వేలా, ఐఎన్ఎస్ సింధుకీర్తి, ఐఎన్ఎస్ సింధురాజ్ జలాంతర్గాముల్ని ఆయన సమీక్షించారు. పీఎఫ్ఆర్‌లో భాగంగా మొత్తం 44 యుద్ధనౌకలను రాష్ట్రపతి సమీక్షించారు. అనంతరం స్మారక స్టాంపు, ఫస్ట్‌డే కవర్‌లను రాష్ట్రపతి విడుదల చేశారు. రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష సందర్భంగా పలు విన్యాసాలు ప్రదర్శించారు. భారత నౌకాదళం తన సామర్థ్యాల్ని ఘనంగా ప్రదర్శించింది.

- గతంలో విశాఖపట్నం కేంద్రంగా ఒక ఫ్లీట్ రివ్యూ, ఒక అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ జరిగాయి. 2006లో తొలిసారి రాష్ట్రపతి యుద్ధనౌకల సమీక్ష(ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ-పీఎఫ్ఆర్) జరిగింది. అనంతరం 2016లో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (IFR) విశాఖపట్నం నగరం వేదికగా జరిగింది. ఇప్పుడు జరిగినది రెండో పీఎఫ్ఆర్.

### 11వ మిలాన్-2022 విన్యాసాలు

నౌకాదళ విభాగంలో ప్రతిష్టాత్మకమైన 11వ మిలాన్ (బహుళదేశాల నౌకాదళ విన్యాసాలు)-2022 అంతర్జాతీయ విన్యాసాలు తొలిసారిగా విశాఖపట్నంలో 2022 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 4వ తేదీ వరకు నిర్వహించారు. ఈ విన్యాసాలకు భారత నౌకాదళం సారథ్యం వహించింది.

- 'స్నేహం - సమన్వయం - సహకారం(Camaraderie - Cohesion - Collaboration)' థీమ్‌తో 2022 ఏడాది మిలాన్ విన్యాసాలు నిర్వహించారు.
- విశాఖపట్నంలోని తూర్పు నావికాదళం(ఈస్టర్న్ నేవల్ కమాండ్ - ENC) ప్రధాన స్థావరంలో ఈ విన్యాసాలు జరిగాయి.
- నౌకాదళ విభాగంలో కీలకమైన మిలాన్‌లో భారత నౌకాదళం సహా 39 దేశాలు పాల్గొన్నాయి
- 'మిలాన్-2022' వేడుకల్లో భాగంగా నిర్వహించిన యుద్ధ విన్యాసాలు, అంతర్జాతీయ నగర కవాతు(ఇంటర్నేషనల్ సిటీ పరేడ్) వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన మిలాన్-2022 ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 39 దేశాల ప్రతినిధులు, 13 దేశాల యుద్ధనౌకల సిబ్బంది పాల్గొన్నారు.

### 'ఐఎన్ఎస్ విశాఖపట్నం'ను జాతికి అంకితం చేసిన సీఎం జగన్

తూర్పు నౌకాదళంలోని నావల్ డాక్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ పాల్గొని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ విశాఖపట్నం'ను జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 28న సముద్ర జలాల వినియోగం, భద్రతలో సామూహిక సహకారం అనే అంశంపై వివిధ దేశాల ప్రతినిధులతో సదస్సు నిర్వహించారు.

### మిలాన్ విన్యాసాలు

- రెండేళ్లకోసారి నిర్వహించే మిలాన్ విన్యాసాలు 1995లో ప్రారంభమయ్యాయి. 'మిలాన్' అంటే.. హిందీలో సమావేశం అని అర్థం. వివిధ దేశాల మధ్య సహృద్భావ వాతావరణంలో స్నేహ పూర్వక సత్సంబంధాల్ని మెరుగు పరుచుకోవడంతో పాటు శత్రుసైన్యానికి బలం, బలగం గురించి తెలియజేసేందుకు మిలాన్ విన్యాసాలు నిర్వహిస్తుంటారు.
- మొత్తంగా ఇప్పటి వరకూ 11 సార్లు మిలాన్ విన్యాసాలు జరిగాయి
- మిలాన్‌ను 'మినీ ఐఎఫ్ఆర్'గా పిలుస్తారు. ఈసారి జరిగిన మిలాన్ - 2022లో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ(ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ-ఐఎఫ్ఆర్)కు దీటుగా 39 దేశాలు పాల్గొనడం విశేషం.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# జనరల్ తెలుగు

ఎపిపిఎస్‌సి గ్రూప్- IV అభ్యర్థులకు తెలుగు వర్ణమాలలో హల్లులలో క నుండి త వరకు గల అక్షరాలకు సంబంధించిన పర్యాయ పదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి వికృతిలను ప్రస్తుత నూతన పాఠ్యపుస్తకాలను (VI-X) ఆధారముగా చేసుకొని ఇవ్వడం జరిగినది.

## పర్యాయ పదాలు

### క

కన్ను - అక్షి, చక్షువు, నేత్రము, నయనం, దృష్టి
కపి - కోతి, మర్కటం
కుమారుడు - తనయుడు, పుత్రుడు
కూరిమి - స్నేహం, చెలిమి
కాశీ - వారణాసి, అవిముక్తం
కనకము - బంగారం, పసిడి, స్వర్ణం, పుత్తడి, పైడి
కర్ణము - చెవి, వీను
కుదురు - ఊత, ఆధారం
కులము - తెగ, జాతి
కంఠీరవము - సింహం, మృగరాజు, కేసరి,పంచాస్యం
కరము - చేయి, హస్తము, కేలు
కృషి - ప్రయత్నము, శ్రమ
కాయం - శరీరం, దేహం, తనువు
కేతనం - జెండా, టెక్కెము, పతాక, ధ్వజం
కేలు - హస్తము, పాణి,చేయి
కపోలము - చెక్కిలి, బుగ్గ
కిసలయం - చిగురు, పల్లవం
క్షుధ - ఆకలి, క్షుత్తు, బుభుక్ష
కొక్కెర - కొంగ, బకం
కప్ప - భేకం, దర్దురం, మండూకం
కరి - ఏనుగు, గజము
కమలము - పద్మము, నళినము
కార్ముకం - విల్లు, ధనస్సు, శరాసనం, సింగిణి
కైరవం - కలువ, కల్హారం, కుముదం, ఉత్పలం, ఇందీవరం, కువలయం
కొండాడి - పొగడ్త, స్తుతించి
కోరిక - వాంఛ, తృష్ణ, ఈప్సితం
కౌముది - వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
కొండ - మల, గిరి, అద్రి, గోత్రము, పర్వతము
కీర్తి - యశస్సు, ఖ్యాతిప్రఖ్యాత
కాణాచి - నిలయం, స్థానం
కురులు - శిరోజాలు, కేశాలు
కరుణ - దయ, జాలి
కల్మషం - కలశం, కమలం, పాపం
కొడుకు - పుత్రుడు, సుతుడు
కిసలయం - చిగురుటాకు, పల్లవము
కులిశము - పిడుగు, నిర్ఘాతము, అశని
కాంత - మగువ, కొమ్మ, ఇంతి, పడతి

### ఖ

ఖగం - పక్షి, విహగం, పులుగు

### గ

గగనము - ఆకాశం, అంతరిక్షం
గర్భము - కడుపు, పిండం
గోవు - ఆవు, ధేనువు
గభాలున - వెంటనే, తొందరగా
గాణి - రథము, తేరు, స్యందనం
గాడ్పు - గాలి, కరువలి
గేహం - ఇల్లు, గృహం, కేతనం
గృహమేధి - కుటుంబ యజమాని గృహస్థుడు
గిరి - కొండ, పర్వతం, అద్రి
గృహం - ఇల్లు, గేహం,నికేతం

### చ

చెట్టు - తరువు, భూరుహం, పాదపం, మాను, వృక్షం
చిచ్చు - అగ్ని, హుతభుక్కు
చంద్రుడు - ఇందుడు, సుధాకరుడు, శశాంకుడు, జాబిల్లి రజనికుడు, నిశాకరుడు
చాడ్పు - విధం, భంగి, రీతి, తీరు, పోలిక
చలికొండ - మంచుకొండ, హిమవత్పర్వతము
చేయి - కరము, హస్తము

### జ

జలధి - సముద్రం, కడలి
జిహ్వా - నాలిక, రసన, కకుత్తు
జగం - ప్రపంచం, లోకం
జలం - నీరు, వారి
జంతువులు - మృగాలు, మొకములు, మెకములు
జంతువు - పశువు, పసరము

### డ

డెందము - హృదయం, ఎద

### త

తండ్రి - జనకుడు, పిత
తరుణము - సమయం / కాలం
తల్లి - అమ్మ, జనని, మాత
తట్ట - గంప, బుట్ట
తేటి - తుమ్మెద, భ్రమరం, ద్విరేఫం, మిళిందం, బంభరం
తనువు - శరీరం, దేహం
తల్పం - పాన్పు, శయ్య
తేరు - రథం, బండి
తమస్సు / తమం - చీకటి, అంధకారం, ఇరులు, తిమిరం
తావి - పరిమళం, సౌరభం
తరగలు - అలలు, తరంగములు
తాండవం - నృత్యం, నాట్యం, నర్తనం, లాస్యం
తురంగం - గుఱ్ఱం, అశ్వం

## నానార్థాలు

### క

కరణం - పనిముట్టు, శరీరము
కంఠీరవము - సింహము, మత్తగజం, పావురము
కరము - చెయ్యి, మిక్కిలి, ఏనుగు తొండము, కిరణము,పన్ను
కరి - నిదర్శనము,ఏనుగు, కోతి
కారు - నలుపు, అడవి,వర్షర్తువు
కాయం - శరీరం, స్వభావం, సమూహం
కాఋ - దట్టము, అజ్ఞానము, పట్టకారు, వ్యర్థవుమాట
కాలం - సమయం, నలుపు చావు, తాడి(చెట్టు)
కుడ్యం - గోడ, పూత
కుశ - తాడు, నీరు, దర్భ, ఒక ద్వీపము
కేతనం - జెండా, ఇల్లు
కంకణం - తోరం, నీటిబిందువు, స్త్రీలు చేతికి ధరించే ఆభరణం
కన్ను - నేత్రము, చూపు, బండి, చక్రము
కళ - చదువు, శిల్పం, చంద్రునిలో పదహారో వంతు



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

కుండలి - పాము, నెమలి, వరణుడు, పాపము, గుండ్రనిది
కులం - వంశం, జాతి, ఇల్లు
కృషి - సేద్యము, యత్నము, స్త్రీ, కరిసవము
కొమ్మ - శాఖ, ఆడుది, కోటకొమ్మ

**ఖ**

ఖగము - పక్షి, బాణం, సూర్యుడు (గ్రహాలు) గాలి

**గ**

గజం - ఏనుగు, మూడడుగుల కొలత, ఎనిమిది అనే సంఖ్య
గుణం - దారం, స్వభావం, అల్లెతాడు, వింటినారి
గురువు - ఉపాధ్యాయుడు, తండ్రి బృహస్పతి, మేనమామ, రక్షకుడు, పురోహితుడు
గురుడు - ఉపాధ్యాయుడు, తండ్రి, బలీయం

**ఘ**

ఘటం - కుండ, శిఖరం, పాడునూయి

**చ**

చరణము - పాదము, పద్యపాదము, కిరణము; వేరు, కులం, వేదశాఖ

**జ**

జలం - నీరు, ఎఱ్ఱతామర, ఎఱ్ఱకలువ, పూర్వాషాఢ నక్షత్రం
జిహ్వ - నాలుక, వాక్కు, జ్వాల
జలజం - చేప, తామర, ఉప్పు, శంఖం, నత్తగుల్ల

**త**

తార - నక్షత్రం, వాలి భార్య, కంటిపాప, ఓంకారం
తీర్థం - పుణ్యనది, జలం, ఉపాధ్యాయుడు, మంత్రి
తుండం - పక్షి, ముక్కు నోరు, ఖండం
తనువు - దేహం, తోలు, సన్నం
తమస్సు - దుఃఖం, చీకటి, తమము, తమోగుణం
తమ్మి - పద్మం, పద్మవ్యూహం
తలపెట్టు - అనుకొను, ప్రారంభించు, ప్రస్తావించు
తేజస్సు - ప్రకాశం, ప్రభావం, పరాక్రమం
తేరు - రథం, కలుగు

## వ్యుత్పత్త్యర్థాలు

కంఠీవరం - కంఠంలో ధ్వని కలది (సింహం)
కేశము - శిరస్సు ఉండేది - (వెంట్రుక)
కరి - తొండం (కరము) కలది (ఏనుగు)
క్ష్మా - భారము వహించడంలో ఓర్పుకలది (భూమి)
క్ష్మాపాలుడు - భూమిని పాలించేవాడు (రాజు)
కార్ముకం - కర్మకారునిచే చేయబడినది
కేసరి - జూలు కలిగినది
ఖగం - ఆకాశంలో పోయేది (పక్షి)
గురువు - అంధకారమనే అజ్ఞానమును ఛేదించువాడు (ఉపాధ్యాయుడు)
చిత్రగ్రీవం - చిత్రమైన వివిధ వర్ణాలతో కూడిన కంఠం గలది (పావురం)
ఛాందసుడు - ఛందోరూపమైన వేదం చదివిన వాడు బ్రాహ్మణుడు
జలజాతం - నీటి నుండి పుట్టినది (పద్మం)
జలధి - జలమును ధరించినది (సముద్రం)
ఝరి - కాలక్రమంలో స్వల్పమైపోయేది (ప్రవాహం)
తార - దీనిచే నావికులు తరింతురు - చుక్క
తాపసుడు - తపస్సును చేసేవాడు (ముని)

## ప్రకృతి వికృతి

**ప**

పక్షము - పక్క
పంక్తి - బంతి

**ఫ**

ఫలం - చింతపండు

**బ**

బ్రహ్మ - బొమ్మ, బమ్మ
బంధువు - బందుగు

**భ**

భయం - బయం
భాష - బాస
భక్తి - బత్తి
భృంగారం - బంగారం
భత్యము - బత్తెము
భాష - బాస
భాగ్యము - బాగ్గెము
భోజనం - బోనం
భిక్షము - బిచ్చము

**మ**

ముద్ర - ముద్దర
ముఖము - మొగము
మూలిక - మొలక
మౌక్తికం - ముత్తెము, ముత్యం ముత్తయము
మూర్ఖులు - మొరకులు
మత్స్యము - మచ్చెము
మతి - మది
మృదువు - మెదువు
మేఘం - మొగులు

**య**

యత్నము - జతనము
యాత్ర - జాతర

**ర**

రోషం - రసం
రథం - అరదము
రాత్రి - రాతిరి, రేయి
రాజు - రాయలు
రాక్షసుడు - రక్కిసుడు
రాజ్ఞి - రాణి
రాశి - రాసి
రత్నము - రతనము
రాటులు - తేడు

**ల**

లక్ష్మి - లచ్చి
లేఖ - లేక

**వ**

విద్య - విద్దె, విద్దియ
విజ్ఞానం - విన్నాణము
విధము - వితము
వృధా - విత
వాటిక - వాడ

**శ**

శ్రీ - సిరి
శక్తి - సత్తి
శాస్త్రము - చట్టము
శబ్దం - సద్దు
శయ్య - సెజ్జ

**స**

సంతోషం - సంతసం
స్త్రీ - ఇంతి
సుఖం - సుకం / సుగం
సత్యము - సత్తువ / సత్తు
స్థలము - తలము
సముద్రము - సంద్రం
సంధ్య - సందె, సంజ
సింహం - సింగం
స్తంభం - కంబము
స్వామి - సామి

**హ**

హృదయం - ఎద, ఎడద
హంస - అంచ



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram




## దక్షిణ కొరియా నూతన అధ్యక్షుడిగా యూన్ సుక్ యోల్



దక్షిణ కొరియా అధ్యక్ష ఎన్నికల్లో సంప్రదాయవాది మాజీ ప్రాసిక్యూటర్ యూన్ సుక్ యోల్ విజయం సాధించి ఆ దేశ నూతన అధ్యక్షుడిగా మే 10న బాధ్యతలు చేపట్టనున్నారు. 61 ఏళ్ళ యూన్ సుక్ యోల్, లీజే మ్యూంగ్‌ను స్వల్ప తేడాతో ఓడించాడు. ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చివరి ఫలితాల్లో 1 శాతం కంటె తక్కువ ఓట్లతో గెలవడం గమనార్హం. కుంభకోణాల చుట్టూ ప్రచారమైన ఈ ఎన్నికల్లో 77 శాతం ఓట్లు పోలయ్యాయి. సియోల్‌లో జన్మించిన యోల్ సియోల్ నేషనల్ యూనివర్సిటీలో చదివారు. మూన్ జే అధ్యక్షుడి హయాంలో 2019 నుండి 2021 వరకు దక్షిణ కొరియా ప్రాసిక్యూటర్ జనరల్‌గా పనిచేశారు. ఆ దేశ మాజీ ప్రధానమంత్రి జియూనై హై దోషిగా నిర్ధారించడంలో యోల్ ప్రధాన పాత్ర పోషించారు. యోల్ ప్రచారంలో కొన్ని వివాదాలు కూడా చెలరేగాయి. 1980లో కొరియా అధ్యక్షుడిగా పనిచేసిన మిలిటరీ నియంత చున్ దూ హువాన్‌ను ఆకాశానికెత్తడం చాలామంది పరిశీలకులు తప్పుగా భావించారు. ప్రచార సమయంలో లింగ సమానత్వ మంత్రిత్వ శాఖను రద్దు చేస్తాననడం స్త్రీ వాదం, మహిళా హక్కులపై తీవ్ర దుమారం లేసింది.

### హంగేరీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కటాలిన్ నొవాక్



హంగేరి దేశ తొలి మహిళా అధ్యక్షురాలిగా కటాలిన్ నొవాక్ ఆ దేశ పార్లమెంట్ ద్వారా ఎన్నికయ్యారు. ఇటీవల హంగేరి కుటుంబ విధాన మంత్రిగా పని చేసిన ఆమె తన విజయాలన్నీ మహిళల విజయంగా అభివర్ణించారు. ఆ దేశ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బన్‌కు ఆమె సన్నిహిత మిత్రురాలు. మొత్తం 137 ఓట్లకు గాను 51 ఓట్లు సాధించి రైట్ వింగ్ ఫిడెస్జ్ పార్టీ తరపున తమ ప్రత్యర్థి అయిన ఆర్థికవేత్త పీటర్ రోనాను ఓడించారు. ఫిడెస్జ్ పార్టీ సహ వ్యవస్థాపకుడు జనాస్ ఆడెర్ నుండి పార్టీ బాధ్యతలు సైతం మే 10 తర్వాత చేపట్టనున్నారు. కుటుంబ విధాన మంత్రిగా యువ కుటుంబాలు అధిక పిల్లలను కనాలని ప్రోత్సహించి అనేక పన్ను రాయితీలు సైతం నొవాక్ కల్పించారు. 1977లో షీగ్డ్‌లో జన్మించిన నొవాక్ బుడాపెస్ట్‌లోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ పబ్లిక్ సర్వీస్‌లో చదివారు. నొవాక్ తన రాజకీయ జీవితాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సలహాదారుగా 2001లో ప్రారంభించి 2003 వరకు పని చేశారు. అనంతరం 2010లో కూడా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సలహాదారుగా పనిచేసిన ఆమె 2012లో మానవ వనరుల మంత్రిగా కేబినెట్ హోదాలో పనిచేశారు. 2014 ఎన్నికల తర్వాత ఫ్యామిలీ అండ్ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా, 2017 నుండి 2021 వరకు ఫిడెస్జ్ పార్టీ ఉపాధ్యక్షురాలిగా పని చేశారు. 2018లో ఎంపీగా గెలిచారు. 2020 నుండి అధ్యక్షురాలిగా పోటీ చేసే వరకు మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే.

### సౌదీ అరేబియాలో ఒకే రోజు 81 మందికి మరణ శిక్ష అమలు

హత్యలు, ఉగ్రవాదం వంటి నేరాలకు పాల్పడిన 81 మందికి (సౌదీలు 73 మంది, యెమన్లు ఏడుగురు, సిరియన్ ఒకరు) మార్చి 12న సౌదీ అరేబియాలో సామూహికంగా మరణశిక్ష అమలు చేశారు. గల్ఫ్ రాజ్య ఆధునిక చరిత్రలో ఇదే అతిపెద్ద సామూహిక మరణశిక్షల అమలు చర్యగా చెప్పవచ్చు. 1979లో మక్కాలోని దివ్య మసీదును స్వాధీనం చేసుకున్నందుకు దోషులుగా తేలిన 63 మంది ఉగ్రవాదులకు 1980 జనవరిలో సామూహిక మరణశిక్ష అమలు చేశారు. ఇస్లాం మతానికి చెందిన పవిత్ర ప్రదేశంపై జరిగిన ఘోరమైన దాడిగా ఉగ్రవాదుల చర్య గుర్తుండిపోయింది. తాజాగా అంతకంటే ఎక్కువ సంఖ్యలో సామూహిక మరణశిక్షలను అమలు చేయడం గమనార్హం. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సౌదీ ప్రెస్ ఏజెన్సీ మార్చి 12న తాజా మరణశిక్షల గురించి ప్రకటించింది. నిందితుల్లో కొందరు అల్ ఖైదా, ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ ఉగ్రవాదులతో పాటు యెమన్‌లోని హౌతి తిరుగుబాటు దళాల మద్ధతుదారులు ఉన్నట్లు వెల్లడించింది.

### చైనాలో 'స్టెల్త్ ఒమిక్రాన్'



కరోనా వైరస్ తొలిసారి బయటపడిన చైనాలో ఇప్పుడు 'స్టెల్త్ ఒమిక్రాన్(ఒమిక్రాన్ సబ్ వేరియంట్)' రూపంలో కొవిడ్ మహమ్మారి విజృంభిస్తుంది. అసలు కరోనా వైరస్ కన్నా, ఇతర వేరియంట్ల కన్నా స్టెల్త్ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు నిపుణులు గుర్తించారు. రెండేళ్ల తర్వాత తొలిసారి.. చైనాలో మార్చి 15న అత్యధికంగా 5,280 కొత్త కేసులు నమోదయ్యాయి. ముందురోజు కంటే కేసులు రెట్టింపయ్యాయి. చైనాలో 2020 ఫిబ్రవరి 12న అత్యధికంగా దాదాపు 15 వేల కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాతి రోజున 5,090 కేసులు నమోదయ్యాయి. ఒక్కసారిగా కేసులు పెరుగుతుండటంతో చైనా 13 పెద్ద నగరాలను మూసివేసింది. 3 కోట్ల మందికి పైగా ప్రజలను 'లాక్‌డౌన్'లో ఉంచింది. చాలా మేర పరిశ్రమలు మూతపడ్డాయి. అత్యధిక సాంక్రమిక శక్తి ఉన్న కొవిడ్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్‌కు ఉపరకమైన 'బీఏ.2'ను 'స్టెల్త్ ఒమిక్రాన్'గా పిలుస్తున్నారు. దీనిపై బ్రిటన్ ఆరోగ్య, భద్రత సంస్థ (UKHSA) పరిశోధనలు జరుపుతోంది. మూడో వేవ్‌కు కారణమైన ఒమిక్రాన్ మూలరకం కంటే ఇది 1.5 రెట్లు వేగంగా వ్యాపిస్తున్నట్లు నిపుణులు గుర్తించారు. 'స్టెల్త్ ఒమిక్రాన్'కు సంబంధించి.. ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షల్లో ఈ వేరియంట్‌ను నిర్దిష్టంగా గుర్తించడానికి అవసరమయ్యే స్పైక్ ప్రొటీన్లలోని కొన్ని ఉత్పరివర్తనాలు లేవు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# భారత్-ప్రపంచం

## భారత్-యూఏఈ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం




ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లు (యూఏఈ) ఫిబ్రవరి 18న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (Free Trade Agreement -FTA)పై సంతకాలు చేశాయి. 'సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (Comprehensive Economic Partnership Agreement-CEPA)' పేరుతో జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (FTA) పత్రాలపై భారత్ వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ టౌఖ్ అల్ మర్రి సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను ఒకరికొకరు మార్చుకున్నారు. వర్చువల్ పద్ధతిలో జరిగిన ఈ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, అబుదాబీ యువరాజు షేక్ మహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ కూడా పాల్గొన్నారు. అనంతరం 'వ్యూహాత్మక భాగస్వామ్యం: కొత్త హద్దులు, మైలురాయి' అనే పేరుతో సంయుక్త విజన్ ప్రకటనను విడుదల చేశారు. ప్రస్తుతం 2 దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ దాదాపు 60 బిలియన్ డాలర్లు ఉంటే, ఇది వచ్చే ఐదేళ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ప్రపంచంలోని ఇతర దేశాలకు యూఏఈ ఒక గేట్‌వేగా ఉండడం మరో కీలక అంశం.

- వస్తువులు, సేవలు, నిబంధనలు, కస్టమ్స్ విధానాలు, ప్రభుత్వ సేకరణ, మేధో సంపత్తి హక్కులు, ఈ-కామర్స్‌తో సహా పలు అంశాలు తాజా ఒప్పందం

పరిధిలోకి వస్తాయి. ఒప్పందం ప్రకారం రెండు దేశాలు గరిష్ఠ స్థాయి ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకాలు తగ్గుతాయి. సేవలు, పెట్టుబడులకు సంబంధించి పలు నిబంధనలు సరళతరం అవుతాయి. 2020 సెప్టెంబర్‌లో రెండు దేశాలు వాణిజ్య ఒప్పంద చర్చలను లాంఛనంగా ప్రారంభించాయి.

**స్మారక స్టాంప్ ఆవిష్కరణ :-** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవడం, యూఏఈ ఏర్పాటై 50 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఇరు దేశాల నాయకులు సంయుక్త స్మారక స్టాంప్‌ను విడుదల చేశారు.

### భారత వెలుపల యూపీఐని అమలు చేయనున్న తొలి దేశంగా నేపాల్

UPI
UNIFIED PAYMENTS INTERFACE

భారత్ రూపొందించిన ఏకీకృత చెల్లింపుల విధానం(యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్-UPI) నేపాల్‌లో అమల్లోకి రానుంది. ఈమేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) ఫిబ్రవరి 17న ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో భారత వెలుపల యూపీఐని అమలు చేసే తొలి దేశం నేపాల్ అవుతుందని పేర్కొంది. నేపాల్ సర్వీసులు అందించేందుకు ఎన్‌పిసిఐ అంతర్జాతీయ విభాగం ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (NIPL), గేట్‌వే పేమెంట్స్ సర్వీస్ (GPS), మనం ఇన్ఫోటెక్ చేతులు కలిపినట్లు వివరించింది. యూపీఐను ఎన్‌పీసీఐ రూపొందించింది. ఎన్‌పీసీఐ ప్రధాన కార్యాలయం భారత ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబైలో ఉంది.

### పాకిస్థాన్‌లోకి పొరపాటున దూసుకెళ్లిన భారత క్షిపణి



భారత భూభాగం నుంచి మార్చి 9వ తేదీన సూపర్ సోనిక్ వేగంతో దూసుకెళ్లిన క్షిపణి ఒకటి పంజాబ్ ప్రావిన్స్‌లోని ఖానేవాల్ జిల్లా పరిధి మియాన్ చున్ను నగరం సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగనప్పటికీ పౌరుల ఆస్తులకు మాత్రం నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై భారత ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. భారత్ నుంచి ఆయుధ రహిత క్షిపణి పాకిస్థాన్‌లోకి దూసుకెళ్లినమాట వాస్తవమేనని, అయితే సాంకేతిక లోపం కారణంగా జరిగిన యాక్సిడెంటల్ ఫైరింగ్ అని స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు మార్చి 11న వెల్లడించింది. అంతకుముందు ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం భారత దౌత్యాధికారిని మార్చి 10న పిలిపించుకొని తీవ్ర నిరసన తెలిపింది. పారదర్శకమైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది.

### రూ.13 వేల కోట్లతో 2025 -26 వరకు బీఐఎం పథకం



2021-22 నుంచి 2025-26 వరకు (15వ ఆర్థిక కమిషన్ పదవీ కాలం) సరిహద్దు మౌలిక వసతులు, నిర్వహణ (బోర్డర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మేనేజ్‌మెంట్-BIM) పథకాన్ని రూ.13,020 కోట్లతో కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు, నిఘాను మరింత బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని ఫిబ్రవరి 21న ప్రభుత్వం ఒక ప్రకటనను వెలువరించింది. భారత్‌కు పాకిస్తాన్‌తో 3,323 కిలోమీటర్లు, బంగ్లాదేశ్‌తో 4,096, చైనాతో 3,488, నేపాల్‌తో రూ.1,751, మయన్మార్‌తో 1,643, భూటాన్‌తో 699 కిలోమీటర్ల భూ సరిహద్దు ఉంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం చైనా, నేపాల్, భూటాన్ సరిహద్దుల్లో వ్యూహాత్మక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. బంగ్లాదేశ్, పాకిస్తాన్, మయన్మార్ సరిహద్దుల్లో ఫెన్సింగ్, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తోంది. అంతేకాకుండా సరిహద్దుల వెంట హైటెక్ ఎలక్ట్రానిక్ నిఘా పరికరాలను బిగిస్తోంది.



Downloaded From : www.ourstudycircle.in

### కోబ్రా వారియర్ విన్యాసాల నుంచి వైదొలిగిన భారత్

'కోబ్రా వారియర్' పేరిట 2022 మార్చి నెల బ్రిటన్‌లో జరగనున్న బహుళ దేశీయ వైమానిక విన్యాసాల నుంచి భారత్ వైదొలగింది. 2022 మార్చి 6 నుంచి 27 వరకు వేడింగ్టన్‌లో జరగనున్న ఈ విన్యాసాలకు ఐదు తేలికపాటి తేజస్ యుద్ధ విమానాలు పంపాలని ఫిబ్రవరి 23న భారతీయ వాయుసేన ప్రకటన కూడా చేసింది. అయితే ఉక్రెయిన్ సంక్షోభం దృష్ట్యా ఇందులో పాల్గొనకూడదని ఫిబ్రవరి 26న నిర్ణయించింది.

### భారత్ చేరిన మరో మూడు రఫెల్ యుద్ధ విమానాలు



భారత్‌కు మరో మూడు రఫెల్ యుద్ధ విమానాలు చేరాయి. ఫ్రాన్స్ ఎయిర్ బేస్ నుంచి ఫిబ్రవరి 22న ఇవి టేకాఫ్ అయ్యాయి. పలు గంటలు ఏక ధాటిగా ఎగిరి దేశంలో ల్యాండ్ అయ్యాయి. ఈ మూడు రఫెల్ యుద్ధ విమానాలకు యూఏఈ ఎయిర్‌ఫోర్స్ విమానాలు మార్గమధ్యలో ఇంధనం నింపి సహకరిం చాయని భారత వాయుసేన (IAF) ఫిబ్రవరి 23న తెలిపింది. తాజాగా మరో మూడు రాఫెల్ యుద్ధ విమానాల రాకతో దేశంలో వీటి సంఖ్య 35కు చేరింది. 2016 సెప్టెంబర్‌లో సుమారు 50 వేల కోట్ల వ్యయంతో 36 అత్యాధునిక రఫెల్ జెట్ ఫైటర్స్ కొనుగోలుకు ఫ్రాన్స్‌తో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 35 రఫెల్స్ సరఫరా అయ్యాయి. రెండు రఫెల్స్ స్క్వాడ్రన్లను భారత వాయు సేన ఏర్పాటు చేసింది. మరోవైపు ఆర్డర్‌లో చివరిదైన 36వ రఫెల్ జెట్ ఫైటర్ మరికొన్ని వారాల్లో ఫ్రాన్స్ నుంచి భారత్‌కు చేరుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### బిబిఐఎన్ మోటారు వాహనాల ఒప్పందం

బిబిఐఎన్ - బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్ మోటారు వాహనాల ఒప్పందంను మార్చి 8న ఢిల్లీలో జరిగిన సమావేశంలో బంగ్లాదేశ్ మరియు నేపాల్ దేశాలు ఆమోదం తెలిపాయి. ఇందులో భాగంగా భారత్‌తో పరస్పర అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. బిబిఐఎన్ ఒప్పందంపై 2015లో భూటాన్ రాజధాని థింపులో జరిగిన నాలుగు దేశాల రవాణా మంత్రుల సమావేశంలో సంతకాలు చేశారు. ఇందులో భాగంగా కార్గో మరియు ప్రయాణీకుల రవాణా కోసం నాలుగు దేశాలు తమ వాహనాలను ఆయా దేశాలకు వెళ్ళేందుకు అనుమతిస్తారు. మరొక దేశం యొక్క భూభాగంలోకి ప్రవేశించడానికి, వాహనాలు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ అనుమతిని పొందాలి. ఈ ఒప్పందం ప్రకారం సరిహద్దులో ఒక దేశం ట్రక్కు నుండి మరొక దేశానికి వస్తువులను ట్రాన్స్-షిప్‌మెంట్ చేయవలసిన అవసరం లేదు. కార్గో వాహనాలకు ఎలక్ట్రానిక్ సీల్ ఉంటుంది. తద్వారా వాటిని ట్రాక్ చేయవచ్చు. ఈ ఒప్పందాన్ని నాలుగు దేశాలు ఆమోదించిన తరువాత అమల్లోకి వస్తుంది. బంగ్లాదేశ్, భారత్ మరియు నేపాల్ దేశాలు దీనిని ఆమోదించిన విషయం తెలిసిందే. ప్రతిపక్షాల అభ్యంతరాల కారణంగా భూటాన్ ఇంకా ఆమోదించలేదు. 2016 నవంబర్‌లో ఆ దేశ పార్లమెంట్‌లోని ఎగువ సభలో ఈ ఒప్పందాన్ని తిరస్కరించింది. భూటాన్ తమ దేశంలోకి ప్రవేశించే వాహనాల సంఖ్యను పరిమితం చేయాలని కోరుతోంది. పర్యావరణంపై ప్రభావితం అవుతుందని ఆందోళన చెందుతుంది. భూటాన్ మరియు భారత్‌లు ఇప్పటికే ద్వైపాక్షిక ఒప్పందాన్ని కలిగి ఉన్నాయి. దీని ప్రకారం రెండు దేశాల మధ్య వాహనాలు వెళ్ళడానికి వీలు కల్పిస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్యాసింజర్ మరియు కార్గో ప్రొటోకాల్‌లను ఖరారు చేయడానికి నిర్దిష్ట దశలు మరియు కాలపరిమితి గురించి చర్చించారు.

### సింగపూర్ ప్రధాని 'నెహ్రూస్ ఇండియా' వ్యాఖ్యలపై భారత్ అభ్యంతరం



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్ చేసిన వ్యాఖ్యలతో భారత్‌లో రాజకీయ దుమారం రేగింది. నెహ్రూ, బెన్-గురియన్స్ వంటి నేతలు సమోన్నత ఆదర్శాలు, విలువలతో ఆరంభించిన వ్యవస్థలు కాలక్రమంలో ఆ రూపురేఖలను కోల్పోయి, తమ వ్యవస్థాపక నాయకులను మర్చి పోతున్నాయని లీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి చిత్తశుద్ధితో కూడిన చట్టసభ్యుల ఆవశ్యకత, ప్రజాస్వామ్యం ఎలా ఉండాలి అన్న అంశాలపై సింగపూర్ పార్లమెంటులో ఫిబ్రవరి 16న చర్చ సాగింది. ఆ సందర్భంగా లీ 40 నిమిషాల పాటు ప్రసంగిస్తూ 'నెహ్రూస్ ఇండియా' వ్యాఖ్యలు చేశారు. భారత ప్రభుత్వం ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపింది. భారత్‌లో సింగపూర్ హైకమిషనర్ సైమన్ వాంగ్‌ను విదేశీ వ్యవహారాలశాఖ కార్యాలయానికి ఫిబ్రవరి 17న పిలిపించి, లీ వ్యాఖ్యలు సరికాదు (అన్‌కాల్డ్ ఫర్) అని నిరసన వ్యక్తం చేసింది.

### భారత్‌కు 12వ పి-8ఐ గస్తీ విమానం

అమెరికాకు చెందిన దిగ్గజ విమాన తయారీ సంస్థ బోయింగ్...భారత్‌కు 12వ పి-8ఐ గస్తీ విమానాన్ని సరఫరా చేసింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో గస్తీకి ఉపయోగించే ఈ లోహ విహంగాలు భారత నౌకాదళంలో సేవలందిస్తాయి. తొలుత భారత్ ఈ తరహా విమానాలు ఎనిమిదింటిని కొనుగోలు చేసింది. 2016లో మరో నాలుగింటికి ఆర్డర్ ఇచ్చింది. అందులో చిట్టచివరి విమానాన్ని ఫిబ్రవరి 24న భారతదేశం అందుకుంది. శత్రు జలాంతర్గాములను కనిపెట్టడంలో పి-8ఐ అద్భుతంగా పని చేస్తుంది.

### పాకిస్థాన్ మీదుగా అఫ్గనిస్తాన్‌కు గోధుమలను పంపిణీ చేసిన భారత్



తీవ్ర ఆర్థిక మాంద్యంతో పాటు ఆహార కొరతను ఎదుర్కొంటున్న అఫ్గనిస్తాన్‌కు మానవతా సహాయంగా ప్రపంచ ఆహార కార్యక్రమం (WFP) ద్వారా దాదాపు 50 వేల టన్నుల గోధుమలను సరఫరా చేస్తానని భారత్ వాగ్దానం చేసింది. ఇందులో భాగంగా తొలి విడతగా 2,500 టన్నుల గోధుమలను పాకిస్తాన్ భూ మార్గాల ద్వారా అఫ్గనిస్తాన్ ప్రజలకు పంపింది. ఈ మేరకు పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో ఫిబ్రవరి 22న జరిగిన ఒక కార్యక్రమంలో గోధుమలను తీసుకువెళుతున్న 50 ట్రక్కుల మొదటి కాన్వాయ్‌ను అఫ్గాన్ రాయబారి ఫరీద్ మముంద్ జాయ్, డబ్ల్యూఎఫ్‌పీ డైరెక్టర్ బిషో పరాజూలీతో కలిసి విదేశాంగ కార్యదర్శి హర్ష్ ష్రింగ్లా ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) నుంచి గోధుమలు అఫ్గనిస్తాన్‌లోని జలాలాబాద్‌కు అత్తారి వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ద్వారా అఫ్గనిస్తాన్‌కు రవాణా చేస్తారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram




## జాతీయ హైడ్రోజన్ విధానం తొలి భాగం ఆవిష్కరణ



కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్ ఫిబ్రవరి 17న జాతీయ హైడ్రోజన్ విధానం(నేషనల్ హైడ్రోజన్ మిషన్) తొలి భాగాన్ని ఢిల్లీలో ఆవిష్కరించారు.

**జాతీయ హైడ్రోజన్ విధానం మార్గదర్శకాలు :** పర్యావరణ అనుకూలమైన హరిత హైడ్రోజన్(గ్రీన్ హైడ్రోజన్) ఉత్పత్తిని 2030 నాటికి 5 మిలియన్ టన్నుల స్థాయికి పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకుంది. ఇందుకోసం ఉపయోగించే పునరుత్పాదక విద్యుత్ పంపిణీపై 25 ఏళ్ల పాటు అంతర్‌రాష్ట్ర ఛార్జీల నుంచి మినహాయింపు లభించనుంది. కేంద్ర ప్రభుత్వ విధానం ప్రకారం.. పునరుత్పాదక వనరుల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్లను కంపెనీలు దేశంలో ఎక్కడైనా సొంతంగానైనా లేదా డెవలపర్ ద్వారానైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజీల నుంచి కూడా కొనుగోలు చేయొచ్చు. ఈ విద్యుత్‌ను హైడ్రోజన్ ఉత్పత్తి చేసే ప్లాంటు వరకు ట్రాన్స్‌మిషన్ గ్రిడ్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయవచ్చు. ఇందుకోసం పాతికేళ్ల పాటు అంతర్‌రాష్ట్ర ఛార్జీల నుంచి మినహాయింపు ఉంటుంది. 2025 జూన్ 30కి ముందు ప్రారంభించిన ప్రాజెక్టుల కోసం తయారీదారులకు 25 ఏండ్లపాటు అంతర్రాష్ట్ర ప్రసార ఛార్జీల మినహాయింపును కల్పించారు. ఉత్పత్తి ముగింపులో ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్(ISTS)కి మినహాయింపు ఇవ్వనున్నట్లు, ఎగుమతి, గ్రీన్ అమ్మోనియా నిల్వల కోసం ఓడరేవుల దగ్గర బంకర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అలాగే వినియోగించుకోని పునరుత్పాదక విద్యుత్‌ను గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా తయారీదారులు.. 30 రోజుల పాటు పంపిణీ సంస్థ వద్దే అట్టి పెట్టుకుని, అవసరమైనప్పుడు తిరిగి పొందవచ్చు.

- సాధారణంగా వివిధ ఉత్పత్తుల తయారీ కోసం చమురు రిఫైనరీలు మొదలు, ఉక్కు ప్లాంట్ల వరకూ చాలా సంస్థలకు హైడ్రోజన్ అవసరమవుతుంది. ప్రస్తుతం సహజ వాయువు లేదా నాఫ్తా వంటి శిలాజ ఇంధనాల నుంచి దీన్ని ఉత్పత్తి చేస్తున్నారు. అయితే, ఈ ప్రక్రియలో కర్బన ఉద్గారాలు వెలువడి కాలుష్య కారకంగా మారుతున్నందున పర్యావరణ అనుకూలమైన పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి హరిత హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తిపై దృష్టి పెడుతున్నారు. ఇందులో భాగంగానే తాజాగా జాతీయ హైడ్రోజన్ విధానాన్ని రూపొందించారు. రెండో విడతలో దశలవారీగా ప్లాంట్లు హరిత హైడ్రోజన్, హరిత అమ్మోనియా వినియోగించడాన్ని తప్పనిసరి చేయనున్నారు.
- 2021 ఆగస్టు 15న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేషనల్ హైడ్రోజన్ మిషన్ (NHM)ను ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతుల్లో భారత్‌ను అంతర్జాతీయ కేంద్రంగా నిలిపేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.
- చమురు శుద్ధి కేంద్రాలు, ఎరువుల ప్లాంట్లు, ఉక్కు తయారీ యూనిట్లు తమ అంతిమ ఉత్పత్తుల్ని (ఫినిష్డ్ ప్రోడక్ట్స్) తయారు చేసే ప్రక్రియలో హైడ్రోజన్‌ను వినియోగిస్తుంటాయి. చమురు శుద్ధి కేంద్రాల్లో పెట్రోల్, డీజిల్ నుంచి అధికంగా ఉన్న గంధకాన్ని తొలగించేందుకు హైడ్రోజన్‌ను వాడతారు. ప్రస్తుతం ఈ (గ్రే) హైడ్రోజన్‌ను శిలాజ ఇంధనాలైన సహజ వాయువు, నాఫ్తా నుంచి ఉత్పత్తి చేస్తున్న క్రమంలో కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయి. ఈ స్థానంలో పునరుత్పాదక వనరులైన సౌర, పవన విద్యుత్‌ను వినియోగించి నీటిని 2 హైడ్రోజన్ అణువులు, ఒక ఆక్సిజన్ అణువుగా విడదీసి (ఎలక్ట్రోలిసిస్) స్వచ్ఛ హైడ్రోజన్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOC) ఉత్పత్తి చేయబోతోంది. 2024 నాటికి మధుర, పానిపట్ చమురు శుద్ధి కేంద్రాల్లో 'గ్రీన్ హైడ్రోజన్' ప్లాంట్లను ఐఓసీ సంస్థ నెలకొల్పబోతోంది.

### దేశవ్యాప్తంగా 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్' పథకం అమలు

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ABDM)ను కేంద్ర ప్రభుత్వ పథకంగా దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఫిబ్రవరి 26న జరిగిన కేబినెట్ సమావేశంలో ఇందుకు ఆమోదముద్ర వేశారు. అయిదేళ్ల కాలానికి ఈ పథకం కోసం రూ. 1,600 కోట్ల బడ్జెట్ కేటాయించడానికి ఆమోదం తెలిపారు. ఈ పథకాన్ని నేషనల్ హెల్త్ అథారిటీ (NHA) అమలు చేస్తుంది. ఈ పథకం కింద ప్రజలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నంబర్ సృష్టించుకోవచ్చు. దాంతో వారి వైద్య ఆరోగ్య రికార్డులన్నీ అనుసంధానమవుతాయి. వివిధ డాక్టర్లు, ఆసుపత్రుల (హెల్త్‌కేర్ ప్రొవైడర్స్)వద్ద ఉన్న వ్యక్తుల ఆరోగ్య వివరాలన్నీ ఈ నంబర్‌తో అనుసంధానమవుతాయని, దీనివల్ల డాక్టర్లు చికిత్స అందించే సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. టెలిమెడిసిన్ లాంటి సాంకేతిక పరిజ్ఞానానికి ప్రోత్సాహం అందడం వల్ల వైద్యసేవలు దేశవ్యాప్తంగా విస్తృతమవుతాయని చెప్పింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ను పైలెట్ ప్రాజెక్టు కింద లద్దాఖ్, చండీగఢ్, దాద్రానగర్ హవేలి, దామన్-దీవ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

దీవులు, లక్షద్వీప్‌లో విజయవంతంగా అమలు చేసింది. ఈ పైలెట్ ప్రాజెక్టు అమలు సమయంలో డిజిటల్ శాండ్‌బాక్స్ ఏర్పాటు చేసి, 774 అంశాలను దాంతో సమీకృతం చేశారు. 2022 ఫిబ్రవరి 24 నాటికి దేశవ్యాప్తంగా 17,33,69,087 ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్లు సృష్టించి, 10,114 మంది డాక్టర్లను ఇందులో నమోదు చేసినట్లు పేర్కొంది.

### 12-14 ఏళ్ల పిల్లలకు 'కార్బెవాక్స్' కొవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రారంభం



దేశవ్యాప్తంగా 12 నుంచి 14 ఏళ్ల పిల్లలకు కొవిడ్-19 వ్యాక్సినేషన్ మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభమైంది. హైదరాబాద్‌కు చెందిన ఫార్మా సంస్థ 'బయోలాజికల్ ఈ' తయారు చేసిన 'కార్బెవాక్స్' టీకాను 12-14 ఏళ్ల మధ్య వయసు పిల్లలకు రెండు డోసులుగా 28 రోజుల విరామంతో అందిస్తారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం 2021 మార్చి 1 నాటికి దేశంలో ఈ వయసు పిల్లలు దాదాపు 4.7 కోట్ల మంది ఉన్నారు. దేశంలో ఇకపై 60 ఏళ్లు దాటినవారందరికీ ముందుజాగ్రత్త (మూడో) డోసు వేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండో డోసు పొందిన తర్వాత 9 నెలల (39 వారాల) విరామం ఉన్న వారికి ప్రాధాన్యత క్రమంలో మూడో డోసు అందిస్తారు. తొలి రెండు డోసులు ఏ టీకా పొందారో మూడోసారీ అదే వేయాలని కేంద్రం పేర్కొంది.

### ధాన్యం సేకరణలో పంజాబ్‌కు మొదటిస్థానం

ఫిబ్రవరి 20 నాటికి దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను కేంద్రం వెల్లడించింది. వానాకాలం సీజన్‌లో దేశంలో 94.15 లక్షల మంది రైతులు రూ.1.36 లక్షల కోట్ల విలువైన 6.95 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. వానాకాలం సీజన్ ధాన్యం సేకరణలో అత్యధికంగా ధాన్యం సేకరించిన రాష్ట్రాల్లో మొదటి స్థానంలో పంజాబ్ నిలవగా, రెండోస్థానంలో ఛత్తీస్‌గఢ్ నిలిచాయి. తెలంగాణ దేశంలోనే మూడోస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో 32 జిల్లాల్లో 6,872 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం 12.86 లక్షల మంది రైతుల నుంచి 70.39 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. దీని విలువ రూ. 13,775 కోట్లు.

### వంద కిసాన్ డ్రోన్లను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



పంట భూముల్లో క్రిమిసంహారకాలు, వ్యవసాయ ఉత్పత్తులను చల్లేందుకు వాడే 'కిసాన్ డ్రోన్'లను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. దేశంలోని 100 ప్రాంతాల్లో ఒకేసారి వర్చువల్ పద్ధతిలో ఫిబ్రవరి 19న ఈ కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. 2022-23 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కిసాన్ డ్రోన్ల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా రైతులకు డిజిటల్ సేవలు అందిస్తామని తెలిపారు. ఆ సేవలను అందించే క్రమంలో ప్రభుత్వ- ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తామని నిర్మల పేర్కొన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్, పురుగుమందులు, పోషకాలను పిచికారీ చేయడం కోసం కిసాన్ డ్రోన్లను ప్రారంభిస్తామని తెలిపారు.

## 2022-27 మధ్య 'నవ భారత్ సాక్షరత కార్యక్రమం' అమలు



వయోజన విద్య పేరుతో ఇప్పటివరకూ అమలు చేసిన సాక్షరత కార్యక్రమాన్ని ఇక నుంచి సార్వత్రిక విద్య పేరుతో కొత్త రూపంలో అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. 'నవ భారత్ సాక్షరత కార్యక్రమం' పేరుతో దీన్ని 2022-27 మధ్య అమలు చేయడానికి ఆమోదముద్ర వేసింది. ఈ కార్యక్రమం ద్వారా వయోజనులకు అక్షరాలు, అంకెలను నేర్పడమే కాకుండా 21వ శతాబ్దంలో అవసరమైన జీవన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత, వ్యాపార నైపుణ్యాలు, ఆరోగ్య అవగాహన, పిల్లల సంరక్షణ, చదువులు, కుటుంబ సంక్షేమం గురించి చెబుతారు. స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేలా వృత్తివిద్య శిక్షణ ఇస్తారు. ప్రాథమిక, మాధ్యమిక, మాధ్యమికోన్నత చదువులకు సమానమైన విద్య చెబుతారు. పథకాన్ని స్వచ్ఛంద సేవకుల ద్వారా ఆన్‌లైన్ విధానంలో అమలు చేస్తారు. అన్ని రకాల పరికరాలు, వనరులను డిజిటల్ రూపంలో సమకూరుస్తారు. 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఐదేళ్లలో 5 కోట్ల మందిని అక్షరాస్యులను చేయాలన్నది లక్ష్యం. ఏటా కోటిమందికి ఆన్‌లైన్‌లో చదువు చెప్పి, వారి అభ్యాస సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. పథకానికి కేంద్ర ప్రభుత్వం వాటా రూ.700 కోట్లు కాగా, రాష్ట్రాలు రూ.337.90 కోట్లు సమకూర్చాల్సి ఉంటుంది.

**పాఠశాల ఒక యూనిట్ :-** పథకం అమలుకు పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుంటారు. లబ్ధిదారులు, స్వచ్ఛంద ఉపాధ్యాయుల ఎంపిక కోసం పాఠశాలలను ఉపయోగించుకుంటారు. స్థానిక అవసరాలకు తగ్గట్టు వినూత్న కార్యక్రమాలు చేపట్టే స్వేచ్ఛను రాష్ట్రాలకు ఇస్తారు. ఈ పథకం అమలు తీరును అంచనా వేయడానికి రాష్ట్రాలు, జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తారు. కార్యక్రమం అమలుకు విరాళాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు ఉపయోగించుకోవచ్చు. తొలుత 15-35 ఏళ్ల వయసు వారికి ప్రాధాన్యం ఇస్తారు. ఆ తర్వాత 35 ఏళ్ల పైబడిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఇందులోనూ బాలికలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, అట్టడుగు వర్గాలు, సంచార జాతులు, నిర్మాణరంగ కార్మికులకు ప్రాధాన్యం ఇస్తారు.

**ఆకాంక్షిత జిల్లాలకు ప్రాధాన్యం :** నీతి ఆయోగ్ ఎంపిక చేసిన ఆకాంక్షిత జిల్లాలపై తొలుత ప్రత్యేక దృష్టి సారిస్తారు. జాతీయ, రాష్ట్ర సగటు కంటే తక్కువ అక్షరాస్యత ఉన్న జిల్లాలు మహిళల అక్షరాస్యత 60% కంటే తక్కువ ఉన్న జిల్లాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జనాభా అధికంగా ఉన్న జిల్లాలు, బ్లాకులు, విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలకూ ప్రాధాన్యం ఇస్తారు.

- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 15 ఏళ్లు పైబడిన వారిలో నిరక్షరాస్యులు 25.76 కోట్లమంది. అందులో మహిళలు 16.68 కోట్లు. 2009-10 నుంచి 2017-18 మధ్య సాక్షర భారత్ ద్వారా 7.64 కోట్లమంది అక్షరాస్యులుగా మారారన్నది అంచనా. ఇప్పటికీ దేశంలో 18.12 కోట్ల మంది నిరక్షరాస్యులున్నట్లు లెక్క



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## దేశంలో నిరుద్యోగ రేటు 12.6 శాతం

జాతీయ గణాంక కార్యాలయం (NSO) '11వ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (PLFS) గణాంకాలను విడుదల చేసింది. దీని ప్రకారం దేశంలో నిరుద్యోగ రేటు పట్టణ ప్రాంతాల్లో 2021-22 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో (2021-22లో క్యూ1) 12.6 శాతానికి తగ్గింది. 2020 ఏప్రిల్-జూన్ కాలంలో దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో లాక్‌డౌన్‌లు



అమలు చేయడం వల్ల అప్పుడు నిరుద్యోగ రేటు 20.8 శాతానికి పెరగగా ప్రస్తుతం అది 12.6 శాతానికి తగ్గింది. పట్టణాల్లో మహిళల నిరుద్యోగ రేటు 2020 ఏప్రిల్-జూన్ కాలంలో 21.1 శాతంగా ఉంటే, 2021 ఏప్రిల్-జూన్ కాలానికి 14.3 శాతానికి దిగొచ్చింది. కానీ అంతక్రితం త్రైమాసికంతో పోలిస్తే పెరిగింది. 2021 జనవరి-మార్చిలో ఇది 11.8 శాతంగా ఉంది. పురుషుల్లో ఈ రేటు 20.7 శాతం నుంచి 12.2 శాతానికి తగ్గింది. 2021 జనవరి-మార్చి త్రైమాసికంలో ఇది 9.6 శాతంగా ఉండడం గమనార్హం. కార్మిక శక్తి భాగస్వామ్య రేటు పట్టణ ప్రాంతాల్లో 2021 ఏప్రిల్-జూన్ కాలానికి 46.8 శాతంగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది ఉన్న 45.9 శాతంతో చూస్తే స్వల్పంగా పెరిగింది. 2021 జనవరి-మార్చి త్రైమాసికంలో ఇది 47.5 శాతంగా ఉంది. 15 ఏళ్లు అంతకు మించివయసు ఉండి పనిచేయగలిగే సామర్థ్యం ఉన్నా ఉపాధి లేకుండా ఉన్న వారిని నిరుద్యోగుల కింద పరిగణించి ఎన్ఎస్ఓ ఈ గణాంకాలు రూపొందించింది.

### జరోఖా పేరుతో భారతీయ హస్తకళల సంగ్రహం



కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సాంప్రదాయ భారతీయ చేనేత, హస్తకళలు, కళలు మరియు సంస్కృతిని పెంపొందించే ఉద్దేశ్యంతో జరోఖా పేరుతో కంపెండియా ఆఫ్ ఇండియన్ హ్యాండీక్రాఫ్ట్ / హ్యాండ్ లూమ్స్, ఆర్ట్ అండ్ కల్చర్ ప్రోగ్రాంను నిర్వహిస్తోంది. ఇది ఒక పాన్ ఇండియా కార్యక్రమం. 13 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 16 ప్రదేశాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మొదటి ఈవెంట్‌ను భోపాల్‌లో ప్రారంభించారు. భోపాల్‌లోని రాణి కమలాపాటి రైల్వే స్టేషన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. మధ్యప్రదేశ్‌లోని గోండు రాజ్యానికి చెందిన ధీర వనిత కమలాపాటి పేరును ఈ రైల్వే స్టేషన్‌కు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ఈవెంట్‌లో అన్ని స్టాల్స్‌ను మహిళలు ఏర్పాటు చేయడం ప్రత్యేకమైంది. జరోఖా వేడుకల్లో దేశవ్యాప్త చేనేత మరియు హస్తకళా ఉత్పత్తులు ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమంలో భారతీయ హస్తకళలు మరియు చేనేతను పునరుద్ధరించుటలో, ప్రోత్సహించుటలో గణనీయమైన కృషి చేసిన నేత కార్మికులు, మహిళా కళాకారులను సత్కరించారు. స్థానిక సంస్కృతి, కళలు మరియు పండుగలపై దృష్టి సారించే సాహిత్యాలతో పాటు వివిధ రకాల స్థానిక భారతీయ వంటకాలను వివిధ ఫుడ్ స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు.

### మహిళల కోసం 'సమర్థ్' ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రమోషన్ డ్రైవ్



కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (MSME) శాఖామంత్రి నారాయణ్ రాణే మార్చి 7న మహిళల కోసం ప్రత్యేకంగా ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రమోషన్ డ్రైవ్ సమర్థ్‌ని ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు మరియు పథకాల ద్వారా మహిళల్లో ఔత్సాహిక సంస్కృతిని పెంపొందించడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. సమర్థ్‌లో భాగంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. వారిని స్వావలంబన వైపు మరియు స్వతంత్రత వైపు సమర్థ్ తీసుకెళ్తుంది. దీని కింద ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ నిర్వహించే ఉచిత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో 20 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తారు. దీని ద్వారా 2022-23 సంవత్సరంలో దాదాపు 7500 మంది మహిళలకు సహాయం చేస్తారు. దీంతో పాటు ఈ మంత్రిత్వ శాఖ యొక్క పథకాల క్రింద మార్కెటింగ్ సహాయం కోసం దేశీయ మరియు అంతర్జాతీయ ప్రదర్శనలకు పంపబడిన 20 శాతం ఎంఎస్ఎంఈ వ్యాపార ప్రతినిధుల బృందాలు మహిళల యాజమాన్యంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు అంకితం చేయబడుతాయి. జాతీయ చిన్న పరిశ్రమల (NSIC) కార్పొరేషన్ యొక్క వాణిజ్య పథకాలపై వార్షిక ప్రాసెసింగ్ ఫీజుపై 20 శాతం తగ్గింపును 2022-23లో మహిళా పారిశ్రామిక వేత్తలు పొందవచ్చు.

### గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై సమావేశం




గోదావరి-కావేరి అనుసంధానం ప్రాజెక్టుపై ఐదు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ ఫిబ్రవరి 18న ఢిల్లీలోని జలశక్తిశాఖ కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో సమావేశమైంది. జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (NWDA) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ, ఏపీ, కర్ణాటకతో పాటు తమిళనాడు, పుదుచ్చేరి అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సముద్రంలో కలుస్తున్న 247 టీఎంసీల గోదావరి జలాలను వినియోగంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం గోదావరి- కావేరి నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టింది. అయితే, మొత్తం ఖర్చులో 90 శాతం కేంద్రం, 10 శాతం ఖర్చు ఆయా రాష్ట్రాలు భరించాల్సి ఉంది. నదుల అనుసంధానం పూర్తయితే తెలంగాణ సుమారు 80 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్ 90 టీఎంసీలు, పుదుచ్చేరి ఐదు టీఎంసీలు, తమిళనాడు 45 టీఎంసీలు, కర్ణాటక 25 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉంది.

### స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం

స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం దీన్ దయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో ఉప పథకం. 2016 నుండి ఈ కార్యక్రమం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే అమలు చేయబడుతోంది. దీని లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలకు వ్యవసాయేతర రంగాల్లో గ్రామ స్థాయిలో సంస్థలను స్థాపించడానికి మద్దతు



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

ఇవ్వడం గ్రామీణ ప్రాంతంలో స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంపై ఇది దృష్టి సారించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్ స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా అట్టడుగు స్థాయిలో ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ఒక స్థిరమైన నమూనాను అభివృద్ధి చేయడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొంది. గ్రామీణ పేదలు పేదరికం నుండి బయటపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. వ్యాపార నిర్వహణలో ఆర్థిక సహాయం మరియు శిక్షణ కూడా అందించబడుతుంది.

### 14 మందితో డ్యాం సేఫ్టీ జాతీయ కమిటీ



భారీ, మధ్యతరహా డ్యాంల సంరక్షణకు ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం , ఇందుకోసం 14 మందితో జాతీయ కమిటీని ఏర్పాటు చేసింది. రెండు రాష్ట్రాల పరిధిలోకి వచ్చే ఆనకట్టల సంరక్షణపై అథారిటీకి అధికారాలు కట్టబెడుతూ కేంద్రం డ్యాం సేఫ్టీ చట్టాన్ని తెచ్చింది. పార్లమెంటు ఆమోదం తెలిపిన తర్వాత ఫిబ్రవరి 17న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 18న నేషనల్ కమిటీ ఆన్ డ్యాం సేఫ్టీని ఏర్పాటు చేసింది. కేంద్ర జల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించే ఈ కమిటీ బాధ్యతలు, అధికారాలను కూడా గెజిట్‌లో పేర్కొంది. కేంద్ర జల సంఘం డ్యాం సేఫ్టీ అథారిటీ విభాగం, కేంద్ర విద్యుత్తు అథారిటీ, ఐ.ఎం.డి, ఎన్.ఆర్.ఎస్.ఎ, జి.ఎస్.ఐ తదితర సంస్థల డైరెక్టర్లతో పాటు రాష్ట్రాల నుంచి ఏడుగురు సభ్యులు ఇందులో ఉంటారు. రాష్ట్రాలను ఏడు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపు నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. రొటేషన్ పద్ధతిలో కొనసాగుతారు. ఈ కమిటీ కాలపరిమితి మూడేళ్లు. డ్యాం భద్రత రంగంలో అనుభవం ఉన్న ముగ్గురు నిపుణులు కూడా సభ్యులుగా ఉంటారు. కమిటీ నేరుగా నిపుణులను డ్యాం పరిశీలనకు పంపడానికి ఈ చట్టం ద్వారా అవకాశం ఏర్పడింది. అవసరమైనప్పుడు రాష్ట్రాల్లో ఆనకట్టల వ్యవహారాలను చూసే అధికారులను వారు సంప్రదిస్తారు. ఎలాంటి సంరక్షణా కార్యక్రమాలు చేపట్టాలో సూచిస్తారు. వరద ప్రవాహ అంచనాను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటారు. ప్రధాన ఆనకట్టల వైఫల్యానికి సంబంధించిన రికార్డును నిర్వహిస్తారు. డ్యాంల నిర్మాణాన్ని చేపట్టే సంస్థల అర్హతలను నిర్ధారిస్తారు. ఇలా విస్తృతాధికారాలను చట్టం ద్వారా ఈ కమిటీకి కల్పించారు. రెండు రాష్ట్రాల పరిధిలోకి వచ్చే ఆనకట్టలను, ఒక రాష్ట్రంలో డ్యాం ఉండి ఆయకట్టు ఇంకో రాష్ట్రంలో ఉన్నవాటిని నేరుగా ఈ కమిటీనే పర్యవేక్షిస్తుంది. ఈ క్రమంలో శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంల సంరక్షణ ఈ కమిటీ చేతుల్లోకి వెళ్లనుంది.

### ఎన్ఐఆర్‌డీపీఆర్, ఐఐఎంఆర్ మధ్య ఒప్పందం

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తృణధాన్య (మిల్లెట్స్) ఆధారిత జీవనోపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్(NIRD--PR), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(IIMR) సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిల్లెట్ ఆధారిత జీవనోపాధి అంశాలతోపాటు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల ద్వారా మిల్లెట్ ఆధారిత స్థానిక ఆహార వ్యవస్థలు, వ్యవసాయం-పోషకాహార అనుసంధానాలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ఉద్దేశం.

### రీ-రిజిస్ట్రేషన్ ఛార్జీలను భారీగా పెంచిన కేంద్ర ప్రభుత్వం



పాత వాహనాల రీ-రిజిస్ట్రేషన్ ఛార్జీలను కేంద్ర ప్రభుత్వం. భారీగా పెంచింది. 15 ఏళ్లు దాటిన వాహనాలపై ఛార్జీలను సుమారు ఎనిమిది రెట్లు పెంచింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. 2022 ఏప్రిల్ 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న పాత వాహనాలపై 'హరిత పన్ను'ను విధిస్తూ రూపొందించిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. తాజా నిబంధనల ప్రకారం-15 ఏళ్లు దాటిన వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్‌ను ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయించుకోవడంతో పాటు... ఎనిమిదేళ్లు దాటిన తర్వాత తప్పనిసరిగా సామర్థ్య ధ్రువపత్రం తీసుకోవాలి. వ్యక్తిగత వాహనాల రీ-రిజిస్ట్రేషన్ ఆలస్యమైతే నెలకు రూ.300 చొప్పున, వాణిజ్య వాహనాలైతే రూ.500 చొప్పున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఢిల్లీలోని జాతీయ రాజధాని ప్రాంతాన్ని ఈ ఉత్తర్వుల నుంచి మినహాయించారు. అక్కడ 15 ఏళ్లు దాటిన పెట్రోలు, 10 ఏళ్లు దాటిన డీజిల్ వాహనాల రీ-రిజిస్ట్రేషన్లను కేంద్రం ఇప్పటికే రద్దు చేసింది. వాటిని నడపాలనుకుంటే ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాల్సిందే.

### హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు పరిహారం పెంపు



గుర్తుతెలియని వాహనాల ద్వారా జరిగిన (హిట్ అండ్ రన్) రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు కేంద్ర ప్రభుత్వం పరిహారం పెంచుతూ ఫిబ్రవరి 27న నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి 1989 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన చట్టం ప్రకారం గాయపడితే నష్టపరిహారంగా రూ.12,500 మరణిస్తే రూ. 25,000 ఇస్తున్నారు. పాత చట్టంలో నష్టపరిహారం చాలా తక్కువగా ఉండటంతో కేంద్రం సవరణలకు సిద్ధమైంది: హిట్ అండ్ రన్ కేసులో తీవ్రంగా గాయపడిన బాధితులకు నష్టపరిహారంగా రూ.50,000 చెల్లించాలని అదే విధంగా మరణం సంభవించినట్టయితే ఈ మొత్తాన్ని రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు 2022 ఫిబ్రవరి 25న కేంద్రం నోటిఫై చేసింది. ఈ నిర్ణయం 2022 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించింది.

### స్వతంత్రత సైనిక్ సమ్మాన్ యోజన పథకం' అమలు కోసం రూ.3,274 కోట్లు

స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడిన అర్హులైన వారికి పింఛన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలు అందించే 'స్వతంత్రత సైనిక్ సమ్మాన్ యోజన (SSSY) పథకం అమలు కోసం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26 వరకు రూ.3,274 కోట్ల కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని కింద దేశవ్యాప్తంగా 23,566 మంది లబ్ధిదారులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్దేశంతో ఎస్ఎస్ఎస్‌వై పథకం కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు అధికారులు మార్చి 7న విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.



Downloaded From : www.ourstudycircle.in


Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# పర్యావరణ & జీవవైవిధ్యం

## ఇస్రో స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ 'డెసెర్టిఫికేషన్ అండ్ ల్యాండ్ డీగ్రెడేషన్ అట్లాస్'

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆధ్వర్యంలోని స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ 'డెసెర్టిఫికేషన్ అండ్ ల్యాండ్ డీగ్రెడేషన్ అట్లాస్'ను విడుదల చేసింది.




**నివేదికలోని ముఖ్యాంశాలు :**

దేశవ్యాప్తంగా 2011-13 నుంచి 2018-19 మధ్యకాలంలో కొత్తగా 14.5 లక్షల హెక్టార్ల భూమి సారం కోల్పోయింది. ఈ కాలంలో అత్యధికంగా మహారాష్ట్రలో 4,80,094 హెక్టార్ల భూమి ఎడారీకరణ/క్షీణతకు గురై ఈ జాబితాలో తొలి స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా 2018-19 నాటికి మొత్తం 9.78 కోట్ల హెక్టార్ల (29.77%) భూమి క్షీణతకు గురైంది.

**తెలంగాణ :**

తెలంగాణ రాష్ట్ర మొత్తం భూభాగం 1,14,84,000 హెక్టార్లు కాగా.. అందులో 36,38,508 హెక్టార్లు (31.68%) ఎడారీకరణకు గురైంది. తెలంగాణ రాష్ట్రంలో 2003-05 వరకు భూక్షీణతకు గురైన ప్రాంతం.. 31.86% కాగా.. 2011-13 నాటికి ఆ మొత్తం 31.34%కి తగ్గింది. అంటే ఆ పదేళ్లలో భూక్షీణతలో 0.52% తగ్గుదల (59,626 హెక్టార్లు) నమోదైంది. 2011-13 నుంచి 2018-19 మధ్యకాలంలో మాత్రం భూక్షీణత 0.34% (39,652 హెక్టార్లు) మేర పెరిగింది. ఇదే కాలంలో నీటికోతకు గురయ్యే వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గింది. అయితే మానవ చర్యలు, లవణీకరణ కారణంగా క్షీణతకు గురైన భూమి ఎక్కువైంది.

**ఆంధ్రప్రదేశ్ :**

ఆంధ్రప్రదేశ్‌కున్న 1,60,20,500 హెక్టార్ల భూభాగంలో 14.84% (2.37 మిలియన్ హెక్టార్లు) భూమి ఎడారీకరణకు గురైంది. దేశవ్యాప్తంగా 2011-13 నుంచి 2018-19 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో 79,283 హెక్టార్ల భూమి నిస్సారంగా మారింది. 2011-13తో పోలిస్తే 2018-19లో అధిక భూమి క్షీణతకు గురైన రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది. తాజా సర్వే నిర్వహించిన చివరి అయిదేళ్ల కాలంలో ఏపీలో భూక్షీణత దాదాపు ఒకటిన్నర రెట్లకుపైగా అధికమైంది. అటవీ సంపద అంతరించిపోవడమే భూక్షీణతకు ప్రధాన కారణంగా కనిపించింది. తర్వాత నీటికోత, వ్యవసాయ భూముల్లో నీళ్లు నిలిచిపోవడం, మానవ తప్పిదాలు వంటివి ఎడారీకరణ, భూక్షీణతకు ప్రధాన కారకాలుగా నిలిచినట్లు ఇస్రో తేల్చింది.

**వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం భూసార క్షీణత వివరాలు :** రాష్ట్రాలవారీ భూభాగాల పరంగా చూస్తే ఇప్పటివరకూ ఝార్ఖండ్‌లో 68.77%, రాజస్థాన్‌లో 62.06%, ఢిల్లీలో 61.73%, గోవాలో 52.64%, గుజరాత్‌లో 52.22%, నాగాలాండ్‌లో 50%, మహారాష్ట్రలో 46.49%, హిమాచల్‌ప్రదేశ్‌లో 43.11%, త్రిపురలో 42.66%, లద్దాఖ్‌లో 42.31%, కర్ణాటకలో 36.29%, ఒడిశాలో 34.42%, తెలంగాణలో 31.68%, మణిపూర్‌లో 27.44%, మేఘాలయలో 24.86%, జమ్మూకశ్మీర్‌లో 20.86%, పశ్చిమబెంగాల్‌లో 20.10%, ఛత్తీస్‌గఢ్‌లో 17.06%, ఆంధ్రప్రదేశ్‌లో 14.84% భూసారం క్షీణతకు గురైంది.

## 21వ ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు-2022




21వ ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు (వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ సమ్మిట్-WSDS) -2022 ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు వర్చువల్ విధానంలో జరిగింది.

- డబ్ల్యూఎస్‌డీఎస్-2022 సదస్సు యొక్క థీమ్ - 'Towards a Resilient Planet : Ensuring a sustainable and Equitable Future'.
- ఈ సదస్సును ఫిబ్రవరి 16న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..వచ్చే రెండు దశాబ్దాల్లో భారతీయుల ఇంధన అవసరాలు రెట్టింపవుతాయని అంచనా వేశారు. ఇతర దేశాలకు ఆర్థిక, సాంకేతిక సాయం అందిస్తామన్న మాటను అభివృద్ధి చెందిన దేశాలు నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రపంచ జాతుల్లో 8 శాతం జీవజాతులకు భారత్ ఆవాసమని, అందువల్ల ఆవరణ వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత అందరిదని ఆయన హితవు చెప్పారు.
- ది ఎనర్జీ అండ్ రీసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్(TERI) నిర్వహించిన ఈ సదస్సులో 100 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 13 నదుల పునరుజ్జీవన ప్రాజెక్టు



కేంద్ర అటవీ, పర్యావరణం మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ దేశంలోని 13 ప్రధాన నదుల పునరుజ్జీవనం కోసం ప్రాజెక్టును ప్రకటించింది. ఈ నదులు ముఖ్యంగా **హిమాలయ నదులు :** జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లేజ్, యమునా మరియు బ్రహ్మపుత్ర. **దక్కన్ లేదా ద్వీపకల్ప నదులు :** నర్మదా, గోదావరి, మహానది, కృష్ణ మరియు కావేరి. **లోతట్టు పారుదల వర్గం నది :** లూని. ఈ 13 నదులు భారత భౌగోళిక ప్రాంతంలో దాదాపు 57.45 శాతం ప్రాంతాన్ని ఆక్రమించాయి. ఈ ప్రాజెక్టు ప్రధానంగా



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

నాలుగు లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తుంది. నదులు మరియు వాటి ప్రకృతి దృశ్యాల స్థిరమైన నిర్వహణ, జీవవైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ పునరుద్ధరణ, స్థిరమైన జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు విజ్ఞాన నిర్వహణ ఈ ప్రాజెక్టులో భాగంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ పునరుజ్జీవనం కోసం ఎంపిక చేసిన 13 నదుల వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు అమలు కాలం 5 సంవత్సరాలు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయం 19,342.62 కోట్లు. నదీ తీరాన అడవులను సృష్టించడం లేదా నది వెంబడి చెట్లను నాటడం ద్వారా నదులను పునరుజ్జీవింపజేయాలనేది ప్రణాళిక తద్వారా దేశ అటవీ విస్తీర్ణం 7417 చ.కి.మీ. వరకు పెరుగుతుంది. నదీ తీర అడవులు సహజ బఫర్‌లు మరియు బయోఫిల్టర్‌లుగా పని చేస్తాయి. తద్వారా నదుల స్వీయ శుద్ధీకరణ ప్రక్రియ జరుగుతుంది. ఇవి 10 సంవత్సరాల తర్వాత 50.21 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్‌కు సమానమైన సెక్వెస్టర్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

**ప్లాస్టిక్ వ్యర్థాల పరిష్కారానికి సంభవ్ మరియు స్వావలంబన్ కార్యక్రమాలు**

భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సహాయమంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ 'సంభవ్' మరియు 'స్వావలంబన్' కార్యక్రమాలను ప్రారంభించారు. అఖిల భారత ప్లాస్టిక్ తయారీ దారుల సంఘం సహకారంతో కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మార్చి 4, 5 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. 'మీ వ్యర్థాలను తెలుసుకోండి మరియు సరైన మార్గంలో, సరైన పద్ధతిలో రీసైక్లింగ్‌ను ఏ విధంగా చేయాలి' అనే నినాదంతో నిర్వహించిన ఈ సమావేశంలో అనధికారిక వ్యర్థాల రంగాన్ని అధికారికం చేయడంతో పాటు ఎంఎస్ఎంఈ రంగంలో ఉద్యోగాల కల్పన మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం లాంటి అంశాలను సంభవ్ మరియ స్వావలంబన్ కార్యక్రమాల ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. ఈ వేదిక ద్వారా ప్లాస్టిక్ రూపంలో కొత్త జీవనోపాధి మరియు వ్యాపార అవకాశాలమ సృష్టిస్తుంది. దీంతో పాటు ప్లాస్టిక్ కాలుష్య సమస్యను పరిష్కరించడంలో మరియు పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడంలో భారత్‌కు సహాయపడనుంది.

**ఊరికి దూరంగా 0.8 కిలోమీటర్ల దూరంలో ఇటుకబట్టీలు**



ఇటుకల బట్టీలు ఊరికి, పండ్ల తోటలకు కనీసం 0.8 కిలోమీటర్ల దూరంలో ఉండాలని కేంద్ర పర్యావరణ శాఖ పేర్కొంది. అదే సమయంలో రెండు ఇటుక బట్టీల మధ్య కనీసం కిలోమీటర్ దూరం పాటించాలని పేర్కొంది. బట్టీలు అన్నీ ఒకేచోట ఏర్పడితే అవి క్లస్టర్లుగా మారి ఆ ప్రాంతంలో వాయు కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్న కారణంగా ఈ మేరకు షరతు విధించింది. అందువల్ల కొత్తగా ఏ ఇటుకల బట్టీ ఏర్పాటు చేసినా అది ఇప్పుడున్న దానికి కనీసం కిలోమీటర్ దూరంలో ఉండాలని పేర్కొంటూ పర్యావరణ సంరక్షణకు సంబంధించి సవరించిన నిబంధనలను విడుదల చేసింది. ఇటుకలను కాల్చడానికి గొట్టం ద్వారా తెందే సహజవాయువు (పైప్డ్ నేచరల్ గ్యాస్), బొగ్గు, కలప, వ్యవసాయ వ్యర్థాలు వంటివి ఉపయోగించాలని స్పష్టం చేసింది. పెట్‌కోక్, టైర్లు, ప్లాస్టిక్ వంటి ప్రమాదకర వ్యర్థాలను ఎట్టిపరిస్థితుల్లోనూ వాడకూడదని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ పేర్కొంది. మరోవైపు, నివాస ప్రాంతాలు, జల వనరులు, ఇతర సున్నితమైన ప్రాంతాలు, జన సాంద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ బట్టీలు ఎంత దూరంలో ఉండాలన్న దానిపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్ల కొలమానాలు రూపొందించాలని సూచించింది.

## గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ



ఐక్యరాజ్యసమితి పర్యావరణ అసెంబ్లీ (యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీ–UNEA) సమావేశంలో 'గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ' పేరుతో 175 దేశాల మధ్య ప్రపంచంలో అతిపెద్ద బహుళ పాక్షిక పర్యావరణ ఒప్పందం జరిగింది. కెన్యా రాజధాని నైరోబిలో జరిగిన ఈ సమావేశంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయుటలో భాగంగా ప్లాస్టిక్ సప్లై చెయిన్‌ను గుర్తించాలని నిర్ణయించారు. ఈ ఒప్పందంలో భాగంగా 1950ల నుండి ప్లాస్టిక్ వాడకం పెరిగినప్పటి నుండి ఉత్పత్తి అయిన '9 బిలియన్ టన్నుల ప్లాస్టిక్'ను నేరుగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. దీంతో పాటు 2024 నాటికి ఈ ఒప్పందాన్ని ఏ విధంగా అమలు చేయాలనే పనిలో నిమగ్నమయ్యారు. పర్యావరణ ఒప్పందం ముందు ప్రధానంగా రెండు ఆలోచనలు ఉన్నాయి. మొదటి ఆలోచన ప్లాస్టిక్ జీవిత చక్రంలో ఉత్పత్తి నుండి వినియోగం మరియు పారవేయడం వరకు అంశాలను పరిష్కరించడం. దీనికి పెరూ మరియు రువాండా దేశాలు నాయకత్వం వహిస్తాయి. రెండో ఆలోచన చాలా పరిమితమైంది. ఇది సముద్రాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్‌పై దృష్టి సారిస్తుంది. దీనికి జపాన్ దేశం నాయకత్వం వహిస్తుంది. ఈ ఒప్పందం చట్టబద్ధమయినదా? ఇందులోని అంశాలకు చట్టబద్ధత ఉందా? అనే విషయాలు వచ్చినప్పుడు ప్రతి విషయానికి చట్టబద్ధత కల్పించారు. అయితే అధిక ఆదాయ దేశాల కంటే తక్కువ ఆదాయం కలిగిన దేశాలు ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం కష్టం అని కూడా ఈ అంతర్జాతీయ ఒప్పందం అంగీకరించింది. కావున ప్లాస్టిక్ వాడకం మరియు వ్యర్థాలను అరికట్టడంలో దోహదపడటానికి ఒక ఫైనాన్సింగ్ మోడల్ అవసరమని భావించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలిస్తే 2015లో ప్రపంచ వ్యాప్తంగా 381 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయింది. ప్రతి సంవత్సరం వందల వేల టన్నుల ప్లాస్టిక్ సముద్రాలలో పేరుకుపోతోంది. ఈ వ్యర్థాలు చాలావరకు తక్కువ మరియు మధ్య ఆదాయ దేశాలకు చెందినవి. వాటిని రీసైకిల్ చేయడానికి ఆయా దేశాలకు తక్కువ సామర్థ్యం కలదు. ప్లాస్టిక్ కాలుష్యం సముద్ర జీవులపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారతదేశంలో కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం రోజుకు దాదాపు 26,000 టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. రోజుకు 10,000 టన్నులకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించకుండా ఉంటున్నాయి. అయితే భారత తలసరి ప్లాస్టిక్ వినియోగం అమెరికా తలసరి ప్లాస్టిక్ వినియోగంలో దాదాపు పదో వంతు కావడం గమనార్హం.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## పునరుద్ధరణ సామర్థ్యం కోల్పోతున్న అమెజాన్ అడవులు



ఒకపక్క వాతావరణ మార్పులు, మరోపక్క అడవుల నరికివేతతో ప్రఖ్యాత అమెజాన్ వర్షారణ్యం (రెయిన్ ఫారెస్ట్) ఎండిపోతోంది. మానవ తప్పిదాల కారణంగా అమెజాన్ అడవులు రికవరీ అయ్యే ఛాన్సులు క్షీణిస్తున్నాయని, దీంతో ఇవి క్రమంగా అడవుల స్థాయి నుంచి సవన్నా (గడ్డి మైదానాలు)లుగా మారిపోతాయని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. ఇదే నిజమైతే కేవలం అమెజాన్ విస్తరించిన ప్రాంతమే కాకుండా ప్రపంచమంతటిపై పెను ప్రభావం పడుతుందని తెలిపింది. అమెజాన్ బేసిన్‌లోని వర్షారణ్యం ప్రపంచ వర్షారణ్యాల్లో సగానికిపైగా ఉంటుంది. ప్రపంచ కార్బన్ డై ఆక్సైడ్ ($Co_2$) స్థాయి నియంత్రణలో అమెజాన్ వర్షారణ్యానిది కీలకపాత్ర. అయితే ఈ అడవులు క్షీణించి సవన్నాలుగా మారితే $Co_2$ నియంత్రణ బదులు, $Co_2$ వేగంగా పెరిగేందుకు కారణమవుతాయని పర్యావరణ నిపుణులు వివరించారు. గతంలో ఊహించిన దానికన్నా వేగంగా ఈ అడవులు అంతర్ధానం అంచుకు చేరుతున్నాయన్నారు. 25 సంవత్సరాల శాటిలైట్ డేటాను విశ్లేషించి పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. ఇప్పటికే ధ్రువాల వద్ద మంచు కరగడం, వాతావరణంలో $Co_2$ స్థాయిలు పెరగడం, దక్షిణాసియాలో అనూహ్య రుతుపవనాలు, క్షీణిస్తున్న కోరల్ రీఫ్ పర్యావరణ వ్యవస్థలు, అట్లాంటిక్ సముద్ర ప్రవాహాల్లో మార్పులతో ప్రపంచమంతా ప్రమాదం అంచుల్లోకి పయనిస్తోంది. వీటికి అమెజాన్ అడవుల క్షీణత తోడైతే కార్చిచ్చుకు వాయువు తోడైనట్లు ప్రమాదకర పర్యావరణ మార్పులు సంభవిస్తాయని నిపుణుల అంచనా. అమెజాన్ అడవులు అధిక శాతం విస్తరించిన బ్రెజిల్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అడవుల నరికివేత పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ఒకప్పుడు $Co_2$ సింక్ (కార్బన్‌డైఆక్సైడ్‌ను పీల్చుకునే)గా ఉన్న అమెజాన్ ఫారెస్టు ప్రస్తుతం $Co_2$ సోర్స్ (ఉత్పత్తి కారకం)గా మారిందని సైంటిస్టులు హెచ్చరించారు. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అమెజాన్ అడవులు వదిలే కార్బన్‌డైఆక్సైడ్ పరిమాణం 20 శాతం మేర పెరిగిందన్నారు. వాతావరణంలో $Co_2$ పెరగడం ఉష్ణోగ్రతలు పెరిగేందుకు దోహదం చేస్తుంది. ఈ వాయువును పీల్చుకోవడంలో చెట్లు, మృత్తిక కీలక పాత్ర పోషిస్తాయి. ఎప్పుడైతే చెట్ల నరికివేత ఊపందుకొని, మృత్తికలు సారహీనం కావడం జరుగుతుందో $Co_2$ నియంత్రణ అదుపు తప్పుతుంది. అమెజాన్ అడవులు దాదాపు 9000 కోట్ల టన్నుల $Co_2$ను నియంత్రిస్తుంటాయి. ఈ అడవుల క్షీణతతో ఇంత స్థాయిలో $Co_2$ వాతావరణంలోకి విడుదలయ్యే అవకాశాలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతలు తగ్గించాలంటే కర్బన ఉద్గారాలను తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించడం, చెట్ల నరికివేతను నియంత్రించడం, పంటమార్పిడి ద్వారా మృత్తిక సారహీనం కాకుండా కాపాడడం వంటి చర్యలు తీసుకోవాలని అధ్యయన రచయితలు సూచించారు.

### ఇండిగోకు పర్యావరణహిత ఇంధనంతో నడిచే తొలి ఎ320 నియో విమానం




దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో పర్యావరణహిత ఇంధనంతో నడిచే తొలి ఎ320 నియో విమానాన్ని ఎయిర్‌బస్ నుంచి అందుకుంది. సాధారణ ఎయిర్ టర్బైన్ ఫ్యూయల్ (ATF) 90 శాతం, హరిత ఇంధనం (సస్టెయినబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ -SAF) కలిపి ఈ విమానంలో ఇంధనంగా వాడతారు. ఎస్ఏఎఫ్ వల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయి. ఫ్రాన్స్ నుంచి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఫిబ్రవరి 18న ఈ విమానం చేరుకుంది. అయితే వాణిజ్య విమానాలకు ఎస్ఏఎఫ్‌ను వినియోగించడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఎస్ఏఎఫ్‌ను వినియోగించే అంతర్జాతీయ విమానం కలిగి ఉన్న తొలి భారత విమాన కంపెనీ ఇండిగో. అని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది.

### రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్‌గా పేరు మార్చుకున్న రామ్‌కీ ఎన్విరో

సమగ్ర పర్యావరణ నిర్వహణ సర్వీసులు అందించే రామ్‌కీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ పేరు మారింది. 'రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్'గా దీన్ని రీబ్రాండ్ చేస్తున్నట్లు సంస్థ సీఈవో, ఎండీ గౌతమ్ రెడ్డి తెలిపారు. వచ్చే రెండు నెలల్లో దేశీయంగా తమ తొలి ఈ-వేస్ట్ రీఫైనింగ్ ప్లాంటును హైదరాబాద్‌లో ఆవిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. భారత్, సింగపూర్, మధ్య ప్రాచ్య దేశాల్లో.. రామ్‌కీ ఎన్విరో కంపెనీ ఏటా 6-7 మిలియన్ టన్నుల మేర ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేస్తోంది.

### ఎసిటాబులేరియా జలకన్యకే అనే నూతన సముద్రపు ఆల్గే జాతి గుర్తింపు



అండమాన్ ద్వీప సమూహంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఎసిటాబులేరియా జలకన్యకే అనే నూతన సముద్రపు ఆల్గే జాతిని కనుగొన్నారు. శాస్త్రవేత్తలు 2019లో అండమాన్ పర్యటనలో ఈ జాతిని చూశారు. అయితే దాని ఆవిష్కరణను నిర్ధారించడం కష్టమైంది. కాగా శాస్త్రవేత్తలు దాని డీఎన్ఏను క్రమం చేసి జాతులను నిర్ధారించడానికి రెండు సంవత్సరాలు పట్టింది. దీని ఆవిష్కరణ ఇండియన్ జర్నల్ ఆఫ్ జియో మెరైన్ సైన్సెస్‌లో ప్రచురించబడింది. ఎసిటాబులేరియా జలకన్యకే ఫ్లోరిడాలో గుర్తించిన ఎసిటాబులేరియా క్రెనులాటా ఆకుపచ్చ ఆల్గే జాతులను పోలి ఉంటుంది. సంస్కృతంలో జలకన్యకే అంటే సముద్రాల దేవత అని అర్థం. ఈ జాతికి గొడుగు ఆకారపు వృత్తాకార టోపితో ఉన్న పైభాగం, పొడవాటి కొమ్మతో మధ్య ప్రాంతం మరియు రైజోయిడల్ హోల్డ్‌ఫాస్ట్‌తో కూడిన బేసల్ భాగాలను కలిగి ఉంటుంది. దీని కేంద్రకంలో గల భారీ కణం ఇతర సారూప్య జాతుల నుండి వేరు చేస్తుంది. మొక్క యొక్క పునరుత్పత్తి సామర్థ్యం కూడా మరొక ప్రత్యేక లక్షణాన్ని కలిగి ఉండి కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆల్గే, వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను సముద్ర పర్యావరణ వ్యవస్థకు ఆహారంగా మారుస్తుంది. మనం పీల్చే గాలిలో దాదాపు మూండింట రెండు వంతుల ఆక్సిజన్ సముద్రపు ఆల్గే ద్వారా ఉత్పత్తి అవుతుంది. సముద్రపు ఆల్గే చనిపోయి అడుగు భాగంలో మునిగిపోయి అది ఆ తరువాత పెట్రోలియం అవుతుంది.



Downloaded From : www.ourstudycircle.in




## మల్లన్నసాగర్ జలాశయాన్ని జాతికి అంకితం చేసిన సీఎం కేసీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన తెలంగాణలోనే రెండో అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్‌ను ఫిబ్రవరి 24న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభించి.. జాతికి అంకితం చేశారు.




**మల్లన్నసాగర్ జలాశయం విశేషాలు :-**

- కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని తుక్కాపూర్ పంప్‌హౌస్ వద్ద 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్నసాగర్ జలాశయాన్ని నిర్మించారు.
- రూ.6,805 కోట్ల బడ్జెట్‌తో మూడున్నర ఏళ్లలోనే పూర్తి చేశారు. ప్రాజెక్టు కోసం 17,781 ఎకరాల భూమిని సేకరించారు. 8 పంచాయతీలతో పాటు మొత్తం 14 నివాస ప్రాంతాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి.
- కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని అన్ని జలాశయాల కంటే మల్లన్న సాగర్ అతి పెద్దది. అత్యధిక నీటి నిల్వ సామర్థ్యమున్న, అత్యంత ఎత్తున ఉన్న జలాశయంగా గుర్తింపు పొందింది.
- మల్లన్నసాగర్ రిజర్వాయర్ ఎఫ్ఆర్ఎల్ 535 మీటర్లు. అంటే చాలా ఎత్తులో ఉన్న ప్రదేశం. దీంతో మెదక్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు కేవలం గ్రావిటీ ద్వారా జలాల్ని తరలించే వెసులుబాటు లభించనున్నది.
- సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామం వద్ద లిఫ్టు నిర్మించారు. ఒక్కొక్కటి 43 మెగావాట్ల సామర్థ్యంతో ఎనిమిది పంపులను ఏర్పాటు చేశారు. వీటి నుంచి సుమారు 0.85 టీఎంసీల నీటిని రోజూ మల్లన్నసాగర్‌లోకి ఎత్తిపోయనున్నారు.
- ఈ జలాశయానికి 5 ఓటీ స్లూయిస్‌లు (తూములు) ఉన్నాయి. ఆ తూముల ద్వారానే కొండపోచమ్మ, గంధమల్ల రిజర్వాయర్‌కు, సింగూరు ప్రాజెక్టుకు, తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు, మిషన్ భగీరథకు నీటిని తరలిస్తారు. నిజాంసాగర్, సింగూరు, ఘనపూర్ ఆయకట్టు స్థిరీకరణ కూడా ఈ జలాశయంపైనే ఆధారపడి ఉంది. డ్యామ్ ప్రొటోకాల్‌ను అనుసరించి ఇప్పటికే నీటి నిల్వ సామర్థ్య పరీక్షలు విజయవంతమయ్యాయి.
- ఈ జలాశయం ద్వారా 15 లక్షల 71 వేల 50 ఎకరాలకు సాగు నీరు అందనుంది. దేశంలోనే తొలిసారి నదిలేని చోట ప్రాజెక్టు నిర్మాణం చేసింది ఇక్కడే. ఈ ప్రాజెక్టు ద్వారా పది జిల్లాలకు తాగు, సాగునీరు అందించనున్నారు.
- హైదరాబాద్ ప్రజలకు తాగునీరు కోసం 30 టీఎంసీలు భవిష్యత్తులో సరఫరా చేయనున్నారు. పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నుంచే జలాలు అందనున్నాయి.

### 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ప్రారంభం



వనపర్తిలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 'మన ఊరు-మనబడి' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మార్చి 8న శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఈ పథకానికి సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ స్కూళ్లను ఆధునీకరించడాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, 2022-23 బడ్జెట్ కేటాయింపుల్లో దీనికి ప్రాధాన్యమిచ్చింది. మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పేరుతో చేపట్టే ఈ కార్యక్రమానికి రూ.7,289 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో రూ.7289 కోట్లతో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నది. మొదటి దశలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని 9123 పాఠశాలల్లో రూ.3497 కోట్లతో కార్యాచరణ ప్రారంభించింది. పట్టణాల్లో మన బస్తీ-మన బడి అనే పేరుతో దీనిని అమలు చేస్తున్నారు. పథకంలో భాగంగా పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇందులో డిజిటల్ విద్య అమలు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, ఫర్నీచర్, పాఠశాలలకు మరమ్మతులు, రంగులు వేయడం, గ్రీన్ చాక్‌బోర్డులు, ప్రహరీ గోడల నిర్మాణం, కిచెన్ షెడ్లులు, అదనపు తరగతుల నిర్మాణం, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు, నీటి సౌకర్యంతో కూడిన మరుగుదొడ్లను నిర్మించనున్నారు.

### సుల్తాన్‌పూర్‌లో ఫ్లో ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభం

సంగారెడ్డి పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో ఫ్లో(ఫిక్కి లేడీస్ ఆర్గనైజేషన్) ఇండస్ట్రియల్ పార్క్‌ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మహిళా కోసమే ఏర్పాటు చేసిన ఈ ఫ్లో ఇండస్ట్రియల్ పార్కులో 50 ఎకరాలను 25 మంది మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వం కేటాయించింది. మహిళా పారిశ్రామికవేత్తల కోసం పార్క్ ఏర్పాటు చేయడం దేశంలోనే మొట్టమొదటిసారని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇరవై ఏళ్ల కిందట యాభై మంది మహిళా పారిశ్రామికవేత్తలతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (FICCI-ఫిక్కీ) ఎఫ్ఎల్‌వో ప్రారంభం అయ్యింది. తాజాగా ఫిక్కీ ఎఫ్ఎల్‌వో 800ల మంది సభ్యులు దేశవ్యాప్తంగా ఉన్నారు.



Downloaded From : www.ourstudycircle.in

### తెలంగాణ వృద్ధిరేటు 19.10 శాతం




తెలంగాణ రాష్ట్రం 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP), తలసరి ఆదాయంలో రికార్డు స్థాయి వృద్ధిరేటు నమోదు చేసింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మొట్టమొదటిసారిగా జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలో భారీగా వృద్ధిరేటు నమోదు కావడం గమనార్హం. జీఎస్‌డీపీలో 19.46 శాతం నమోదు చేయగా తలసరి ఆదాయంలో దేశంలోనే అత్యధికంగా 19.10 శాతం వృద్ధిరేటును నమోదు చేయడం విశేషం. 2021-22 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీని ప్రస్తుత ధరల్లో రూ. 1,154,860 కోట్లుగా, తలసరి ఆదాయాన్ని రూ. 2,78,833గా కేంద్రం ధ్రువీకరించింది. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ (MOSPI) ఫిబ్రవరి 28న ఈ లెక్కలను అధికారికంగా విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరం(2020-21)లో కరోనా నేపథ్యంలో జీఎస్‌డీపీ వృద్ధిరేటు 2.25 శాతం మాత్రమే కాగా ఈసారి గణనీయంగా పెరిగింది. జీఎస్‌డీపీలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2021-22)లో గత ఏడాది కంటే 16.85 శాతం అధిక వృద్ధిరేటును సాధించింది. తలసరి ఆదాయంలో వృద్ధిరేటు గత ఏడాది కంటే 17.14 శాతం ఎక్కువ సాధించింది.

### బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన



బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఫిబ్రవరి 21న నారాయణఖేడ్‌లో శంకుస్థాపన చేశారు. నారాయణ్‌ఖేడ్‌లో రూ. 4,500 కోట్లతో నిర్మిస్తున్న సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 3.84 లక్షల వ్యవసాయ భూములకు సాగునీరు అందనున్నది. సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో 57 వేల ఎకరాలు, జహీరాబాద్‌లో 1.06 లక్షల ఎకరాలు, అందోల్‌లో 56 వేల ఎకరాలు, నారాయణఖేడ్ సెగ్మెంట్ పరిధిలో 1.65 లక్షల ఎకరాలకు రెండు లిఫ్టుల ద్వారా సాగునీరు అందనున్నది. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలను సింగూర్ జలాశయం మీద నిర్మించనున్నారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాలకు నీటిని అందించేందుకు కాళేశ్వరం నుంచి 20 టీఎంసీలు కేటాయించారు. ఇందుకోసం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో సింగూర్ జలాశయాన్ని అనుసంధానించనున్నారు. కాళేశ్వరం నీటిని సింగూరుకు తరలించి అక్కడి నుంచి లిఫ్టుల ద్వారా 4 నియోజకవర్గాలకు నీరందించే పనులు జరగనున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ. 4,427 కోట్లు ఖర్చు చేయనున్నది. సంగమేశ్వర ద్వారా 12 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారు. దీని ద్వారా సంగారెడ్డి, జహీరాబాద్,అందోల్ నియోజకవర్గాల పరిధిలోని 2 లక్షల 19 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. బసవేశ్వర ద్వారా 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయనున్నారు. నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గాల్లోని లక్షా 65 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం బోరంచ వద్ద బసవేశ్వర ఎత్తిపోతలు.. అందోల్ నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ మండలం ఐదులాపూర్ వద్ద సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నారు. వీటి ద్వారా సంగారెడ్డి, జహీరాబాద్, అంధోల్ నియోజకవర్గాల్లోని 12 మండలాల్లోని 231 గ్రామాలకు సాగునీరందనుంది. బసవేశ్వర ఎత్తిపోతల ద్వారా నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గాల్లో ఎనిమిది మండలాల పరిధిలో ఉన్న 166 గ్రామాలకు నీరందనున్నది.

### తెలంగాణలో అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రయోగశాల ప్రారంభం



హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో అత్యాధునిక, అంతర్జాతీయ ప్రమాణాలతో రూ. 6.5 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 'తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ విత్తన పరిశోధన, పరీక్ష, ధ్రువీకరణ కేంద్రం' భవనాన్ని ఫిబ్రవరి 25న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. రూ. 7 వేల కోట్లతో 14,652 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ విత్తన ల్యాబ్‌ను నిర్మించారు. ఇక్కడ పండించే విత్తనాలతో పాటు, చుట్టుపక్కల రాష్ట్రాల్లో పండే వాటికి పరీక్షలు నిర్వహించి అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యత ధ్రువీకరణ పత్రం జారీ చేయవచ్చు. ఇది దేశంలో ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న రెండో అంతర్జాతీయ విత్తన పరీక్షల ప్రయోగశాల కావడం విశేషం. మొదటిది తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో ఉంది. కానీ అత్యాధునిక, సాంకేతిక సౌకర్యాలతో.. అతి పెద్ద విస్తీర్ణంలో ఏర్పాటైన ప్రయోగశాల తెలంగాణది కావడం గమనార్హం. వీటిలో రూ. 3 కోట్లతో అత్యాధునిక యంత్రాలను ఏర్పాటుచేసి విత్తన నాణ్యత,

### 'తెలంగాణ హెల్త్ ప్రొఫైల్' ప్రాజెక్టు ప్రారంభం




ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా 'హెల్త్ ప్రొఫైల్'కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమగ్ర సమాచార నివేదిక(హెల్త్ ప్రొఫైల్) సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, ములుగులో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మార్చి 5న ప్రారంభించారు. ములుగు జిల్లా కేంద్రంలో ఈ-హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టును మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. తెలంగాణ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేసి ఆరోగ్య వివరాలు సేకరించడంతో పాటు 30 రకాల పరీక్షలు నిర్వహించనుంది. ప్రధానంగా బ్లడ్ గ్రూపింగ్, మూత్రపిండాల పనితీరు, కాలేయం పనితీరుతో పాటు కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్, బ్లడ్ యూరియా తదితరాలు పరిశీలించనుంది. ప్రయోగాత్మకంగా రాజన్న సిరిసిల్ల, ములుగు జిల్లాల్లో 18 ఏళ్ల పైబడిన వారి ఆరోగ్య వివరాల్ని సేకరిస్తారు. ఫలితాల్ని 'ఈ-హెల్త్' మొబైల్ యాప్‌లో పొందుపరుస్తారు. ఈ యాప్‌లో వివరాల్ని చూసుకునేందుకు ప్రతి ఒక్కరికి ఏకీకృత నంబరు కేటాయిస్తారు. ఒక్కో బృందం ప్రతి రోజు 10 కుటుంబాల్లోని సుమారు 40 మంది ఆరోగ్య వివరాల్ని సేకరిస్తారు. ప్రతి బృందంలో ఇద్దరు ఆశా కార్యకర్తలు, ఒక ANM ఉంటారు. ఒక్కో బృందం 40 మంది వివరాలు సేకరిస్తుంది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## యూ-డైస్ ప్లస్‌లో తెలంగాణ గణాంకాలు



2020-21 సంవత్సరానికి యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (UDISE+) నివేదికను తాజాగా కేంద్ర విద్యాశాఖ విడుదల చేసింది. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు గణాంకాలను వెల్లడించింది.

**నివేదికలోని ముఖ్యాంశాలు :**

- నివేదిక ప్రకారం తెలంగాణలో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిల్లో (1-7 తరగతుల వరకు) డ్రాపౌట్ రేటు సున్నాగా నమోదైంది. అదే జాతీయ సగటు డ్రాపౌట్ రేటు ప్రాథమికలో 0.8, ప్రాథమికోన్నతలో 1.9 శాతంగా ఉన్నది.
- సెకండరీ స్థాయిలో (టెన్త్ వరకు) తెలంగాణలో డ్రాపౌట్ రేటు 13.9గా నమోదైంది. అదే జాతీయ సగటు తీసుకొంటే 14.6 శాతంగా ఉండటం గమనార్హం. పై తరగతుల్లో చేరుతున్న వారి నిష్పత్తి రేటు ప్రాథమిక స్థాయి నుంచి ప్రాథమికోన్నత, ప్రాథమికోన్నత నుంచి సెకండరీ వరకు 100 శాతం ఉన్నది. అదే సెకండరీ నుంచి హయ్యర్ సెకండరీ వరకు (10 నుంచి 12 తరగతులు) 69.8 శాతం మాత్రమే నమోదైంది.
- రాష్ట్రంలో మహిళా టీచర్లే అధికంగా ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. మొత్తం టీచర్లలో 39 శాతం పురుషులు, 61 శాతం మహిళలు ఉన్నారు. పూర్వ ప్రాథమిక తరగతులకు 99 శాతం మహిళా టీచర్లే బోధిస్తున్నారు.
- రాష్ట్రంలో మొత్తం 42,917 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 20,725 ప్రాథమిక, 7,638 ప్రాథమికోన్నత, 12,029 సెకండరీ, హయ్యర్ సెకండరీ 2,525 పాఠశాలలు.
- రాష్ట్రంలో 9,659 అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాల ప్రాంగణాల్లో నిర్వహిస్తున్నారు. వీటిల్లో 5,630 అంగన్‌వాడీల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లను కొనసాగిస్తున్నారు. మరో 15,016 పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను లేదా.. ప్రీ ప్రైమరీ సెక్షన్లను నిర్వహిస్తున్నారు.
- ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక పాఠశాలల్లో 20 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 13, ఉన్నత పాఠశాలల్లో 10 మందికి ఒక టీచర్ చొప్పున పనిచేస్తున్నారు. జాతీయ సగటు ప్రాథమికలో 26, ప్రాథమికోన్నతలో 19, సెకండరీలో 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. జాతీయ సగటు కన్నా రాష్ట్రంలో ఈ నిష్పత్తి ఉత్తమంగా ఉన్నది.
- రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు 69,64,553 మంది విద్యార్థులు నమోదయ్యారు.
- పుట్టిన పిల్లల్లో మొత్తంగా 4,79,174 మంది ఒకటో తరగతిలో చేరుతున్నారు. వీరిలో 2,51,143 మంది బాలురు, 2,28,031 మంది బాలికలు.

జన్యు పరీక్షలు చేస్తున్నారు. తద్వారా విత్తన మొలక శాతం, తేమ, భౌతిక స్వచ్ఛత, జన్యు స్వచ్ఛత వంటి నాణ్యత సంబంధ వివరాలను ప్రకటిస్తారు. ఇవన్నీ సక్రమంగా ఉంటే ఇస్టా నారింజ రంగు ధ్రువీకరణ పత్రం(ఇస్టా ఆరెంజ్ సర్టిఫికెట్) జారీ చేస్తుంది. ఈ పత్రం పొందితే 50కి పైగా దేశాలకు విత్తనాలను ఎగుమతి చేయవచ్చు. ఇటీవలే ఈ ల్యాబ్‌కు స్విట్జర్లాండ్ వేదికగా కొనసాగే అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ గుర్తింపు లభించింది. దేశంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన రెండో విత్తన పరీక్ష కేంద్రంగా తెలంగాణ ల్యాబ్ నిలిచింది. ఈ ల్యాబ్ దేశంలోనే అతిపెద్దది.

### 'ఆయుష్ గ్రామ' కార్యక్రమం ప్రారంభం

భారతీయ వైద్య విధానాలపై పల్లె ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం కోసం 'ఆయుష్ గ్రామ' కార్యక్రమాన్ని రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం మార్చి 3న ప్రారంభించింది. కార్యక్రమంలో భాగంగా 50 మందితో కూడిన ఒక్కో ఆయుష్ వైద్య బృందం గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శిస్తుంది. పల్లెలోని ప్రతి పౌరుడి ఆరోగ్య సమాచారాన్ని సేకరిస్తుంది. ఇందుకోసం తొలివిడతగా ప్రభుత్వం 10 గ్రామాలను ఎంపిక చేసింది. ఆయా గ్రామాల్లో ఏడాది పొడవునా 10 సార్లు వైద్యబృందాలు పర్యటించి సర్వే నిర్వహిస్తాయి. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా 'ఆయుష్ గ్రామ'ను విస్తరిస్తారు. ఆయుర్వేద, హోమియో, యోగా, యునానీ, ప్రకృతి వైద్య విధానాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. దీంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ద్వారా పలు వ్యాధులను దూరం చేయవచ్చని ఆయుష్ ప్రచారం చేయనుంది. తొలివిడతగా ఎంపిక చేసిన గ్రామాలు : 1. సోనాపూర్, కాశీపేట, మంచిర్యాల, 2. నాగారం, కోనారావుపేట, రాజన్న సిరిసిల్ల, 3. కంది, సంగారెడ్డి జిల్లా, 4. సోమనగుర్తి, పూడూరు, వికారాబాద్, 5. పోతుగల్లు, ముస్తాబాద్, రాజన్న సిరిసిల్ల, 6. కొత్తగూడ, మహబూబాబాద్ జిల్లా, 7. సిద్ధలూరు, వికారాబాద్ జిల్లా, 8. తొండ, తిరుమలగిరి, సూర్యాపేట, 9. వెంకటేశ్వర్లబావి, అమ్రాబాద్, నాగర్‌కర్నూల్, 10. నీలకుర్తి, మరిపెడ, మహబూబాబాద్.

### రాష్ట్రంలో జాతీయ రహదారుల వాటా 4.6 శాతం



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి జాతీయ రహదారుల మొత్తం నిడివి 4,983 కి.మీ.కు చేరింది. దీంతో మొత్తం రోడ్లలో జాతీయ రహదారుల వాటా 4.6 శాతానికి చేరింది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. ప్రస్తుతం దేశంలో ప్రతి 100 చదరపు కిలోమీటర్లకు జాతీయ రహదారులు 4.06 కి.మీ. ఉండగా రాష్ట్రంలో 4.6 కిలోమీటర్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం జాతీయ రహదారుల్లో నల్గొండ జిల్లా వాటా ఎక్కువ ఉంది. ఈ జిల్లాలో 273 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులున్నాయి. నాగర్‌కర్నూలు, సంగారెడ్డి, ఖమ్మం జిల్లాలు 2, 3, 4 స్థానాల్లో ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో జాతీయ రహదారులే లేకపోవటంతో అట్టడుగు స్థానంలో ఉంది.

### గచ్చిబౌలిలో ఐఏఎంసీ శాశ్వత భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్(ఐకియా వెనుక భాగంలో)లో రాష్ట్రప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ & మీడియేషన్ సెంటర్ (IAMC) శాశ్వత భవనాల నిర్మాణానికి రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కే. తారక రామారావుతో కలిసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ ఎన్.వి.రమణ మార్చి 12న శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



Downloaded From : www.ourstudycircle.in

### దేశంలోనే తొలి శాసనాల ప్రదర్శనశాల హైదరాబాద్‌లో ఏర్పాటు

దేశంలోనే తొలి శాసనాల ప్రదర్శనశాల హైదరాబాద్ నగరంలో ఏర్పాటు కానుంది. హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ ఎపిగ్రఫీ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ తాజాగా నిర్ణయించింది. దీంతో శాసనాలను వెలుగులోకి తెచ్చి పదిలం చేసే వ్యవస్థ ఏర్పడేందుకు మార్గం సుగమం కానుంది. జాతీయ స్థాయిలో లభించిన, కొత్తగా వెలుగు చూసే ముఖ్యమైన శాసనాలను ఈ మ్యూజియంలో భద్రపరిచి, వాటి ప్రాధాన్యాన్ని సరికొత్త సాంకేతికతతో సందర్శకుల ముందుంచుతారు.

### కండ్లకోయలో 'గేట్‌వే ఆఫ్ ఐటీ పార్క్' నిర్మాణానికి శంకుస్థాపన

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కండ్లకోయలో రూ. 250 కోట్లతో 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించనున్న 'గేట్‌వే ఆఫ్ ఐటీ పార్క్'కు కార్మికమంత్రి మల్లారెడ్డితో కలిసి రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ఫిబ్రవరి 17న భూమి పూజచేశారు. ప్రస్తుతం సైబర్ టవర్స్ 5,25,000 చదరపు అడుగుల్లో విస్తరించి ఉండగా.. కండ్లకోయలో 6 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించనున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

### రాష్ట్రంలో ఎంఆర్‌ఎఫ్ విమానాల టైర్ల తయారీ పరిశ్రమ

ప్రముఖ టైర్ల తయారీ సంస్థ మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ (MRF) తెలంగాణలో విమానాల టైర్ల తయారీ పరిశ్రమను స్థాపించనుంది. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో ఇప్పటికే ఉన్న తమ పరిశ్రమ స్థలంలోనే రూ. 1,000 కోట్ల పెట్టుబడులతో దీనిని ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో 1990లో ఎంఆర్‌ఎఫ్ టైర్ల పరిశ్రమ ఏర్పాటైంది. రూ. 5,000 కోట్ల మేరకు ఇందులో పెట్టుబడులు పెట్టిన ఆ సంస్థ దాదాపు 8,000 మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రస్తుతం ఎంఆర్‌ఎఫ్ సదాశివపేటలో వివిధ వాహనాల టైర్లను ఉత్పత్తి చేస్తోంది.

### 'ప్రసాద్' పథకంలోకి రామప్ప గుడి



కాకతీయుల శిల్ప కళా వైభవానికి ప్రతీక, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ 'తీర్థయాత్రల పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్)'లో చేర్చింది. ములుగు జిల్లాలోని రామప్ప (రుద్రేశ్వర) ఆలయం కేంద్ర పురావస్తుశాఖ ఆధీనంలో ఉంది. 2021 జులైలో దీనికి యునెస్కో గుర్తింపు లభించింది. దీనివల్ల విదేశీ టూరిస్టులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుంది. భద్రాచలం ఆలయాన్ని కూడా ప్రసాద్ పథకంలో చేర్చిన విషయం తెలిసిందే. రామాయణ సర్క్యూట్ కింద ఆ ఆలయాన్ని చేర్చారు.

### తెలంగాణలో డాటా లేబలింగ్ సమూహం

తెలంగాణలోని కృత్రిమ మేధ ప్రాజెక్టులకు ఉపయుక్తంగా ఉండేలా డాటా లేబలింగ్ సమూహాన్ని (అనోటేషన్ క్లస్టర్) ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రంగంలో అనుభవం ఉన్న టీకా డాటా సంస్థతో ఐటీ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్‌పల్లి, ఆర్మూర్, డిచ్‌పల్లిలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం ఉన్న కృత్రిమమేధ (ఏఐ) సాంకేతికత ప్రాజెక్టుల్లో వస్తువులను గుర్తించడం లేదు. అందుకే అనోటేషన్ క్లస్టర్ అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

## మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతర



తెలంగాణ కుంభమేళా, ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసీ జాతరగా పేరొందిన 'మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర' ఫిబ్రవరి 16 నుంచి 19వ తేదీ వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగింది. కన్నెపల్లి (ములుగు జిల్లా) నుంచి సారలమ్మ, కొత్తగూడ మండలం (మహబూబాబాద్)లోని పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు, ఏటూరునాగారం మండలం (ములుగు జిల్లా)లోని కొండాయి నుంచి గోవింద రాజులు మేడారం గద్దెల పైకి చేరారు. ముగ్గురి వన దేవతల రాకతో మేడారం వన జాతర వైభవంగా మొదలైంది. జాతరలో కీలక ఘట్టంగా భావించే సమ్మక్కను గద్దెలపై ఫిబ్రవరి 17న కొలువుదీర్చారు. దీంతో మేడారం మహాజాతర తొలిరోజు ఘట్టం పూర్తయింది. ఫిబ్రవరి 16న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెకు చేరుకోగా ఫిబ్రవరి 17న సమ్మక్క తల్లి కొలువు దీరింది. మహాజాతరలో రెండో రోజున మేడారం సమీపంలోని చిలకలగుట్ట(ములుగు జిల్లా)లో భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠించారు. గద్దెలపై కొలువుదీరి మొక్కులు అందుకున్న అమ్మవార్లు ఫిబ్రవరి 19న వనప్రవేశం చేశారు. వన దేవతలను రెండేళ్లకోసారి ఘనంగా స్వాగతించడం, గద్దెలపై ప్రతిష్ఠించి మొక్కులు సమర్పించడం, నాలుగో రోజు వన ప్రవేశం చేయించడం ఆదివాసీ సంప్రదాయం. అమ్మవార్ల వన ప్రవేశంతో మేడారం మహాజాతర ముగిసింది. నాలుగో రోజు సాయంత్రం వారిని యథాస్థానానికి తీసుకెళ్లారు.

**సమ్మక్క-సారలమ్మల మహాజాతర నేపథ్యం :-**

తెలంగాణలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర దేశంలోనే అత్యంత ఎక్కువ మంది సందర్శించే గిరిజన ఉత్సవం. ములుగు జిల్లా తాడ్వాయి మండంలోని మేడారంలో జరిగే ఈ జాతరను ప్రతి రెండేళ్లకొకసారి మాఘ మాసంలో పౌర్ణమి రోజుల్లో నిర్వహిస్తారు. పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాలనుండి సుమారు కోటికి పైగా భక్తులు వస్తారు. నాలుగురోజులపాటు సంప్రదాయాల ప్రకారం ఈ జాతరను నిర్వహిస్తారు. మొదట సమ్మక్క, సారలమ్మ జాతరలు వేర్వేరు గ్రామాల్లో జరిగేవి. సారలమ్మను సైతం కన్నెపల్లి నుంచి మేడారంలోని సమ్మక్క గద్దెల వద్దకు చేర్చడం 1960 నుంచి మొదలైంది. అప్పటినుంచి మేడారం జాతర సమ్మక్క-సారలమ్మ జాతరగా మారింది.

- ఇది ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందింది. 1968 నుంచి ప్రభుత్వం ఈ జాతర ఏర్పాట్లు చేస్తోంది.
- ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది. మేడారం జాతర-2022కు నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.2.5 కోట్లు విడుదల చేశాయి.



Downloaded From : www.ourstudycircle.in




## రాష్ట్రంలో రూ.21,559 కోట్లతో 51 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



కేంద్ర ఉపరితల రవాణా శాఖ రాష్ట్రంలో 1,380 కిలోమీటర్ల మేర చేపట్టిన 51 జాతీయ రహదారుల ప్రాజెక్టులలో 20 ప్రాజెక్టులు పూర్తి కాగా, మరో 31 ప్రాజెక్టులకు భూమి పూజ నిర్వహించారు. కృష్ణా జిల్లా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఫిబ్రవరి 17న నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి.. మొత్తం రూ.21,559 కోట్లతో రాష్ట్రంలో పూర్తయిన 20 జాతీయ రహదారుల ప్రాజెక్టుల్ని జాతికి అంకితం చేస్తూ 31 కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం, అనంతపురంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల నిర్మాణానికి నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (NHLML), రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ రెండు చోట్లా రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించగా, ఎన్‌హెచ్‌ఎల్‌ఎంఎల్ లాజిస్టిక్ పార్కులను నిర్మించనుంది. విజయవాడ బెంజ్ సర్కిల్ రెండో ఫ్లైఓవర్‌ను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ఫిబ్రవరి 17న జాతికి అంకితం చేశారు. బెంజ్ సర్కిల్‌కు తూర్పు వైపున ఇదివరకే మొదటి ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఇప్పుడు పడమర వైపున రెండో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఇందుకోసం రూ.96 కోట్లు వెచ్చించారు.

**ఏపీకి ఆరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలు :-**

- దేశంలో నిర్మిస్తోన్న 32 గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలలో ఏపీకి చెందినవి 6 ఉన్నాయి. విశాఖపట్నం -రాయ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే సరుకు రవాణాలో అత్యంత ముఖ్యమైనది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఏపీలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను 465 కి.మీ మేర రూ.16,102 కోట్లతో నిర్మిస్తున్నారు. 2024 నాటికి దీనిని పూర్తి చేస్తారు.
- నాగ్‌పూర్ నుంచి విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. రూ.15 వేల కోట్లతో 405 కి.మీ మేర నిర్మిస్తున్న ఈ హైవేను 2026 నాటికి పూర్తి చేస్తారు.
- చిత్తూరు నుంచి తమిళనాడులోని తాచ్చూర్ వరకు 116 కి.మీ ఎక్స్‌ప్రెస్ హైవేను రూ.5 వేల కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టును 2024లో పూర్తి చేస్తారు.
- రూ.6 వేల కోట్లతో నిర్మిస్తున్న హైదరాబాద్ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ హైవేను 2025 నాటికి పూర్తి చేస్తారు.
- బెంగళూరు– చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేను 262 కి.మీ మేర రూ.17 వేల కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏపీ పరిధిలో రూ.5 వేల కోట్ల మేరకు రహదారి నిర్మిస్తున్నారు. తద్వారా ఏపీకి తమిళనాడు, కర్ణాటకలతో మరింత మెరుగైన అనుసంధానం సాధ్యమవుతుంది.
- కర్నూలు-సోలాపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను 318 కిలోమీటర్ల మేర రూ.420 కోట్లతో నిర్మించనున్నారు. 2025 మార్చి నాటికి పూర్తి అవుతుంది.

### 'జగనన్న తోడు' పథకం మూడో విడత సాయం విడుదల



చిరు వ్యాపారుల ఆర్థిక భరోసా కల్పనకు ఉద్దేశించిన 'జగనన్న తోడు' పథకం మూడో విడత సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు జిల్లా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఫిబ్రవరి 28న బటన్ నొక్కి విడుదల చేశారు. 5.10 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.510 కోట్ల వడ్డీ లేని రుణాన్ని, రూ.16.16 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను జమ చేశారు. జగనన్న తోడు పథకం మూడో విడత కింద పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 5,10,462 మంది చిరు వ్యాపారులకు రూ.510.46 కోట్ల వడ్డీ లేని రుణాలు, రూ.16.16 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ కలిపి మొత్తం రూ.526.62 కోట్లను ముఖ్యమంత్రి జగన్ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు 2020 నవంబర్ 25న ప్రభుత్వం ప్రత్యేకంగా 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఎటువంటి పూచీకత్తు లేకుండా ఒక్కో లబ్ధిదారునికి రూ. పది వేల చొప్పున రుణాలు ఇప్పిస్తోంది. లబ్ధిదారుడు ఆ రుణాన్ని 12 నెలల సులభ వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. ఆ రుణంపై వడ్డీని ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు చెల్లిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే తొలి విడత 5,35,112 మందికి, రెండో విడత 3,70,517 మందికి రెండు విడతల్లో మొత్తం 9,05,629 మందికి రుణాలను అందజేసింది.

### మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య మ్యూజియం

తెలుగు వారి గొప్పదనాన్ని చాటి చెప్పిన ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో ఓ మ్యూజియం, అతి పెద్ద కన్వెన్షన్ హాలు నిర్మించనుంది. మ్యూజియం ఏర్పాటుకు అవసరమైన ఎకరంన్నర భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో మ్యూజియం, కన్వెన్షన్ హాలు నిర్మాణానికి అవసరమైన రూ.40 కోట్లను ఆంధ్రా బ్యాంకును విలీనం చేసుకున్న



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున ఎండీ, సీఈవో రాజ్‌కిరణ్‌రాయ్ విరాళంగా ప్రకటించారు. 1923, నవంబర్ 23న స్థాపించిన ఆంధ్రా బ్యాంక్‌ను ఇటీవలి కాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేశారు.

### జగనన్న గోరుముద్దకు కేంద్రీకృత వంటశాల ప్రారంభం



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం (జగనన్న గోరుముద్ద) సరఫరా చేయడానికి ఏర్పాటు చేసిన అత్యాధునిక కేంద్రీకృత వంటశాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫిబ్రవరి 18న ప్రారంభించారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు గంటల్లో 50,000 మందికి భోజనం అందించేలా ఈ వంటశాలను నిర్మించారు. ఈ కేంద్రీకృత వంటశాలను పరిశీలించిన సీఎం జగన్.. బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ వంటశాలలో తయారైన ఆహార పదార్థాలు వేడి తగ్గకుండా, నాణ్యత దెబ్బతినకుండా వేగంగా పాఠశాలలకు అందించడానికి ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. సామాజిక సేవలో భాగంగా ఎయిర్ ఇండియా సహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ఈ కేంద్రీకృత వంటశాలను (సెంట్రలైజ్డ్ కిచెన్) అభివృద్ధి చేసింది.

- తాడేపల్లి మండలం కొలనుకొండలో ఇస్కాన్ ఏర్పాటు చేస్తున్న రాష్ట్రంలోనే అతిపెద్ద హరేకృష్ణ గోకుల క్షేత్ర నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమి పూజ చేశారు. సుమారు ఆరున్నర ఎకరాలలో జాతీయ రహదారి పక్కన రూ.70 కోట్ల వ్యయంతో ఈ గోకుల క్షేత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ క్షేత్రం కోసం కొలనుకొండలో దేవదాయ శాఖ భూమిని లీజుకు ఇచ్చారు. ఇందులో రాధాకృష్ణ, వెంకటేశ్వరస్వామి ఆలయాలు, కల్చరల్ ఎక్స్‌పో, సంస్కార హాల్, కృష్ణ లీలాస్, గోశాల, అన్నదానం హాల్, యోగా, ధ్యాన మందిరాలు, ఆశ్రమం, భగవద్గీత మ్యూజియం, యువత కోసం శిక్షణ కేంద్రం నిర్మించనున్నారు.

### డంప్‌యార్డ్‌ల తొలగింపునకు ఏపీకి రూ.77 కోట్లు

పట్టణప్రాంతాలను డంప్‌యార్డులు లేకుండా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'లక్ష్య జీరో డంప్‌సైట్' కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.77.66 కోట్ల నిధులు ఇవ్వడానికి కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ అంగీకరించింది. స్వచ్ఛభారత్ మిషన్-అర్బన్ 2.0 కింద 2026 నాటికల్లా పట్టణాలను చెత్తలేని ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని 28 పట్టణ స్థానిక సంస్థల్లో 42 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న డంప్ యార్డ్‌ల్లోని చెత్తను నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన రూ.77.66 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్లు పట్టణాభివృద్ధిశాఖ తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం 118 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అంచనా. దాన్ని పరిష్కరిస్తే 463 ఎకరాల భూమి అందుబాటులోకి రానున్నట్లు లెక్క ప్రస్తుతం అనుమతిచ్చిన ప్రాజెక్టుల్లో రాష్ట్రంలో 1985 నుంచి చిత్తూరులో నడుస్తున్న పురాతన డంప్ యార్డ్‌ను, నెల్లూరులో భారీఎత్తున పోగైన చెత్తను పరిష్కరిస్తారు. దీనివల్ల నెల్లూరులో 6.8 లక్షల మెట్రిక్ టన్నులు, చిత్తూరులో 1.3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను నిర్మూలించి 16 ఎకరాల భూమిని పునరుద్ధరిస్తారు. దీనికి తోడు 42.35 ఎకరాల భూమిని రికవరీ చేయడానికి మదనపల్లె మున్సిపల్ కార్పొరేషన్ సమాయత్తమవుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

### వ్యవసాయ, సహకార శాఖ పరిధిలోకి స్టేట్ బ్యాంబూ మిషన్



స్టేట్ బ్యాంబూ మిషన్ (రాష్ట్ర వెదురు మిషన్)ను పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ నుంచి వ్యవసాయ, సహకార (హార్టికల్చర్) శాఖ పరిధిలోకి తీసుకువస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ ఫిబ్రవరి 16న ఉత్తర్వులిచ్చారు. అటవీ ప్రాంతాల వెలుపల వ్యవసాయ భూముల్లో వెదురు పెంచడాన్ని ప్రోత్సహించేందుకు మార్పు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్ర వెదురు మిషన్ డైరెక్టర్‌గా ఉద్యాన కమిషనర్ ఉంటారని తెలిపారు.

### పాఠశాలల్లో సమస్యలపై టోల్‌ఫ్రీ నంబరు 14417

ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై అభిప్రాయాలు, ఫిర్యాదుల స్వీకరణకు పాఠశాల విద్యాశాఖ 14417 టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటుచేసింది. మధ్యాహ్నభోజన పథకంలో భోజనం నాణ్యత, మెనూ అమలు, మరుగుదొడ్లు, పాఠశాలల నిర్వహణ, విద్యాకానుక పంపిణీ, నాణ్యత, ఉపాధ్యాయుల గైర్హాజరు, నాణ్యమైన బోధన, ఇతర అకడమిక్ అంశాలపై ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తమ ఫిర్యాదులు, అభిప్రాయాలు వెల్లడించేందుకు దీన్ని తీసుకొచ్చారు.

### రూ.2.54 లక్షల కోట్లతో నాబార్డు స్టేట్ ఫోకస్ పత్రం విడుదల



2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో వివిధ రంగాల్లో రుణ ఆవశ్యకత అంచనాలతో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డ్-NABARD) రూపొందించిన స్టేట్ ఫోకస్ పత్రాన్ని మార్చి 2న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు జిల్లా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్య రంగాలకు రూ.2,54,357.08 కోట్ల రాష్ట్ర వార్షిక రుణ అంచనాగా పేర్కొంది. ఇందులో మొత్తం వ్యవసాయ రంగానికి 1,71,040.98 కోట్ల రుణ ఆవశ్యకత ఉంటుందని నాబార్డ్ అంచనా వేసింది. మొత్తం రుణంలో... వ్యవసాయ రంగానికి 67.24%, ఎంఎస్ఎంఈలకు 20.63%, గృహనిర్మాణానికి 6.17% అవసరమని వివరించింది.

- వ్యవసాయ అనుబంధ రంగంలో భాగంగా టర్మ్‌రుణాల కింద పశుపోషణకు రూ.13,754 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ.4,047 కోట్లు, మత్స్య పరిశ్రమకు రూ.4,222 కోట్లు, ఉద్యానశాఖకు రూ.3,333 కోట్లు, ఆహార శుద్ధికి రూ.4,069 కోట్లు, నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాల కల్పనకు రూ.2,860 కోట్లు అవసరమని నాబార్డు పేర్కొంది. ప్రస్తుతం నాబార్డు ఛైర్మన్‌గా డాక్టర్ చింతల గోవిందరాజులు ఉన్నారు. దీని ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# ఇతర రాష్ట్రాల సమాచారం

## హిజాబ్ వివాదంపై కర్ణాటక హైకోర్టు తుది తీర్పు



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'హిజాబ్' వస్త్రధారణ వివాదంపై కర్ణాటక హైకోర్టు 2022 మార్చి 15న తుది తీర్పు వెలువరించింది. హిజాబ్ ధరించడం ఇస్లాం మతపరంగా తప్పనిసరి కాదని, హిజాబ్ వస్త్రధారణ తప్పనిసరి అని పేర్కొంటూ ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. విద్యా సంస్థల్లో యూనిఫామ్ తప్పనిసరి అంటూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సమర్థించింది. దాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేసింది. విద్యా సంస్థల్లో ఏకరూప వస్త్రా(యూనిఫామ్)లపై ఆదేశాలిచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపింది. రాజ్యాంగంలోని అధికరణలు 19(1)(ఎ), 25లో ప్రస్తావించిన మౌలిక హక్కులకు అనుగుణంగానే ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు పేర్కొంది. విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాలను ప్రశ్నించే హక్కు లేదని సూచించింది. సుదీర్ఘ విచారణల అనంతరం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితురాజ్ అవస్థీ, జస్టిస్ కృష్ణ ఎస్.దీక్షిత్, జస్టిస్ జైబున్నీసా ఎం.ఖాజీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు 129 పేజీలు తీర్పు వెలువరించింది. కాగా కర్ణాటక హైకోర్టు తుది తీర్పును ఓ విద్యార్థిని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో మార్చి 15న ఈ పిటిషన్ దాఖలైంది.

**హిజాబ్ వివాదం కేసు నేపథ్యం:**

2022 జనవరిలో కర్ణాటకలోని ఉడుపి జిల్లా కుందాపురలోని ఓ కళాశాలకు హిజాబ్‌తో వచ్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అడ్డుకుంది. ఈ వివాదం రాష్ట్రం లోనే గాక దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలకు దారి తీసింది. హిజాబ్ వస్త్రధారణను వ్యతిరేకిస్తూ పలువురు విద్యార్థులు కాషాయ కండువాలతో స్కూళ్లకు రావడంతో పలుచోట్ల నిరసనలు జరిగాయి. పలు జిల్లాల్లో హిజాబ్‌కు మద్దతుగా- వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. ఆందోళనలు ఉధృతం కావడంతో మతపరమైన వస్త్రధారణలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. పాఠశాలల అభివృద్ధి సమితి (SDC) రూపొందించిన ఏకరూప వస్త్రాల నిబంధనను తప్పనిసరి చేస్తూ ఫిబ్రవరి 5న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ పలు సంఘాలతో పాటు విద్యార్థులు హైకోర్టులో పిటిషన్లు వేశారు. స్కూళ్లు, కాలేజీల్లో హిజాబ్ ధరించేందుకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ జీవోను రద్దు చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. తొలుత జస్టిస్ కృష్ణ దీక్షిత్‌తో ఏర్పాటైన ఏకసభ్య ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత విచారణను త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేశారు. సింగిల్ బెంచ్ కేసును స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితురాజ్ అవస్థీ, జస్టిస్ కృష్ణ ఎస్.దీక్షిత్, జస్టిస్ జైబున్నీసా ఎం.ఖాజీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం 2022 ఫిబ్రవరి 14 నుంచి 11 రోజుల పాటు విచారణ జరిపింది. 2022 మార్చి 15న తుది తీర్పు వెలువరించింది.

### ఇందోర్‌లో 'గోబర్-ధన్' బయో-సీఎన్‌జీ ప్లాంటును ప్రారంభించిన ప్రధాని



'వ్యర్థాలతో సంపద సృష్టి' విధానంలో భాగంగా మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో రూ.150 కోట్లతో ఏర్పాటు చేసిన 'గోబర్-ధన్' బయో-సీఎన్‌జీ ప్లాంటును ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 19న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఆసియాలోనే ఇది అతిపెద్ద బయో-సీఎన్‌జీ ప్లాంటు కావడం విశేషం. ఈ ప్లాంట్‌ను రోజుకు 550 టన్నుల తడి సేంద్రీయ వ్యర్థాలను శుద్ధి చేసే సామర్థ్యంతో నిర్మించారు. ఇది రోజుకు 17,000 కిలోల సీఎన్‌జీని, 100 టన్నుల సేంద్రీయ ఎరువులను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్లాంట్.. జీరో-ల్యాండ్‌ఫిల్ మోడల్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది బహుళ పర్యావరణ ప్రయోజనాలను ఇస్తుంది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది. గ్రీన్ ఎనర్జీని అందిస్తుంది. దేశంలోని 75 పెద్ద మున్సిపాలిటీల్లో వచ్చే రెండేళ్లలో గోబర్-ధన్ బయో-సీఎన్‌జీ ప్లాంట్లు ఏర్పాటు కాబోతున్నాయి.

### జమ్మూ-కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన



జమ్మూ-కశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ముసాయిదా నివేదికను మార్చి 14న కమిషన్ బహిర్గతం చేసింది. కశ్మీర్ డివిజన్‌లో హబ్బా కదల్, జమ్మూలోని సుచేత్ గఢ్ అసెంబ్లీ సీట్లను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. రాజకీయ పార్టీల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ- తన నివేదికను పత్రికల ద్వారా అందుబాటులోకి తెచ్చింది. దీనిపై మార్చి 21 వరకూ సూచనలు, సలహాలు స్వీకరిస్తామని, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామని తెలిపింది. కమిషన్ తొలుత హబ్బా కదల్, సుచేత్ గఢ్ స్థానాల రద్దుకు ప్రతిపాదించగా, బీజేపీ జమ్మూ-కశ్మీర్ విభాగం అభ్యంతరం తెలిపింది. దీంతో వీటిని తాజా నివేదికలో పునరుద్ధరించారు. జమ్మూ-కశ్మీర్‌లో 5 లోక్‌సభ స్థానాలను కొనసాగిస్తూ... అసెంబ్లీ స్థానాలను 83 నుంచి 90కి పెంచుతున్నట్లు కమిషన్ పేర్కొంది. వీటిలో జమ్మ పరిధిలోకి 43, కశ్మీర్ పరిధిలోకి 47 స్థానాలు వస్తాయని వివరించింది. పెంచిన సీట్లలో ఆరు జమ్మూలో, ఒకటి కశ్మీర్‌లో ఉన్నాయి. మొత్తం స్థానాల్లో ఎస్సీలకు 7, ఎస్టీలకు



Downloaded From : www.ourstudycircle.in

9 కేటాయించినట్టు కమిషన్ తెలిపింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ అధ్యక్షతన 2020 మార్చి 6న ఏర్పాటైన ఈ కమిషన్‌లో మొత్తం ఐదుగురు సభ్యులున్నారు.

### ప్రైవేటు ఉద్యోగాల్లో స్థానికులకు 75 శాతం కోటాపై పంజాబ్- హర్యానా ఆదేశాల కొట్టివేత



ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో స్థానికులకు 75 శాతం కోటాను కల్పిస్తూ హర్యానా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీద పంజాబ్-హర్యానా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర నిలుపుదల ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 17న కొట్టివేసింది. ఈ అంశంపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించింది. ఇదే సమయంలో యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు, జస్టిస్ పి.ఎస్.నరసింహల ధర్మాసనం ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రైవేటు కంపెనీలు, సొసైటీల్లో నెలవారీ వేతనం రూ. 30 వేల కంటే తక్కువ స్థాయి ఉద్యోగాల్లో 75 శాతం కొలువుల్లో రాష్ట్ర ప్రజలనే నియమించాలని పేర్కొంటూ మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వం గతేడాది (2021) చట్టం తెచ్చింది. అయితే, దీనిపై ప్రైవేటు రంగం, పారిశ్రామికవేత్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలు ప్రైవేటు సంస్థలు పంజాబ్- హర్యానా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిని విచారించిన పంజాబ్-హర్యానా హైకోర్టు చట్టం అమలును తాత్కాలికంగా నిలుపుదల చేసింది. దీనిపై హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

### తమిళనాడులో నీటిపై క్యాప్టివ్ సౌర విద్యుత్ ప్లాంట్



వ్యవసాయ ఎరువుల సంస్థ సదరన్ పెట్రోకెమికల్స్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (స్పిక్) తమిళనాడులోని ట్యూటికోరిన్‌లో క్యాప్టివ్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను మార్చి 7న ప్రారంభించింది. దేశంలో నీటిపై ఏర్పాటు చేసిన వాటిలో పెద్దదిగా చెబుతున్న ఈ ఫ్లోటింగ్ విద్యుత్ ప్లాంట్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రారంభించారు. ఏఎం ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్, సింగపూర్ సంస్థ ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.

### సీఏఏ అల్లర్ల కేసులో యూపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

పౌరసత్వ సవరణ చట్టానికి(CAA) వ్యతిరేకంగా 2019 డిసెంబర్‌లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న వారి నుంచి వసూలు చేసిన నష్టపరిహారం సొమ్మును వెనక్కి ఇచ్చేయాలని జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఫిబ్రవరి 18న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం చేకూర్చారన్న ఆరోపణలతో ఆందోళనకారుల నుంచి జరిమానాల రూపంలో రూ.కోట్లలో సొమ్ము వసూలు చేశారని, ఆ డబ్బు రీఫండ్ చేయాలని ధర్మాసనం పేర్కొంది. 2019లో జారీ చేసిన రికవరీ నోటీసుల ప్రకారం వసూలు చేసిన మొత్తాలను, జప్తు చేసిన ఆస్తులను వారికి తిరిగి ఇచ్చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే, 2020 ఆగస్టు 31న నోటిఫై చేసిన యూపీ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నష్టపరిహార వసూలు చట్టం ప్రకారం క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారానే నష్టపరిహారాన్ని బాధ్యుల నుంచి రాబట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సీఏఏ వ్యతిరేక ఆందోళనకారులకు జారీ చేసిన 274 రికవరీ నోటీసులను వెనక్కి తీసుకున్నామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

### అహ్మదాబాద్ పేలుళ్ల కేసులో 38 మందికి ఉరిశిక్ష




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 2008లో ప్రధాని నరేంద్ర మోడీని లక్ష్యం చేసుకుని జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో 38 మంది దోషులకు ప్రత్యేక న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. వాళ్లను చనిపోయేదాకా ఉరి తీయాలని అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టు జడ్జి ఏఆర్ పటేల్ ఆదేశించారు. మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను ఖరారు చేశారు. ఈ మేరకు 2022 ఫిబ్రవరి 18న ఆయన 7 వేల పేజీలతో కూడిన తీర్పు వెలువరించారు. పేలుళ్లలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.లక్ష, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని అహ్మదాబాద్ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. దోషులకు కూడా జరిమానా విధించింది. సుమారు 13 ఏళ్ల సుదీర్ఘ కాలం విచారణ అనంతరం న్యాయస్థానం ఈ సంచలన తీర్పును వెలువరించింది. మరణశిక్ష పడ్డ వాళ్లలో ప్రధాన కుట్రదారులైన మధ్యప్రదేశ్‌కు చెందిన సఫ్దర్ నగోరీ, కమ్రుద్దీన్ నగోరీ, గుజరాత్‌కు చెందిన ఖయాముద్దీన్ కపాడియా, జహీద్ షేక్, షంషుద్దీన్ షేక్ తదితరులున్నారు.

- దేశ చరిత్రలోనే ఒక కేసులో ఒక కోర్టు ఇంతమందికి మరణ శిక్ష విధించడం ఇదే మొదటిసారి. ఇంతకుముందు 1998లో తమిళనాడులోని టాడా కోర్టు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో గరిష్ఠంగా 26 మందికి మరణశిక్ష విధించింది.

**అహ్మదాబాద్ బాంబు పేలుళ్ల కేసు నేపథ్యం:** 2008 జులై 26న గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. కేవలం 70 నిమిషాల వ్యవధిలోనే ఉగ్రవాదులు 21 చోట్ల బాంబులను పేల్చివేశారు. ఈ ఘటనల్లో మొత్తం 56 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 200 మందికి పైగా గాయపడ్డారు. సూరత్‌లోనూ పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నారు. అహ్మదాబాద్‌లో పేలుళ్ల తర్వాత కొన్ని రోజుల్లోనే సూరత్‌లోనూ 29 బాంబులు దొరికాయి. ఇది తమ పనేనని సిమి కనుసన్నల్లో నడిచే ఇండియన్ ముజాహిదీన్(IM) ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. 2002 గోద్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగా పేలుళ్లకు పాల్పడ్డట్టు నిందితులు పేర్కొన్నారు. పేలుళ్ల కుట్ర 2007లో కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో అడవుల్లో ఐఎం క్యాంపులో జరిగింది. దేశవ్యాప్తంగా రిక్రూట్ చేసుకున్న 50 మందికి అక్కడ పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. పేలుళ్లకు పాల్పడుతున్నట్టు సరిగ్గా 5 నిమిషాల ముందు మీడియా సంస్థలకు ఉగ్రవాదులు ఇ-మెయిళ్లు పంపారు.



Downloaded From : www.ourstudycircle.in




## భవిష్య నిధిపై వడ్డీరేటు 8.5 నుంచి 8.1 శాతానికి తగ్గింపు

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్- EPFO) 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ పీఎఫ్‌పై వడ్డీరేటును 0.4 శాతం తగ్గించింది. 2020-21లో ఈపీఎఫ్‌వో సభ్యుల డిపాజిట్లపై వడ్డీరేటు 8.5 శాతం ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021-22)లో దాన్ని 8.1 శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం దేశ వ్యాప్తంగా 6.5 కోట్ల మంది చందాదారులపై ప్రభావం చూపనుంది. ఈపీఎఫ్‌వోపై ఇంత తక్కువ వడ్డీ రేటు ఇవ్వడం 1977-78 తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆ ఏడాది పీఎఫ్‌పై 8 శాతం వడ్డీ ఇచ్చారు. ఈపీఎఫ్ పథకం 1952లో అమల్లోకి వచ్చింది. ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకోనుంది.

- ఈపీఎఫ్‌వోకు వచ్చిన చందా సొమ్మును షేర్లు (ఈక్విటీ), బ్యాంకుల్లో పెట్టుబడిగా పెట్టి, ఆ మొత్తంపై వచ్చే లాభాన్ని వడ్డీగా చందాదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. చిన్నమొత్తాల పొదుపు వడ్డీరేట్లతో పోలిస్తే ఈపీఎఫ్‌వో ఇచ్చే వడ్డీ రేటు ఎక్కువగా ఉండటంతో వేతన జీవులు పీఎఫ్ ఖాతాల్లో స్వచ్ఛంద భవిష్యనిధి (VPF) కింద అదనంగా జమ చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021-22) నుంచి దీనిని నియంత్రించేందుకు అదనపు పెట్టుబడులు (ఈపీఎఫ్, వీపీఎఫ్ కలిపి) రూ.2.5 లక్షలు దాటితే ఆ మొత్తంపై వడ్డీని పన్ను పరిధిలోకి తీసుకువచ్చారు. ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో ఉద్యోగి, యజమాని వాటా, ఈపీఎస్ పేరిట మూడు ఖాతాలు ఉంటాయి. ఈపీఎస్ అనేది భవిష్యత్తులో ఇచ్చే పింఛను నిధి. ఈ నిధిపై ఎలాంటి వడ్డీ లభించదు. ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో వేతనం నుంచి చెల్లించే నిర్బంధ చందాతో పాటు స్వచ్ఛందంగా చెల్లించే వీపీఎఫ్ చందా కలిపి ఉంటాయి. యజమాని వాటాలో ఈపీఎస్ చందా తీసివేయగా మిగతా మొత్తాన్ని యజమాని ఖాతా కింద చూపిస్తారు. ఉద్యోగి, యజమాని ఖాతాల్లోని మొత్తానికి కలిపి ఈపీఎఫ్‌వో వడ్డీ చెల్లిస్తుంది.

### భారత్‌దే అత్యంత వేగవంతమైన ఆర్థికాభివృద్ధి




2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన పలు చర్యల వల్ల భారత్ ఆర్థిక వ్యవస్థ అగ్ర దేశాలతో పోల్చితే వేగంగా పురోగమించనుందని ఆర్థికశాఖ నెలవారీ సమీక్షా నివేదిక పేర్కొంది. కొవిడ్-19 మహమ్మారి సమయమంతా వ్యవసాయం మెరుగైన ప్రదర్శన కనబరచిందని వెల్లడించింది. 2021-22లో రబీ పంట సాగు విస్తీర్ణం రికార్డు స్థాయిలో 701 లక్షల హెక్టార్లకు చేరినట్లు పేర్కొంది. ఇది గత ఏడాది కంటే 1.5%, గత అయిదేళ్ల సగటు సాగు విస్తీర్ణం కంటే 15.4% అధికమని తెలిపింది. నూనెగింజల సాగు సాధారణం కంటే 32.8% పెరిగింది. దీనివల్ల వంట నూనెల దిగుమతులు తగ్గుతాయి. గోధుమ సాగు విస్తీర్ణం కూడా సాధారణం కంటే 13.3% పెరిగింది. తృణ ధాన్యాల నిల్వలు 4.1 రెట్లు పెరిగాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పంట ఉత్పత్తుల సేకరణ ద్వారా 2022 ఫిబ్రవరి 10వ తేదీనాటికి 90 లక్షలమంది రైతులు లబ్ధి పొందారు. గత ఏడాది(2021)తో పోలిస్తే 2021 డిసెంబర్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల వేతనాలు 4.1%, మహిళల వేతనాలు 4.3% పెరిగాయి. వ్యవసాయరంగానికి రుణ వితరణ 2021 డిసెంబర్‌లోనూ నిరాటంకంగా కొనసాగింది. గత ఏడాది(2021)తో పోలిస్తే ఈసారి ఇందులో 14.5% వృద్ధి నమోదైంది. 2021 నవంబర్ తర్వాత రుణ వితరణ 5.5% పెరిగింది. వేగవంతమైన వృద్ధి విషయంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) కూడా భారత్‌ను తొలి స్థానంలో నిలిపిన విషయం గమనార్హం. జనవరి మొదట్లో భారత్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021-22) వృద్ధి అంచనాలను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (IMF) భారీగా 50 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒకశాతం) తగ్గించింది. గత ఏడాది (2021) అక్టోబర్‌లో 9.5 శాతం అంచనాలను తాజాగా 9 శాతానికి కుదించింది. అయినా ఈ స్థాయి వృద్ధి కూడా ప్రపంచ దేశాల్లో అత్యధికమని పేర్కొంది.

### వడ్డీ రేట్లపై సూక్ష్మ రుణ సంస్థలకే అధికారం

సూక్ష్మ రుణ సంస్థలకు వడ్డీ రేట్ల పరంగా స్వేచ్ఛనిస్తూ రిజర్వ్ బ్యాంకే ఆఫ్ ఇండియా(RBI) ఒక అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు సూక్ష్మ రుణాలపై వడ్డీ రేట్లను త్రైమాసికం వారీగా ఆర్‌బీఐ నిర్ణయిస్తూ వచ్చింది. ఇక నుంచి వడ్డీ రేట్లను మైక్రో ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ (MFIలు) నిర్ణయించుకునేందుకు ఆర్‌బీఐ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం బోర్డు ఆమోదంతో ఒక విధానాన్ని రూపొందించుకోవాలని కోరింది. ఇందులో హెచ్చు వడ్డీలు అమలు చేయకుండా రైడర్‌కు చోటు ఇవ్వాలని నిర్దేశించింది. వార్షిక ఆదాయం రూ.3 లక్షల వరకు ఉన్న వారికి హామీ లేకుండా ఇచ్చే రుణాలను సూక్ష్మ రుణాలుగా ఆర్‌బీఐ నిర్వచనాన్ని సవరించింది. రుణాలపై వడ్డీ, ఇతర ఫీజులకు సంబంధించి పరిమితిని విధించింది. రూ.3 లక్షల వరకు వార్షికాదాయం ఉన్నవారికి ఇచ్చే పూచీకత్తు రహిత రుణాన్నే సూక్ష్మ రుణంగా ఆర్‌బీఐ నిర్వచించింది. ఒక రైడర్‌తో వడ్డీ రేట్లను సంస్థలు నిర్ణయించుకోవచ్చని తెలిపింది. గతంలో మూడు నెలలకోసారి ఆర్‌బీఐనే రేట్లు ప్రకటించేది. 'మాస్టర్ డైరెక్షన్-రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డైరెక్షన్స్-2022' పేరిట జారీ అయిన ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. వీటి ప్రకారం.. సూక్ష్మరుణాల వడ్డీలు, ఇతరత్రా ఛార్జీలపై పరిమితి ఉంటుంది. అధిక వడ్డీలు, ఫీజులు, ఛార్జీలు వసూలు చేయరాదు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# కమిటీలు-నివేదికలు

## UDISE+2020-21 నివేదిక



భారతదేశంలోని పాఠశాల విద్యపై కేంద్ర విద్యాశాఖ యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (UDISE+) 2020-21 నివేదికను మార్చి 10న విడుదల చేసింది.

**నివేదికలోని ముఖ్యాంశాలు :**

- 2020-21లో ప్రాథమిక విద్య నుంచి హయ్యర్ సెకండరీ వరకు పాఠశాల విద్యలో చేరిన మొత్తం విద్యార్థులు 25.38 కోట్లు. 2019-20లో 25.10 కోట్ల నమోదుతో పోలిస్తే 28.32 లక్షల ఎన్‌రోల్‌మెంట్లు పెరిగాయి.
- 2019-20తో పోలిస్తే పాఠశాల విద్యలోని అన్ని స్థాయిలలో 2020-21లో పాల్గొనే సాధారణ స్థాయిని కొలిచే స్థూల నమోదు నిష్పత్తి (GER) మెరుగుపడింది. 2019-20తో పోల్చితే 2020-21లో స్థాయి వారీగా GER: అప్పర్ ప్రైమరీలో 89.7% నుంచి 92.2%, ఎలిమెంటరీలో 97.8% నుంచి 99.1%, సెకండరీలో 77.9% నుంచి 79.8% , హయ్యర్ సెకండరీలో 51.4% నుంచి వరుసగా 53.8% పెరుగుదల కన్పించింది.
- 2020-21లో 96.96 లక్షల మంది ఉపాధ్యాయులు పాఠశాల విద్యలో నిమగ్నమై ఉన్నారు. 2019-20లో పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల సంఖ్యతో పోల్చితే ఇది దాదాపు 8800 మంది ఎక్కువ.
- 2020-21లో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి (PTR) ప్రైమరీకి 26, అప్పర్ ప్రైమరీకి 19, సెకండరీకి 18 మరియు హయ్యర్ సెకండరీకి 26గా ఉంది.
- 2020-21లో 12.2 కోట్ల మంది బాలికలు ప్రైమరీ నుంచి హయ్యర్ సెకండరీకి చేరారు, 2019-20లో బాలికల నమోదుతో పోలిస్తే 11.8 లక్షల మంది బాలికలు పెరిగారు.
- 2018-19లో 12.37 లక్షలతో పోలిస్తే 2020-21లో మొత్తం బోధనేతర సిబ్బంది 15.8 లక్షలకు చేరుకున్నారు.
- ఎలక్ట్రిసిటీ ఉన్న పాఠశాలలు 2020-21లో 57,799 పాఠశాలలకు అదనంగా విద్యుత్ అందించడంతో అద్భుతమైన పురోగతిని సాధించాయి. 2018-19లో 73.85%తో పోలిస్తే ఇప్పుడు మొత్తం పాఠశాలల్లో 84% ఫంక్షనల్ విద్యుత్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి, ఈ కాలంలో 10.15% గణనీయమైన అభివృద్ధిని చూపుతున్నాయి.
- త్రాగునీరు ఉన్న పాఠశాలల శాతం 2019-20లో 93.7% నుంచి 2020-21లో 95.2%కి పెరిగింది.
- బాలికల మరుగుదొడ్ల సౌకర్యం ఉన్న పాఠశాలల శాతం 2020-21లో 93.91%కి పెరిగింది, ఇది 2019-20లో 93.2%తో పోలిస్తే సంవత్సరంలో అదనంగా 11,933 పాఠశాలల్లో సౌకర్యాన్ని జోడించడం ద్వారా ఇది సాధ్యమైంది.
- 2020-21లో చేతులు శుభ్రం చేసుకునే సౌకర్యాలు ఉన్న పాఠశాలల శాతం కూడా మెరుగుపడింది. 2019-20తో 90.2%తో పోలిస్తే ఇప్పుడు 91.9%కి చేరుకుంది.
- కంప్యూటర్లను కలిగి ఉన్న పాఠశాలల సంఖ్య 2019-20లో 5.5 లక్షల నుంచి 2020-21లో 6 లక్షలకు పెరిగింది, ఇది 3% పెరిగింది, ఇప్పుడు 40% పాఠశాలల్లో క్రియాశీల కంప్యూటర్లు ఉన్నాయి.
- ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పాఠశాలల సంఖ్య 2019-20లో 3.36 లక్షల నుంచి 2.6% పెరుగుదలతో 2020-21లో 3.7 లక్షలకు పెరిగింది.
- భారతదేశంలోని 85.6% కంటే ఎక్కువ పాఠశాలలు 2020-21లో లైబ్రరీ/రీడింగ్ రూం/ రీడింగ్ కార్నర్‌ను కలిగి ఉన్నాయి, గత సంవత్సరం కంటే 1.6% స్వల్పంగా మెరుగుపడింది.

**నమోదుపై COVID-19 మహమ్మారి ప్రభావం :**

- కొవిడ్-19 మహమ్మారి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, ప్రీ-ప్రైమరీ, క్లాస్ 1, ప్రత్యేకావసరాలు ఉన్న పిల్లలు (CWSN) నమోదులో COVID-19 ప్రభావం క్రింది విధంగా ఉంది.
- 2020-21లో ప్రైమరీ నుంచి హయ్యర్ సెకండరీ వరకు పాఠశాల విద్యలో విద్యార్థుల నమోదు సుమారు 25.4 కోట్లు. 2019-20లో విద్యార్థుల నమోదుతో పోలిస్తే ఇది 28.32 లక్షలు ఎక్కువ. అయితే, 2019-20తో పోలిస్తే 2020-21లో ప్రీ-ప్రైమరీ స్థాయి మరియు క్లాస్ 1లో విద్యార్థుల నమోదు వరుసగా 29.1 లక్షలు, 18.8 లక్షలు తగ్గింది. మహమ్మారి సమయంలో చిన్న పిల్లల పాఠశాల అడ్మిషన్లను వాయిదా వేయడం కూడా దీనికి కారణం కావచ్చు.
- 2019-20తో పోలిస్తే 2020-21లో 3.56% తగ్గుదలని చూపిస్తూ 2019-20లో 22.49 లక్షలతో పోలిస్తే 2020-21లో CWSN విద్యార్థుల మొత్తం నమోదు 21.69 లక్షలుగా ఉంది.
- 2020-21లో 39.7 లక్షల మంది ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు మారారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## ప్రపంచ నకిలీ మార్కెట్ల జాబితా 2021 విడుదల

'ప్రపంచ నకిలీ మార్కెట్ల జాబితా 2021'ను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (USTR) ఫిబ్రవరి 18న విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా 42 ఆన్‌లైన్, 35 భౌతిక మార్కెట్లకు ఇందులో చోటు కల్పించింది. ఇవన్నీ పెద్ద ఎత్తున నకిలీ ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘనకు వీలు కల్పిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. కాపీరైట్ల ఉల్లంఘన, నకిలీ ఉత్పత్తులకు పేరొందిన మార్కెట్ల జాబితాలో భారత్‌కు చెందిన బీటుబీ ఈ కామర్స్ పోర్టల్ ఇండియమార్ట్.కామ్‌ను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ తన తాజా జాబితాలోకి చేర్చింది. భారత్ నుంచి మరో నాలుగు మార్కెట్లు.. ముంబైలోని హీరా పన్నా, ఢిల్లీలోని ట్యాంక్ రోడ్, పాలికా బజార్, కోల్‌కతాలోని కిద్దర్‌పోర్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

## 2021లో భారత్‌లో 11 శాతం పెరిగిన అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలు



'ది వెల్త్ రిపోర్ట్ 2022'ను ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ మార్చి 1న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం... భారత్‌లో అల్ట్రా హెచ్‌ఎన్‌ఐ (అధిక విలువ కలిగిన వ్యక్తులు)ల సంఖ్య 2021లో 11 శాతం పెరిగి 13,637కు చేరుకుంది. 30 మిలియన్ డాలర్లు (రూ.225 కోట్లు) అంతకంటే ఎక్కువ కలిగిన వారిని అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలుగా పరిగణిస్తారు. గడిచిన ఏడాది ఈక్విటీ మార్కెట్లు ర్యాలీ చేయడం, డిజిటల్ విప్లవం హెచ్‌ఎన్‌ఐల వృద్ధికి తోడ్పడినట్లు ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ తన తాజా నివేదికలో తెలిపింది. 2021లో బిలియనీర్ల సంఖ్యా పరంగా భారత్ మూడో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. 748 బిలియనీర్లతో అమెరికా మొదటి స్థానంలో ఉంటే, 554 మంది బిలియనీర్లతో చైనా రెండో స్థానంలో ఉంది.

- 2021లో అల్ట్రా హెచ్‌ఎన్‌ఐల సంఖ్య అంతర్జాతీయంగా 9.3 శాతం పెరిగి 6,10,569కు చేరింది. అంతకుముందు సంవత్సరంలో వీరి సంఖ్య 5,58,828. భారత్‌లో అల్ట్రా హెచ్‌ఎన్‌ఐల సంఖ్య 2020 చివరికి 12,287గా ఉంటే, 2021 చివరికి 13,637కు పెరిగింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారత్‌లోనే వృద్ధి ఎక్కువగా నమోదైంది. భారత్‌లోని నగరాల్లో.. బెంగళూరు నగరంలో వీరి సంఖ్య పెరుగుదల ఎక్కువగా ఉంది. 2021 ఏడాది ఈ నగరంలో అల్ట్రా హెచ్‌ఎన్‌ఐల సంఖ్య 17 శాతం వృద్ధి చెంది 352గా ఉంది. బెంగళూరు తర్వాత ఢిల్లీలో 12.4 శాతం పెరిగి 210కి, ముంబైలో 9 శాతం పెరిగి 1,596కు చేరింది.
- దేశంలో అల్ట్రా హెచ్‌ఎన్‌ఐ (అధిక విలువ కలిగిన వ్యక్తులు)లు అధికంగా ఉన్న నగరాల్లో హైదరాబాద్ రెండో స్థానంలో ఉందని 'నైట్ ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్ - 2022' వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం అత్యంత ధనికులను కలిగిన నగరాల్లో ముంబయి ప్రథమస్థానంలో ఉంది. 2021 ఏడాదిలో నికర ఆస్తి విలువ 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.227 కోట్లు) కంటే ఎక్కువగా ఉన్న వారిని 'అత్యంత ధనికులు'గా పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ నివేదిక పేర్కొంది. వీరు ముంబయిలో 1,596 మంది ఉండగా, హైదరాబాద్‌లో 467 మంది ఉన్నారు.

## భారత స్థిరాస్తి రంగంలో మూడింతలు పెరిగిన విదేశీ పెట్టుబడులు

2017-21 మధ్య భారత స్థిరాస్తి రంగంలో విదేశీ పెట్టుబడులు అంతక్రితం అయిదేళ్లతో పోలిస్తే మూడింతలు పెరిగి 23.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.80 లక్షల కోట్ల)కు చేరాయని కొలియర్స్-ఫిక్కీ నివేదిక వెల్లడించింది. 2012-16 మధ్య స్థిరాస్తిలో విదేశీ పెట్టుబడులు 7.5 బిలియన్ డాలర్లు కాగా.. 2017-21 మధ్య 23.9 బిలియన్ డాలర్లకు చేరాయి. 2012-21 మధ్య భారత స్థిరాస్తిలో మొత్తం పెట్టుబడులు 49.4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇందులో విదేశీ వాటా 64 శాతంగా ఉంది. 2017-21 మధ్య భారత స్థిరాస్తిలో విదేశీ పెట్టుబడుల వాటా 82 శాతానికి చేరింది. అంతక్రితం అయిదేళ్లలో ఇది 37 శాతం మాత్రమే. 2017-21 మధ్య మొత్తం విదేశీ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగంలోకి 43 శాతం, మిశ్రమ వినియోగ విభాగంలో 18 శాతం చొప్పున వెళ్లాయి.

## అతి తక్కువ ప్రసూతి మరణాలలో మొదటి స్థానంలో కేరళ



దేశంలో ప్రసూతి మరణాల రేటు (MMR)పై జాతీయ నమూనా సర్వే (SRS) నివేదిక మార్చి 11న విడుదలైంది. ఈ నివేదిక ప్రకారం దేశంలో 2017-19లో ప్రతి లక్ష ప్రసవాలకు కాన్పు మరణాలు 103గా నమోదయింది. దేశం మొత్తమ్మీద అన్ని రాష్ట్రాల్లో ప్రసూతి మరణాలను పరిశీలిస్తే అతితక్కువ మరణాలతో కేరళ(30) మొదటి స్థానంలో, మహారాష్ట్ర(38) రెండో స్థానంలో ఉండగా తెలంగాణ(56) మూడోస్థానంలో నిలిచింది. 58 మరణాలతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నాలుగో స్థానంలో నిలిచాయి. జార్ఖండ్(61), గుజరాత్(70), కర్ణాటక(83), హర్యానా (96) రాష్ట్రాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

- దేశంలో అన్ని రాష్ట్రాల్లోకెల్లా అస్సాం రాష్ట్రంలో అత్యధికంగా ప్రతి లక్ష ప్రసవాలకు 205 మంది బాలింతలు మరణిస్తున్నారు.
- జాతీయ సగటు 103 కాగా అంతకంటే ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు.. ఉత్తర్‌ప్రదేశ్(167), మధ్యప్రదేశ్(163), ఛత్తీస్‌గఢ్(160), రాజస్థాన్(141), ఒడిశా(136), బిహార్(130), పంజాబ్(114).
- తెలంగాణలో జిల్లాల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా 101 మరణాలుండగా అత్యల్పంగా 12న మోదయ్యాయి. అదే ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే అత్యధిక ప్రసూతి మరణాలు 95 అతి తక్కువగా 21 నమోదయ్యాయి.
- 15-49 సంవత్సరాల వయసులో ప్రతి లక్ష మంది ప్రసూతి మహిళల్లో సంభవించే మరణాలను ఎంఎంఆర్‌గా లెక్కిస్తారు. పునరుత్పత్తి వయసులో ఉన్న చాలా మంది స్త్రీలు గర్భధారణ సమయంలో లేదా ప్రసవ సమయంలో లేదా గర్భస్రావం తర్వాత వివిధ అనారోగ్య సమస్యల కారణంగా మరణిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం గర్భవతిగా ఉన్నప్పుడు లేదా గర్భం దాల్చిన 42 రోజుల్లోపు, గర్భం లేదా దానికి సంబంధించిన ఏదైనా కారణంతో మరణిస్తారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర ప్రగతి లక్ష్యాల (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్-ఎస్‌డీజీ) లక్ష్యం.. లక్షకు 70 కంటే తక్కువకు ఎంఎంఆర్‌ను తగ్గించడం.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram




## రైలు ప్రమాదాలను నివారించే 'కవచ్' టెక్నాలజీ విజయవంతం



రైలు ప్రమాదాలను నివారించేందుకు అభివృద్ధి చేసిన 'కవచ్' వ్యవస్థను భారతీయ రైల్వే మార్చి 4న విజయవంతంగా పరీక్షించింది. తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ రైల్వే సెక్షన్ పరిధిలోని గొల్లగూడ-చిట్టిగడ్డ మధ్య ప్రాంతంలో నిర్వహించిన ఈ పరీక్షలో ఒకే రైల్వే ట్రాక్‌పై రెండు రైళ్లు ఎదురెదురుగా వచ్చినా ఢీ కొట్టుకోకుండా ఆగిపోయాయి. ఈ ప్రయోగాత్మక పరీక్షలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే బోర్డు ఛైర్మన్ మరియు సీఈవో వినయ్ కుమార్ త్రిపాఠీ పాల్గొన్నారు. ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో త్వరలోనే 'కవచ్'ను దేశవ్యాప్తంగా రైళ్లలో ఏర్పాటు చేయనున్నారు. రైల్వే అనుబంధ పరిశోధన సంస్థ 'రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (RDSO)' కవచ్ పరిజ్ఞానాన్ని రూపొందించింది. కొన్ని దేశీ పరిశ్రమలు పరికరాలను తయారు చేసి సమకూర్చాయి. 2013లో ట్రెయిన్ కొలీజన్ అవాయిడెన్స్ సిస్టం(టీకాస్)పేరుతో.. వికారాబాద్-వాడీ-సనత్‌నగర్ సెక్షన్‌ల మధ్య ప్రయోగాలు చేసి, అభివృద్ధి చేశారు.

**ఎలా పనిచేస్తుంది?**

ప్రత్యేక కవచ్ యంత్రాలను రైల్వేస్టేషన్లలో, రైళ్లలో అమరుస్తారు. ట్రాక్‌పై ప్రతి కిలోమీటర్‌కు ఒకటి చొప్పున ఆర్ఎఫ్ఐడీ ట్యాబ్‌లను అమర్చుతారు. రేడియో ఫ్రీక్వెన్సీ సిగ్నళ్ల కోసం నిర్ధారిత ప్రాంతాల్లో 40 మీటర్ల ఎత్తు ఉండే టవర్లను ఏర్పాటు చేస్తారు. కమ్యూనికేషన్ టవర్, జీపీఎస్, రేడియో ఇంటర్ ఫేజ్‌లతో అన్నింటినీ అనుసంధానిస్తారు. ఈ మొత్తం పరిజ్ఞానం ఎప్పటికప్పుడు రైళ్లను పరిశీలిస్తుంటుంది. లోకోపైలట్ ముందుండే స్క్రీన్‌లో సమాచారం డిస్‌ప్లే అవుతుంది. ఏ చిన్న సమస్య చోటుచేసుకున్నా వెంటనే లోకోపైలట్‌ను, స్టేషన్‌లోని అధికారులను అప్రమత్తం చేస్తుంది. రెడ్ (డేంజర్) సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకోపైలట్ అలాగే రైలును తీసుకెళుతుంటే ఈ కవచ్ వ్యవస్థతో ఆటోమెటిగ్గా బ్రేకులు పడతాయి. పట్టాలు బాగా లేనప్పుడు, ఎదురెదురుగా రైళ్లు వస్తున్నప్పుడు గుర్తించి ఇది ఆపుతుంది. వంతెనలు, మలుపులు ఉన్నచోట పరిమితికి మించిన వేగంతో రైలును నడుపుతుంటే.. కవచ్‌లోని రక్షణ వ్యవస్థ స్పందిస్తుంది. రైలు వేగాన్ని నిర్దేశిత వేగానికి తగ్గిస్తుంది.

## 'బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిసైల్' ప్రయోగం విజయవంతం



సముద్రం నుంచి భూమిపైకి అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఢీకొట్టే బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. మార్చి 5న అరేబియా సముద్ర జలాల్లో ఐఎన్ఎస్ చెన్నై యుద్ధనౌక నుంచి బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని ప్రయోగించి పరీక్షించినట్లు భారత నౌకాదళం వెల్లడించింది. దూరంగా ఉన్న భూ ఉపరితలంలోని లక్ష్యాన్ని ఎలాంటి శబ్దం లేకుండా దూసుకెళ్లి ఛేదించిందని అధికారులు తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా దీన్ని తయారు చేసినట్లు నేవీ వర్గాలు వెల్లడించాయి. బ్రహ్మోస్ క్షిపణితో పాటు దీనిని పరీక్షించిన ఐఎన్ఎస్ చెన్నై యుద్ధ నౌక, రెండూ కూడా దేశీయంగా నిర్మించినవేనని భారత నౌకాదళం తెలిపింది. కాగా గాల్లో నుంచి ప్రయోగించగల బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్ కొత్త వెర్షన్‌ను భారత్ అభివృద్ధి చేస్తోంది. ఈ కొత్త వెర్షన్ బ్రహ్మోస్ 800 కిలోమీటర్లు ప్రయాణం చేసి లక్ష్యాన్ని ఛేదించగలదని అంచనా. ఇప్పటివరకు దీని పరిధి దాదాపు 300 కిలోమీటర్లుంది. బ్రహ్మోస్ రేంజ్ ఎప్పటికప్పుడు వృద్ధి చేస్తూ వస్తున్నారని, సాఫ్ట్‌వేర్‌లో చిన్న మార్పుతో రేంజ్‌ను 500 కి.మీ. పెంచవచ్చని, తాజాగా దీని టార్గెట్ రేంజ్‌ను 800 కి.మీ.కు చేరనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీన్ని సుఖోయ్-30 ఎంకేఐ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌నుంచి ప్రయోగిస్తారు.

## విద్యార్థులతో 75 శాటిలైట్లు తయారు చేయిస్తున్న ఇస్రో

75 ఏళ్ల స్వాతంత్ర్య అమృత మహోత్సవాల వేళ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 75 ఉపగ్రహాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఉపగ్రహాలన్నీ విద్యార్థులతోనే తయారు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిని ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి 2023 మధ్యకాలం వరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ప్రయోగించనుంది. ఈ మేరకు యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్ విశ్రాంత సంచాలకుడు మయిల్‌సామి అన్నాదురై మార్గదర్శకత్వంలో 'ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి ప్రాజెక్టు' చురుగ్గా సాగుతోంది. దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, పాఠశాలల్లోని ఔత్సాహిక విద్యార్థులను ప్రాజెక్టులో భాగస్వాములను చేస్తున్నారు. ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ అసోసియేషన్ (ITCA) విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, సమన్వయం చేస్తోంది. ఉపగ్రహాలను తయారు చేయించడం, నిర్మించడం, పరీక్షించడం వంటి పనులన్నీ విద్యార్థులే చేయనున్నారు. ప్రాజెక్టులో పాల్గొనే విద్యార్థులకు భారత స్పేస్ స్టార్టప్ సహకారంతో శిక్షణ ఇవ్వనున్నారు. ఆకృతి, అభివృద్ధి, ఫ్యాబ్రికేషన్, పరీక్ష, ప్రయోగం తదితర వాటికి ఇస్రో సహకరిస్తోంది. విద్యార్థులకు శాటిలైట్ బిల్డింగ్ కిట్లను అందించేందుకు ఇస్రో ప్రణాళికలూ రూపొందించింది. విద్యార్థులు చేసేవన్నీ నానో ఉపగ్రహాలు. ఒక్కోటి 10 కిలోల కంటే తక్కువ బరువు ఉంటాయి.



Downloaded From : www.ourstudycircle.in

### బాహ్య చర్మంపై టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ కీలక పరిశోధన

tata institute of fundamental research

గర్భస్థ పిండం దశలో ఓ చిన్న కణజాలం నుంచి పెద్ద పరిమాణంలో ఉండే చర్మం ఎలా ఏర్పడుతుందనే కీలక పరిశోధనను హైదరాబాద్‌కు చెందిన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (TIFR) పరిశోధకులు చేపట్టారు. దీనికి ఫ్రాన్స్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక హ్యూమన్ ఫ్రాంటియర్ సైన్స్ ప్రోగ్రామ్ (HFSP) నుంచి రూ. 9 కోట్ల పరిశోధన నిధి మంజూరైంది. ఈ ప్రాజెక్టుకు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ప్రొఫెసర్ తమల్ దాస్ ప్రధాన పరిశోధకుడిగా వ్యవహరించనున్నారు. మూడేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా 716 దరఖాస్తులు రాగా.. 32 బృందాలకు హెచ్.ఎఫ్.ఎస్.పీ పరిశోధన నిధి అందించింది. వీటిలో తమల్ దాస్ బృందం ఒకటి కావడం విశేషం. సాధారణంగా బాహ్య చర్మానికి ఏదైనా దెబ్బ తగిలితే దానంతట అదే పునర్నిర్మితమవుతుంది. ఈ ప్రక్రియపై ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులు ఎన్నో అధ్యయనాలు చేపట్టారు. చర్మం లోపలి పొరలు బయటకు వచ్చి బాహ్య చర్మాన్ని ఎలా మరమ్మత్తు చేస్తాయనేది మాత్రం పరిశోధకులు గుర్తించలేకపోతున్నారు. ఈ విషయంపై తమల్ దాస్ నేతృత్వంలోని బృందం అధ్యయనం చేయనుంది. ఇందుకు ప్రత్యేకంగా ఎపిడెర్మల్ ఆర్గనాయిడ్ పేరిట కృత్రిమ చర్మాన్ని రూపొందించనున్నారు. ఇది పూర్తిగా మనిషి శరీరంపై ఉన్న చర్మం తరహా స్వభావం కలిగి ఉంటుంది. దీని సాయంతో జన్యు మ్యుటేషన్లు, కణాల కదలిక, ఒక పొరపై మరొక పొర అమరికపై అధ్యయనం చేస్తారు.

### విశ్వంలోకెల్లా అతి పెద్ద గెలాక్సీని కనుగొన్న ఖగోళ శాస్త్రవేత్తలు

విశ్వంలోకెల్లా అతి పెద్ద గెలాక్సీని నెదర్లాండ్స్‌లోని లైడెన్ అబ్జర్వేటరీకి చెందిన ఖగోళ శాస్త్రవేత్తలు తాజాగా కనిపెట్టారు. ఇది 1.63 కోట్ల కాంతి సంవత్సరాల విస్తీర్ణంలో పరుచుకుని ఉంది. మన పాలపుంత కంటే 153 రెట్లు, సూర్యుని కంటే 24,000 కోట్ల రెట్లు పెద్దది. ఈ భారీ రేడియో గెలాక్సీకి 'అల్సియోనెస్' అని పేరు పెట్టారు. ఇది భూమి నుంచి 300 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీని మధ్యలో కేంద్రకం వద్ద చురుకైన ఓ భారీ కృష్ణబిలం కూడా ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.

### మూలకణ మార్పిడితో హెచ్ఐవీ నుంచి మహిళకు విముక్తి



అమెరికాలో లుకేమియా బాధిత మహిళ ఒకరు మూలకణ మార్పిడి(స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్) ద్వారా హెచ్ఐవీ నుంచి విముక్తి పొందారు. స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (మూలకణ మార్పిడి) చికిత్సతో సదరు మహిళ సంపూర్ణంగా ఎయిడ్స్ కారక హెచ్ఐవీ వైరస్ నుంచి విముక్తి పొందినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో మానవ చరిత్రలో ఎయిడ్స్ సంపూర్ణంగా నయమైన మూడో పేషెంట్‌గా, తొలి మహిళా పేషెంట్‌గా ఆమె చరిత్ర సృష్టించింది. ఈ పరిశోధనను యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, జాన్స్‌హాప్‌కిన్స్ యూనివర్సిటీలకు చెందిన రీసెర్చర్లు ఐఎంపీఏఏసీటీ పీ1107 (ఇంటర్నేషనల్ మాటర్నల్ పీడియాట్రిక్ అడాలసెంట్ ఎయిడ్స్ క్లీనికల్ ట్రయిల్ నెట్‌వర్క్) ఆధ్వర్యంలో నిర్వహించారు. చికిత్సలో భాగంగా ఎయిడ్స్ బాధిత మహిళా రోగికి స్టెమ్‌సెల్ బ్లడ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స అందించారు. ఈ చికిత్సలో రోగి శరీరంలోకి రక్త కణాల్లో హెచ్ఐవీ వైరస్‌ను బంధించే గ్రాహకాలు(రిసెప్టార్లు) ఉండని వ్యక్తి నుంచి మూలకణాలు సేకరించి ఎక్కిస్తారు. రోగి శరీరంలోకి ఎక్కించిన దాత స్టెమ్‌సెల్స్ నూతన రక్తకణాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ కొత్త కణాలు హెచ్ఐవీ నిరోధకాలుగా ఉంటాయి. దీంతో సదరు రోగిలో క్రమంగా వైరస్ తీవ్రత తగ్గిపోతుంది.

### దేశంలోనే తొలిసారిగా 5జీ డేటా కాల్ అభివృద్ధి చేసిన ఐఐటీ హైదరాబాద్



దేశంలో 5జీ సాంకేతికత పరిశోధనలో భాగంగా తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో కూడిన 5జీ వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీని వైసిగ్ నెట్‌వర్క్స్ (WISIG) అనే స్టార్టప్ కంపెనీతో కలసి ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా అభివృద్ధి చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన 5జీ ఒరాన్ (ఓపెన్ రేడియో యాక్సెస్ నెట్‌వర్క్) టెక్నాలజీ సాయంతో తొలి డేటా కాల్‌ను చేసినట్లు ఫిబ్రవరి 22న ప్రకటించింది. 3.3-3.5 జీహెచ్‌జెడ్ (గిగాహెర్ట్జ్) ఫ్రీక్వెన్సీ (పౌనఃపున్యం) బ్యాండ్‌లో 100 ఎంహెచ్‌జెడ్ (మెగా హెర్ట్జ్) బ్యాండ్‌విడ్త్‌కు సపోర్ట్ చేసే మల్టిపుల్ ఇన్‌పుట్-మల్టిపుల్ అవుట్‌పుట్ (మిమో) సామర్థ్యం గల బేస్‌స్టేషన్‌ను ఉపయోగించి డేటా కాల్‌ను అభివృద్ధి చేసినట్లు ఐఐటీ వర్గాలు వెల్లడించాయి.

### ఐఐటీ రూర్కీలో 'పరమ్ గంగా' సూపర్ కంప్యూటర్ ఆవిష్కరణ



భారత్‌లో తయారీ (మేడ్ ఇన్ ఇండియా)లో భాగంగా నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ కింద ఐఐటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) రూర్కీలో 'పరమ్ గంగా' అనే పెటాస్కేల్ సూపర్ కంప్యూటర్‌ను ఆవిష్కరించారు. పరమ్ గంగా సామర్థ్యం 1.66 ఫ్లాప్స్ (పెటా ఫ్లోటింగ్ - పాయింట్ ఆపరేషన్స్ ఫర్ సెకన్) దీనిని సీడాక్ సంస్థ రూపొందించింది. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్) దేశీయ పరిజ్ఞానంతో పరమ్‌గంగా సూపర్ కంప్యూటర్‌ను తయారు చేసింది. విడి భాగాల తయారీతో పాటు నిర్మాణం (ఫిట్టింగ్) కూడా భారత్‌లోనే జరిగింది. నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ అనేది కేంద్ర ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ మరియు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖల ఉమ్మడి కార్యక్రమం దీనిని సీడాక్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్-బెంగళూరు అమలు చేస్తున్నాయి. అయితే సూపర్ కంప్యూటింగ్ సిస్టంను రూపొందించడం, అభివృద్ధి చేయడం మరియు ఆవిష్కరించడం సీడాక్ బాధ్యత. భారతదేశ స్వదేశీ సూపర్ కంప్యూటింగ్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడమే మిషన్ లక్ష్యం. ఈ మిషన్‌లో నాలుగు మూల స్తంభాలు కలవు. మౌలిక సదుపాయాలు, అప్లికేషన్‌లు, పరిశోధన అభివృద్ధి మరియు మానవ వనరుల అభివృద్ధి సూపర్ కంప్యూటర్ పనితీరు సెకనుకు ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్‌లలో కొలుస్తారు. పెటాస్కేల్ కంప్యూటింగ్ అనేది సెకనుకు కనీసం 1015 ఫ్లోటింగ్ పాయింట్ ఆపరేషన్‌లను గణించగల సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టం. సూపర్ కంప్యూటర్‌లు అత్యంత వేగవంతమైన మరియు అధిక పనితీరు గల వ్యవస్థలు. వీటిని ప్రధానంగా శాస్త్రీయ మరియు పారిశ్రామిక ప్రయోజనాల కోసం వినియోగిస్తారు.



Downloaded From : www.ourstudycircle.in

# వార్తల్లో వ్యక్తులు



## సెబీ తొలి మహిళా ఛైర్‌పర్సన్‌గా మాధవి పురి బచ్



సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(SEBI) నూతన ఛైర్‌పర్సన్‌గా మాధవి పురి బచ్ నియమితులయ్యారు. స్టాక్ మార్కెట్ నియంత్రణాధికార సంస్థ అయిన సెబీకి ఛైర్‌పర్సన్‌గా ఓ మహిళను నియమించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నియామకానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని మంత్రివర్గ నియామకాల సంఘం ఆమోదం తెలిపింది. ఛైర్‌పర్సన్‌గా మూడేళ్ల కాలానికి మాధవి నియమితులయ్యారు. 1989లో ఐసీఐసీఐ బ్యాంకులో తన కెరీర్‌ను ప్రారంభించిన మాధవి.. దాదాపు రెండు దశాబ్దాల పాటు ఆ గ్రూప్‌లో పని చేశారు. అగోరా అడ్వైజరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవస్థాపక డైరెక్టర్ అయిన మాధవి మాక్స్‌హెల్త్‌కేర్, జెన్సర్ టెక్నాలజీస్, ఇన్నోవెన్ క్యాపిటల్, గబెల్‌హార్న్ ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి పలు సంస్థలకు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గానూ చేశారు. 2017 ఏప్రిల్ 5 నుంచి 2021 అక్టోబరు 4 వరకు సెబీ పూర్తికాల సభ్యురాలిగా త్యాగితో కలిసి పనిచేశారు. ఆ సమయంలో నిఘా, సమ్మిళిత పెట్టుబడి పథకాలు, ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక పోర్ట్‌ఫోలియో బాధ్యతలను నిర్వహించారు. బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌కు కన్సల్టెంట్‌గా కూడా మాధవి బాధ్యతలు నిర్వహించారు.

## చెన్నై తొలి దళిత మహిళా మేయర్‌గా ఆర్.ప్రియ



తమిళనాడు రాష్ట్ర రాజధాని నగరం చెన్నై మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్.ప్రియ మార్చి 4న మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసింది. దీంతో చెన్నై మేయర్ పీఠంపై కూర్చున్న తొలి దళిత మహిళగా 29 ఏళ్ల ప్రియ రికార్డు నెలకొల్పింది. చెన్నైకు ప్రియ 49వ మేయర్. తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం వచ్చాక 2022 ఫిబ్రవరి 3వ వారంలో ఎన్నికలు నిర్వహిస్తే గ్రేటర్ చెన్నైలోని 200 వార్డులలో 153 స్థానాలు డీఎంకే పార్టీకి వచ్చాయి. ఇంకో 25 స్థానాలు డీఎంకే మిత్రపక్షాలు గెలుచుకున్నాయి. అన్నాడీఎంకే పార్టీకి కేవలం 15 వార్డులు దక్కాయి. ఈసారి ఎన్నికలలో చెన్నై మేయర్ పదవిని దళిత మహిళకు రిజర్వ్ చేయడం వల్ల నార్త్ చెన్నై 74వ వార్డు (తిరువికనగర్) నుంచి గెలిచిన ప్రియకు ఏకగ్రీవంగా ఈ పదవి దక్కింది.

## ఏపీపీఎస్సీ నూతన ఛైర్మన్‌గా గౌతమ్ సవాంగ్



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(APPSC) ఛైర్మన్‌గా ఐపీఎస్ అధికారి దామోదర్ గౌతమ్ సవాంగ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 19న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. గౌతమ్ సవాంగ్ ఫిబ్రవరి 24న ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్న ఉదయ్‌భాస్కర్ పదవీకాలం ఆరునెలల క్రితం పూర్తయింది. అప్పటి నుంచి పదవి ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 15న డీజీపీ పోస్టు నుంచి బదిలీ చేసిన గౌతమ్ సవాంగ్‌ను ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. డీజీపీ హోదాలో సవాంగ్ ఫిబ్రవరి 19న పదవీ విరమణ చేశారు. ఐపీఎస్ 1986 బ్యాచ్‌కు చెందిన సవాంగ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు హోదాల్లో పనిచేశారు. 2008 నుంచి 2012 వరకు ఐక్యరాజ్యసమితి తరపున లైబీరియాలో పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తరువాత ఏడీజీగా పదోన్నతి పొంది ఏపీఎస్పీలో పనిచేశారు. తర్వాత 2015 నుంచి విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. 2016 జూన్‌లో డీజీగా పదోన్నతి పొందారు. అనంతరం 2019 ఏడాదిలో ఆంధ్రప్రదేశ్ డీజీపీగా బాధ్యతలు చేపట్టారు. 2022, ఫిబ్రవరి 15న ఆయన్ని ప్రభుత్వం డీజీపీ పోస్టు నుంచి బదిలీ చేసింది.

## 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కాఫీటేబుల్ బుక్‌లో యండ్లూరి శాంతిపవన్



5జీ వేగంతో కూడిన ఇంటర్‌నెట్‌ను అందించేందుకు అవసరమైన ఉపకరణాలను దేశీయంగా తయారు చేయడంలో తెలుగు శాస్త్రవేత్త సాగిస్తున్న కృషికి గుర్తింపు లభించింది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంగా కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ 50 ఏళ్ల లోపు వయసున్న 75 మంది ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాను ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కాఫీటేబుల్ బుక్ రూపంలో ఇటీవల విడుదల చేసింది. ఈ పుస్తకంలో గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన ప్రొఫెసర్ యండ్లూరి శాంతిపవన్‌కు స్థానం దక్కింది. ఐఐటీ మద్రాస్‌లో అకడమిక్ రీసెర్చ్ డీన్‌గా ఉన్న ఆయన 5జీ వేగంతో కూడిన ఇంటర్‌నెట్‌ను అందించేందుకు అవసరమైన ఉపకరణాలను రూపొందించారు. మొబైల్, కంప్యూటర్, ల్యాప్‌టాప్, రూటర్, కెమెరా.. ఇలా విభిన్న ఉపకరణాల్లో సామర్థ్యం పెంచే మైక్రోచిప్‌ల పరిశోధనల్లో పాలు పంచుకుంటున్నారు. విదేశాల నుంచి మైక్రోచిప్, అనుబంధ సామగ్రిని దిగుమతి



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

చేసుకోకుండా స్వదేశంలోనే వాటిని తయారు చేసుకునేలా యువతను ప్రోత్సహిస్తున్నారు. ప్రొఫెసర్ శాంతి పవన్‌కు 2012లో చిన్న వయసులోనే ప్రఖ్యాత శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు వచ్చింది. మరెన్నో పురస్కారాలు పొందారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో దేశ ప్రగతిని వివరించారు.

### తెలంగాణ శాసనమండలి ఛైర్మన్‌గా రెండోసారి గుత్తా సుఖేందర్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్‌గా టీఆర్ఎస్ ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి రెండోసారి ఎన్నికయ్యారు. అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండలి ప్రొటెం ఛైర్మన్ జాఫ్రీ తెలిపారు. మార్చి 14న మండలి సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఛైర్మన్‌గా గుత్తా సుఖేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శాసనమండలికి 2021లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా గుత్తా సుఖేందర్ రెడ్డి రెండోసారి నవంబర్ 22న ఎన్నికయ్యారు. ఈ క్రమంలో మళ్లీ ఆయన రెండోసారి మండలి ఛైర్మన్‌గా 2022 మార్చి 14న బాధ్యతలు స్వీకరించారు.

### మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సుపీరియర్ జనరల్‌గా మేరీ జోసెఫ్



మదర్ థెరిసా స్థాపించిన ప్రపంచ ప్రసిద్ధ స్వచ్ఛంద సంస్థ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నాలుగో సుపీరియర్ జనరల్‌గా సిస్టర్ మేరీ జోసెఫ్ మార్చి 12న పదవీ బాధ్యతలు స్వీకరించారు. మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థలో సుపీరియర్ జనరల్‌నే అత్యున్నత స్థానం. ఈ పదవిలో ఇంతకుముందు 13 ఏళ్ల పాటు పనిచేసిన సిస్టర్ మేరీ ప్రేమ స్వచ్ఛందంగా బాధ్యతల నుంచి తప్పుకోవడంతో మేరీ జోసెఫ్ ఆ స్థానంలోకి వచ్చారు. మేరీ జోసెఫ్ మిషనరీస్ ఆఫ్ ఛారిటీ కార్యదర్శిగా చాన్నాళ్లుగా ఉన్నారు. అంతకుముందు కేరళ రీజినల్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సంస్థ తొలి సుపీరియర్ జనరల్‌గా మదర్ థెరిసా సేవలందించారు.

### దాణా కుంభకోణం ఐదో కేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఐదేళ్ల జైలుశిక్ష



దాణా కుంభకోణాని(దాణా స్కామ్)కి సంబంధించి చిట్టచివరిది, అయిదోది అయిన డోరండా ఖజానా కేసులో ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు జార్ఖండ్‌లోని రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఫిబ్రవరి 21న శిక్ష ఖరారు చేసింది. లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఐదేళ్ల జైలుశిక్ష, రూ. 60 లక్షల జరిమానా విధించింది. లాలూప్రసాద్ ఉమ్మడి బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పశువుల దాణాకు సంబంధించి రూ. 950 కోట్ల అవినీతి చోటుచేసుకుందన్నది ప్రధాన ఆరోపణ. 1997లో సీబీఐ దర్యాప్తు ప్రారంభించి, మొత్తం ఐదు కేసులు నమోదు చేసింది. దుమ్కా దేవ్‌ఘర్, ఛాయ్‌బాసా కోశాగారాల నుంచి అక్రమంగా నిధులను మళ్లించిన నాలుగు కేసుల్లో లాలూకు ఇదివరకే మొత్తం 14 ఏళ్ల జైలుశిక్ష, రూ. 60 లక్షల జరిమానా విధించారు. నకిలీ బిల్లులు చూపించి డోరండా ఖజానా నుంచి రూ. 139 కోట్లు అక్రమంగా విత్‌డ్రా చేశారన్నది ఐదో కేసు. దీనికి సంబంధించి లాలూ, మరికొందరిని రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి సుధాంశుకుమార్ శశి 2022 ఫిబ్రవరి 15న దోషులుగా ప్రకటించారు. ఫిబ్రవరి 21న శిక్షలను ఖరారు చేశారు.

### ఎయిరిండియా నూతన ఛైర్మన్‌గా చంద్రశేఖరన్



ఎయిరిండియా ఛైర్మన్‌గా టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌ను నియమించారు. మార్చి 14న జరిగిన సమావేశంలో ఎయిరిండియా బోర్డు ఈ మేరకు ఆమోదం తెలిపింది. జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ మాజీ సీఎండీ అలైస్ జీవర్గీస్ వైద్యన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా బోర్డులోకి తీసుకుంది. మార్చి నెల ప్రారంభంలో ఎయిరిండియా సీఈఓ, ఎండీగా టర్కిష్ ఎయిర్‌లైన్స్ మాజీ ఛైర్మన్ ఇల్కర్ ఐసీని నియమించేందుకు టాటా గ్రూప్ ప్రయత్నించగా, ఆయన సున్నితంగా ఈ ఆఫర్‌ను తిరస్కరించారు.

### పంజాబ్ సీఎం అదనపు ప్రధాన కార్యదర్శిగా అరిబండి వేణుప్రసాద్



పంజాబ్ ముఖ్యమంత్రిగా ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) నేత భగవంత్‌మాన్ బాధ్యతలు చేపట్టనుండగా ఆయన బృందంలో తెలుగు వ్యక్తికి కీలక స్థానం లభించింది. సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి (అడిషనల్ చీఫ్ సెక్రటరీ)గా ఐఏఎస్ అధికారి అరిబండి వేణుప్రసాద్‌ను మార్చి 12న నియమించారు. వేణుప్రసాద్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న వాసి.

### ఫెయిర్‌ప్రైస్ సీఈఓగా విపుల్ చావ్లా



సింగపూర్‌లోని సూపర్‌మార్కెట్ ఫుడ్ చెయిన్ ఆపరేటర్ ఫెయిర్‌ప్రైస్ గ్రూప్‌నకు సీఈవోగా భారత సంతతికి చెందిన విపుల్ చావ్లా నియమితులయ్యారు. ప్రస్తుత సీఈవో సియా కియాన్ పెంగ్ నుంచి 2022 ఏప్రిల్ 5న ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ఎన్‌టీయూసీ అనుసంధానంగా పనిచేసే ఫెయిర్ ప్రైస్ గ్రూప్ వార్షికాదాయాలు దాదాపు 3 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్నాయి. విపుల్

### ఐఆర్‌డీఏఐ నూతన ఛైర్మన్‌గా దేవాశిష్ పాండా



భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఇన్సూరెన్స్ రేగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా– IRDAI) ఛైర్మన్‌గా ఆర్థిక సేవల మాజీ కార్యదర్శి దేవాశిష్ పాండాను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆయన మూడేళ్ల పాటు ఈ పదవిలో ఉండేందుకు మంత్రివర్గ నియామకాల సంఘం అనుమతినిచ్చింది. ఈయన 1987 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. కేంద్ర ఆర్థిక సేవల విభాగానికి రెండేళ్లపాటు కార్యదర్శిగా పనిచేసి 2022 జనవరిలో పదవీ విరమణ చేశారు. దేశంలో బ్యాంకులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నియంత్రిస్తుంది. ఇదే విధంగా బీమా సంస్థలను నియంత్రించేందుకు, బీమా రంగంలో విధాన నిర్ణయాలు, పాలసీలకు అనుమతిలాంటివి ఇచ్చేందుకు పూర్తి స్వతంత్ర వ్యవస్థగా ఐఆర్‌డీఏఐ 1999లో హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైంది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం షేన్ వార్న్ మృతి



ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం షేన్ వార్న్(52) థాయ్‌లాండ్‌లోని రెండో అతి పెద్ద ద్వీపమైన కోహ్ సముయిలో మార్చి 4న మరణించారు. 1992 నుంచి 2007 వరకు ఆస్ట్రేలియా తరఫున వార్న్ ప్రాతినిధ్యం వహించారు. షేన్ వార్న్ 1969 సెప్టెంబర్ 13న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగర సమీపంలోని అప్పర్ ఫెర్న్ ట్రీ గల్లీ నగరంలో జన్మించాడు. వార్న్ పూర్తి పేరు షేన్ కీత్ వార్న్. సిడ్నీ వేదికగా 1992లో టీమిండియాతో జరిగిన టెస్టు మ్యాచ్ ద్వారా షేన్ వార్న్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. 15 ఏళ్ల పాటు ఆస్ట్రేలియా క్రికెట్‌కు సేవలందించిన వార్న్ 25.41 సగటుతో 145 టెస్టుల్లో 708 వికెట్లు పడగొట్టాడు. ఇక బ్యాటింగ్‌లోనే వార్న్ టెస్టుల్లో 3154 పరుగులు సాధించాడు. తన కెరీర్‌లో 37 సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన షేన్‌వార్న్ పది సార్లు పది వికెట్లు పడగొట్టాడు. టెస్టు క్రికెట్‌లో 700 వికెట్ల మైలురాయిని దాటిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. వన్డేల విషయానికి వస్తే షేన్‌వార్న్ 194 మ్యాచ్‌ల్లో 25.73 సగటుతో 293 వికెట్లు పడగొట్టాడు. 194 వన్డేల్లో 293 వికెట్లు తీసి 'ఆల్‌టైమ్ గ్రేట్' బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేల్లో కలిపి వార్న్ 1001 వికెట్లు తీశాడు. 1999 వన్డే వరల్డ్‌కప్‌ను గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో వార్న్ సభ్యుడిగా ఉన్నాడు. ప్రపంచకప్ సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లలో 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచిన అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. సొంత గడ్డపై యాషెస్‌లో ఇంగ్లండ్‌ను 5-0తో ఓడించిన అనంతరం 2007 జనవరిలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 2008లో జరిగిన తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL)లో రాజస్థాన్ రాయల్స్ అతడిని కెప్టెన్‌గా ఎంచుకుంది. ఆ సీజన్‌లో రాజస్థాన్ టైటిల్ గెలవడంలో అటు కెప్టెన్‌గా ఆటగాడిగా షేన్ వార్న్ కీలకపాత్ర పోషించాడు. 2013లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆటకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత వ్యాఖ్యాతగా, విశ్లేషకుడిగా విభిన్న పాత్రలు పోషించాడు.

- టెస్టుల్లో షేన్‌వార్న్ వికెట్ల సంఖ్య 708. మురళీధరన్ (800) తర్వాత రెండో స్థానం.
- 2005లో వార్న్ తీసిన వికెట్ల సంఖ్య 96. ఒక ఏడాదిలో ఇదే అత్యధిక వికెట్ల రికార్డు.
- టెస్టుల్లో వార్న్ పరుగులు 3154. కెరీర్‌లో ఒక సెంచరీ కూడా లేకుండా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు.
- మార్క్ నికోలస్‌తో కలిసి "నో స్పిన్" పేరుతో తన ఆటోబయోగ్రఫీని వెలువరించాడు.

వాలా ప్రస్తుతం పిజ్జా హట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. వినియోగ ఉత్పత్తులు, ఆహార సర్వీసులు వంటి విభాగాలకు సంబంధించి పలు ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఆయన వివిధ హోదాల్లో పని చేశారు.

### కో-లొకేషన్ కేసులో ఎన్ఎస్ఈ మాజీ సీఈఓ చిత్రా రామకృష్ణ అరెస్ట్



కో-లొకేషన్ కుంభకోణం కేసులో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (NSE) మాజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) చిత్రా రామకృష్ణను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మార్చి 6న ఢిల్లీలో అరెస్ట్ చేసింది. 2018 ప్రారంభం నుంచి కో-లొకేషన్ కుంభకోణంపై సీబీఐ విచారణ జరుపుతోంది. ఎన్ఎస్ఈలో చిత్రా రామకృష్ణ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న సెబీ నివేదికతో సీబీఐ చర్యలు చేపట్టింది. ఒక అదృశ్య యోగితో ఆమె ఎన్ఎస్ఈకి సంబంధించి కీలక విధాన నిర్ణయాలను పంచుకోవడం, ఆమె నిర్ణయాల్లో యోగి పాత్ర ఉండడం బయటకొచ్చింది. ఫిబ్రవరి 25న ఎన్ఎస్ఈ మాజీ గ్రూప్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆనంద్ సుబ్రమణియన్‌ను కూడా సీబీఐ అరెస్ట్ చేసింది.

### మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల కుమారుడు జైన్ నాదెళ్ల మృతి



మైక్రోసాఫ్ట్ చైర్మన్, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) సత్య నాదెళ్ల కుమారుడు జైన్ నాదెళ్ల(26) ఫిబ్రవరి 28న వాషింగ్టన్‌లో మరణించారు. పుట్టుకతోనే మెదడు, కండరాలకు సంబంధించిన 'సెరెబ్రల్ పాల్సీ' అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో ఫిబ్రవరి 28న మరణించినట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ మార్చి 1న వెల్లడించింది. జైన్ 1996 ఆగస్టు 13న జన్మించారు. అయితే జైన్ తీవ్రమైన 'సెరెబ్రల్ పాల్సీ' లక్షణాలతో పుట్టినట్లు వైద్యులు గుర్తించారు. వ్యక్తి కదలికల సామర్థ్యాన్ని, బ్యాలెన్స్‌ను ప్రభావితం చేసే రుగ్మతనే సెరెబ్రల్ పాల్సీ(సీపీ) అంటారు. మెదడులో సాధారణ ఎదుగుదల లేకపోవడం, వృద్ధిచెందుతున్న దశలోనే దెబ్బతినడం వంటి కారణాల వలన సెరెబ్రల్ పాల్సీ వస్తుంది. కుమారుడు జైన్‌ను పెంచే క్రమంలో తమకు ఎదురైన అనుభవాలు తమ జీవితాలను ఎంతగా మార్చాయో, తమ ఆలోచనా విధానాన్ని ఎంతగా ప్రభావితం చేశాయో 'హిట్ రిఫ్రెష్' పుస్తకంలో సత్య నాదెళ్ల వివరించారు. 2014లో మైక్రోసాఫ్ట్ సీఈవోగా సత్య నాదెళ్ల బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి దివ్యాంగులకు ఉపయోగపడే ఉత్పత్తుల ఆవిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.

### ఏపీ మంత్రి గౌతమ్‌రెడ్డి మృతి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి (50) హైదరాబాద్‌లో ఫిబ్రవరి 21న మరణించారు. 1971 నవంబర్ 2న జన్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి ఇంగ్లాండ్‌లోని మాంచెస్టర్ యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ పూర్తి చేశారు. విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత తిరిగి వచ్చి 1997లో కేఎంసీ కన్‌స్ట్రక్షన్స్ సారథిగా ప్రొఫెషనల్ జీవితాన్ని ఆరంభించారు. 2012 వరకు సుమారు 15 ఏళ్లపాటు సివిల్ కాంట్రాక్టర్‌గా, పారిశ్రామికవేత్తగా కొనసాగారు. నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తనయుడిగా గౌతమ్‌రెడ్డి 2012లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి వైకాపా తరఫున శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 2019 జూన్ 8న రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో ప్రస్తుత మంత్రిమండలిలో అయిదు శాఖల బాధ్యతలను నిర్వర్తించిన ఏకైక మంత్రిగా గౌతమ్‌రెడ్డి గుర్తింపు పొందారు. ఐటీ, పరిశ్రమలు-వాణిజ్యం,



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

పెట్టుబడులు- మౌలిక సదుపాయాలు, చేనేత జౌళి, నైపుణ్యాభివృద్ధి-శిక్షణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. వివాద రహితుడిగా.. పరిశ్రమల, ఐటీ శాఖల్లో తనదైన ముద్ర వేశారు. ఇటీవల దుబాయ్ నిర్వహించిన ఎక్స్‌పోలో పాల్గొన్న పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖల మంత్రి గౌతమ్‌రెడ్డి ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామిక వేత్తలను ఒప్పించి రూ.ఐదు వేల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

### ప్రముఖ సంగీత దర్శకుడు బప్పీ లహిరి మృతి



ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు బప్పీ లహిరి (69) మహారాష్ట్రలోని ముంబయిలో ఫిబ్రవరి 16న మరణించారు. బాలీవుడ్‌లో 'డిస్కోకింగ్'గా గుర్తింపు పొందిన బప్పీ లహిరీ 1952 నవంబరు 27న పశ్చిమ బెంగాల్‌లోని జల్‌పాయ్‌గురిలో జన్మించారు. ఆయన అసలు పేరు అలోకేష్ లాహిరీ. సినిమాల్లోకి వచ్చాక బప్పి లహిరిగా మారిన ఆయన సంగీతంలో తన విభిన్న శైలితో చిత్ర పరిశ్రమలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. బెంగాలీ చిత్రం 'దాదు'తో సంగీత దర్శకుడిగా ఆయన తొలి అవకాశం అందుకున్నారు. హిందీలో ఆయన తొలి చిత్రం 'నన్హా షికారి (1973)'. బప్పి లహరి 70వ దశకంలో బాలీవుడ్‌కు డిస్కో రాక్ సంగీతాన్ని పరిచయం చేశారు. ఆయన తన మొత్తం కెరీర్‌లో 460 హిందీ, తెలుగు, బెంగాలీ, తమిళ, కన్నడ సినిమాలకు పని చేశారు. 1986లో కృష్ణ కథానాయకుడిగా నటించిన 'సింహాసనం'తో బప్పి లహిరి తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. 25కిపైగా తెలుగు సినిమాలకి ఆయన స్వరాలు సమకూర్చారు.

### ప్రముఖ కవి కందికొండ యాదగిరి మృతి



ప్రముఖ కవి, పాటల రచయిత కందికొండ యాదగిరి (49) హైదరాబాద్‌లో మార్చి 12న మరణించారు. 1973 అక్టోబరు 13న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నాగుర్లపల్లిలో ఆయన జన్మించారు. పుణేలో జరిగిన జాతీయస్థాయి క్రీడల పోటీల్లో పరుగు పందెంలో పాల్గొన్న కందికొండ 1997-98లో మిస్టర్ బాడీ బిల్డర్‌గానూ గెలిచారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ తెలుగు, ఎంఏ పాలిటిక్స్ పూర్తి చేసిన కందికొండ.. ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం చిత్రంతో గేయ రచయితగా తన ప్రస్థానం మొదలుపెట్టారు. పదమూడు వందలకు పైగా పాటలు రాశారు. సినిమా పాటలతోనే కాదు.. సంప్రదాయ, జానపద పాటల్లోనూ తన ప్రతిభ చాటారు. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే 'మాగాణి మట్టి మెరుపు తెలంగాణ', 'చిన్నీ మా బతుకమ్మా.. చిన్నారక్క బతుకమ్మా' వంటి చెప్పుకోదగ్గ పాటలు ఉన్నాయి.

### పంది గుండె అమర్చిన వ్యక్తి డేవిడ్ బెన్నెట్ మృతి

ప్రపంచ వైద్య చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా పంది గుండెను శస్త్రచికిత్స ద్వారా అమర్చిన డేవిడ్ బెన్నెట్ అనే వ్యక్తి మార్చి 8న మృతి చెందారు. మేరీల్యాండ్(అమెరికా)కు చెందిన 57 ఏళ్ల డేవిడ్ బెన్నెట్‌కు 2022 జనవరి 7వ తేదీన అమెరికాలోని మేరీల్యాండ్ ఆసుపత్రిలో గుండెమార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రపంచ వైద్య చరిత్రలోనే తొలిసారిగా జన్యుమార్పిడి చేసిన పంది నుంచి సేకరించిన గుండెను ఆయనకు విజయవంతంగా అమర్చారు. దీంతో దీనిని పెద్ద ముందడుగుగా భావించారు. కొద్ది రోజులుగా అతని ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చిందని, మార్చి 8న ఆయన మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు మార్చి 9న ప్రకటించాయి. అయితే, మరణానికి కచ్చితమైన కారణాన్ని వివరించలేదు. గతంలో జంతువుల అవయవాలను అమర్చిన ప్రయోగాలు విఫలమయ్యాయి. 1984లోనూ ఇలాంటి ప్రయోగమే జరగ్గా అది కూడా విఫలమైంది. 1984లో బబూన్(కోతి జాతికి చెందినది) గుండెను ఓ నవజాత శిశువుకు అమర్చగా.. సర్జరీ విజయవంతం అయినప్పటికీ ఆ పసికందు మాత్రం 20 రోజులే జీవించగలిగింది. 1984లో ఒక రకం కోతి గుండెను బేబీ ఫే అనే వ్యక్తికి అమర్చగా 21 రోజులు మాత్రమే జీవించారు. ఆ శస్త్ర చికిత్సతో పోల్చితే డేవిడ్ బెన్నెట్ పై జరిగిన ప్రయోగం మెరుగైన ఫలితాలనే సాధించిందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.

### ప్రముఖ హాలీవుడ్ నటుడు విలియమ్ హర్ట్ మృతి

ప్రముఖ హాలీవుడ్ నటుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత విలియమ్ హర్ట్(72) మార్చి13న మరణించారు. ది బిగ్ చిల్, ఎ హిస్టరీ ఆఫ్ వైలెన్స్ వంటి సినిమాల్లో నటించి పాపులర్ అయిన విలియమ్ హర్ట్‌కు 2018లో ప్రొస్టేట్ కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. 1991లో 'అంటిల్ ది ఎండ్ ఆఫ్ ద వరల్డ్' సినిమాలో ఆయన నటనకు గాను విమర్శకుల ప్రశంసలు పొందారు. 1985లో వచ్చిన 'కిస్ ఆఫ్ ద స్పైడర్ వుమెన్' సినిమాలో స్వలింగ సంపర్క ఖైదీ పాత్రకు గాను ఉత్తమ నటుడిగా ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు.

### సంక్షిప్త సమాచారం

- భారత మొట్టమొదటి 'జాతీయ సముద్రతీర భద్రతా సమన్వయకర్త' (నేషనల్ మారిటైమ్ సెక్యూరిటీ కోఆర్డినేటర్)గా నేవీ మాజీ వైస్ అడ్మిరల్ జి అశోక్ కుమార్ నియమితులయ్యారు. సముద్ర భద్రతను బలోపేతం చేసేందుకు సంబంధిత భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం ఏర్పరచడమే కోఆర్డినేటర్ ప్రధాన విధి.
- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సుప్రీంకోర్టు జడ్జిగా ఆఫ్రికన్ మహిళ అయిన కెటాన్జీ జో బ్రౌన్‌ను నామినేట్ చేసారు. దీంతో దేశ అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్ఠించనున్న తొలి నల్ల జాతీయురాలు జో బ్రౌన్ చరిత్ర సృష్టించనున్నారు.
- బీమా రంగ దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్(LIC) తమ ముఖ్య ఆర్థిక అధికారిగా (CFO) సునీల్ అగర్వాల్‌ను నియమించుకుంది.
- తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (PCCF)గా, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ (HOFF)గా సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి రాకేశ్ మోహన్ డోబ్రియల్ నియమితులయ్యారు.
- దేశంలో రెండవ అతిపెద్ద ప్రభుత్వ రంగ చమురు, గ్యాస్ ఉత్పత్తి సంస్థ - ఆయిల్ ఇండియా చీఫ్‌గా రంజిత్ రాత్ ఎంపికయ్యారు.
- హైదరాబాద్‌లోని శాంతిభద్రతల విభాగం ఠాణాకు తొలి మహిళా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ)గా ఇన్‌స్పెక్టర్ కె.మధులత నియమితులయ్యారు. నగర పోలీసు కమిషనరేట్‌లోని లాలాగూడ పోలీసుస్టేషన్‌లో మార్చి 8న బాధ్యతలు స్వీకరించారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కుముద్‌బెన్ మణిశంకర్ జోషీ (88) మార్చి 14న తన స్వస్థలమైన గుజరాత్‌లోని నవ్సారీ జిల్లా ధరోరి గ్రామంలో మరణించారు. 1985-1990 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా పనిచేశారు.




Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram





## డాక్టర్ నాగేశ్వరరెడ్డికి ఏజీఏ ప్రతిష్ఠాత్మక 'విశిష్ట విద్యావేత్త' అవార్డు



ప్రతిష్ఠాత్మక అమెరికన్ గ్యాస్ట్రో ఎంటరాలాజికల్ అసోసియేషన్ (AGA) ప్రదానం చేసే 'విశిష్ట విద్యావేత్త' అవార్డుకు ప్రముఖ జీర్ణకోశ వ్యాధి నిపుణులు, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (AIG) ఆసుపత్రుల ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి ఎంపికయ్యారు. ఈ అవార్డుకు ఎంపికైన తొలి భారతీయుడు ఆయనే. అమెరికాలో 2022 మే 21 నుంచి 24 తేదీ వరకు జరిగే 'డైజెస్టివ్ డిసీజ్ వీక్ కాన్ఫరెన్స్'లో డాక్టర్ రెడ్డిని ఈ అవార్డుతో సత్కరిస్తారు. అమెరికన్ గ్యాస్ట్రో ఎంటరాలాజికల్ అసోసియేషన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శాస్త్రీయ పరిశోధనా సంస్థ. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఏజీఏ.. గ్యాస్ట్రో ఎంటరాలజీ, హెపటాలజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే శాస్త్రవేత్తలు, వైద్యులకు పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగా భారత వైద్య విభాగంలో విశిష్ట విద్యావేత్త పురస్కారం కోసం డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డిని ఎంపిక చేసింది. ఎండోస్కోపిక్ వైద్య విధానంలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి పలు సేవలు అందించారు.

### గోరటి వెంకన్నకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రదానం




ప్రసిద్ధ తెలుగు కవి, గేయకర్త, గాయకుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఢిల్లీలో మార్చి 11న జరిగిన కార్యక్రమంలో గోరటి వెంకన్నకు కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర్ 2020-21 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డును ప్రదానం చేశారు. 'వల్లంకి తాళం' కవితా సంపుటికి గోరటి వెంకన్నకు ఈ అవార్డు లభించింది. 32 గేయరూప కవితలతో వల్లంకి తాళం అనే కవితా సంపుటి వెలువడింది. తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లా గౌరారం గ్రామంలో 1965 నవంబరులో జన్మించిన గోరటి వెంకన్న అనేక పాటలు రాసి, పాడటంతో పాటు 'ఏకునాదం మోత', 'రేలపూతలు', 'అలసెంద్ర వంక', 'పూసిన పున్నమి', 'వల్లంకితాళం' వంటి కవితా సంపుటాలను రచించారు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ఏఎస్‌క్యూ అవార్డు



2021వ సంవత్సరానికిగాను జీఎంఆర్ హైదరాబాద్ (శంషాబాద్) అంతర్జాతీయ విమానాశ్రయం.. ప్రతిష్ఠాత్మక ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్(ACI) వరల్డ్ ఎయిర్‌పోర్టు సర్వీస్ క్వాలిటీ(ASQ) అవార్డును సాధించింది. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో 15-25 మిలియన్ ప్యాసింజర్స్ విభాగంలో పరిమాణం, రీజియన్ పరంగా ఉత్తమ ఎయిర్‌పోర్టుగా ఎంపికైందని మార్చి 11న జీఎంఆర్ వర్గాలు తెలిపాయి. ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల సంతృప్తి, వ్యాపార ప్రదర్శన, సేవల నాణ్యతలకు ఏఎస్‌క్యూ సర్వేనే ప్రామాణికం.

### నరసింహ అప్పడుకు 'ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ఇండియన్ ఓషన్' పురస్కారం

మారిషస్ ప్రభుత్వం తెలుగు భాషా యోధుడు సంజీవ నరసింహ అప్పడుకు 'ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ఇండియన్ ఓషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ప్రతి సంవత్సరం మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవమైన మార్చి 12వ తేదీన తొమ్మిది మంది ప్రముఖులను ఈ పురస్కారానికి అక్కడి ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. మారిషస్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్ చేతుల మీదుగా సంజీవ నరసింహ ఈ అవార్డును అందుకోనున్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేశారు. ఈ పురస్కారం భారతదేశంలోని 'పద్మ' పురస్కారాలతో పోల్చదగినది. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలలో సామాజిక పురోగతికి కృషి చేసిన వ్యక్తులకు ఈ అవార్డులను అందజేస్తారు.

### సింగరేణికి గ్లోబల్ సీఎస్ఆర్ పురస్కారం

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) సామాజిక బాధ్యతతో చేపడుతున్న సేవలకు గుర్తింపుగా ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 'ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్' (EEF) గ్లోబల్ సీఎస్ఆర్ పురస్కారాన్ని అందజేసింది. ఫిబ్రవరి 17న జరిగిన 12వ అంతర్జాతీయ పెట్రో కోల్ సదస్సు-2022లో సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆన్‌లైన్‌లో స్వీకరించారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్లాటినమ్ విభాగంలో మొదటి బహుమతిని అందజేసినట్టు సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

### దివ్యాంగుడు లింగప్పకు 'తెలంగాణ నిక్' పురస్కారం



మహబూబ్‌నగర్ జిల్లా మాగనూరు మండలం కొల్పూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు లింగప్ప 'తెలంగాణ నిక్' పురస్కారం అందుకున్నారు. టీ-హబ్‌లో ఫిబ్రవరి 23న జరిగిన టీటా(తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్) సింపోజియం -2022లో టీటా అధ్యక్షుడు సందీప్ మక్తాల పురస్కారాన్ని అందజేశారు. లింగప్ప అయిదేళ్ల వయసులో విద్యుదాఘాతానికి గురయ్యాడు. వైద్యులు రెండు చేతులు తొలగించారు. ఆ కుర్రాడు తన పనులు తానే చేసుకోవడం అలవాటుచేసుకున్నాడు. చదువులోనూ ఆసక్తి కనబరిచాడు. నోటితో పెన్ను పట్టుకుని రాయడం సాధన చేశాడు. పదో తరగతి పరీక్షలు నోటితోనే రాసి 8.2 మార్కులు సాధించాడు. ప్రస్తుతం ఇంటర్ చదువుతూ క్రికెట్, కబడ్డీ, ఫుట్ బాల్ ఆటల్లో ప్రతిభ చూపుతున్నాడు.



Downloaded From : www.ourstudycircle.in



# క్రీడాంశాలు

## వింటర్ ఒలింపిక్స్ -2022లో నార్వేకు అగ్రస్థానం

2022 ఏడాది శీతాకాల ఒలింపిక్స్(వింటర్ ఒలింపిక్స్) చైనా రాజధాని బీజింగ్‌లో 2022 ఫిబ్రవరి 4 నుంచి 20వ తేదీ వరకు జరిగాయి.




- 2008 వేసవి ఒలింపిక్స్‌కు వేదికగా నిలిచిన బీజింగ్‌లోని ప్రఖ్యాత జాతీయ బర్డ్‌నెస్ట్ స్టేడియంలోనే 2022 ఫిబ్రవరి 4న వింటర్ ఒలింపిక్స్-2022 ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఒలింపిక్స్, వింటర్ ఒలింపిక్స్ రెండింటినీ నిర్వహించిన తొలి నగరంగా బీజింగ్ ఘనత వహించింది.
- వింటర్ ఒలింపిక్స్ -2022 నినాదం (Motto) - Together for a Shared Future
- ఈ క్రీడల్లో నార్వే 16 స్వర్ణాలు సహా 37 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. జర్మనీ 12 స్వర్ణాలు సహా 27 పతకాలతో 2వ స్థానం సాధించగా ఆతిథ్య చైనా 15 పతకాలతో 3వ స్థానంలో నిలిచింది.
- భారత్ నుంచి ఈసారి శీతాకాల ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ ఏకైక అథ్లెట్ ఆరిఫ్ ఖాన్ (ఆల్పైన్ స్కీయింగ్) పతకం గెలవలేకపోయాడు. 1964 నుంచి వింటర్ ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న భారత్ ఇప్పటిదాకా ఒక్క పతకం కూడా సాధించలేకపోయింది. శివ కేశవన్ (లూజ్) అత్యధికంగా ఆరుసార్లు ఈ క్రీడల్లో పాల్గొన్నాడు. చివరిగా జరిగిన 2018 వింటర్ ఒలింపిక్స్‌లోనూ ఇతడే పాల్గొన్నాడు.
- తర్వాతి వింటర్ ఒలింపిక్స్ క్రీడలు 2024లో ఫ్రాన్స్ రాజధాని పారిస్ వేదికగా జరుగుతాయి.

### భారత క్రికెట్ జట్టు టెస్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ



భారత క్రికెట్ జట్టు టెస్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 19న ఆల్ ఇండియా సీనియర్ సెలెక్షన్ కమిటీ రోహిత్‌ను టెస్టు కెప్టెన్‌గా నియమించింది. ఇటీవల విరాట్ కోహ్లీ బాధ్యతల నుంచి తప్పుకున్న నేపథ్యంలో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ టెస్టు క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ భారత 35వ కెప్టెన్‌గా సేవలందించనున్నాడు. రోహిత్ ఇప్పటికే వన్డే, టీ20 ఫార్మాట్లకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. తాజా నిర్ణయంతో మూడు ఫార్మాట్లకు సారథ్యం వహించే బాధ్యత రోహిత్‌కు అప్పగించారు.

### ఆసియా హ్యాండ్‌బాల్‌లో భారత్‌కు తొలిసారి స్వర్ణ పతకం



ఆసియా మహిళల జూనియర్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ విజేతగా నిలిచింది. కజకిస్థాన్‌లో జరిగిన ఈ టోర్నీలో భారత్ తొలిసారి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. తన చివరి రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లో 41-18తో థాయ్‌లాండ్‌ను ఓడించిన భారత్ (3 విజయాలు, ఒక ఓటమి) అయిదు జట్లు పోటీపడిన ఈ టోర్నీలో 6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం దక్కించుకుంది. ఈ టోర్నీలో థాయ్‌లాండ్‌తో పాటు ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్‌పై గెలిచిన భారత్.. ఇరాన్ చేతిలో ఓడింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలవడమే కాక స్లొవేనియాలో 2022 జూన్ 22న ఆరంభమయ్యే ప్రపంచ జూనియర్ హ్యాండ్‌బాల్ టోర్నీకి కూడా భారత్ అర్హత సాధించింది. ప్రపంచ టోర్నీ బెర్తు దక్కించుకోవడం కూడా భారత జట్టుకు ఇదే మొదటిసారి. హ్యాండ్‌బాల్‌లో అంతర్జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్ విభాగాల్లో భారత్ గెలిచిన తొలి స్వర్ణ పతకం ఇదే కావడం విశేషం.

### అనిర్బన్ లాహిరికి భారత క్రీడల చరిత్రలోనే అత్యధిక ప్రైజ్‌మనీ



భారత గోల్ఫర్ అనిర్బన్ లాహిరి ప్రైజ్‌మనీ విషయంలో అరుదైన ఘనత సాధించాడు. ప్రతిష్ఠాత్మక గోల్ఫ్ టోర్నీ ప్లేయర్స్ ఛాంపియన్‌షిప్‌లో అతను రన్నరప్‌గా నిలిచాడు. ఒక్క షాట్ తేడాతో అతను విజేతగా నిలిచే అవకాశాన్ని కోల్పోగా... ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ స్మిత్ టైటిల్ సాధించాడు. రన్నరప్‌గా నిలవడం ద్వారా లాహిరికి 2.18 మిలియన్ డాలర్లు (సుమారు రూ.16.66 కోట్లు) బహుమతిగా లభించాయి. భారత క్రీడల చరిత్రలో ఏ క్రీడాంశంలోనైనా వ్యక్తిగత విభాగంలో ఒక ఆటగాడు సాధించిన అత్యధిక బహుమతి మొత్తం ఇదే కావడం విశేషం. గతంలో విశ్వనాథన్ ఆనంద్ ప్రపంచ విజేతగా నిలిచిన రెండు సందర్భాల్లో 1.68 మిలియన్ డాలర్లు, 1.53 మిలియన్ డాలర్లు చొప్పున అందుకున్నాడు.

### ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో శ్యామ్-జ్యోతి జోడీకి రజతం

ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత జోడీ శ్యామ్ సుందర్ స్వామి-జ్యోతి బలియాన్ రజతం గెలుచుకున్నారు. ఫిబ్రవరి 25న దుబాయ్‌లో జరిగిన మిక్స్‌డ్ పెయిర్ విభాగం ఫైనల్లో శ్యామ్-జ్యోతి జోడీ బెయిర్ షిగయెవ్-తతియానా (రష్యా) చేతిలో ఓడిపోయారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం గెలవడం భారత్‌కు ఇదే తొలిసారి.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## ఏటీపీ ర్యాంకింగ్స్‌లో మెద్వెదెవ్‌కు అగ్రస్థానం



ఫిబ్రవరి 28న విడుదలైన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ATP) ప్రపంచ తాజా ర్యాంకింగ్స్‌లో రష్యా టెన్నిస్ ఆటగాడు డానియల్ మెద్వెదెవ్ నంబర్‌వన్ స్థానాన్ని సాధించాడు. 2020 ఫిబ్రవరి నుంచి టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న సెర్బియా ఆటగాడు నొవాక్ జొకోవిచ్‌ను రెండో స్థానానికి నెట్టేసి మెద్వెదెవ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. మెద్వెదెవ్ 8,615 పాయింట్లతో నంబర్‌వన్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. జొకోవిచ్ 8,465 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు పడిపోయాడు. ఫెదరర్ (స్విట్జర్లాండ్), రఫెల్ నాదల్ (స్పెయిన్), జొకోవిచ్ (సెర్బియా), ఆండీ ముర్రే (బ్రిటన్)లలో ఎవరో ఒకరు 2004 ఫిబ్రవరి 2 నుంచి ఇప్పటి వరకు 'టాప్' ర్యాంక్‌లో కొనసాగుతూ వస్తున్నారు. ఫెదరర్, నాదల్, జొకోవిచ్, ముర్రే కాకుండా.. గత 18 ఏళ్లలో నంబర్‌వన్ స్థానాన్ని అందుకున్న తొలి ఆటగాడిగా మెద్వెదెవ్ నిలిచాడు. కఫెల్నికోవ్, సఫిన్ తర్వాత ప్రపంచ నంబర్‌వన్ అయిన మూడో రష్యా టెన్నిస్ ఆటగాడు మెద్వెదెవ్. ఇప్పటివరకు మెద్వెదెవ్ మొత్తం 13 సింగిల్స్ టైటిల్స్ సాధించాడు. ఇందులో ఒక గ్రాండ్‌స్లామ్ టోర్నీ (యూఎస్ ఓపెన్-2021), నాలుగు మాస్టర్స్ సిరీస్ టైటిల్స్, సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్ టైటిల్ (2020) ఉన్నాయి.

### స్ట్రాండ్‌జా స్మారక బాక్సింగ్ టోర్నీలో నిఖత్ జరీన్‌కు స్వర్ణం



స్ట్రాండ్‌జా స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణ పతకం గెలుచుకుంది. బల్గేరియా రాజధాని సోఫియాలో ఫిబ్రవరి 27న ముగిసిన ఈ టోర్నీలో నిఖత్ 52 కేజీల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో నిఖత్ 4-1తో తెతియానా కోబ్ (ఉక్రెయిన్)పై విజయం సాధించింది. తద్వారా 73 ఏళ్ల చరిత్ర కలిగిన స్ట్రాండ్‌జా టోర్నీలో రెండు స్వర్ణ పతకాలు నెగ్గిన తొలి భారతీయ మహిళా బాక్సర్‌గా నిఖత్ గుర్తింపు పొందింది. 2019లోనూ నిఖత్ బంగారు పతకం సాధించింది. స్ట్రాండ్‌జా స్మారక టోర్నీలోనే మహిళల 48 కేజీల విభాగంలోనూ భారత్‌కు స్వర్ణ పతకం లభించింది. హర్యానాకు చెందిన నీతూ ఫైనల్లో 5-0తో ఎరికా ప్రిసియాండ్రో (ఇటలీ)పై గెలిచింది.

- స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నీలో భారత మహిళా బాక్సర్ నందిని కాంస్య పతకాన్ని దక్కించుకుంది. చండీగఢ్‌కు చెందిన నందిని ప్లస్ 81 కేజీల సెమీఫైనల్లో 0-5తో లాజత్ కుంగిబయెవా (కజకిస్తాన్) చేతిలో ఓడిపోయింది.

### ప్రొ కబడ్డీ సీజన్-8 టైటిల్ విజేత దబంగ్ ఢిల్లీ



ప్రొ కబడ్డీ లీగ్ (PKL) -2022 ఎనిమిదో సీజన్ టైటిల్‌ను దబంగ్ ఢిల్లీ జట్టు కైవసం చేసుకుంది. ఫిబ్రవరి 25న కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన ఫైనల్లో దబంగ్ ఢిల్లీ 37-36తో మూడు సార్లు ఛాంపియన్ పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది. ఈ లీగ్‌లో టైటిల్ గెలవడం దబంగ్ ఢిల్లీకి ఇదే తొలిసారి.

- బెస్ట్ రైడర్ - పవన్ షెహ్రావత్(302, బెంగళూరు బుల్స్)
- బెస్ట్ డిఫెండర్ - మహమ్మద్ రెజా (84, పట్నా పైరేట్స్)
- యంగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ - మోహిత్ గోయత్(పుణేరి పల్టాన్)

### టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు అగ్రస్థానం

ఫిబ్రవరి 21న విడుదలైన అంతర్జాతీయ క్రికెట్ మండలి (ICC) టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు అగ్ర స్థానానికి చేరుకుంది. ఫిబ్రవరి 20న కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో సిరీస్‌ను 3-0తో గెలుచుకున్న అనంతరం భారత్ నంబర్‌వన్‌గా (269 రేటింగ్ పాయింట్స్) నిలిచింది. ఇప్పటి వరకు నంబర్‌వన్‌గా ఉన్న ఇంగ్లండ్ రెండో స్థానంలో నిలిచింది. ఇంగ్లండ్‌కు కూడా సమానంగా 269 రేటింగ్ పాయింట్లే ఉన్నా... 39 మ్యాచ్‌ల ద్వారా పాయింట్లపరంగా భారత్ (10,484), ఇంగ్లండ్ కంటే (10,474) పది పాయింట్లు ఎక్కువగా ఉండటంతో అగ్రస్థానం దక్కింది. భారత్ 2016లో చివరిసారిగా నంబర్‌వన్‌గా నిలిచింది. ఐసీసీ టి20 టీమ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ (266), న్యూజిలాండ్ (255), దక్షిణాఫ్రికా (253) వరుసగా మూడు, నాలుగు, ఐదు ర్యాంక్‌ల్లో ఉన్నాయి. ప్లేయర్ల ర్యాంకుల్లో కేఎల్ రాహుల్(729), విరాట్ కోహ్లీ(657) టాప్-10లో చోటు దక్కించుకున్నారు. భారత జట్టును టీ20ల్లో నెం.1 గా నిలిపిన రెండో కెప్టెన్‌గా రోహిత్ రికార్డులకెక్కాడు. అంతకు ముందు 2016లో మహేంద్ర సింగ్ ధోని భారత జట్టును టీ20ల్లో నెం.1గా నిలిపాడు.

### ఎయిర్‌థింగ్స్ మాస్టర్స్ ఆన్‌లైన్ చెస్ టోర్నీలో ప్రజ్ఞానందకు 11వ స్థానం



ఎయిర్‌థింగ్స్ మాస్టర్స్ ఆన్‌లైన్ చెస్ టోర్నీలో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 11వ స్థానంలో నిలిచాడు. దీంతో ప్రజ్ఞానంద క్వార్టర్స్‌కు అర్హత సాధించలేక పోయాడు. కాగా ఈ టోర్నీ ఎనిమిదో రౌండ్‌లో 16 ఏళ్ల ప్రజ్ఞానంద ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)ను ఓడించి సంచలనం సృష్టించాడు.

### అత్యధిక వన్డే ప్రపంచకప్‌లు ఆడిన తొలి మహిళా క్రీడాకారిణిగా మిథాలీ రాజ్



ఐసీసీ మహిళల వరల్డ్‌కప్‌లో భాగంగా పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో భారత కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రపంచ రికార్డు సాధించింది. మౌంట్ మౌన్‌గనుయ్ వేదికగా మార్చి 6న జరిగిన ఈ మ్యాచ్‌తో అత్యధిక వన్డే ప్రపంచకప్‌లు ఆడిన తొలి మహిళా క్రీడాకారిణిగా మిథాలీ నిలిచింది. ఇప్పటి వరకు మిథాలీ రాజ్ మొత్తం ఆరు వన్డే ప్రపంచకప్‌లో పాల్గొంది. 2000 వరల్డ్‌కప్‌లో మిథాలీ అరంగేట్రం చేసింది. వరుసగా 2000, 2005, 2009, 2013, 2017, 2022 ప్రపంచకప్‌లలో



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

## బీడబ్ల్యూఎఫ్ పారా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ పారా షట్లర్‌గా మాన్సి జోషి

ఏస్ షట్లర్, 2019 ప్రపంచ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ మాన్సి జోషి మరో ఘనతను సొంతం చేసుకుంది. నంబర్‌వన్ పారా షట్లర్‌గా నిలిచింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) తాజా పారా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో ఆమె అగ్రస్థానాన్ని దక్కించుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి పారా




బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా మారిన మాన్సి.. పేరున్న పారా అథ్లెట్. ఇటీవల స్పానిష్ ఇంటర్నేషనల్ ఈవెంట్ మహిళల సింగిల్స్ ఎస్ఎల్ 3 విభాగంలో స్వర్ణం గెలుచుకుంది. డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకాలు సాధించింది. భారత్‌కే చెందిన పారా షట్లర్ పారుల్ పర్మార్ ఎస్ఎల్3 మహిళల సింగిల్స్‌లో రెండో ర్యాంకులో ఉంది.

భారత జట్టుకు మిథాలీ ప్రాతినిధ్యం వహించింది. సచిన్ టెండూల్కర్, జావెద్ మియాందాద్ తర్వాత ఆరు ప్రపంచకప్‌లలో బరిలో దిగిన మూడో క్రికెటర్‌గా మిథాలీ రాజ్ రికార్డు సృష్టించింది.

### ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు అగ్రస్థానం

ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన అంతర్జాతీయ షూటింగ్ సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచకప్-2022 షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్ ఓవరాల్‌గా 4 స్వర్ణాలు, 2 రజతాలు, 1 కాంస్యంతో కలిపి మొత్తం 7 పతకాలు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. నార్వే మూడు స్వర్ణాలు, ఒక రజతం, రెండు కాంస్యాలతో భారత్ తర్వాత రెండో స్థానంతో టోర్నీని ముగించింది. మొత్తంగా 60 దేశాల నుంచి 500 మందికి పైగా షూటర్లు ప్రపంచకప్‌లో పోటీపడ్డారు. ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ షూటర్ ఇషా సింగ్ రెండో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో ఇషా సింగ్, రాహీ సర్నోబత్, రిథమ్ సాంగ్వాన్‌లతో కూడిన భారత జట్టు స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ఈ టోర్నీలో ఇషా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించింది. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సౌరభ్ చౌదరీ భారత్‌కు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. సౌరభ్‌కు ప్రపంచకప్ టోర్నీలలో ఇది మూడో స్వర్ణ పతకం కావడం విశేషం. మార్చి 7న ముగిసిన ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఒక స్వర్ణం, ఒక రజతం లభించాయి. 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రిథమ్ సాంగ్వాన్-అనీశ్ భన్వాలా జోడీ స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో అనీశ్, గుర్‌ప్రీత్ సింగ్, భావేశ్ షెఖావత్‌లతో కూడిన భారత జట్టుకు రజతం దక్కింది. ఇషా సింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో రజతం సాధించింది.

### పోల్ వాల్ట్‌లో డుప్లాంటిస్ ప్రపంచ రికార్డు




టోక్యో ఒలింపిక్స్ చాంపియన్ మోండో డుప్లాంటిస్ (స్వీడన్) పోల్ వాల్ట్‌లో మార్చి 7న ప్రపంచ రికార్డు సృష్టించాడు. సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో జరిగిన 2022 బెల్‌గ్రేడ్ ఇండోర్ మీటింగ్ అథ్లెటిక్స్ టోర్నీలో డుప్లాంటిస్ 6.19 మీటర్ల ఎత్తుకు ఎగిరాడు. ఈ క్రమంలో 2020 ఫిబ్రవరిలో గ్లాస్గో టోర్నీలో 6.18 మీటర్లతో తానే నెలకొల్పిన ప్రపంచ రికార్డును డుప్లాంటిస్ అధిగమించాడు. ఓవరాల్‌గా డుప్లాంటిస్‌కిది మూడో ప్రపంచ రికార్డు. 2022, మార్చి 18 నుంచి బెల్‌గ్రేడ్‌లోనే జరగనున్న ప్రపంచ ఇండోర్ చాంపియన్‌షిప్‌లో డుప్లాంటిస్ బరిలోకి దిగనున్నాడు.

### క్రికెట్‌కు శ్రీశాంత్ రిటైర్మెంట్



టీమ్ ఇండియా మాజీ ఫాస్ట్‌బౌలర్ శ్రీశాంత్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అని రకాల దేశవాళీ ఫార్మాట్ల నుంచి రిటైరవుతున్నట్లు మార్చి 9న ప్రకటించాడు. శ్రీశాంత్ భారత్ తరఫున 27 టెస్టులు, 53 వన్డేలు, 10 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణానికి సంబంధించి 2020లో నిషేధం పూర్తి చేసుకున్న శ్రీశాంత్.. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్లోకి పునరాగమనం చేసిన సంగతి తెలిసిందే. అతడు చివరిసారి 2022 ఫిబ్రవరి నెలలో కేరళ, మేఘాలయ మధ్య రంజీ మ్యాచ్‌లో ఆడాడు. రెండు వికెట్లు పడగొట్టాడు. 2006లో శ్రీలంకతో వన్డే మ్యాచ్‌తో శ్రీశాంత్ అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేశాడు. 2007లో జరిగిన మొట్టమొదటి టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో అతడు సభ్యుడు. 2011లో మహేంద్ర సింగ్ ధోని నాయకత్వంలో వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులోనూ శ్రీశాంత్ ఉన్నాడు.

### డబ్ల్యూటీటీ యూత్ స్టార్ కంటెండర్ టోర్నీలో సుహాన జోడీకి స్వర్ణం

డబ్ల్యూటీటీ యూత్ స్టార్ కంటెండర్ టోర్నమెంట్లో భారత జంట సుహాన సైని-యశస్విని గోర్పాడే స్వర్ణం గెలిచింది. మార్చి 12న ఖతార్ రాజధాని దోహాలో జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్లో సుహాన-యశస్విని జోడీ ఎలీనా జహోరియా-లూసియానా మిత్రోఫాన్ (రొమేనియా) ద్వయంను ఓడించారు.

### సంక్షిప్త సమాచారం

- మార్చి 4న మస్కట్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్‌లో రేస్ వాకింగ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో 20 కిలోమీటర్ల నడకలో భారత మహిళా అథ్లెట్లు భావనా, రవీనా, మునిత త్రయం మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకుంది. ఈ పోటీలలో భారత్ పతకం గెలుపొందడం ఇదే తొలిసారి.
- ఇండియన్ ప్రీమియర్ లీగ్-2022( IPL -2022) సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నియమితులయ్యాడు. అలాగే దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు.
- మార్చి 12న భోపాల్‌లో ముగిసిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ITF) టోర్నీలో సాకేత్-యూకీ బాంబ్రీ (భారత్) జంట విజేతగా నిలిచింది. ఫైనల్లో సాకేత్-యూకీ బాంబ్రీ ద్వయం లోహితాక్ష-అభినవ్ సంజీవ్ (భారత్) జోడీపై గెలిచింది.
- ప్రైమ్ వాలీబాల్ లీగ్ (PVL)-2022 టోర్నమెంట్‌లో కోల్‌కతా థండర్‌బోల్ట్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# సదస్సులు - సమావేశాలు

## బయో ఆసియా 19వ అంతర్జాతీయ సదస్సు - 2022





బయో ఆసియా (BioAsia) 19వ అంతర్జాతీయ వార్షిక సదస్సు-2022 ఫిబ్రవరి 24 ,25 తేదీల్లో వర్చువల్ విధానంలో జరిగింది. కరోనా నేపథ్యంలో వరుసగా రెండో ఏడాదీ వర్చువల్ విధానంలో ఈ సదస్సును నిర్వహించారు.

- 'భవిష్యత్తు సిద్ధం(Future Ready)' నినాదంతో హైదరాబాద్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బయో ఆసియా-2022 19వ అంతర్జాతీయ వార్షిక సదస్సు నిర్వహించారు.
- రెండు రోజుల పాటు వర్చువల్ విధానంలో జరిగిన ఈ సదస్సులో మొత్తం 70 దేశాలకు చెందిన 37,500 మంది పాల్గొన్నారు. 15 చర్చాగోష్ఠులు సాగాయి.
- తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీ రామారావు ఫిబ్రవరి 24న ఈ సదస్సును వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.
- తొలిరోజు మొత్తం నాలుగు అంశాలపై గోష్ఠులు జరిగాయి. సదస్సులో మొదటి రోజు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గిఫ్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు బిల్‌గేట్స్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయనతో మంత్రి కేటీఆర్ చర్చాకార్యక్రమం నిర్వహించారు. కొవిడ్ పాండెమిక్ ఆరోగ్య రంగంపై విసిరిన సవాళ్లు, గ్లోబల్‌గా పలు దేశాలు స్పందించిన తీరుపై ఇరువురూ చర్చించారు. అంతర్జాతీయ సహకారంతో భారత్ టీకాలను వేగంగా తయారు చేసిందని, ప్రజలందరికీ ఈ టీకాలను అందించే విషయంలో ధనిక దేశాల కంటే మెరుగ్గా వ్యవహరించిందని బిల్ గేట్స్ కొనియాడారు.
- ప్రపంచ ప్రఖ్యాత సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్ కార్యనిర్వాహక ఛైర్మన్ అలెక్స్ గోర్స్కీ సదస్సులో కీలక ప్రసంగం చేశారు.
- సదస్సులో వివిధ అంశాలపై చర్చాగోష్ఠులు జరిగాయి. అంతర్జాతీయ సంస్థల నిపుణులు, ప్రఖ్యాత సంస్థల అధిపతులు, నిపుణులు బయో ఆసియా సదస్సులో పాల్గొని... తమ ఆలోచనలను పంచుకున్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తక్కువ ఖర్చుతో ప్రభావంతమైన పరిష్కారాలను చూపవచ్చనే సందేశాన్ని బయో సదస్సు ఇచ్చింది. ఫార్మా, బయోఫార్మా రంగాల్లో భవిష్యత్తు భారత్ దేనని నిపుణులు స్పష్టం చేశారు. ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ, సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు.
- కొవిడ్ నుంచి నేర్చుకున్న పాఠాల ద్వారా మరిన్ని మహమ్మారులను ఎదుర్కొనేలా రోడ్ మ్యాప్‌తో సిద్ధం కావాలని బయో ఆసియా సదస్సు పిలుపునిచ్చింది.
- సదస్సు ముగింపు సందర్భంగా బీఎస్ బజాజ్ స్మారక ప్రత్యేక పురస్కారాన్ని బయోలాజికల్-ఇ ఎండీ మహిమా దాట్లకు, ఫాబా జీవిత సాఫల్య పురస్కారాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్యకు బహూకరించారు.

### ప్రొఫెసర్ డ్రూ వైస్మాన్‌కు జీనోమ్‌వ్యాలీ ప్రతిభా పురస్కారం :



ఏటా బయో ఆసియా సదస్సులో ఇచ్చే జీనోమ్‌వ్యాలీ ప్రతిభా పురస్కారాన్ని ఈసారి అమెరికాలో ఉన్న పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి చెందిన పెరల్‌మ్యాన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అధిపతి ప్రొఫెసర్, కరోనా టీకాల తయారీలో భాగస్వామి అయిన డ్రూ వైస్మాన్‌కు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీ రామారావు ప్రదానం చేశారు.

## 5వ ప్రపంచ భగవద్గీత సదస్సు




ఉత్తర అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ ఇన్నర్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ (CIRD) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న వర్చువల్ విధానంలో నిర్వహించిన '5వ ప్రపంచ భగవద్గీత సదస్సు'ను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తమిళనాడు రాజధాని చెన్నై నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..విద్యారంగంలో పెరుగుతున్న ఒత్తిళ్లతో చాలామంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, ఆ పరిస్థితుల నుంచి విద్యార్థులు బయటపడాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కౌన్సెలింగ్ నిపుణులు చొరవ చూపించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో కౌన్సెలింగ్ నిపుణులను అందుబాటులో ఉంచాలని సూచించారు.

## 58వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్-2022



58వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్(MSC)-2022 ఫిబ్రవరి 18 నుంచి 20వ తేదీ వరకు జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగింది. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాల్గొని ప్రసంగించారు. చైనాతో భారత సంబంధాలు ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన దశలో ఉన్నాయని విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ తెలిపారు. సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించవద్దన్న ఒప్పందాలను చైనా ఉల్లంఘించడంతో పరిస్థితి మరింత విషమించిందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి సరిహద్దుల్లోని పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఉక్రెయిన్-రష్యా వివాదంపై జరిగిన ప్యానెల్ డిస్కషన్‌లోనూ జైశంకర్ పాల్గొన్నారు.




Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

# దినోత్సవాలు

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం (ఫిబ్రవరి 21)




అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఫిబ్రవరి 21న నిర్వహించారు. 'బహుళ భాషా అభ్యసనానికి సాంకేతికత వినియోగం: సవాళ్లు, అవకాశాలు(Using technology for multilingual learning : challenges and opportunities)' అనే ఇతివృత్తం(థీమ్)తో 2022 ఏడాది అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. 2000 ఏడాది నుంచి భాషలు, సంస్కృతుల వైవిధ్యాన్ని మరియు బహుళ భాషల వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించుకుంటారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకోవాలనే ఆలోచనను బంగ్లాదేశ్ ప్రతిపాదించింది. ఇది 1999లో యునెస్కో సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొంది, 2000 నుంచి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28)

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28న నిర్వహించారు. 2022 ఏడాది దినోత్సవం యొక్క థీమ్ - 'Integrated Approach in Science and Technology for Sustainable Future'. సర్ సి.వి.రామన్.. రామన్ ఎఫెక్ట్‌ను 28 ఫిబ్రవరి 1928న కనుగొన్నారు. ఆ కారణంగా ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారు. రామన్‌కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

## ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం ( మార్చి 3)



ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని మార్చి 3న నిర్వహించారు. 'పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కోసం కీలక జాతులను పునరుద్ధరించడం (Recovering key species for ecosystem restoration)' అనే ఇతివృత్తం(థీమ్)తో 2022 ఏడాది దినోత్సవాన్ని నిర్వహించారు. ఐక్యరాజ్యసమితికి చెందిన సర్వ ప్రతినిధి సభ సమావేశం ఈ రోజును ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా 2013 డిసెంబర్ 20న ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజల జీవనోపాధిని నిలబెట్టడంలో అడవులు, అటవీ జాతులు, పర్యావరణ వ్యవస్థల సేవలను హైలెట్ చేస్తూ వాటిపై అవగాహన పెంచేందుకు ఈ రోజును పాటిస్తారు.

## జన్ ఔషధి దినోత్సవం (మార్చి 7)

మార్చి 7వ తేదీన దేశమంతటా కూడా 'జన్ ఔషధి దివస్' లేదా 'జనరిక్ మెడిసిన్ డే' నిర్వహించారు. ప్రజలకి జనరిక్ మెడిసిన్స్‌పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశం. మొట్టమొదటిగా 'జనరిక్ మెడిసిన్ డే'ని 2019వ సంవత్సరంలో నిర్వహించారు. ఈసారి 2022 మార్చి ఒకటి నుంచి మార్చి 7 వరకు జన్ ఔషధి వారంగా 'Jan Aushadhi-Jan Upyogi' థీమ్‌తో చేశారు. కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి జన్ ఔషధీ పరియోజన స్కీమ్'ను 1 జులై 2015 ప్రారంభించారు.

### ముఖ్యమైన దినోత్సవాలు - మార్చి

| | |
|---|---|
| మార్చి 1 | - అంతర్జాతీయ మరణశిక్ష వ్యతిరేక దినోత్సవం |
| మార్చి 3 | - జాతీయ రక్షణ దినోత్సవం |
| మార్చి 4 | - జాతీయ భద్రతా దినోత్సవం |
| మార్చి 10 | - సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(CISF) రైజింగ్ డే |
| మార్చి 12 | - కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాల దినోత్సవం |
| మార్చి 16 | - జాతీయ టీకాల దినోత్సవం |
| మార్చి 20 | - పిచ్చుకల దినోత్సవం |
| మార్చి 21 | - ప్రపంచ అటవీ దినోత్సవం |
| మార్చి 22 | - ప్రపంచ జల దినోత్సవం |
| మార్చి 23 | - ప్రపంచ వాతావరణ దినోత్సవం |
| మార్చి 24 | - ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం |
| మార్చి 27 | - ప్రపంచ నాటక దినోత్సవం |

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8)



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న నిర్వహించారు. 2022 దినోత్సవం యొక్క థీమ్ - 'సుస్థిరమైన రేపటికోసం నేడు లింగ సమానత్వం చాటుదాం (Gender equality today for a sustainable tomorrow). జర్మనీకి చెందిన క్లారా జెట్కిన్ 1910లో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. మొదటి మహిళా దినోత్సవాన్ని 1911లో మార్చి 19న పాటించారు. 1913 నుంచి మార్చి 8న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 1975ను అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం(మార్చి 15)

వినియోగదారుల అవసరాలు, హక్కులపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం ప్రపంచవ్యాప్తంగా మార్చి 15న "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం" నిర్వహించారు. 2022లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని 'సక్రమ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ (Fair Digital Finance)' అనే ఇతివృత్తంతో నిర్వహించారు.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram



# కరెంట్ అఫైర్స్ బిట్‌బ్యాంక్

1. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై నగరానికి తొలి దళిత మహిళా మేయర్‌గా మార్చి 4న ప్రమాణ స్వీకారం చేసిన మహిళామణి ఎవరు?
   1. ఆర్. ప్రియ　　2. ఎన్. విద్యాదరి
   3. శ్రీజల్ సంఘమిత్ర　　4. డి. శ్రావణి
2. మార్చి 11న ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న గోరటి వెంకన్న రచనలలో సరికానిది ఏది ?
   1. వల్లంకి తాళం　　2. ఏకునాదం మోత
   3. అలసెంద్ర వంక　　4. నడిరేయి నిద్ర
3. "తెలంగాణ నిక్" పురస్కారాన్ని అందుకున్న దివ్యాంగుడు లింగప్ప తెలంగాణలోని ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి ?
   1. కరీంనగర్　　2. వరంగల్
   3. మహబూబ్‌నగర్　　4. ఖమ్మం
4. స్టాక్ మార్కెట్ నియంత్రణాధికార సంస్థ అయిన సెబీ (SEBI) కి ఛైర్ పర్సన్‌గా నియమించబడిన తొలి మహిళ ఎవరు ?
   1. పల్లవి ప్రీత్　　2. మాధవి పురి బచ్
   3. అనుభవ్ లక్ష్మీగోయెల్　　4. మీన కుమారి వల్లభ్
5. ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ షేన్ వార్న్ గురించి సరికానిది ?
   1. టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్ల మైలురాయిని దాటిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు.
   2. అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేల్లో కలిపి వార్న్ 1001 వికెట్లు తీశాడు
   3. టెస్టుల్లో వార్న్ పరుగులు 3154. కెరీర్‌లో ఒక సెంచరీ కూడా లేకుండా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు
   4. 2009లో జరిగిన IPLలో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా నియామకం అయి ఆ సంవత్సరం ఆ ఫ్రాంచైజీ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు.
6. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అమెరికన్ గ్యాస్ట్రో ఎంటరాలాజికల్ అసోసియేషన్ (AGA) ప్రదానం చేసే 'విశిష్ట విద్యావేత్త' అవార్డుకు ఎంపికైన ప్రముఖ భారతీయ జీర్ణకోశ వ్యాధి నిపుణులు ఎవరు ?
   1. డాక్టర్ డి.నాగేశ్వర రెడ్డి
   2. డాక్టర్ దేబాశిశ్ బెనర్జీ
   3. డాక్టర్ అనురాగ్ టండన్
   4. డాక్టర్ పంకజ్ ధావన్
7. ఇటీవల ఏపీపీఎస్సీ నూతన ఛైర్మన్‌గా నియమితులైన దామోదర్ గౌతమ్ సవాంగ్ 2008 నుంచి 2012 వరకు ఐక్యరాజ్యసమితి తరపున ఏ దేశంలో పోలీస్ కమిషనర్‌గా పని చేశారు ?
   1. ఉక్రెయిన్　　2. లైబీరియా
   3. సైబీరియా　　4. నమీబియా
8. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంగా కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ 50 ఏళ్ల లోపు వయసున్న 75 మంది ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాను ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కాఫీ టేబుల్ బుక్ రూపంలో విడుదల చేసింది. అయితే ఇందులో చోటు దక్కించుకున్న తెలుగు శాస్త్రవేత్త ఎవరు?
   1. ఎండ్లూరి మానస్　　2. విరించి నరసింహారావు
   3. ప్రకాష్ ప్రద్యుమ్న　　4. యండ్లూరి శాంతిపవన్
9. భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (IRDAI) ఛైర్మన్‌గా ఆర్థిక సేవల మాజీ కార్యదర్శి అయిన ఎవర్ని నియమిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది ?
   1. దేవాశిష్ పాండా　　2. విఠల్ రామకృష్ణ
   3. ఎం.దామోదరన్　　4. సంజయ్ ఎస్ నడ్‌కర్ణి
10. "No Spin" పుస్తకం ఎవరి ఆటోబయోగ్రఫీ ?
    1. మార్క్ నికోలస్　　2. హార్భజన్ సింగ్
    3. షేన్ వార్న్　　4. ఫిలిప్ హ్యూస్
11. తెలుగు భాషా యోధుడు సంజీవ నరసింహ అప్పుడుకు "ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ఇండియన్ ఓషన్" పురస్కారాన్ని ప్రకటించిన దేశమేది?
    1. మారిషస్　　2. నేపాల్
    3. మస్కట్　　4. యూఏఈ
12. క్రింది వానిలో సరైనవి గుర్తించండి ?
    ఎ) 2021 సంవత్సరానికి గాను శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రతిష్టాత్మక ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ACI) వరల్డ్ ఎయిర్‌పోర్టు సర్వీస్ క్వాలిటీ (ASQ) అవార్డును సాధించింది.
    బి) సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు చేపడుతున్నందుకు సింగరేణి కాలరీస్ కంపెనీకి ఢిల్లీ కేంద్రంగా పనిచేసే "ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్" గ్లోబల్ సీఎస్ఆర్ పురస్కారాన్ని అందజేసింది.
    1. ఎ మాత్రమే　　2. బి మాత్రమే
    3. ఎ & బి　　4. పైవేవీ సరికావు
13. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ EPFO) గురించి సరికానిది ?
    1. EPF పథకం 1952లో అమల్లోకి వచ్చింది. ఈ ఏడాదీతో 70 ఏళ్లు పూర్తి చేసుకోనుంది
    2. EPFO 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను PF పై వడ్డీరేటును 0.4 శాతం తగ్గించింది.



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

3. 2020-21లో EPFO డిపాజిట్లపై వడ్డీరేటు 8.5% ఉంటే దాన్ని 8.1% శాతానికి తగ్గించారు. 1977-78 తర్వాత ఇంత తక్కువ వడ్డీ రేటు ఇదే.
4. ఈ పథకాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి వడ్డీరేట్లు సర్దుబాటు చేయడానికి కె.ఎల్. నరసింహ దేశ్‌పాండేతో ఏకసభ్య కమీషన్‌ను నియమించారు.

**14. జతపరుచుము?**

| | |
|---|---|
| 1) పంజాబ్ సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి | ఎ) రాకేష్ మోహన్ డోబ్రియల్ |
| 2) ఫెయిర్ ప్రైస్ సీఈవో | బి) సునీల్ అగర్వాల్ |
| 3) LIC ముఖ్య ఆర్థిక అధికారి | సి) అరిబండి వేణుప్రసాద్ |
| 4) తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధానాధికారి & HOFF | డి) విపుల్ చావ్లా |

సరియైన జవాబును గుర్తించండి?
1. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి,4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**15. భారత మొట్టమొదటి "జాతీయ సముద్ర తీర భద్రతా సమన్వయకర్త" (నేషనల్ మారిటైమ్ సెక్యూరిటీ కో ఆర్డినేటర్) గా ఎవరు నియమితులయ్యారు ?**
1. ఆనంద్ త్రిపాఠి
2. జి. అశోక్ కుమార్
3. సుదీప్ సింగాల్
4. వి. వర్ధమాన్ వర్మ

**16. అమెరికా దేశ అత్యున్నత న్యాయ పీఠమైన సుప్రీంకోర్టు జడ్జిగా తొలిసారి ఒక నల్లజాతీయురాలైన ఎవరిని బైడెన్ నామినేట్ చేశారు ?**
1. పమేలా ఆంద్ర్ స్మిత్
2. మార్గరేట్ ఇ బైలే
3. కెటాన్జీ జోబ్రౌన్
4. మేరీ ఫె బెల్లామె పావెల్

**17. దేశం మొత్తంమీద అన్ని రాష్ట్రాల్లో ప్రసూతి మరణాలను పరిశీలిస్తే అతి తక్కువ ప్రసూతి మరణాలు గల రాష్ట్రాల వరుసక్రమం ఏది ?**
1. మొదటి కేరళ(30), 2వ మహారాష్ట్ర(38), 3వ తెలంగాణ(56)
2. మొదటి అస్సాం (31), 2వ గుజరాత్(34), 3వ ఆంధ్రప్రదేశ్(52)
3. మొదటి ఉత్తర్‌ప్రదేశ్(28), 2వ మధ్యప్రదేశ్(36), 3వ పంజాబ్(48)
4. మొదటి కర్ణాటక (30), 2వ జార్ఖండ్(37), 3వ ఛత్తీస్‌గఢ్(56)

**18. ప్రసూతి మరణాల గురించి క్రింది వానిలో సరికాని అంశం ?**
1. దేశంలో అన్ని రాష్ట్రాల్లో కెల్లా అస్సాం రాష్ట్రంలో అత్యధికంగా ప్రతి లక్ష ప్రసవాలకు 205 మంది బాలింతలు మరణిస్తున్నారు.
2. 58 మరణాలతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు 4వ స్థానంలో నిలిచాయి.
3. జాతీయ సగటు 103 కాగా అంతకంటే ఎక్కువ ఉన్న రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఒడిశా, బీహార్, పంజాబ్.
4. ప్రసూతి మరణాల సర్వే ప్రకారం అన్ని రాష్ట్రాల్లో కెల్లా జాతీయ సగటుకంటే తక్కువ మరణాల రేటు నమోదు చేసిన రాష్ట్రాలు మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ.

**19. నారీశక్తి పురస్కారాల గురించి సరికాని అంశం?**
1. 1999 వీటిని నెలకొల్పారు. అప్పుడు వీటిని స్త్రీశక్తి పురస్కారాలుగా పిలిచేవారు.
2. 2015లో వీటిని నారీశక్తి పురస్కారాలుగా పేరు మార్చారు. వీటిని ప్రధానంగా 6 సంస్థలు మరియు 2 వ్యక్తిగత విభాగాలుగా విభజించారు.
3. ఇన్‌స్టిట్యూషనల్ విభాగంలో రూ.2 లక్షల నగదు అవార్డు మరియు వ్యక్తిగత విభాగంలో రూ.1 లక్ష నగదు బహుమతి ఇస్తారు.
4. నారీశక్తి పురస్కారాలు-2022 కార్యక్రమాన్ని "అభినవ మహిళా - అందుకో ఆకాశం" అనే థీమ్‌తో నిర్వహించారు.

**20. అల్ప సంఖ్యాక గిరిజన భాషల సంరక్షణకు కృషి చేస్తూ వాటికి లిఖిత రూపాలను అభివృద్ధి చేస్తున్న విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎవరికి "నారీశక్తి-2021" పురస్కారం లభించింది?**
1. సత్తుపాటి ప్రసన్న శ్రీ
2. పత్తిపాటి సుకన్య
3. దివ్యలంక వనజ
4. కిన్నెర కావ్యశ్రీ

**21. మార్చి 14న జరిగిన సమావేశంలో ఎయిరిండియా బోర్డు నూతన ఛైర్మన్‌గా ఎవర్ని నియమించారు?**
1. అలైస్ జీవర్గీస్
2. ఎన్.చంద్రశేఖరన్
3. ఇల్కర్ ఐసీ
4. అజిత్ కె కుమారన్

**22. క్రింది వానిలో సరికాని అంశం ?**
1. గోరటి వెంకన్న రచన అయిన "అలసెంద్రవంక" ఉత్తమ సామాజిక, సాంస్కృతిక నవలగా కేంద్ర ప్రభుత్వ వచన రచన పురస్కారాన్ని గెలుచుకుంది.
2. హైదరాబాద్‌లోని శాంతి భద్రతల విభాగం ఠాణాకు తొలి మహిళా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (NHO)గా ఇన్‌స్పెక్టర్ కె.మధులత నియమితులయ్యారు.
3. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్‌గా రెండోసారి కూడా ఎం.ఎల్.సి. గుత్తా సుఖేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
4. వరంగల్‌లో జన్మించి "మాగాణి మట్టి మెరుపు తెలంగాణ", "చిన్నీ మా బతుకమ్మా... చిన్నారక్క బతుకమ్మా" వంటి పాటలు రచించిన కవి కందికొండ యాదగిరి మార్చి 12న మరణించారు.

**23. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మదర్ థెరిసా స్థాపించిన స్వచ్ఛంద సంస్థ మిషనరీస్ ఆఫ్ చారిటీ నాలుగో సుపీరియర్ జనరల్‌గా మార్చి 12న ఎవరు బాధ్యతలు స్వీకరించారు?**
1. మేరీ జోసెఫ్
2. రాచెల్ మరియా
3. సిస్టర్ మేరీ ప్రేమ
4. హన్నాగ్రేసీ మేరీ

**24. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.2,56,958.51 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి హరీష్‌రావు 2022 మార్చి 7న శాసనసభలో ప్రవేశపెట్టారు. అయితే దీన్ని శాసనమండలిలో ప్రవేశ పెట్టిందెవరు?**
1. పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు
2. బీసీ సంక్షేమ, పౌర సరఫరాల మంత్రి గంగుల కమలాకర్
3. వ్యవసాయ, సహకార మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
4. రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

**25. నారీశక్తి పురస్కారాలు వాటి విభాగాలను జతపరుచుము?**

| | |
|---|---|
| 1. దేవి అహల్యభాయి హోల్కర్ | ఎ) మహిళా సంక్షేమంలో బేటీబచావో-బేటీ పఢావో కృషి చేసే వాటికి |
| 2. కన్నగి దేవి అవార్డు | బి) మహిళా సాధికారత, పరిశోధన చేసే సంస్థకు |
| 3. మాతా జీజాభాయి అవార్డు | సి) మహిళా సంక్షేమానికి కృషి చేసే పౌర సమాజ సంస్థకు |
| 4. రాణీ గైడిన్లు అవార్డు | డి) మహిళా సేవలు, సౌకర్యాలు అందించే పట్టణ స్థానిక సంస్థకు |
| 5. రాణీ లక్ష్మీబాయి | ఇ) బాలల సెక్స్‌రేషియో ఎక్కువున్న రాష్ట్రానికి |
| 6. రాణీ రుద్రమదేవి | ఎఫ్) మహిళా సంక్షేమానికి కృషి చేసినందుకు |

**సరియైన జవాబును గుర్తించండి?**

1. 1-బి, 2-సి, 3-ఎ, 4-ఎఫ్, 5-డి, 6-ఇ
2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎఫ్, 5-ఎ, 6-ఇ
3. 1-ఇ, 2-ఎ, 3-డి, 4-బి, 5-సి, 6-ఎఫ్
4. 1-ఎఫ్, 2-ఇ, 3-డి, 4-సి, 5-బి, 6-ఎ

**26. క్రింది వానిలో తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల్లో సరికాని అంశం?**

1. వ్యవసాయ రంగానికి రూ. 24,254 కోట్లు
2. నీటి పారుదల శాఖకు రూ. 20,576 కోట్లు
3. వైద్య ఆరోగ్య శాఖకు రూ. 11,237 కోట్లు
4. విద్యా రంగానికి రూ. 16,043 కోట్లు

**27. ఆరోగ్య శ్రీ చికిత్సలో ప్రస్తుతం ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల వరకూ గరిష్ఠ పరిమితి ఉండేది కాని నూతన తెలంగాణ బడ్జెట్‌లో దీనిని ఎంత వరకు పెంచారు?**

1. 7 లక్షలు    2. 5 లక్షలు
3. 3.5 లక్షలు    4. 5.25 లక్షలు

**28. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు-2022 గురించి సరైనవి?**

1. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ రాష్ట్రాల్లో 2022 ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7వ తేదీ మధ్య 7 దశల్లో ఎన్నికలు జరిగాయి.
2. ఉత్తరప్రదేశ్‌లో 273 సీట్లను, ఉత్తరాఖండ్‌లో 47 సీట్లను గెలిచి బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకుంది.
3. పంజాబ్‌లో ఆప్ పార్టీ 92 స్థానాలను, మణిపూర్‌లో బీజేపీ 32 స్థానాలను, గోవాలో బీజేపీ 20 స్థానాలను గెలుచుకున్నాయి.
4. పంజాబ్ నూతన సీఎంగా ఆప్ నేత భగవంత్ సింగ్ మాన్ చేత ఆ రాష్ట్ర గవర్నర్ భన్వారీ లాల్ పురోహిత్ ప్రమాణ స్వీకారం చేయించాడు.

1. 4, 3, 1 సరికాదు    2. 2, 4 మాత్రమే
3. పైవన్నీ సరైనవే    4. 1, 2, 3 మాత్రమే

**29. 2022-23 తెలంగాణ బడ్జెట్ నూతన కార్యక్రమాలలో సరికానిది?**

1. సొంత స్థలం ఉన్న పేదలు వ్యక్తిగతంగా ఇళ్లు నిర్మించుకునేందుకు ఒక్కో ఇంటికి రూ. 3 లక్షల చొప్పున ప్రభుత్వమే ఇవ్వనున్నది.
2. వృద్ధాప్య పింఛన్ల మంజూరు కోసం విధించిన వయో పరిమితిని ప్రభుత్వం 65 ఏళ్ళ నుంచి 57 ఏళ్ళకు తగ్గించింది.
3. రాష్ట్రంలో బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వం "కేసీఆర్ న్యూట్రిషన్ కిట్" పథకాన్ని ప్రవేశపెట్టనుంది
4. ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థినిల కోసం "భేటీ సురక్ష" అనే పథకాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించనున్నారు.

**30. తెలంగాణ బడ్జెట్ కేటాయింపులను జతపరుచుము?**

| | |
|---|---|
| 1. రైతు బంధు | ఎ. రూ. 22,675 కోట్లు |
| 2. రైతు బీమా | బి. రూ. 3,496 కోట్లు |
| 3. రహదారులకు | సి. రూ. 8,327 కోట్లు |
| 4. పారిశ్రామికం | డి. రూ. 1,466 కోట్లు |
| 5. నీటి పారుదల | ఇ. రూ. 14,800 కోట్లు |

**సరియైన జవాబును గుర్తించండి?**

1. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి, 5-ఇ
2. 1-బి, 2-ఇ, 3-ఎ, 4-డి, 5-సి
3. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
4. 1-ఎ, 2-డి, 3-ఇ, 4-సి, 5-బి

**31. పంట భూముల్లో క్రిమిసంహారకాలు, వ్యవసాయ ఉత్పత్తులపై చల్లేందుకు వాడే "కిసాన్ డ్రోన్‌లను" దేశంలోని ఎన్ని ప్రాంతాల్లో ఒకేసారి వర్చువల్ పద్ధతిలో ఫిబ్రవరి 19న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు?**

1. 110    2. 120
3. 100    4. 130

**32. ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై అభిప్రాయాలు, ఫిర్యాదుల స్వీకరణకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏ టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేసింది?**

1. 14416    2. 14417
3. 14415    4. 14418

**33. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం (జగనన్న గోరు ముద్ద) సరఫరా చేయడానికి ఏర్పాటు చేసిన అత్యాధునిక కేంద్రీకృత వంటశాలను ఫిబ్రవరి 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడ ప్రారంభించారు?**

1. గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం ఆత్మకూరు
2. కర్నూలు జిల్లా, నంద్యాల మండలం, మునగాల
3. అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, పాలచెర్ల
4. తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం, పేరూరు

**34. తెలుగువారి గొప్పదనాన్ని చాటి చెప్పిన ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడ మ్యూజియం, అతిపెద్ద కన్వెన్షన్ హాలు నిర్మించనుంది ?**

1. బొబ్బిలి, విజయనగరం జిల్లా
2. భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా
3. హిందూపురం, అనంతపురం జిల్లా
4. మచిలీపట్నం, కృష్ణా జిల్లా

**35. ఉత్తర అమెరికాకు చెందిన "సెంటర్ ఫర్ ఇన్నర్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ (CIRD) ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో నిర్వహించిన "5వ ప్రపంచ భగవద్గీత సదస్సు" ను ఎవరు, ఎక్కడ నుంచి ప్రారంభించారు?**



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

1. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఢిల్లీ
2. ప్రధాని నరేంద్ర మోడీ, వారాణాసి
3. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చెన్నై
4. హోంమంత్రి అమిత్‌షా, అహ్మదాబాద్

36. కేంద్ర అటవీ, పర్యావరణం మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ దేశంలోని ఎన్ని ప్రధాన నదుల పునరుజ్జీవనం కోసం ప్రాజెక్టును ప్రకటించింది ?
1. 10 2. 13
3. 12 4. 14

37. 21వ ప్రపంచ సుస్థిరాభివృద్ధి సదస్సు-2022 ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు వర్చువల్ విధానంలో జరిగింది, అయితే ఈ సదస్సు యొక్క థీమ్ ఏమిటి ?
1. Gender equality today for a sustainable tomorrow
2. Wet lands action for people and Nature
3. We're part of the solution
4. Towards a Resilient planet Ensuring a sustainable and Equitable future.

38. వయోజన విద్యా పేరుతో ఇప్పటి వరకూ అమలు చేసిన సాక్షరత కార్యక్రమాన్ని ఇకనుంచి సార్వత్రిక విద్య పేరుతో కొత్త రూపంలో అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది, ఏ కార్యక్రమం పేరుతో దీన్ని 2022-27 మధ్య అమలు చేయడానికి ఆమోదముద్ర వేసింది?
1. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియాన్
2. మహిళ సమాఖ్య
3. నవభారత్ సాక్షరత
4. నవభారత్ సంఛావ్

39. ఏటా బయో ఆసియా సదస్సులో ఇచ్చే "జినోమ్ వ్యాలీ ప్రతిభా పురస్కారాన్ని" ఈసారి ఎవరికి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీ రామారావు ప్రదానం చేశారు ?
1. లీ సీన్ లూంగ్ 2. డ్రూ వైస్మాన్
3. అలెక్స్ గోర్స్కీ 4. బిల్ గేట్స్

40. దేశవ్యాప్తంగా 12 నుండి 14 ఏళ్ల పిల్లలకు కొవిడ్-19 వ్యాక్సినేషన్ మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభమైంది. అయితే ఏ టీకాను వేయనున్నారు ?
1. కార్బెవాక్స్ 2. కొవిషీల్డ్
3. ఆస్ట్రాజెనెకా 4. మోడెర్నా - mRNA-1273

41. భారతదేశంలో 5జీ సాంకేతిక పరిశోధనలో భాగంగా తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో కూడిన 5జీ వైర్‌లెస్ బ్రాడ్ బ్యాండ్ టెక్నాలజీని వైసిగ్ నెట్‌వర్క్స్ (WISIG) అనే స్టార్టప్ కంపెనీతో కలిసి ఏ ఐఐటీ సంయుక్తంగా అభివృద్ధి చేసింది ?
1. ఐఐటీ మద్రాస్ 2. ఐఐటీ ఖరగ్‌పూర్
3. ఐఐటీ హైదరాబాద్ 4. ఐఐటీ బాంబే

42. భారతదేశంలో ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సహాయమంత్రి భానుప్రతాప్‌సింగ్ వర్మ ఏయే కార్యక్రమాలను ప్రారంభించారు ?
1. సంసద్ మరియు స్వావలంబన్
2. సంభవ్ మరియు స్వావలంబన్
3. ఉజ్వల్ మరియు సంభవ్
4. సంపూర్ణ్ మరియు స్వావలంబన్

43. చిరు వ్యాపారుల ఆర్థిక భరోసా కల్పనకు ఉద్దేశించిన "జగనన్న తోడు" పథకం మూడో విడత సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గుంటూరు జిల్లా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఫిబ్రవరి 28 బటన్ నొక్కి ఎన్ని కోట్ల రూపాయలను విడుదల చేశారు?
1. రూ. 512 కోట్లు 2. రూ. 515 కోట్లు
3. రూ. 519 కోట్లు 4. రూ. 510 కోట్లు

44. 75 ఏళ్ల స్వాతంత్ర్య అమృత మహోత్సవాల వేళ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఎన్ని ఉపగ్రహాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఉపగ్రహాలన్ని విద్యార్థులతోనే తయారు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది ?
1. 74 ఉపగ్రహాలు 2. 76 ఉపగ్రహాలు
3. 75 ఉపగ్రహాలు 4. 78 ఉపగ్రహాలు

45. రైలు ప్రమాదాలను నివారించేందుకు అభివృద్ధి చేసిన "కవచ్" వ్యవస్థను భారతీయ రైల్వే మార్చి 4న విజయవంతంగా పరీక్షించింది. అయితే ఈ పరీక్షను ఏ ప్రాంతంలో నిర్వహించారు ?
1. గొల్లగూడ - చిట్టిగిడ్డ (తెలంగాణ)
2. పూణే - థానే (మహారాష్ట్ర)
3. ఉదయ్‌పూర్ - జోధ్‌పూర్ (రాజస్థాన్)
4. బాగల్‌కోట్ - బీదర్ (కర్ణాటక)

46. ఈ క్రింది వానిలో సరికానిది ఏది ?
1. బయో ఆసియా (Bio Asia) 19వ అంతర్జాతీయ వార్షిక సదస్సు-2022 ఫిబ్రవరి 24,25 తేదీల్లో వర్చువల్ విధానంలో జరిగింది
2. ఈ ఏడాది బయో ఆసియా 19వ సదస్సు నినాదం 'భవిష్యత్తు సిద్ధం'
3. ఈ సదస్సు ముగింపు సందర్భంగా బీఎస్ బజాజ్ స్మారక ప్రత్యేక పురస్కారాన్ని బయోలాజికల్-ఇ ఎండీ మహిమా దాట్లకు బహూకరించారు.
4. రెండు రోజుల పాటు వర్చువల్ విధానంలో జరిగిన బయో ఆసియా సదస్సులో మొత్తం 80 దేశాలకు చెందిన 38,500 మంది పాల్గొన్నారు.

47. 2021-22 నుంచి 2025-26 వరకు సరిహద్దు మౌలిక వసతుల నిర్వహణ (బోర్డర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మేనేజ్‌మెంట్ BIM) పథకాన్ని ఎన్ని కోట్ల రూపాయలతో కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1. రూ. 13,010 కోట్లు 2. రూ. 13,020 కోట్లు
3. రూ. 13,005 కోట్లు 4. రూ. 13,050 కోట్లు

48. భారతదేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో పర్యావరణహిత ఇంధనంతో నడిచే ఏ విమానాన్ని ఎయిర్ బస్ నుంచి అందుకుంది?
1. ఎ340 నియో విమానం 2. బి320 నియో విమానం
3. ఎ320 నియో విమానం 4. డీ 320 నియో విమానం



Downloaded From : www.ourstudycircle.in

49. వ్యర్థాలతో సంపద సృష్టి విధానంలో భాగంగా భారతదేశంలోని ఎక్కడ రూ.150 కోట్లతో ఏర్పాటు చేసిన 'గోబర్-ధన్' బయో-సీఎన్‌జీ ప్లాంటును ప్రధాని నరేంద్రమోడీ ఫిబ్రవరి 19న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు?

1. కాకినాడ (ఆంధ్రప్రదేశ్)　2. లక్నో (ఉత్తర్‌ప్రదేశ్)
3. ఇండోర్ (మధ్యప్రదేశ్)　4. బెంగళూరు (కర్ణాటక)

50. భారతదేశంలో నీటిపై ఏర్పాటు చేసిన వాటిలో పెద్దదిగా చెబుతున్న 'క్యాప్టివ్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్'ను తమిళనాడు రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1. ట్యూటికోరిన్　2. రామేశ్వరం
3. కోయంబత్తూరు　4. మహాబలిపురం

51. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 2008లో ప్రధాని నరేంద్ర మోడీని లక్ష్యం చేసుకుని జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో ఎంత మంది దోషులకు అహ్మదాబాద్‌లోని ప్రత్యేక న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది?

1. 36　2. 38
3. 34　4. 40

52. భారత్‌లో తయారీలో భాగంగా నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ కింద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీలో ఏ పేరుతో పెటాస్కేల్ సూపర్ కంప్యూటర్‌ను ఆవిష్కరించారు?

1. పరమ్ బ్రహ్మపుత్ర　2. పరమ్ యమునా
3. పరమ్ సింధు　4. పరమ్ గంగా

53. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో సాంప్రదాయ భారతీయ చేనేత, హస్తకళలు, కళలు మరియు సంస్కృతిని పెంపొందించే ఉద్దేశ్యంతో ఏ పేరుతో కార్యక్రమమును నిర్వహిస్తోంది?

1. సమర్థ్　2. నవ భారత్ సాక్షరత
3. జరోఖా　4. సంభవ్

54. ఈ క్రింది వాటిని జతపరచండి :

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. వైఎస్ఆర్ - పీఎం ఫసల్ బీమా యోజన | ఎ) రూ. 6,500 కోట్లు |
| 2. వైఎస్ఆర్ పెన్షన్ కానుక | బి) రూ. 2,500 కోట్లు |
| 3. జగనన్న విద్యా దీవెన | సి) రూ. 3,900 కోట్లు |
| 4. వైఎస్ఆర్ రైతు భరోసా | డి) రూ. 1,802 కోట్లు |
| 5. అమ్మ ఒడి | ఇ) రూ. 18,000 కోట్లు |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-డి, 2-బి, 3-ఇ, 4-సి, 5-ఎ
3. 1-డి, 2-ఇ, 3-సి, 4-బి, 5-ఎ
4. 1-డి, 2-ఇ, 3-బి, 4-సి, 5-ఎ

55. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఎన్ని కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ బడ్జెట్‌ను మార్చి 11న శాసనసభలో వ్యవసాయ శాఖామంత్రి కురసాల కన్నబాబు ప్రవేశపెట్టారు?

1. రూ. 43,052.78 కోట్లు　2. రూ. 43,042.78 కోట్లు
3. రూ. 43,152.78 కోట్లు　4. రూ. 43, 148.78 కోట్లు

56. స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడిన అర్హులైన వారికి పింఛన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలు అందించే "స్వతంత్రత సైనిక్ సమ్మాన్ యోజన" పథకం అమలు కోసం 2021-22 నుండి 2025-26 సంవత్సరం వరకు ఎన్ని కోట్ల కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?

1. రూ. 3,724 కోట్లు　2. రూ. 3,274 కోట్లు
3. రూ. 3,725 కోట్లు　4. రూ. 3,275 కోట్లు

57. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను ఎన్ని కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మార్చి 11న శాసనసభలో ప్రవేశపెట్టారు?

1. రూ. 2,54,256.56 కోట్లు
2. రూ. 2,52,256.56 కోట్లు
3. రూ. 2,56,256.56 కోట్లు
4. రూ. 2,58,256.56 కోట్లు

58. భారతదేశం రూపొందించిన 'యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్' (UPI) ఈ క్రింద తెలుపబడిన ఏ దేశంలో అమల్లోకి రానుంది?

1. బంగ్లాదేశ్　2. నేపాల్
3. శ్రీలంక　4. భూటాన్

59. ఈ క్రింది వాటిని జతపరచండి :

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యయం | ఎ) రూ. 3,500 కోట్లు |
| 2. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు | బి) రూ. 48,724 కోట్లు |
| 3. ఆంధ్రప్రదేశ్ మూలధన వ్యయం | సి) రూ. 17,036 కోట్లు |
| 4. ఆంధ్రప్రదేశ్ ద్రవ్యలోటు | డి) రూ. 47,996 కోట్లు |
| 5. మనబడి, నాడు-నేడు పథకం | ఇ) రూ. 2,08,261 కోట్లు |

సరియైన జవాబును గుర్తించండి?

1. 1-ఇ, 2-సి, 3-డి, 4-బి, 5-ఎ
2. 1-ఇ, 2-బి, 3-డి, 4-ఎ, 5-సి
3. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ

60. చైనా రాజధాని బీజింగ్‌లో జరిగిన వింటర్ ఒలింపిక్స్-2022లో భారత్ నుంచి పోటీపడ్డ ఏకైక అథ్లెట్ ఆరిఫ్‌ఖాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?

1. స్కేటింగ్　2. ఫెన్సింగ్
3. ఆల్పైన్ స్కీయింగ్　4. కర్లింగ్

61. బీజింగ్ వింటర్ ఒలింపిక్స్-2022 అధికారిక నినాదం?

1. Together for a shared future
2. Share the spirit dare to dream
3. Inspire a Generation
4. One World, One Dream

62. బీజింగ్ వింటర్ ఒలింపిక్స్-2022 క్రీడల్లో పతకాల పరంగా వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచిన దేశాలు కింది వాటిలో ఏవి?

1. నార్వే, జర్మనీ, చైనా
2. జర్మనీ, చైనా, స్విట్జర్లాండ్
3. నార్వే, కెనడా, ఇటలీ
4. చైనా, స్వీడన్, ఆస్ట్రియా



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

63. ఫిబ్రవరి 28న విడుదలైన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ATP) ప్రపంచ తాజా ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన ఆటగాడు కింది వారిలో ఎవరు?
1. జకోవిచ్ (సెర్బియా) 2. ఫెదరర్ (స్విట్జర్లాండ్)
3. రఫెల్ నాదల్ (స్పెయిన్) 4. డానియల్ మెద్వెదేవ్ (రష్యా)

64. బల్గేరియా రాజధాని సోఫియాలో ఫిబ్రవరి 27న ముగిసిన స్ట్రాండ్‌జా స్మారక బాక్సింగ్ టోర్నీలో 52 కేజీల విభాగంలో 4-1తో తెతియానా కోచ్ (ఉక్రెయిన్)పై గెలిచి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ బాక్సర్ ఎవరు?
1. మహమ్మద్ హుసమ్మద్దీన్ 2. వికాస్ కృష్ణ
3. నిఖత్ జరీన్ 4. ఆశిశ్ కుమార్

65. కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఫిబ్రవరి 25న జరిగిన ఫైనల్లో 37-36తో పట్నా పైరెట్స్‌పై విజయం సాధించి ప్రో కబడ్డీ సీజన్-8 టైటిల్‌ను కైవసం చేసుకున్న జట్టు ఏది?
1. బెంగుళూరు బుల్స్ 2. దబాంగ్ ఢిల్లీ
3. పుణేరి పల్టాన్ 4. గుజరాత్ జైయింట్స్

66. 2022లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి 8) ఏ థీమ్‌తో సెలబ్రేట్ చేయడం జరిగింది?
1. Gender Equality today for a sustainable tomorrow
2. "I am Generation Equality : Realizing women's rights"
3. Think Equal, build smart, innovate for change.
4. Equality for women is progress for all.

67. కింది వాటిని జతపరుచుము :

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| 1. ప్రపంచ వాతావరణ దినోత్సవం | ఎ. మార్చి 3 |
| 2. ప్రపంచ అటవీ దినోత్సవం | బి. మార్చి 23 |
| 3. జాతీయ టీకాల దినోత్సవం | సి. మార్చి 21 |
| 4. జాతీయ భద్రతా దినోత్సవం | డి. మార్చి 16 |
| 5. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం | ఇ. మార్చి 4 |

సరైన జవాబును గుర్తించండి?
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-బి, 2-సి, 3-డి, 4-ఇ, 5-ఎ
4. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ, 5-ఇ

68. క్రింది వాటిలో సరైనవి ఏవి?
a. జన్ ఔషధి దినోత్సవాన్ని దేశంలో ఏటా మార్చి 7న నిర్వహిస్తారు.
b. "జన్ ఔషధి జన్ ఉపయోగి" అనే థీమ్‌తో 2022లో జన్ ఔషధి దినోత్సవాన్ని నిర్వహించారు.
c. 2018 నుంచి ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు.
1. a మరియు c సరైనవి 2. a, b లు సరైనవి
3. b, c లు సరైనవి 4. పైవన్నీ సరైనవి

69. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు?
1. మార్చి 27 2. మార్చి 12
3. మార్చి 10 4. మార్చి 15

70. కింది వాటిలో సరికానిది ఏది?
1. కజకిస్తాన్‌లో జరిగిన ఆసియా మహిళల జూనియర్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ తొలిసారిగా విజేతగా నిలిచింది?
2. తన చివరి రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌లో భారత్ 41-18తో థాయ్‌లాండ్‌ను ఓడించి ఈ ఘనత సాధించింది.
3. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పోటీపడగా భారత్ (5 విజయాలు, 2 ఓటములు) 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం దక్కించుకుంది.
4. ఈ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలవడంతో 2022 జూన్ 22న ఆరంభమయ్యే ప్రపంచ జూనియర్ హ్యాండ్‌బాల్ టోర్నీకి మొదటి సారిగా భారత్ అర్హత సాధించింది.

71. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?
a. తెలంగాణలో నిర్మించిన రెండో అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్‌ను ఫిబ్రవరి 24న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించి జాతికి అంకితం చేశారు.
b. కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్-4లో భాగంగా సిద్దిపేట జిల్లా తుక్కాపూర్ గ్రామం వద్ద 6,805 కోట్ల బడ్జెట్‌తో 50 టీఎంసీల సామర్థ్యంతో ఈ జలాశయాన్ని నిర్మించారు.
c. ఈ జలాశయం ద్వారా హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల ప్రజలకు తాగునీరు కోసం 30 టీఎంసీల నీటిని భవిష్యత్తులో సరఫరా చేయనున్నారు.
1. a, b లు సరైనవి 2. b, c లు సరైనవి
3. a, c లు సరైనవి 4. పైవన్నీ సరైనవి

72. సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో దాదాపు 4 లక్షల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల పనులకు ఫిబ్రవరి 21న ముఖ్యమంత్రి కె.సి.ఆర్. శంకుస్థాపన చేశారు. అయితే ఈ ప్రాజెక్టుకు ఎన్ని కోట్ల రూపాయలను కేటాయించారు?
1. రూ.5,500 కోట్లు 2. రూ.4,500 కోట్లు
3. రూ.6,500 కోట్లు 4. రూ.7,500 కోట్లు

73. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా "హెల్త్ ప్రొఫైల్" ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ముందుగా ప్రయోగాత్మకంగా ఏ రెండు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు?
1. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి
2. సిద్దిపేట, కరీంనగర్
3. రాజన్న సిరిసిల్ల, ములుగు
4. కామారెడ్డి, సంగారెడ్డి

74. భారతీయ వైద్య విధానాలపై పల్లె ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 3న ప్రారంభించిన కార్యక్రమం ఏది?
1. ఆయుష్ గ్రామ్ 2. గ్రామ్ హెల్త్ ప్రొఫైల్
3. ఆరోగ్య భద్రత 4. గ్రామ్ ఈ-హెల్త్

75. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ దేశంలోనే తొలిసారిగా నేషనల్ ఎపిగ్రఫీ మ్యూజియాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది?



Downloaded From : www.ourstudycircle.in

Join Telegram >> https://telegram.me/upsc_iassquad/ Join Telegram

1. గాంధీనగర్ (గుజరాత్) 2. బెంగుళూరు (కర్ణాటక)
3. చెన్నై (తమిళనాడు) 4. హైదరాబాద్ (తెలంగాణ)

76. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఇటీవల తెలంగాణలోని ఏ ఆలయాన్ని "తీర్థయాత్రల పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్)"లో చేర్చింది?
1. జ్ఞాన సరస్వతి ఆలయం 2. వేయి స్తంభాల గుడి
3. రామప్ప గుడి 4. రాజ రాజేశ్వరి ఆలయం

77. దుబాయ్‌లో జరిగిన ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ పెయిర్ విభాగంలో ఏ జోడి విజేతగా నిలిచారు?
1. బెయిర్ షిగయెవ్–తతియానా (రష్యా)
2. శ్యామ్ సుందర్ స్వామి – జ్యోతి బలియాన్ (భారత్)
3. జెస్సికా స్ట్రెటన్ –జామీ హరీస్ (యునైటెడ్ కింగ్‌డమ్)
4. లిసా కారియెల్ –మాట్ స్టట్జ్మాన్ (అమెరికా)

78. ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్‌లో ఏ క్రీడా విభాగంలో భారత మహిళా అథ్లెట్లు భావనా, రవీనా, మునిత త్రయం కాంస్య పతకం గెలుచుకున్నారు? ఈ పోటీలలో భారత్ పతకం గెలుపొందడం ఇదే తొలిసారి.
1. రోడ్ రన్నింగ్ 2. ట్రాక్ అండ్ ఫీల్డ్
3. రేస్ వాకింగ్ 4. క్రాస్ కంట్రీ రన్నింగ్

79. అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన "తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ విత్తన పరిశోధన, పరీక్ష, ధ్రువీకరణ కేంద్రం" భవనాన్ని ఫిబ్రవరి 25న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. అయితే ఈ విత్తన ల్యాబ్‌ను ఎక్కడ నిర్మించారు?
1. బాలాపూర్ 2. అమాంగల్
3. షాబాద్ 4. రాజేంద్రనగర్

80. ప్రముఖ టైర్ల తయారీ సంస్థ మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ (MRF) వెయ్యి కోట్ల వ్యయంతో విమానాల టైర్ల తయారీ పరిశ్రమను తెలంగాణలో ఎక్కడ స్థాపించనుంది?
1. కండ్లకోయ (మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా)
2. సదాశివపేట (సంగారెడ్డి జిల్లా)
3. శివంపేట (మెదక్ జిల్లా)
4. దౌలతాబాద్ (సిద్దిపేట జిల్లా)

81. ఇటీవల విడుదలైన UDise + నివేదిక ఏ రంగానికి సంబంధించినది?
1. వైద్యరంగం 2. ఆర్థిక రంగం
3. విద్యా రంగం 4. వ్యవసాయ రంగం

82. ప్రభుత్వ స్కూళ్ళను ఆధునీకరించడానికి ప్రభుత్వం చేపట్టిన "మన ఊరు, మన బడి – మన బస్తీ, మన బడి" కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో ఎన్ని కోట్ల రూపాయలను కేటాయించింది?
1. 7,289 కోట్లు 2. 9,123 కోట్లు
3. 8,321 కోట్లు 4. 6,982 కోట్లు

83. హంగేరీ దేశ అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి మహిళ ఎవరు?
1. పీటర్ రోనా 2. కటాలిన్ నొవాక్
3. మోనికా బార్టోస్ 4. మోనికా దునై

84. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన ఫ్లో (ఫిక్కి లేడీస్ ఆర్గనైజేషన్) ఇండస్ట్రియల్ పార్క్‌ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ఇటీవల ప్రారంభించారు. అయితే ఈ పార్క్‌ను ఎక్కడ నిర్మించారు?
1. కోట్‌పల్లి, వికారాబాద్ జిల్లా
2. కాప్రా, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
3. రాయపోల్, సిద్దిపేట జిల్లా
4. సుల్తాన్‌పూర్, సంగారెడ్డి జిల్లా

85. అంతర్జాతీయ షూటింగ్ సమాఖ్య (ISSF) ప్రపంచకప్ – 2022కి సబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1. ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ 4 స్వర్ణాలు, 2 రజతాలు, 1 కాంస్యంతో కలిపి మొత్తం 7 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.
2. ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ షూటర్ ఇషా సింగ్ రెండు స్వర్ణాలు (మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో) ఒక రజతం (10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో) పతకం సాధించింది.
3. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సౌరభ్ చౌదరీ స్వర్ణ పథకం సాధించాడు.
4. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టర్ టీమ్ ఈవెంట్‌లో అనీశ్, గుర్‌ప్రీత్ సింగ్, భావేశ్ షెఖావత్‌లతో కూడిన భారత జట్టుకు స్వర్ణం దక్కింది.

86. సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో జరిగిన 2022 బెల్‌గ్రేడ్ ఇండోర్ మీటింగ్ అథ్లెటిక్స్ టోర్నీలో పోల్‌వాల్ట్ విభాగంలో 6.19 మీటర్ల ఎత్తుకు ఎగిరి ప్రపంచ రికార్డును సృష్టించినది ఎవరు?
1. సెర్గీ బుబ్కా (ఉక్రెయిన్)
2. మెండో డుప్లాంటిస్ (స్వీడన్)
3. థియాగో బ్రేజ్ (బ్రెజిల్)
4. రెనాడ్ లావిల్లేనీ (ఫ్రాన్స్)

87. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) తాజా పారా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ పారా షట్లర్‌గా మాన్సిజోషి నిలిచింది. అయితే బీడబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1. జెనీవా (స్విట్జర్లాండ్) 2. రోమ్ (ఇటలీ)
3. కౌలాలంపూర్ (మలేషియా) 4. పారిస్ (ఫ్రాన్స్)

88. అమెరికా వేదికగా జరిగిన విఖ్యాత 'ప్లేయర్స్ ఛాంపియన్ షిప్' గోల్ఫ్ టోర్నమెంట్‌లో భారత క్రీడల చరిత్రలోనే వ్యక్తిగత విభాగంలో అత్యధిక ప్రైజ్‌మనీ (రూ. 16.66 కోట్లు)ని సాధించిన భారత గోల్ఫర్ ఎవరు?
1. శుభంకర్ శర్మ 2. రషీద్ ఖాన్
3. ఉదయన్ మనే 4. అనిర్బన్ లాహిరి

89. ఈ కింది వానిలో సరికానిది ఏది?
1. భారతదేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'హిజాబ్' వస్త్రధారణ వివాదంపై కర్ణాటక హైకోర్టు 2022 మార్చి 15న తుది తీర్పు వెలువరించింది.



Downloaded From : www.ourstudycircle.in

2. హిజాబ్ ధరించడం ఇస్లాం మతపరంగా తప్పనిసరి కాదని, హిజాబ్ వస్త్రధారణ తప్పనిసరి అని పేర్కొంటూ ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది.
3. సుదీర్ఘ విచారణల అనంతరం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితురాజ్ అవస్థీ, జస్టిస్ కృష్ణ ఎస్ దీక్షిత్, జస్టిస్ జైబున్నీసా ఎం.ఖాజీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు 129 పేజీల తీర్పు వెలువరించింది.
4. 2021 డిసెంబర్‌లో కర్ణాటకలోని ఉడుపి జిల్లా కుందాపురలోని ఓ కళాశాలకు హిజాబ్ వస్త్రధారణతో వచ్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అడ్డుకుంది.

**90.** **నౌక దళ విభాగంలో ప్రతిష్టాత్మకమైన 11వ మిలాన్ (బహుళ దేశాల నౌకాదళ విన్యాసాలు) - 2022 అంతర్జాతీయ విన్యాసాలు తొలిసారిగా విశాఖపట్నంలో 2022 ఫిబ్రవరి 25 నుంచి మార్చి 4వ తేదీ వరకు నిర్వహించారు అయితే ఏ థీమ్‌తో 2022 ఏడాది మిలాన్ విన్యాసాలు నిర్వహించారు?**
1. Camaraderie - Cohesion - Collaboration
2. Making the Invisible Visible
3. Uniting the world's leading Industry Specialists for the safety & Security of future generatuions
4. Invest in our planet

**91.** **కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (MSME) శాఖామంత్రి నారాయణ్ రాణే మార్చి 7న మహిళల కోసం ప్రత్యేకంగా ఏ కార్యక్రమాన్ని ప్రారంభించారు?**
1. స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం
2. ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రమోషన్ డ్రైవ్ సమర్థ్
3. జరోఖా
4. నవ భారత్ సాక్షరత - సంభవ్

## KEY

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 1 | 2) 4 | 3) 3 | 4) 2 | 5) 4 | 6) 1 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 3 | 11) 1 | 12) 3 | 13) 4 |
| 14) 1 | 15) 2 | 16) 3 | 17) 1 | 18) 4 | 19) 4 | 20) 1 | 21) 2 | 22) 1 | 23) 1 | 24) 4 | 25) 4 | 26) 2 |
| 27) 2 | 28) 3 | 29) 4 | 30) 3 | 31) 3 | 32) 2 | 33) 1 | 34) 4 | 35) 3 | 36) 2 | 37) 4 | 38) 3 | 39) 2 |
| 40) 1 | 41) 3 | 42) 2 | 43) 4 | 44) 3 | 45) 1 | 46) 4 | 47) 2 | 48) 3 | 49) 3 | 50) 1 | 51) 2 | 52) 4 |
| 53) 3 | 54) 4 | 55) 1 | 56) 2 | 57) 3 | 58) 2 | 59) 1 | 60) 3 | 61) 1 | 62) 1 | 63) 4 | 64) 3 | 65) 2 |
| 66) 1 | 67) 3 | 68) 2 | 69) 4 | 70) 3 | 71) 4 | 72) 2 | 73) 3 | 74) 1 | 75) 4 | 76) 3 | 77) 2 | 78) 3 |
| 79) 4 | 80) 2 | 81) 3 | 82) 1 | 83) 2 | 84) 4 | 85) 4 | 86) 2 | 87) 3 | 88) 4 | 89) 4 | 90) 1 | 91) 2 |

Printed, Published by SAYYAD RAJA on behalf of SAEED PUBLICATIONS, Owned by SAEED PUBLICATIONS, Printed at Sri Charan Offset Printers, # 1-178/A, Chikkadpally, Near RTC 'X' Roads, Hyderabad-20, Telangana. Published from : SAEED PUBLICATIONS, Flat No.101, D.M Estate, Street No.8, Himayathnagar, Hyderabad-500029.
Editor : SAYYAD RAJA, RNI No. TELTEL/2014/57442.




www.ourstudycircle.in
https://ourstudycircle.in


SAEED'S
SHINE INDIA
ACADEMY
APPSC
GROUP-II
TELUGU Medium
నూతన బ్యాచ్‌లు
April 4th, 11th, 18th
ENGLISH Medium
నూతన బ్యాచ్‌లు
April 4th, 11th
Admissions are in Progress
Admin Office : Near Sub Registrar Office, Ashok Nagar, Hyderabad.
for Offline Admissions 9573193746
for Online Course Admissions 9652503914
SHINE INDIA
DEGREE COLLEGE & IAS ACADEMY
3 Years Integrated Programme
Degree+Civils & Groups Coaching
మా ప్రత్యేకతలు
సబ్జెక్ట్‌పై పట్టు ఉన్న అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ
సెమినార్లు, గ్రూప్ డిస్కషన్లు, ఫీల్డ్ ట్రిప్‌లు
ప్రతీవారం వీకెండ్ టెస్ట్‌లు, వాటిపై చర్చ
విశాలమైన ఏ.సి తరగతి గదులు
విస్తృతమైన పుస్తకశ్రేణితో కూడిన లైబ్రరీ
అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్
SHINE INDIA DEGREE COLLEGE
ORR Service Road, Abdullahpurmet, Peddamberpet Mandal, Rangareddy District-501505
Contact Ph No : 9618783904, 9121976352.

SHINE INDIA Telugu Monthly RNI TEL TEL / 2014 / 57442 Postal Regd.HD/1209/2021-23
(Date of Publication: 1st of every month, Date of Posting: 3rd & 4th of every month)

SAEED'S
SHINE INDIA ACADEMY





TSPSC GROUP-II
Telugu Medium

TSPSC GROUP-II
ENGLISH Medium

నూతన బ్యాచ్‌లు
April 4th, 11th, 18th

Admin Office : Near Sub Registrar Office, Ashok Nagar, Hyderabad.

for Offline Admissions 9573193746
for Online Course Admissions 9652503[illegible]14

ముఖ్య గమనిక : 'షైన్ ఇండియా అకాడమీ'కి హైదరాబాద్ అశోక్‌నగర్‌లో తప్ప మరెక్కడా బ్రాంచ్‌లు లేవు

ఇరు తెలుగురాష్ట్రాల్లో గ్రూప్స్ కోచింగ్‌లో అగ్రగామి సంస్థ 'షైన్ ఇండియా అకాడమీ'కి హైదరాబాద్ అశోకనగర్‌లో తప్ప మరెక్కడా బ్రాంచ్‌లు లేవు. మరియు సయీద్ సార్ 'షైన్ ఇండియా అకాడమీ'లో తప్ప మరెక్కడా క్లాస్‌లను తీసుకోవడంలేదు. ఇటీవలి కాలంలో 'షైన్ ఇండియా అకాడమీ' పేరును కొద్దిగా మార్పులు, చేర్పులు చేసి నూతన కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లు వెలుస్తున్నాయి. అటువంటి నకిలీ ఇనిస్టిట్యూట్‌లతో 'షైన్ ఇండియా అకాడమీ' యాజమాన్యానికి ఎటువంటి సంబంధం లేదు.